# ప్రభాత్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)(పీపుల్స్‌వార్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార పత్రిక

సంపుటి - 13 | సంచిక : 4 | ఆగస్టు-అక్టోబర్ 2000 | వెల : పదిరూపాయలు


*ఈ సంచికలో....*


- 'అమరుల సప్తాహం' - సిసి కార్యదర్శి ప్రసంగం
- నూతన పాఠశాల - ఎస్.జడ్.సి. సందేశం
- అడవి సంరక్షణ సమితులు
- దండకారణ్య పోరుపథంలో....
- నిరంతరం అధ్యయనం చేయవలసిన మూడు వ్యాసాలు


## ఎడతెగని పోరాటాలతో, రక్త తర్పణలతో ప్రత్యేక రాష్ట్రాలను సాధించుకున్న ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ వీర ప్రజానీకానికి విప్లవ జేజేలు!

## బస్తర్ ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నడూ భాగం కాదు!!

## విశాల బస్తర్ రాష్ట్ర సాధనకై మరో భుంకాల్ కోసం సమాయత్తమవుదాం!!!

అకుంఠిత దీక్షతో, మొక్కవోని ధైర్య సాహసాలతో దశాబ్దాల పర్యంతం పట్టిన పట్టువిడవకుండా, రక్త తర్పణలకు వెనుదీయకుండా పోరాటాలు సల్పి, కేంద్ర, స్థానిక పాలకుల మెడలు వంచి ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల వీర ప్రజానీకం తమ చిరకాల ఆకాంక్షయైన, తమదైన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌ను సాధించుకున్నారు. ఈ సంవత్సరం నవంబర్ 1 నాడు, దేశ చిత్రపటం మీద కొత్తగా అవతరించనున్న ఈ రాష్ట్రాల ప్రజల విజయోత్సాహంలో మేమూ పాలుపంచుకుంటున్నాం. ఈ రాష్ట్రాల సాధనకై ఆయా ప్రాంతాలు సాగించిన సుదీర్ఘపోరాట క్రమంలో, ప్రభుత్వ కిరాయి పోలీసు బలగాల కిరాతక దమనకాండలో నేలకొరిగిన, ఈ రాష్ట్రాల ముద్దు బిడ్డల అమర స్మృతికి మేము సవినయంగా, సగౌరవంగా విప్లవ నివాళులర్పిస్తున్నాం. ఈ మూడు ప్రాంతాల ప్రజల చిరకాల డిమాండ్ అయిన ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు డిమాండ్, చాలా న్యాయమైనది, సమంజసమైనదని గుర్తించి, మేము తొలినుండి ఈ డిమాండును సమర్థిస్తూనే వస్తున్నాం. అందుకై సాగే పోరాటాలన్నింటిలోనూ మా శక్తులు హృదయ పూర్వకంగా పూర్తి శక్తి సామర్థ్యాలతో పాల్గొంటూనే వస్తున్నాయి.

ఛత్తీస్‌గఢ్ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షయైన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును మేము హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం.

అయితే కొత్తగా ఏర్పడనున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో విశాల బస్తర్ ప్రాంత విలీనాన్ని మాత్రం మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తమ స్వంతదైన భాష, సంస్కృతి సంప్రదాయాలు, జీవన విధానాలతో వేల సంవత్సరాల నుండి, ఒక స్వతంత్ర ప్రజాసమూహంగా జీవిస్తూ వస్తున్న బస్తర్ ఆదివాసీ ప్రజానీకాన్ని, వారి భాష, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలతో ఏ పొంతనలేని, చరిత్రలో వారు ఎన్నడూ భాగంకాని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం క్రిందికి తేవడం అంటే, వారి స్వీయ వికాస ఆకాంక్షలను నేలరాయడమే అవుతుంది. ఏ విధంగానైతే, ఛత్తీస్‌గఢ్ ప్రజల జీవన వికాసానికి, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తొలిసోపానమవగలదో, *అదే విధంగా బస్తర్ ప్రజానీకపు సర్వతోముఖాభివృద్ధికి తొలిమెట్టుగా ప్రత్యేకమైన విశాల బస్తర్ రాష్ట్ర ఏర్పాటే మార్గమని మేము నొక్కి చెబుతున్నాం. విశాల బస్తర్ ప్రజానీకపు అభీష్టాలను, ఆకాంక్షలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా, బస్తర్‌ను ఏకపక్షంగా ఛత్తీస్‌గఢ్‌లో విలీనం చేసే ప్రక్రియను అడుగడుగునా అడ్డుకుంటూ విశాల బస్తర్ రాష్ట్ర ఏర్పాటుకోసం దృఢదీక్షతో మరో భుంకాల్ నిర్వహణకై సమాయత్తం కావలసిందిగా విశాల బస్తర్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం.*

### ప్రత్యేక రాష్ట్రాలకై డిమాండ్ - దోపిడీ పాలక వర్గ పార్టీల కుటిల అవకాశవాద రాజకీయాలు

అనేకానేక జాతులకు నిలయమైన భారత దేశంలో ప్రత్యేక రాష్ట్రాలకై సాగిన, సాగుతోన్న ఉద్యమాలు ప్రధానంగా రెండు ఘట్టాలలో సాగాయి. బ్రిటీషు వలసవాదుల పాన కాలం నుండి 1956 దాకా సాగిన ఉద్యమాలు మొదటి ఘట్టానికి చెందినవికాగా,

## ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో విశాల బస్తర్ బలవంతపు విలీనానికి నిరసనగా నవంబరు 1 నాడు బంద్ పాటించండి!

1960 దశకం చివర్లో ఆరంభమై నేటిదాకా సాగిన సాగుతోన్న ఉద్యమాలు రెండవ ఘట్టానికి చెందినవని స్థూలంగా చెప్పుకోవచ్చు.

**మొదటి ఘట్టం :**

బ్రిటీషు వలస పాలనకు వ్యతిరేకంగా భారత ప్రజానీకం సాగించిన సుదీర్ఘ స్వాతంత్ర్య సంగ్రామ క్రమంలోనే, దేశంలోని వివిధ జాతుల వికాస క్రమం కూడా సాగింది. వలస వాదుల 'విభజించి పాలించు' కుటిల నీతికింద వేరు వేరు రాష్ట్రాలు, ఫ్యూడల్ పాలకుల కింద విభజితులై వున్న ఆయా జాతుల ప్రజానీకం, ఒకవంక సామ్రాజ్యవాద వ్యతిరేక సంగ్రామాన్ని కొనసాగిస్తూనే మరోవంక తమ జాతుల భూభాగాలన్నింటిని ఏకంచేసి, ఏ జాతికాజాతికి ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కూడా ముందుకు తెచ్చారు. ఉద్యమాలు నడిపారు. 20వ శతాబ్దపు తొలినాళ్లకు ఇది దేశవ్యాప్తంగానే ఒక బలమైన ప్రజా ఉద్యమంగా ముందుకు వచ్చింది. ఈ బలమైన జాతుల ఉద్యమాలను గుర్తించక తప్పనిస్థితికి నెట్టబడ్డ కాంగ్రెస్ పార్టీ 1925లో తాను నాగపూర్‌లో నిర్వహించిన మహాసభలో, వివిధ జాతులకు విడిపోయే హక్కుతో కూడిన స్వయంనిర్ణయాధికార హక్కు వుంటుందని తీర్మానించింది. అయితే 1947 ఆగష్టులో అధికార బదలాయింపు అనంతరం భారత భూస్వామ్య, దళారి బూర్జువా వర్గాల ప్రతినిధిగా గద్దెనెక్కిన కాంగ్రెస్, అధికార పగ్గాలు చేతికందగానే తాను అంతకు ముందు ఆమోదించిన పై తీర్మానాన్ని తుంగలో తొక్కింది. 'భారత జాతి' అనే ఒక కృత్రిమ భావనను ముందుకు తెస్తూ అది, విడిపోయే హక్కుతో కూడిన స్వయంనిర్ణయాధికార హక్కు మాట అటుంచి, కనీసం భారత యూనియన్‌లోపల్నే జాతి ప్రాతిపదికన ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనే ఆయా జాతుల డిమాండ్‌ను దేశ సమగ్రతను విచ్ఛిన్నంచేసే డిమాండ్‌గా చిత్రిస్తూ ఆ ఉద్యమాలపై పాశవిక దమన కాండతో విరుచుకపడింది. అయితే. ఈ దమనకాండను సరకుచేయని వివిధ జాతుల ప్రజలు- తెలుగు, మరాఠి, కన్నడ, మళయాళి మొదలైన - తమ పోరాటాలను మరింత సమరశీలంగా నడిపి, పోలీసు దమనకాండలో తమ ముద్దు బిడ్డల రక్తపుటేరులు పారినా చిత్రహింసలు, జైళ్లపాలైనా వెనుదీయక పోరాటాన్ని కొనసాగించడంతో, దిక్కుతోచని కాంగ్రెస్ పాలకులకు చిట్టచివరికి ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించాల్సి వచ్చింది. అయితే ఒక పక్క పాత రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించి కొత్త రాష్ట్రాలను ఏర్పాటుచేస్తూనే, మరోవంక తాము కృత్రిమంగా సృష్టించిన 'భారత జాతి' అనే భావనను ఆయా జాతులపై రుద్దడానికిగాను పాలకులు, ఈ కొత్త రాష్ట్రాలను జాతి ప్రాతిపదిక రాష్ట్రాలుగా కాక, భాషాప్రాతిపదికన ఏర్పడిన రాష్ట్రాలుగా ప్రకటించారు. అలా 1956 నవంబర్, 1నాడు ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిస్సా మొదలైన రాష్ట్రాలు ఉనికిలోకి వచ్చాయి. ఇది ప్రత్యేక రాష్ట్రాలకై సాగిన ఉద్యమాల మొదటి ఘట్టం.

ఈ ఘట్టంలో ఆనాడు దేశంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఉద్యమాలపట్ల ప్రదర్శించిన వైఖరి విషయానికి వస్తే, దళారి బూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రతినిధియైన కాంగ్రెస్ పార్టీ వైఖరి గురించి పైన చెప్పుకున్నాం. ఇక ఆనాడున్న మరో ప్రధాన పార్టీయైన అవిభక్త కమ్యూనిస్టు పార్టీ అప్పటిదాకా జాతుల సమస్యపై లెనినిస్టు పంథాకు పూర్తిగా తిలోదకాలు ఇవ్వని కారణంగా, ఈ ఉద్యమాలన్నింటినీ సమర్థించడమేకాక, ముందుపీఠిన నిలబడి ప్రజలను నడిపించింది.

## రెండవ ఘట్టం:

రెండవ ఘట్టం ఇంచుమించుగా 1960 దశకం చివర్లో ఆరంభమైంది. ఈ ఘట్టంలో ముందుకు వచ్చిన ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు ఉద్యమాల్లో - తెలంగాణా, విదర్భ, ఛత్తీస్‌గఢ్ మొదలైనవి - జాతి ప్రాతిపదిక అప్రధానాంశమై, చారిత్రకంగా ఒక ప్రత్యేక ప్రాంతంగా వుంటూ వస్తున్న ప్రాంతాల ప్రజల మనోభావనలు, ప్రాంతీయ అసమానతలు ప్రధానాంశంగా ముందుకు వచ్చాయి.

తెలంగాణా, విదర్భ, ఛత్తీస్‌గఢ్ మొదలైన ప్రాంతాలు బ్రిటిష్ వలసపాలన కాలంలో అటు ఫ్యూడల్ పాలకుల క్రిందనో, ఇటు వలసవాదుల పాలన క్రిందనో శతాబ్దాల పర్యంతం ప్రత్యేక అస్తిత్వంగల ప్రాంతాలుగానే వుండినాయి. ఈ ప్రాంతాల ప్రజల్లో వారు ఒక విశాల జాతికి చెంది వుండి, విభజితమైన ప్రాంతంలో నివశిస్తున్న వారైనప్పటికి (ఉదా: తెలుగు జాతికి చెందిన తెలంగాణా ప్రజలు, మరాఠి జాతికి చెందిన విదర్భ ప్రజలు) లేదా వేరు జాతులు తెగలకు చెందిన వారైనప్పటికి (ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ వంటివి) అక్కడ ప్రజల్లో తామంతా ఒక ప్రత్యేక అస్తిత్వంగల ప్రాంత వాసులమనే మనోభావాలు చిరకాలంగా బలంగా నాటుకొని వుండేవి. అంతేకాదు, ఈ ప్రాంతాలన్నీ కూడా అత్యంత విలువైన ప్రాకృతిక సంపదలు, వనరులు పుష్కలంగా లభ్యమయ్యే ప్రాంతాలే. అయినప్పటికీ, అటు వలస పాలకుల పాలన క్రిందగానీ, ఇటు ఫ్యూడల్ పాలకుల పాలన క్రిందగానీ అవి ఎటువంటి అభివృద్ధికి నోచుకోక దేశంలో అత్యంత వెనకబడిన ప్రాంతాలుగా, సామ్రాజ్యవాద, భారత దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాల దోపిడీకి బలమైన నిలయాలుగానే నిలిచిపోయాయి.

1956లో జాతి ఆధారిత రాష్ట్రాలు ఏర్పడినప్పుడు ఈ ప్రాంతాల ప్రజలు తొలుత తమకు ఇంతకాలంగా వుండిన ప్రత్యేక అస్తిత్వాన్ని నిలిపి వుంచుకోవాలని కోరుకున్నప్పటికీ, తమ జాతి మొత్తం ఏకమవ్వగలదని లేదా తమకు అంతో ఇంతో సారూప్యతగల పొరుగు జాతితో సమైక్యమవ్వడం మంచిదనో (ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ వగైరాలు) భావించి, సాపేక్షికంగా తమకంటే అభివృద్ధి చెందిన ప్రాంతాల తమ సోదరులతో సమైక్యమవడం ద్వారా తమ వెనుకబాటు తనం నుండి బయటపడి పురోభివృద్ధికి మరిన్ని అవకాశాలు లభించ గలవని భావించి, విశాల రాష్ట్రాల్లో సమైక్యమవడానికి అంగీకరించారు. ఆనాటి అభివృద్ధి చెందిన ప్రాంతాల బూర్జువా నాయకులు కూడా, ఈ ప్రాంతవాసులకు ఆ మేరకు హామీలనిచ్చారు.

అయితే, కొత్త రాష్ట్రాలు ఏర్పడిన కొద్ది కాలంలోనే తాము భయంకరమైన నయవంచనకు గురైనామనే చేదు వాస్తవం ఈ ప్రాంతాల ప్రజల అనుభవంలోకి వచ్చింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన అభివృద్ధి చెందిన ప్రాంతాల బూర్జువా, భూస్వామ్య నాయకులు తమకు చేసిన వాగ్దానాలు ఉట్టి నీటిమూటలేనని తమ ప్రాంతాల్లోనున్న అపారమైన ప్రాకృతిక వనరులపైన కన్నువేసే ఈ ప్రాంతాన్ని తమ

చేతుల క్రిందకు తెచ్చుకోవడం ద్వారా లాభాల పంట పండించుకోవచ్చుననే దుష్ట తలంపుతోనే కపట వాగ్దానాలు, మాయమాటలు చెప్పి, తమల్ని మోసగించారని వారు గ్రహించారు. ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయడం పేరిట ఈ ప్రాంతాలలో నిర్మించబడిన నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా లభ్యమయ్యే నీటిలో అత్యధిక భాగం అభివృద్ధి చెందిన ప్రాంత భూస్వాముల సేవకు మళ్లించడాన్ని, మిగిలిన జలాలను ఈ ప్రాంతాలలోని భూస్వాములు, దుష్ట పెత్తందార్లు ప్రధానంగా వినియోగించుకోవడాన్ని వారు కళ్లారా గమనించారు. అభివృద్ధి చెందిన ప్రాంతాల దళారి బూర్జువా వర్గం, సామ్రాజ్యవాద గుత్త సంస్థలతో మిలాఖతై ఇక్కడ పారిశ్రామికీకరణ పేరిట అనేకానేక భారీ, లఘు పరిశ్రమలు స్థాపించి, స్థానికంగా పుష్కలంగా లభ్యమయ్యే ప్రాకృతిక వనరులను, పేదరికం మూలంగా ఇబ్బడి ముబ్బడిగా కారుచౌకధరలకు లభించే మానవశ్రమ శక్తిని కొల్లగొట్టి, తమల్ని బికారులుగా చేస్తున్నారని గ్రహించారు. ఇలా ఆర్థిక రంగంలోనేకాక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలలో కూడా తమల్ని అధమశ్రేణి పౌరులుగా దిగజార్చే క్రమాన్ని కూడా గుర్తించారు.

వీటన్నింటితో ఆగ్రహించిన ఈ ప్రాంతాల ప్రజలు విశాల రాష్ట్రంలో అధమశ్రేణి పౌరులుగా బతకవలసిన అవసరం తమకు లేదనీ, తమ ప్రాకృతిక, మానవ వనరులను పూర్తిగా వినియోగ పెట్టుకుంటూ, తమ ప్రాంత ప్రజల సర్వతోముఖాభివృద్ధి సాధనకు, తమ ప్రాంతాల పాలనను తమ చేతుల్లోకి తీసుకోవాల్సి వుంటుందనే దృఢనిశ్చయానికి వచ్చి, ఆయా విశాల రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించి, తమ ప్రాంతాన్ని ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుచేయాలనే డిమాండ్‌తో ఉద్యమాలను చేపట్టారు.

అలా ఇంచుమించుగా 1960 దశకం చివర్లో ఆరంభమైన ఈ ఉద్యమాలు, స్థానిక బూర్జువా, భూస్వామ్య నాయకుల విద్రోహాలు, వెన్నుపోట్లనెన్నింటినో ఎదుర్కొంటూ, ఆటుపోట్ల క్రమంగుండా పయనిస్తూ గత శతాబ్ది ఆఖరు నాటికి ఏ అభివృద్ధి నిరోధక శక్తీ ఇంకెంతమాత్రం అడ్డుకోలేని పెను ప్రజాఉద్యమాలుగా - ప్రత్యేకించి ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ - రూపుదిద్దుకున్నాయి.

కాగా స్థానిక 'నాయకుల' విద్రోహం కారణంగా విదర్భ, తెలంగాణ ఉద్యమాలు తాత్కాలికంగా వెనుకపట్టుపట్టాయి.

ఈ ఉద్యమాల నేపథ్యం ఇలా వుండగా, ప్రత్యేక ఝార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటుకై సాగిన ఉద్యమనేపథ్యం వీటికి పూర్తిగా భిన్నమైనది.

బీహారు, ప.బెంగాలు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఒకదానినొకటి ఆనుకొని వుండే 24 జిల్లాల ప్రాంతాన్నే ఝార్ఖండ్ అంటారు. ఈ ప్రాంతం మొత్తానికి మొత్తంగానే చరిత్ర పూర్వకాలంనుండి సంతాల్, ముండా వంటి అనేక అతి ప్రాచీన తెగల ప్రజల ఆవాస భూమిగా వుంటూ వస్తోంది. దట్టమైన అడవులు, కొండలు, ఎడతెగక పారే అనేకానే జీవనదులు, సెలయేళ్లతో విలసిల్లే ఈ ప్రాంతంలో బొగ్గు, ఇనుము, బాక్సైట్, యురేనియం వంటి అతి విలువైన ఖనిజ నిక్షేపాలు కోకొల్లలుగా లభ్యమవుతాయి. ఈ ప్రాంత ప్రజలు అటు మైదాన ప్రాంతాల ఫ్యూడల్ ప్రభువుల పాలననుగానీ, ఇటు బ్రిటీష్ వలస పాలకుల పాలననుగానీ ఎన్నడూ మౌనంగా భరించలేదు. తమపై దురాక్రమణ సాగించిన వారందరితోనూ, అసమాన ధైర్య సాహసాలతో పోరాడుతూనే వచ్చారుగానీ ఎన్నడూ, ఏ బయట శక్తికి వారు లొంగలేదు.

ఈ ప్రాంతాల్లోకి ఆదివాసీయేతరుల ప్రవేశం బ్రిటీష్ వలసవాదుల పాలనాకాలంలోనే ఆరంభమైంది. అపార సహజ సంపదలపై కన్నువేసిన బ్రిటీష్ సామ్రాజ్యవాదులు, వారికి తాబేదార్లయిన భారత దళారి బూర్జువా వర్గమూ, ఇక్కడ గనులను, మానవ శ్రమశక్తిని కొల్లగొట్టసాగారు. మరోవంక మైదాన ప్రాంతాలనుండి వలస వచ్చిన వడ్డీవ్యాపారులు, భూస్వాములు, ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని వారి భూముల్ని దిగమింగసాగారు; అటవి ఉత్పత్తులను హరించసాగారు. భూస్వాములు, వడ్డీ వ్యాపారుల వెనుక తరలివచ్చిన బ్రాహ్మణ పురోహిత వర్గం వీరిని బలవంతంగా హైందవీకరించే ప్రయత్నాలనారంభించగా, బ్రిటీష్ పాలన వెన్నంటి వచ్చిన క్రైస్తవ మిషనరీలు, వీరిని క్రైస్తవులుగా మార్చసాగాయి. దీని ఫలితంగా వేల ఏళ్లనుండి స్వతంత్రజీవనం గడుపుతూ వస్తున్న తమ బతుకులు, తమ భాష, సంస్కృతి, సంప్రదాయాలు మన్నుగలిసి పోతున్నాయని, సమైక్యమై తెగించి పోరాడి తమ భూముల్ని, సంపదల్ని, భాష, సంస్కృతులను కాపాడుకోవాలనే కృతనిశ్చయంతో ఈ ప్రాంతంలోని సంతాలులు, ముండాలు, తదితర ఆదివాసులు స్థానిక భూస్వాములు వడ్డీవ్యాపారులకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాట్లు జరిపారు. అయితే, ఆధునిక సాయుధ సంపత్తిగల బ్రిటీష్ సైన్యం ఈ తిరుగుబాట్లను కర్కశంగా అణచివేసే ప్రయత్నం చేసిందికాని, పూర్తి విజయాన్ని సాధించలేకపోయింది. దాంతో బ్రిటీషు పాలకులు తమ రెండో అస్త్రమైన విభజించి పాలించు విధానాన్ని అమలుచేస్తూ ఈ విశాల ప్రాంతాన్ని 24 జిల్లాలుగా చేసి ఇరుగుపొరుగు రాష్ట్రాలలో కలిపివేశారు. అయితే ఈ కృత్రిమ విభజనకు ఇక్కడి ఆదివాసులు ఎన్నడూ అంగీకరించలేదు. బ్రిటీష్ పాలన అంతం నాటికే ఝార్ఖండ్ వాసులు, తమకొక ప్రత్యేక రాష్ట్రం కావాలనే డిమాండ్‌తో ముందుకు వచ్చారు. ఆనాటి నుండి ఈనాటిదాకా వారు పట్టినపట్టు వదలకుండా, అవిశ్రాంతంగా పోరాటం సాగిస్తూ వచ్చారు. వందలాది తమ ముద్దుబిడ్డలు కర్కశ పోలీసు మూకల తూటాలకు బలైనా, తాము నమ్మిన నాయకులు తమ ఉద్యమాన్ని పదే పదే నట్టేట్లో ముంచెత్తుతూ వచ్చినా, ఈ ఆటుపోట్లనన్నింటిని అధిగమిస్తూ, ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలను, కొత్త పోరాట రూపాలను చేపడుతూ తమ పోరాటాన్ని ఉధృతం చేస్తూ వచ్చారు. వారి ఈ ఉద్యమ క్రమంలో, వారు దేశంలోని యితర పీడిత ప్రజానీకమంతటి ముందర అపూర్వ త్యాగాల సాంప్రదాయాలను నెలకొల్పడమేకాక, 'ప్రజలు విధించే ఆర్థిక దిగ్బంధనం' వంటి పలు సమరశీల నూతన పోరాట రూపాలను కూడా ఆవిష్కరించారు. ఈ ఉద్యమం కూడా 20 శతాబ్దం చివరి నాటికి ఇక ఏ అభివృద్ధి నిరోధక శక్తీ అడ్డుకోజాలని మహోద్యమంగా ఎదిగింది. ఈనాటికి విజయం సాధించింది. అయితే ఇది పాక్షిక విజయమే. ఝార్ఖండ్ ప్రజలు మరోసారి వారి నాయకుల చేతుల్లో వెన్నుపోటుకు గురయ్యారు. ఇపుడు ఏర్పడుతున్న ఝార్ఖండ్‌లో, బీహారుకు చెందిన జిల్లాలు మాత్రమే వుంటాయి. ఒరిస్సా, ప.బెంగాల్, మధ్యప్రదేశ్‌లోని జిల్లాలను వీటిలో చేర్చడంలేదు. అందువల్ల ఝార్ఖండ్ వాసులు తమ చిరకాల వాంఛయైన ఝార్ఖండ్ సాధనకై మరో ఉద్యమానికి పూనుకోవాల్సి

వుంటుంది.

ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, ఝార్ఖండ్ ప్రాంతాల ప్రజలు ఈ తీరుల్లో దశాబ్దాలపాటు పట్టువదలక సాగించిన త్యాగమయ పోరాటాలను సామ, దాన, భేద, దండోపాయాలతో విచ్ఛిన్నం చేయడానికి కుక్కపాట్లు పడ్డ పాలకవర్గాలకు చివరకు ప్రజాభీష్టం ముందర తలవంచక తప్పని పరిస్థితి ఎదురవడంతో, ఈ మూడు కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించారు. అంతే తప్ప ఇది హిందూఫాసిస్టులు చెబుతున్నట్లుగా వాజ్‌పాయి వరప్రసాదం వల్ల సిద్ధించిందికాదు. లేదా కాంగ్రెస్ వారు చెబుతున్నట్లు సోనియా ఔదార్యం వల్ల ఊడిపడింది కాదు. ఇది నూటికి నూరుపాళ్లుగా ప్రజలు తమ నెత్తురు ధారపోసి సాధించుకున్న విజయమే.

ఇదే సందర్భంలో మరో చారిత్రక నేపథ్యంలో ఉనికిలోకి వచ్చిన ఈశాన్య రాష్ట్రలను గురించి చెప్పుకోవడం కూడా అవసరం. బ్రిటీష్ వలసవాదుల పాలనా కాలంలో, సైనిక బలప్రయోగం ద్వారా భారత యూనియన్‌లో కలిపివేయబడిన నాగా, మిజో, మణిపురి మొదలైన జాతుల ప్రజలు, తమ స్వాతంత్ర్యపిపాసను ఏనాడూ వదలుకోలేదు. ఈ బలవంతపు విలీనానికి ఏనాడూ అంగీకరించలేదు. అలనాటి బ్రిటీషు పాలకుల కాలంలో, అటు తర్వాతవారి చెప్పుల్లో కాళ్లు దూర్చిన భారత దళారి పాలకుల కాలంలోనూ వారు తమ జాతుల సంపూర్ణ విముక్తి సాధనకై సాయుధపోరాటాన్ని నడుపుతూనే వస్తున్నారు. ప్రత్యేకించి 1947 ఆగస్టు, 15 అధికార మార్పిడి తర్వాత ఈ పోరాటాలు మరింత ఉధృతమయ్యాయి. తమ స్వభావానికి అనుగుణంగానే భారత పాలకులు ఈ పోరాటాలను అణచడానికి ఆధునిక ఆయుధ సంపత్తితో సుశిక్షితులైన సైనిక బలగాలను దింపి, ఆ ప్రాంతాలలో నెత్తుటి ఏరులు పారించారు. అయినప్పటికి, ఈ జాతుల పోరాటాలను అణచివేయడంలో పదే పదే వైఫల్యాలను ఎదుర్కొన్న పాలకులు, తాము బ్రిటీషు వారినుండి పుణికిపుచ్చుకున్న విభజించుపాలించు సూత్రాన్ని అన్వయిస్తూ, ఈ జాతులలోని ఉన్నత వర్గాలలో ఒక సెక్షన్ను కొనివేసి, వారి నేతృత్వం క్రింద నాగాలాండ్, మిజోరామ్, మేఘాలయ, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్ రాష్ట్రాలను ఏర్పాటు చేశారు. జాతి స్వయంనిర్ణయాధికార హక్కుకోసం, జాతి విముక్తి కోసం సాయుధంగా పోరాడుతున్న ఈ జాతుల ప్రజానీకాన్ని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ద్వారా మాయచేసి, దారి మళ్లించగలమని భ్రమించారు. అలా ఈ రాష్ట్రాలైతే ఉనికిలోకి వచ్చాయిగానీ, అక్కడి ప్రజలు మాత్రం పాలకుల కపట నాటకానికి మోసపోక, తమ జాతి విముక్తి సాయుధ పోరాటాన్ని కొనసాగిస్తూనే వున్నారు.

కాగా, జమ్ము-కాశ్మీరు, సిక్కిం, ప్రాంతాలను భారత పాలకులు నయవంచనతో, సైనిక బలప్రయోగంతో భారత యూనియన్‌లో విలీనం చేశారు. గోవా ప్రజలు పోర్చుగీసు వలసపాలకులకు వ్యతిరేకంగా సాగించిన స్వాతంత్ర్య సంగ్రామం ఫలితంగా, గోవా విముక్తమై, ఒక ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది.

ఇలా వివిధ చారిత్రక నేపథ్యాల్లో ఆవిర్భవించిన రాష్ట్రాలు, నవంబరు 1 నాడు ఏర్పడనున్న రాష్ట్రాలు మొత్తం కలిసి నేడు దేశంలో మొత్తం రాష్ట్రాల సంఖ్య 28కి చేరుకుంటోంది.

ఇక రెండవ ఘట్టంలోని ఉద్యమాల పట్ల వివిధ పాలకవర్గపార్టీలు అనుసరించిన వైఖరులను పరిశీలిద్దాం.

ఈ రెండవ ఘట్టంలోని ఉద్యమాలు సాగుతున్న కాలంలో కాంగ్రెసు పార్టీ, తాను కేంద్రంలోనూ, ఆయా రాష్ట్రాలలోనూ తిరుగులేని అధికారం చెలాయిస్తూ వుండిన కాలాల్లో, ఈ ఉద్యమాల పట్ల, మొదటి ఘట్టంలోని ఉద్యమాల పట్ల అవలంభించిన కఠినవైఖరినే అవలంభించి, ఈ ఉద్యమాలను వీలైతే దారిమళ్లించడానికి, లేకపోతే ఉక్కు పాదాలతో అణచివేయడానికి శతవిధాల ప్రయత్నించింది. అయితే కాలక్రమాన అటు కేంద్రంలో అధికారం కోల్పోయి, ఇటు బీహారు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో నామరూపాలు లేకుండా పోతుండి, మధ్యప్రదేశ్‌లో దాని అస్తిత్వం దిన దినగండంగా సాగే స్థితి దానికి దాపురించిన నాటి నుండి, ఈ ఘట్టంలోని బలమైన ప్రజా ఉద్యమాలను కూడా పాత తీరులోనే వ్యతిరేకిస్తే, ప్రజలు కాంగ్రెసు పార్టీని భారత రాజకీయ రంగంనుండి అదృశ్యం చేయగలరన్న భయంతో, ఈ ఉద్యమాలను సమర్థించడం ద్వారా తాను కోల్పోయిన ఓటు బ్యాంకులను తిరిగి సంపాదించుకోగలనన్న ఆశలతో, చివరి క్షణాల్లో తన వైఖరిని మార్చుకుని, ఈ ఉద్యమాల సమర్థకురాలిగా ముందుగు రావడమేగాక, ఈ విజయం తన ఘనతేనని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను దగా చేస్తున్నది.

ఇక ఈ మూడు కొత్త రాష్ట్రాల ఏర్పాటు మొత్తానికి మొత్తంగా తన చేతి చలవేనని పెద్ద ఎత్తున ఆర్భాటం చేస్తున్న భారతీయ జనతాపార్టీ విషయానికి వద్దాం. అఖండ భారత స్థాపన తన లక్ష్యంగా చెప్పుకుంటున్న హిందూ ఫాసిస్టు సంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌కు మరో రూపమైన ఈ భారతీయ జనతాపార్టీ 'భారత జాతి' అనే కృత్రిమ భావన విషయంలో, కాంగ్రెసు పార్టీని మించి మరో వంద అడుగులు ముందే వుంది. కాంగ్రెస్ పార్టీ కనీసం ఓటు బ్యాంకుల రాజకీయాలను దృష్టిలో వుంచుకొనైన ముస్లింలు, క్రైస్తవులు, సిఖ్ఖులు, బౌద్ధులు వంటి మైనారిటీ మతాల ఉనికి (భారత జాతి భావనకు లోబడే సుమా!) అంగీకరిస్తున్నదిగానీ, ఈ హిందూ మతోన్మాద పార్టీ మాత్రం ఈ దేశంలో ఉన్నది ఒక్క 'హిందూ జాతతే'నని, ముస్లింలు, క్రైస్తవులు తదితర మైనారిటీలు హైందవ ముస్లింలు, హైందవ క్రైస్తవులుగా హైందవీకరించబడాలని డిమాండ్ చేస్తోంది. అఖండ భారత్, హిందూ రాష్ట్రం వంటి ఫాసిస్టు భావనలతో ప్రత్యేక రాష్ట్రాల కోసం సాగిన ఉద్యమాలను నిన్న మొన్నటిదాకా విచ్ఛిన్నకర ఉద్యమాలుగా దుయ్యబట్టిన ఈ పార్టీ, యితర పాలక వర్గ పార్టీలన్నింటిని మించిన దూకుడుతో ఈ ఉద్యమాలను అడ్డుకున్న ఈ పార్టీ, 20వ శతాబ్దం చివరినాటికి హఠాత్తుగా తన వైఖరిని మార్చుకొని పాలనా సౌలభ్యం దృష్ట్యా పెద్ద రాష్ట్రాల కంటే చిన్న రాష్ట్రాలే మేలు అనే వాదన ముందుకు తెచ్చి, ఈ మూడు రాష్ట్రాల ఏర్పాటుకై సాగిన ఉద్యమాలకు తన మద్దత్తును తెలియజేసింది. అయితే, ఈ ఆకస్మిక మార్పు వెనక సూత్రబద్ధ వైఖరి ఏదో వుందని ఎవరైనా భావిస్తే వారంతటి అమాయకులు మరొకరు వుండబోరు. ఈ మార్పు వెనకాల వున్న అసలు కారణం, ఏకైక కారణం ఎన్నికల ఓటు బ్యాంకుల రాజకీయాలే తప్ప, పచ్చి అవకాశవాదమే తప్ప మరేమీ కాదన్న విషయాన్ని ఈ క్రింది అంశాలు ఋజువు చేస్తాయి. ఈ పార్టీకి దాని పూర్వ రూపమైన భారతీయ జనసంఘ్‌కు 1980ల దాకా దేశంలో ఒకటిరెండు చోట్ల తప్ప బలమైన స్థానం అంటూ ఏదీ లేదు. అందువల్ల ఇది 1980ల నుండి, మత ప్రాతిపదిక

మీద ఓటు బ్యాంకులను సృష్టించుకోవాలనే తాపత్రయంతో రామజన్మభూమి, బాబ్రీ మసీదు వంటి సమస్యలను సాకుగాచేసుకొని దేశవ్యాప్తంగా హిందూమతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేయసాగింది. ఈ క్రమంలో అది దేశంలో కొన్ని పాకెట్లలో తనవైన ఓటు బ్యాంకులను సృష్టించుకోగలిగింది. మరోపక్క దేశంలో ఏ ఒక్క బూర్జువా పార్టీ తన స్వంత బలంతో కేంద్రంలో అధికారాన్ని చెలాయించగల స్థితి కరువైన నేపథ్యంలో ఇది కనీసం తన ఓటు బ్యాంకులు వున్న ప్రాంతాలలోనైనా అధికారపగ్గాలు చేజిక్కించు కుంటూ, మరోపక్క ప్రాంతీయ ఉద్యమాలకు మద్దత్తు నివ్వడం ద్వారా కొత్త ఓటు బ్యాంకులను సృష్టించుకొని, ఈ రెండింటి ద్వారా కేంద్రంలో సుస్థిర అధికారాన్ని సాధించుకోవాలనే తాపత్రయంతోనే, తన వైఖరిని ఈ రకంగా మార్చుకుంది. అది నిజంగానే సూత్రబద్ధంగానే ఈ వైఖరిని అవలంబించివుంటే, మరి ప్రత్యేక విదర్భ, తెలంగాణా ఉద్యమాలను అది ఇపుడుఎందుకు వ్యతిరేకిస్తున్నట్టు? దాని చిన్న రాష్ట్రాల సూత్రానికి వీటి ఏర్పాటు సమంజసమైనదే గదా! ఆంధ్రదేశంలో తెలుగుదేశం పార్టీతో ఎన్నికల పొత్తులేని సమయంలో చిన్న రాష్ట్రాల నినాదంతో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని సమర్ధించిన ఈ పార్టీ, తీరా తెలుగుదేశంతో ఎన్నికల పొత్తు ఏర్పడగానే ఆ డిమాండ్‌ను అసమంజస డిమాండ్‌గా తోసిపుచ్చేసింది. మహారాష్ట్రలో శివసేనతో దాని ఎన్నికల పొత్తు మూలంగా అది 1994లో విధాన సభ ఎన్నికల్లో తానే ప్రకటించిన ప్రణాళికలోని వైఖరిని ఉల్లంఘిస్తూ ఇపుడు ప్రత్యేక విదర్భ ఏర్పాటును వ్యతిరేకిస్తోంది. కాబట్టి దాని చిన్న రాష్ట్రాల నినాదం పచ్చి అవకాశవాద, ఎన్నికల ఓటుబ్యాంకుల ఎత్తుగడే తప్ప మరేమీకాదు. ఈమూడు కొత్త రాష్ట్రాల ఏర్పాటుకైనా అది ప్రజా బలంముందు తలవొగ్గని స్థితిలోనే అంగీకరించింది తప్ప, ప్రజల ఆకాంక్షలపట్ల గౌరవం వుండికాదు.

ఇక వామపక్షాలుగా చలామణి అవుతున్న రివిజనిస్టు, నయా రివిజనిస్టు పార్టీల విషయానికి వస్తే, మొదటి ఘట్టంలో అవిభక్తంగా వుండినప్పుడు లెనినిస్టు పంథాకనుగుణంగా సరైన నిర్ణయమే తీసుకున్నా, రెండవ ఘట్టం నాటికి రెండుగా చీలివున్న ఈ పార్టీలు లెనినిస్టు పంథాను విడనాడి, పాలక వర్గాల 'భారత జాతి' భావనను తలకెత్తుకున్నాయి. తదనుగుణంగానే దేశంలో చెలరేగిన అన్నిరకాల జాతుల పోరాటలను, ప్రత్యేక రాష్ట్రాల పోరాటాలను పలుసాకులతో మొండిగా వ్యతిరేకించడంలో కాంగ్రెసు, భాజపాలను కూడా మించిపోయాయి. ఈ వ్యతిరేకతకు ఇవి చెబుతున్న సాకులలో చిన్న రాష్ట్రాలు ఆర్థికంగా బతికి బట్టకట్టలేవన్నది ఒకటి. ఇది వాస్తవమా? కాదు, కుంటిసాకు మాత్రమే అని చెప్పడానికి ఈ విషయం లోలోతుల్లోకి వెళ్లాల్సిన అవసరం కూడా లేదు. మన దేశంలో ఇంచుమించుగా ఐదు దశాబ్దాల కాలం నుండి ఉనికిలో వుంటున్న కేరళ, త్రిపుర, గోవా, మణిపూర్, మిజోరామ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇందుకు సజీవ ఉదాహరణలుగా నిలుస్తాయి. చిన్న రాష్ట్రాలు ఆర్థికంగా మనజాలవు అంటున్న ఈ రివిజనిస్టులు తమ స్వంత పాలనక్రిందే వున్న కేరళ, త్రిపుర రాష్ట్రాలు ఎలా మనగలుగుతున్నాయో చెప్పగలరా? ఈ రెండు రాష్ట్రాలు కూడా ఇపుడు ఏర్పడనున్న కొత్త రాష్ట్రాలతో పోలిస్తే వైశాల్యంలో, చాలా చిన్నవి. అధికాధికంగా వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ తప్ప, ఆధునిక పరిశ్రమలుగాని, ఇతర ఖనిజసంపదలుగాని అంతగాలేనివే. ఈ రాష్ట్రాలు ఆర్థికంగా ఎంతో పురోగతిని సాధించాయని, దేశంలోని అన్ని రాష్ట్రాలు వీటినమూనాను అనుసరించాలని, ఇదంతా తమ గొప్పేనని రివిజనిస్టులు తెగ డంబాలు కొట్టుకుంటున్న సంగతి జగద్విదితమే. ఇక్కడ అసలు సమస్య చిన్న రాష్ట్రము, పెద్ద రాష్ట్రము అన్నది కాదు. ప్రజల ఆకాంక్షలు అన్నదే కీలకమైన గీటురాయి. ఏ నిర్ణయమైనా ప్రధానంగా దానిపైన ఆధారపడివుండాలి. అయితే, త్రిపుర, కేరళల్లో తాము అధికారంలో వున్నారు కాబట్టి వాటి విషయంలో ఒక వైఖరి, కొత్తగా ఏర్పడిన, కొత్తగా డిమాండ్ చేయబడుతున్న రాష్ట్రాలలో, ఈ పునర్వ్యవస్థీకరణతో, తమ ఓటు బ్యాంకులు చీలిపోయి, తాము పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోతామన్న భయంతోనే, ఈ పార్టీలు ఈ చిన్న రాష్ట్రాల వ్యతిరేక వాదనను ముందుకు తెస్తున్నాయి.

ఇలా దేశంలోని దళారి పాలకవర్గ రాజకీయపార్టీలన్నీ కూడా జాతుల సమస్యపట్ల, ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు డిమాండ్లపట్ల, సూత్రబద్ధమైన వైఖరినికాక, తమ స్వార్ధ ఎన్నికల ప్రయోజనాలు, తమ యజమానులైన దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గ ప్రయోజనాలు నెరవేరడానికి ఎప్పటికి ఏ వైఖరి అనుకూలంగా వుంటే ఆ వైఖరిని చేపడుతూ ప్రజలను దగాచేస్తూ, ప్రజా పోరాటాల ధాటికి దిగి రావాల్సి వచ్చినప్పుడు ప్రజల విజయానికి తామే కారకులమంటూ, గత ఐదు దశాబ్దాలుగా ప్రజలను మోసగిస్తూనే వస్తున్నాయి.

ఛత్తీస్‌గఢ్ విషయంలోనూ అదే జరుగుతోంది. నిన్న మొన్నటిదాకా ఛత్తీస్‌గఢ్ ఏర్పాటును మొండిగా వ్యతిరేకించిన కాంగ్రెస్, భా.జ.పా. ఈనాడు తమ కృషి వల్లనే, తమ పోరాటాల వల్లనే ఛత్తీస్‌గఢ్ స్వప్నం ఫలించిందని తెగ ప్రచారం చేసుకుంటున్నాయి. గతంలో తాము వహించిన ఛత్తీస్‌గఢ్ ప్రజావ్యతిరేక వైఖరిని, ఈ ప్రచార ఆర్భాటం వెనుక ప్రజల మనసులనుండి తుడిచి పెట్టేయాలని ప్రయత్నిస్తున్నాయి.

***ఛత్తీస్‌గఢ్ ప్రజలారా! హోషియార్!***

ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అత్యంత విలువైన ప్రాకృతిక వనరులు, అపారమైన మానవ శక్తి లభ్యమవుతున్నప్పటికీ, ఇతర ప్రాంతాలలానే అది కూడా, సామ్రాజ్యవాదుల, వారి తాబేదార్లయిన భారత దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాల నిర్దాక్షిణ్య దోపిడీ మూలంగానే వెనుకబడిన ప్రాంతంగానే మిగిలిపోయిందనీ, 'ధాన్యపు అక్షయపాత్ర' ఇప్పుడు వట్టిపోయిందనీ, పై విషయాల నుండి గమనించవచ్చు. అంతేకాదు, ఇంతవరదాకా మధ్యప్రదేశ్ నేతలుగా ఒక వెలుగు వెలిగి తమ పార్టీలలోని ముఠా కక్షల కారణంగానూ, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు వారిపై భ్రమలు విడిపోయిన కారణంగానూ తమ రాజకీయ అస్తిత్వాన్ని కోల్పోతూ వస్తున్న కాంగ్రెస్, భాజపాలలోని కొందరు నాయకులు, ఇపుడు ఛత్తీస్‌గఢ్ ప్రయోజన పరిరక్షకులుగా కొత్తగా అవతారమెత్తి, తద్వారా ప్రజలను మరోసారి మోసగించి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. వీరు మధ్యప్రదేశ్ నాయకులుగా చెలామణి అయినరోజుల్లో, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాన్ని దోచుకోవడంలో సామ్రాజ్యవాదులకు, బడా బూర్జువా వర్గాలకు ఎలా వెన్నంటి నిలిచారో, ఇపుడు ఛత్తీస్‌గఢ్ నాయకుల అవతారమెత్తినా అలాంటి

పాత్రనే పోషిస్తారు. వీరు సామ్రాజ్యవాద పాదసేవకై ఎంతకైనా తెగిస్తారన్న వాస్తవాన్ని ఇటీవలి లాఖౌలి ఘటన నిరూపిస్తుంది. భూస్వామ్య, సామ్రాజ్యవాద గుత్త సంస్థల దోపిడీ పీడనల మూలంగా తమ బతుకులు ఛిద్రమయిపోవడాన్ని సహించలేక, చక్కాజామ్ ద్వారా తమ నిరసనను తెలియజేస్తున్న 15000 మంది రైతులపై ఈ సామ్రాజ్యవాద గులాముల కిరాయి పోలీసు బలగాలు కిరాతకంగా దాడి చేశాయి. సామ్రాజ్యవాద, దళారీ బూర్జువా వర్గాల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టిన ఛత్తీస్‌గఢ్ వీరశ్రామిక వర్గంపై, అటు కాంగ్రెస్ అధికారంలో వున్నప్పుడూ ఇటు భాజపా అధికారంలో వున్నప్పుడూ, రెండు కూడా పోలీసు బలగాల సాయంతో విరుచుకుపడి పదుల సంఖ్యలో కార్మికులను పొట్టనబెట్టుకొని ఈ పోరాటాలను రక్తపుటేరుల్లో ముంచి మరీ తాము సామ్రాజ్యవాదుల యజమానుల సేవలో ఎంతటికైన తెగిస్తామని ఋజువు చేసుకున్నవే. అందువల్ల,

*ప్రియమైన ఛత్తీస్‌గఢ్ ప్రజలారా!*

ఇపుడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రసాధకులమంటూ కొత్తముసుగులు ధరించి ముందుకు వస్తున్న ఈ బూర్జువా పార్టీల నాయకులను తన్ని తరిమేసి, ఛత్తీస్‌గఢ్‌ను సామ్రాజ్యవాద, దళారీ బూర్జువా భూస్వామ్య దోపిడీ పీడనల నుండి విముక్తం చేసే చర్యలను చేపట్టినప్పుడే ఛత్తీస్‌గఢ్ ప్రజల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం కాగలదు. అందుచేత ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మీరు, తొలి విజయాన్ని పటిష్టపర్చుకుంటూ, దోపిడీ పీడనలకు అవకాశంలేని, ప్రజల సర్వతోముఖాభివృద్ధిని సాధించే నిజమైన ప్రజల ప్రజాస్వామిక ఛత్తీస్‌గఢ్ నిర్మాణానికై సమాయత్తం కావాల్సిన తరుణం ఆసన్నమైంది.

దశాబ్దాలుగా మీ పోరాటాన్ని సమర్థిస్తూ, అందులో పాలుపంచుకుంటూ వస్తూ, ఇప్పటి మీ విజయోత్సవాలలో పాలుపంచుకుంటున్న మేము ఛత్తీస్‌గఢ్‌లో విశాల బస్తర్ విలీనాన్ని వ్యతిరేకించడం మీకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు. అందుకు గల కారణాలను మీకు వివరించాల్సిన బాధ్యత మామీదుంది.

## విశాల బస్తర్ ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నడూ భాగంకాదు!

విశాల బస్తర్ ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నడూ భాగంగా లేదు. పురాణేతిహాసాల కాలాలనాటికే బస్తర్ ప్రత్యేక అస్తిత్వాన్ని కలిగివుంది. రామాయణంలో దండకారణ్యంగా ప్రస్తావించబడిన ప్రాంతం ప్రధానంగా నేటి బస్తరేనన్న విషయం భారత ప్రజలందరికీ తెలిసినవిషయమే. చరిత్ర పూర్వకాలం నుండి ఇక్కడ అత్యంత ప్రాచీనమైనదైన ద్రవిడ భాషా కుటుంబానికి చెందిన ఆదివాసులు నివశిస్తూ వచ్చారని చరిత్ర తెలియజెబుతోంది. ఈ ప్రజలకు తమదైన స్వంత భాష, సంస్కృతి, సంప్రదాయాలు, రీతిరివాజులున్నాయి. వారిదైన ప్రత్యేక జీవనవిధానం వుంది. వీటిలో ఏ ఒక్క దానిలోనూ వారికి, ఛత్తీస్‌గఢ్ ప్రజానీకానికి ఏ పోలికా, పొంతనా లేదు. ఒక ప్రత్యేక ప్రాంతంగా తమ అస్తిత్వం నిలబడాలంటే తమకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఛత్తీస్‌గఢ్ ప్రజల డిమాండ్ ఎంత సమంజసమో, అలానే వేల సంవత్సరాల నుండి ప్రత్యేక అస్తిత్వాన్ని కలిగి వుంటూ, ఎవరికీ తలవొగ్గక తమ బతుకులు తామే బతుకుతున్న బస్తర్ ఆదివాసులకు కూడా, తమ అస్తిత్వ రక్షణకు తమకొక విశాల రాష్ట్రం కావాలని కోరే హక్కు వుంది, అది సమంజసమూ సమర్థనీయమూ కూడా.

ఇపుడు ఛత్తీస్‌గఢ్ ఉద్ధారకులుగా కొత్త అవతారం ఎత్తిన బూర్జువా పార్టీల నాయకులూ, కొందరు మేధావులూ కూడా, బస్తర్‌లేని ఛత్తీస్‌గఢ్ వికాసం ప్రశ్నార్థకమేనంటూ బస్తర్ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఛత్తీస్‌గఢ్ ప్రజల మనోభావనలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నాయకులకు ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి పట్ల ఎంత ఆసక్తి వుందో, వారి దృష్టిలో వుంది ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కాదని, ఛత్తీస్‌గఢ్‌ను సామ్రాజ్యవాద దోపిడీకి బలమైన గఢ్‌గా మార్చడమేనని పైన చూశాం. బస్తర్ విషయంలో కూడా వారి ధ్యేయం అదే.

విశాల బస్తర్ దట్టమైన అడవులు, జీవనదులు, వాగులు, వంకలతో అలరారుతూ, ఇనుము, బాక్సైట్, యురేనియం, కోరడం వంటి పలు విలువైన ఖనిజ నిక్షేపాలను అపారంగా కలిగివున్న ప్రాంతం. ఈ సామ్రాజ్యవాద బంట్ల దృష్టిలో వున్నది ఈ అపార సహజ సంపత్తే. వారు ఇప్పటికే బైలడిల్లాలోని అత్యంత విలువైన ఇనుపఖనిజాన్ని జపాను సామ్రాజ్యవాదులకు ధారాదత్తం చేశారు. హీరానార్‌ను కూడా సామ్రాజ్యవాదుల గుత్త సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నాలు ఆరంభించారు. వన్‌ధన్ సమితులు వగైరాల ద్వారా, అటవీ ఉత్పత్తుల సేకరణను, మార్కెట్‌ను ఏకీకృతం చేసి, దాన్ని అటు తర్వాత సామ్రాజ్యవాద గుత్త సంస్థలకు అప్పజెప్పే కుట్రలకు పునాదులు వేశారు.

అయితే, విశాల బస్తర్ ప్రజానీకం ఇప్పుడు పాత అమాయక ఆదివాసీలు కారు. వారు పరాయీకరణచెందిన తమ బతుకుల్ని బాగుచేసుకోవడానికి, తమ నుండి గుంజుకోబడిన అడవుల్ని, భూముల్ని తిరగి స్వాధీనం చేసుకోవడానికి, తమ ప్రాంతంలోని అపార సహజ సంపదలను సామ్రాజ్యవాద, భారత దళారీ బూర్జువా వర్గాల దోపిడీ నుండి సంరక్షించుకోవడానికి, గత రెండు దశాబ్దాలుగా సంఘటితులై, తమ పైకి తుపాకులు ఎక్కుపెట్టిన ప్రభుత్వ కిరాయి పోలీసు బలగాలను తుపాకులతోనే ఎదిరిస్తున్నారు. *ఇటువంటి వీర ప్రజానీకం తమ అభీష్టాలకు వ్యతిరేకంగా, తమ స్వంత ప్రాంతాన్ని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో విలీనం చేయడాన్ని అడుగడుగునా ప్రతిఘటించి తీరుతారు.*

*విశాల బస్తర్ రాష్ట్ర సాధనకై మరొక భుంకాల్ కోసం సమాయత్తమవుతారు.*

బస్తర్ ఆదివాసుల నాయకులమంటూ, మంత్రి పదవులకోసం, స్వార్థప్రయోజనాల కోసం పాలిచ్చిన తల్లి రొమ్ములు గుద్దే మహేంద్ర కర్మలాంటి బస్తర్ ద్రోహులను మట్టికరిపిస్తారు. తమకు అడ్డువచ్చే ఏశక్తినైనా సంఘటిత బలంతో ఎదుర్కొంటారు. *విశాల బస్తర్ రాష్ట్రాన్ని సాధించితీరుతారు.*

*విశాల బస్తర్ వాసులారా!*

- ***ఛత్తీస్‌గఢ్‌లో విశాల బస్తర్ విలీనాన్ని అడుగడుగునా ప్రతిఘటించండి !***
- ***విశాల బస్తర్ సాధనకై మరో భుంకాల్‌కు సమాయత్తం అవండి !!***

# కొయ్యూరు అమరులు అందించిన అనుభవాల్ని వాళ్ల గొప్ప లక్షణాలను పుణికి పుచ్చుకొని పార్టీని, ప్రజాసైన్యాన్ని ప్రజపునాదిని, ప్రజాయుద్ధాన్ని ఇతోధికంగా బలోపేతం చేద్దాం!!

*[ఈ సంవత్సరం అమరుల స్మృతి సప్తాహం సందర్భంగా నిర్వహించిన ఒక సభలో, పార్టీ క్యాడర్లు, గెరిల్లా దళసభ్యుల నుద్దేశించి మన కేంద్రకమిటీ కార్యదర్శి చేసిన ప్రసంగ సంక్షిప్తపాఠం]*

*కామ్రేడ్స్ !*

అప్పుడే సంవత్సర కాలం గడిచిపోయింది. గడచిన 11సంవత్సరాలుగా జులై 28న, పార్టీ సంస్థాపక నాయకుడు కామ్రేడ్ చారుమజుందార్ అమరుడైనటువంటి ఆ రోజున, '*అమరవీరుల సంస్మరణ సభ*' జరుపుకుంటున్నాం. ఈ సంవత్సర కాలంలో జరిగిన వర్గ యుద్ధంలో, ప్రజాయుద్ధంలో మనం ఏ మేరకు నష్టాన్ని పొందినాం, శత్రువుకు ఏమేరకు నష్టాన్ని కలిగించినాం, ఈ కాలంలో ప్రజాయుద్ధం ఏ మేరకు ముందుకు వెళ్లింది, దోపిడీ వ్యవస్థ ఏ మేరకు పతనావస్థవైపుకి వెళ్లిందన్న విషయాన్ని చాలా సంక్షిప్తంగా నెమరువేసుకొని మన విప్లవ పోరాటాన్ని తీవ్రతరం చేసేటటువంటి '*అమరుల సప్తాహం*'లో ఈ రోజు స్మారకదినం.

ఈ సంవత్సర కాలంలో మన కేంద్రకమిటీ సభ్యులు మరియు పార్టీ నాయకులు కామ్రేడ్స్ శ్యామ్, మహేష్, మురళిలు అలాగే కామ్రేడ్స్ శ్రీకాంత్, ప్రకాష్, సురేష్, మధు, శ్యామ్, వెంకన్న తదితర కామ్రేడ్స్ ఎంతోమంది అమరులయ్యారు. ఒక్క మన పార్టీ నాయకత్వం క్రిందనే దేశంలో సాగుతోన్న విప్లవోద్యమంలో సుమారుగా 225 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఇందులో కేంద్రకమిటీ సభ్యుల నుండి మొదలుకొని సాధారణ సంఘసభ్యుల వరకు కూడా వున్నారు. అదే విధంగా మన దేశంలోనే తప్పుదారిలో పయనిస్తున్నప్పటికీ చాలా మంచి విప్లవాశయాన్ని కలిగి, యితర పార్టీల నాయకత్వం క్రింద పనిచేస్తూ అమరులైన కామ్రేడ్స్ ఎంతో మంది వున్నారు. అంతేకాకుండా, ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా పెరూ, ఫిలిప్పైన్స్, నేపాల్, టర్కీ మరెన్నో దేశాల్లో వందలాది మంది కామ్రేడ్స్ నేలకొరిగారు.

మన భారత నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా నేలకొరిగిన కామ్రేడ్స్ అందరికీ పేరు పేరున జోహార్లర్పిద్దాం. ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న వర్గ పోరాటంలో అమరులైనటువంటి కమ్యూనిస్టు వీరయోధులందరికీ జోహార్లర్పిద్దాం! ఇదే సందర్భంగా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, వారి తైనాతీలకు వ్యతిరేకంగా జరుగుతున్నటు వంటి ప్రపంచ ప్రజాస్వామిక ఉద్యమాల్లో నేలకొరిగిన ఎంతోమంది ప్రజలు, ప్రజాస్వామిక శక్తులకు గౌరవసూచకంగా వారికి కూడా మనం జోహార్లర్పిద్దాం!

ఈ సంవత్సర కాలంలో అమరులు 225 మంది, వీరిలో సిసి సభ్యుల నుండి శాక్ సభ్యుల వరకు నాయకత్వ క్యాడర్లు 37 మందిని కోల్పోయాం. సుమారు 190 మందిని పోలీసులు చంపివేశారు. పట్టుకుని తీవ్ర చిత్రహింసలుపెట్టి పార్టీకి వ్యతిరేకంగా విద్రోహులుగా మార్చడానికి ప్రయత్నించి విఫలమై చంపిన సంఖ్యనే ఎక్కువగా వుంది. ప్రత్యక్షంగా శత్రువుతో పోరాడుతూ వాడి మీద దాడిచేసి హతమార్చడం, ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం, శత్రువు మొరెల్‌ను ధ్వంసం చేయడం అనే పోరాటంలో అనేక మంది కామ్రేడ్స్ అమరులయ్యిండ్రు. విప్లవ యుద్ధం ప్రతి వర్గపు స్వభావాన్ని బట్టబయలు చేస్తుంది. ప్రజల ముందు బహిర్గత పరుస్తుంది. అలాంటి చరిత్రలో ఎంసిసి, మన పార్టీపైనా ప్రజల మీద చేసిన దాడుల్లో 11 మంది కామ్రేడ్స్, రివిజనిస్టు ముఠా, లిబరేషన్ చేసిన దాడుల్లో ఆరుగురు, ఆంధ్ర రాష్ట్రంలో జనశక్తి అరాచకుల దాడుల్లో ఒకరు, బీహారులో ఒక అతివాద ముఠా శాంతిపాల్ సాగించిన దాడిలో ఒకరు, అలాగే పోలీసులు పలురూపాల్లో పెంచి పోషిస్తున్న నల్లదండు చేసిన దాడుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఐదుగురు, మన పొరబాట్లతో శత్రువు మన క్యాంపులోకి చొప్పించిన విద్రోహుల వల్ల ఆరుగురు, అనారోగ్యంతో మరో కామ్రేడ్‌ని ఇలా ప్రత్యక్షంగా సాయుధ పోరాటంలో, వివిధ రూపాల్లో సాగిన మొత్తం పోరాటంలో మన ప్రియతమ సహచరులు, కామ్రేడ్స్ 225 మంది అమరులయ్యారు. అయితే ఇదే కాలంలో డిఐజి ఉమేష్ చంద్రతో సహా సుమారు 115 మంది పోలీసుల్ని మన వీర గెరిల్లా దళాలు, వీర ప్రజానీకం అంతమొందించారు. మరో 80 మంది పోలీసులను గాయపర్చడం జరిగింది. పోలీసులతో జరిగిన ఘర్షణల్లో, వారి మీద చేసిన దాడుల్లోమన గెరిల్లా సైనిక యూనిట్లు సుమారు 120 వివిధ రకాలైన రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఎం.ఎల్.ఏ.లు బుడ్డా వెంగళరెడ్డి, పురుషోత్తంరావులను, దండకారణ్యంలో మధ్యప్రదేశ్ రాష్ట్రమంత్రి లిఖిరాంకావురేను, ఎపికి చెందిన (మాజీ హోం మంత్రి) ప్రస్తుత మంత్రి మాధవరెడ్డిని, వీరందరితోపాటు 150కిపైగానే ప్రజాద్రోహుల్ని, భూస్వాముల్ని, వివిధ రకాలైన చీడపురుగుల్ని నిర్మూలించడం జరిగింది. ఇదే కాలంలో వస్తురూపేణా చూసినపుడు మనం కూడా వివిధ రకాలైన రైఫిల్స్, గ్రెనేడ్స్, తూటాలు, కిట్స్, కమ్యూనికేషన్ సాధనాలు, పెద్ద మొత్తంలో డబ్బు వగైరాలు కోల్పోయాం.

*కామ్రేడ్స్ !*

ఇందులో నిర్దిష్టంగా వివరాల్లో కనబడే గణాంకాలకంటే ఈ సంవత్సర కాలంలో జరిగిన దాడులు-ప్రతిదాడులు, మనకు-శత్రువుకు కలిగిన నష్టం, ఇందులో వున్నటువంటి విశిష్టతను తెలుసుకోవలసిన అవసరం వుంది. అదే మన ఉద్యమాన్ని వెనుకకు నెట్టడంలోగాని, మన ఉద్యమం ముందడుగు వేయడాన్ని కాని నిర్ణయించేటటువంటిది.

దానిని సంక్షిప్తంగా తడుముకుందాం.

*కామ్రేడ్స్!*

ఈ సంవత్సర కాలంలో జరిగిన వర్గపోరాటంలో అత్యంత విషాదకరమైన సంఘటన మన కేంద్ర కమిటీ సభ్యులు ముగ్గురు ఒకేసారి అమరులు కావడం - కొయ్యూరు ఘటనగా నిలిచిపోయిన సంఘటన. మన పార్టీ ఏర్పడినప్పటి నుండీ ఎన్నడూ జరగనంతటి పెద్ద నష్టాన్ని కలిగించింది. ఒకేసారి ముగ్గురిని కోల్పోవడం అందులో సుదీర్ఘకాలంగా విప్లవ పోరాటంలో పాల్గొంటూ అన్ని రకాలుగా రాటుదేలినటువంటి నాయకత్వాన్ని కోల్పోవడం వంటిది మొదటిసారే జరిగింది. డెబ్బైలో మన పార్టీ కాంగ్రెస్ జరిగిన కొద్ది నెలల్లోనే శ్రీకాకుళ పోరాట నాయకులు, సిసి సభ్యులు కామ్రేడ్స్ సత్యం, కైలాసంలు ఇద్దరూ ఒకేసారి అమరులయ్యారు. ఆరోజు అది మనకు జరిగిన పెద్ద నష్టమే. సత్యం కైలాసం తర్వాత ఒకేసారి ముగ్గురు సిసి సభ్యులు చనిపోవడం, అదీ చాలా అనుభవం సంపాదించుకున్న నాయకులు చనిపోవడమనేది మన ఉద్యమానికి పెద్ద ఎదురుదెబ్బ. ఆ నాయకత్వం లేని లోటును వెనువెంటనే పూడ్చుకోలేనటువంటి నష్టం కూడాను. ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని మనపై మరింత పెద్ద యుద్ధానికి సమాయత్తం కావడం ఆరంభించాయి. ఆ దాడి ఓ మేరకు ఆచరణలో కూడా ఆరంభమైంది. అయితే శత్రువు ఆశించిన దానికి భిన్నంగా కొయ్యూరు సంఘటనగా తెలిసిన వెంటనే ఆంధ్ర, ఉత్తర తెలంగాణ, దండకారణ్య, బీహార్‌లలో మన పార్టీ, మన గెరిల్లాలు వివిధ రూపాలలో శత్రువు మీద దాడిచేసి కసి తీర్చుకున్నారు. ఈ దాడుల పరంపర సుమారు రెండు నెలల కాలం జరిగింది. వందలాది సంఘటనలు జరిగి కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్థులు భస్మీపటలమైనాయి. ప్రభుత్వం చేసిన నీచమైన హత్యను ఖండిస్తూ దేశం వివిధ నగరాలలో సభలు-సమావేశాలు జరిగాయి. ఈ సంఘటనని ఖండిస్తూ 'ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ' అక్కడ వాళ్ల 'డెమోక్రటిక్ ఫ్రంట్' 'నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్', రిమ్, నేపాల్, టర్కీ.... న్యూజీలాండ్ తదితర మరికొన్ని దేశాల విప్లవ పార్టీలు కూడా భారత ప్రభుత్వానికి నిరసన తెలిపాయి. మన పార్టీకి మద్దత్తు తెలుపుతూ అమరులకు జోహార్లు తెలిపినాయి. మొత్తం మీద శత్రువు ఏదైతే ఆశించాడో దానికి భిన్నమైనటువంటి పరిస్థితి ఎదురైంది.

కొయ్యూరు సంఘటన మన పార్టీకి తీవ్రమైనటువంటి నష్టమే. మన పార్టీ చలించకుండా వుండి, నాయకత్వం నుండి సాధారణ సభ్యులు, సానుభూతిపరుల వరకు ఈ సంఘటనను చాలా ధృఢంగా ఎదుర్కొన్నారు. అన్ని కమిటీలు, కామ్రేడ్స్ అందరూ తమ తమ బాధ్యతల్లోనే లీనమైంద్రు. ఒకవైపేమో నాయకత్వానికి జోహార్లర్పించడం, వారు లేని లోటును పూడ్చాలనే పట్టుదలను వ్యక్తం చేయడం, అమరుల ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రజల్ని కదలించడం ఇవన్నీ చేస్తూ రాజకీయ కార్యక్రమాలుగాని, నిర్మాణ కార్యక్రమాలుగానీ దేన్నీ మన పార్టీ ఎక్కడా ఆపుకోలేదు. ఇది శత్రువును పెద్దగా గాభరా పెట్టిన విషయం.

మన దృష్టిలో ఇది రాజకీయంగా ప్రాముఖ్యత కలిగిన విషయం. యావత్ పార్టీ సమైక్యమై తన కార్యకలాపాల్ని ధృఢంగా కొనసాగించటమనేది చెప్పుకోదగిన విషయం. దీనికి ప్రాముఖ్యత వుంది. వేర్వేరు రాష్ట్రాలలో పనిచేసూన్న రహస్య పార్టీ, మొత్తంగా పార్టీ, ఏ రకంగా స్పందించిందనేటటువంటి విషయాలు గురుతెచ్చుకుంటే మన పార్టీ పునాది, పార్టీ సమైక్యత, పార్టీ లక్ష్యం పట్ల మనం కలిగియున్న డెడికేషన్ ఎంత గొప్పగా వున్నదనేది చాలా స్పష్టం అవుతుంది.

మరొక విశిష్టమైనటువంటి అంశం - శత్రువు మనపైన దాడిని కేంద్రీకృతం చేసి వాడి యంత్రాంగాన్ని బలోపేతం చేస్తూ, బలగాల శిక్షణ విషయంలో, సాధన సంపత్తి విషయంలో, దాని నాయకత్వ కమాండింగ్ విషయంలో, దాని సమన్వయం విషయంలో, దానికి కేటాయించేటటువంటి నిధుల విషయంలో మరింత ఆధునికం, కేంద్రీకృతంచేసి దాడి కొనసాగిస్తుండడమనేది. అందులో భాగంగా నల్గొండ జిల్లాలో తాళ్లబెల్లం, వరంగల్ జిల్లాలో చంద్రగిరి, కర్నూల్ జిల్లాలో కొత్తపల్లి, బీహార్‌లో జహనాబాద్, యింకా అనేక సంఘటనలు కూడా జరిగాయి. దండకారణ్యంలో మాడ్ డివిజన్‌లో, గడ్‌చిరోలి డివిజన్‌లోనివి అంటే పెద్ద సంఖ్యలో ఒకేసారి మన గెరిల్లాలను మట్టుపెట్టడం అనేది శత్రువు కొనసాగిస్తుండు. ఈ దాడుల పరంపర, ఈ దాడి విధానాన్ని ఇంకా పెంచడానికి కావలసిన ఏర్పాట్లన్నీ శత్రువు చేసుకుంటున్నాడు..... అంటే ఒకవైపున యుద్ధం, రెండోవైపున ఆయుద్ధంలో భాగంగా ప్రత్యేకంగా నాయకత్వాన్ని సెలక్ట్‌చేసి, ఏరి, అంతమొందించడమనేటటువంటిది. ఇవి రెండూ కొనసాగాయి. ఈ సంవత్సర కాలంలో రెండూ తీవ్రతరమై కొనసాగుతున్నాయి... రాబోయేటటువంటి సంవత్సరాలలో ఈ రెండు రకాలైన యుద్ధం తీవ్రతరమైతది. మనం దీన్ని గమనంలో ఉంచుకొని, వాటిని ఎదుర్కోవడానికి తగిన పథకాలు రూపొందించుకోవలసిన అవసరం వుంది.... ఏ ఒక్కరు కూడా అశ్రద్ధ చేయకూడనటువంటిది. చంద్రగిరి, తాళ్లబెల్లి, మాడ్ డివిజన్‌లోనిది, జహనాబాద్...... ఈ ఘటనల్లో దేన్ని విడిగా చూడవద్దు. శత్రువు మన విప్లవ యుద్ధాన్ని అంతమొందించడానికి చేస్తున్న ఏర్పాట్లు మరియు అనుసరిస్తున్న ఎత్తుగడలలో ఒక ముఖ్యమైనటువంటి భాగంగా మనం దీన్ని అర్థంచేసుకొని, ఎదిరించడానికి సిద్ధం కావలసిన అవసరం వుంది. అదే విధంగా కొయ్యూరు సంఘటనను కూడ విడిగా చూడకూడదు. నాయకత్వం మీద దాడి కేంద్రీకృతమై వుందనే విషయాన్ని మనం దాన్నుండి తీసుకోవాలి. గోవిందరెడ్డి అనే విద్రోహి చేసినటువంటి ద్రోహం ఫలితంగా జరిగిన సంఘటనగా మాత్రమే దానిని చూడాల్సిన అవసరంలేదు. అది మనం గోవిందరెడ్డి లాంటి మనుషుల్ని మన యంత్రాంగం నుండి తొలగించినంత మాత్రానే తొలగిపోయేటటువంటి ప్రమాదం కాదు.

శత్రువు, మనం ఇప్పటికీ గమనించనటువంటి రకరకాల పద్ధతుల్లో మన నాయకత్వం మీద కేంద్రీకరించాడు. అది బయటనేకాదు. ఇక్కడ ఉద్యమ ప్రాంతాల్లో అడవుల్లో కూడా. మాడ్ డివిజన్ లాంటి ప్రాంతాల్లో కూడా శత్రువు నాయకత్వం కోసం ప్రత్యేకమైనటువంటి వేటను ప్రారంభించాడు. మనం అందరం సంఘాల నుండి మొదలుకొని కేంద్రకమిటీ వరకు రెండు విషయాల ప్రత్యేకతల్ని, ముందు కాలాలలో వుండేటటువంటి, అవి తీవ్రతరమయ్యేటటువంటి పరిస్థితిని గమనంలో వుంచుకొని ఆ పరిస్థితిని

ఎదుర్కోవడానికి అవసరమైన సన్నాహాలు చేసుకొని మనం ఆ దాడిని ఎదుర్కోవలసిన అవసరం వుందని మనందరం తప్పనిసరిగా గుర్తిద్దాం.

ఈ కాలంలో శత్రువు మొత్తం మన ఉద్యమాన్ని అణచివేయడంలో గత అనుభవాల్ని బేరీజు వేసుకొని ప్రత్యేకంగా ఆంధ్రలో, ప్రజల కదలికలను పూర్తిగా కంట్రోలు చేయడమనేది. ఇది స్పష్టమైన నూతనాంశంగా ఆంధ్ర రాష్ట్రంలో ముందుకొచ్చింది. కరువు సమస్యమీద బూర్జువా పార్టీలు, మితవాద పార్టీలు, రివిజనిస్టు పార్టీలు ప్రజల్ని కదలిస్తున్నవి..... వీరివి బూర్జువా ప్రజాస్వామిక పరిధికి లోబడి వుండేటటువంటి ఆందోళన కాబట్టి వాటిని ఏదో మేరకు కంట్రోల్ చేయడానికి ప్రయత్నిస్తూనే ప్రభుత్వం అనుమతినిస్తోంది.... కాని, అదే సమస్య మీద మన పార్టీ రాజకీయ ఆందోళన చేపడితే హైదరాబాద్ నుండి గ్రేహౌండ్స్, పారా మిలిటరీ దళాలు పెద్ద సంఖ్యలో కదులుతున్నాయి. అవి కూంబింగ్ ఆపరేషన్ చేస్తున్నాయి. పోలీసు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కదలి, మారు మూల గ్రామాల నుండి హైదరాబాద్ సిటీ వరకు పెద్ద ఎత్తున కోఆర్డినేట్ చేస్తూ మన కదలికల్ని, అంటే మన నాయకత్వంలోని ప్రజల కదలికల్ని స్థంభింపజేయడానికి ప్రయత్నం చేస్తోంది. దాంట్లో భాగంగా ఈ ప్రజాఉద్యమంలో కదలేటటువంటి మెరికల్లాంటి శక్తుల్ని గుర్తించి ఆ తర్వాత కాలంలో వారిని ఏరి వేసింది. స్థానిక నాయకత్వాన్ని ఏరివేయడమనేది గతం నుండి/ ఎప్పటి నుండో జరుగుతోంది. కానీ, ఇటీవలి కాలంలో ప్రజా ఆందోళనల్లో కదిలినటువంటి వాళ్లను గుర్తించి, వాళ్లకు మన పార్టీకి, వాళ్లకు గ్రామాల్లో జరిగే యితర పోరాటాలకు వున్నటువంటి సంబంధాన్ని గుర్తించి ఏరివేయడమనేది ప్రారంభించిండు. అది దేశంలోపల, మన ఉద్యమం జరుగుతున్నటువంటి అన్ని ప్రాంతాలకు విస్తరింపజేసిండు.

బూర్జువా దోపిడీ పాలన మూలంగా ఏర్పడుతున్నటువంటి సంక్షోభం సామ్రాజ్యవాద దోపిడీ పీడన విధానాల ఫలితంగా సామాజిక సంక్షోభం దినదినం తీవ్రతరమవుతోంది. దాని మూలంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ప్రజల్లో తిరుగుబాటు తత్వం పెరుగుతోంది. అది వ్యక్తీకరింపబడకుండా, దాన్ని అణచిపెట్టి వుంచడమనేది సామ్రాజ్యవాదులకు గాని, వారి తొత్తులకుగానీ, ప్రభుత్వాలకుగానీ సాధ్యమయ్యేటటువంటిది కాదు...... ప్రత్యేకంగా విప్లవకారుల నాయకత్వంలో జరిగే ప్రజాఉద్యమాలనీ వాటి చుట్టూ ఫెన్సింగ్‌లు వేసి అణచివేయాలనేటటువంటిది ప్రారంభమైంది. ఇది రానున్న కాలంలో మరింత పెరుగుతుంది...... ప్రపంచ చరిత్రలో.... ఏ ఫాసిస్టు ప్రభుత్వాలు కానీ గతంలో రాచరిక నిరంకుశత్వాలుకానీ మర ఫిరంగులతో కూడ ప్రజాందోళనలను కంట్రోలు చేయజాలక పోయాయి. బాంబుల వర్షం కురిపించి కూడా ప్రజాందోళనను పూర్తిగా కంట్రోల్ చేయడం వారికి సాధ్యం కాలేదు. ఆ చారిత్రక అనుభవాన్ని తీసుకొని, మనలను శ్రామిక ఉద్యమాల నుండి వేరుచేసి దెబ్బకొట్టాలని చూస్తున్న ప్రయత్నాల్ని కాలరాచి వేయడానికి విశాల ఐక్యసంఘటనను ఏర్పాటుచేసిన, చేస్తున్న ప్రయత్నాల్ని కాలరాచి వేయడానికై ప్రభుత్వం వేస్తున్న ఎత్తుగడల్ని మనం స్పష్టంగా అర్థం చేసుకొని తిప్పికొట్టాల్సిన అవసరం వుంది. ఇదికూడా ఈ సంవత్సర కాలంలో మనకు కొన్నిచోట్లనే స్పష్టంగా కనిపిస్తుంది. చాలాచోట్ల అస్పష్టంగా కన్పిస్తుంది. కాని అది విస్తరించేటటువంటిది.

పాలకవర్గాలు ఆధునిక మీడియానుపయోగించుకొని పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తున్న పరిస్థితుల్లో శత్రువు ఒక బలహీనతని తెలుసుకొని చాలా వీరోచితంగా, చాలా తెగింపుతో, అత్యంత ధైర్యసాహసాలతో దారకొండలో తర్వాత ఆశరెల్లిలో తర్వాత నారాయణపూర్ సమీపంలో యింకా అనేక చోట్ల మన గెరిల్లా బలగాలు దాడులు చేసినాయి. వాస్తవానికి ఈ దాడులన్ని కూడా శత్రువు యొక్క బలహీనతల్ని వినియోగించుకోవడం, మన చొరవని విప్లవ చైతన్యాన్ని ప్రదర్శించడమనేదే, సరైనటువంటి విధంగా ప్లాన్‌చేసుకోవడం, సమాచార సేకరణ అంటే యుద్ధపద్ధతులను సరిగ్గా అన్వయించుకోవడం వల్ల శత్రువుకు నిజంగా దిమ్మ దిరిగేటట్టుగా కొట్టిన దెబ్బలివి.

ఇవి ఒక రకమైనటువంటి గెరిల్లా యుద్ధపద్ధతులైతే, పెద్ద పోలీస్ కాంపౌండ్‌లో...... డియస్పీ ఆఫీసు వుండేటటువంటి ఆవరణలో... బూర్జువా పార్టీ తెలుగు దేశం నాయకుడు బుడ్డా వెంగళరెడ్డిని గెరిల్లా దళం (5) చాల సాహసికంగా అతి సమీపంలోకి వెళ్లి వాడికి ఒక అడుగు దూరంలోకి మాత్రమే వుండి వాడితో మాట్లాడుతూనే వాడిని అంతమొందించింది. దీంతో శత్రువుకి దిమ్మదిరిగిపోయింది. పురుషోత్తమరావును అంతమొందించడంలో మన గెరిల్లాలు అనుసరించిన ప్రజానైపుణ్యం కూడా శత్రువును కలవరపరచింది. అంతకంటే ఎక్కువగా శత్రువు యొక్క చొరవను దెబ్బతీసి పాలకవర్గాల చొరవను దెబ్బతీయడానికి మనం ఏర్పరచుకున్నట్టి ప్రత్యేక 'యాక్షన్ టీం' గెరిల్లాలు అటు ఉమేష్ చంద్రను అదే విధంగా మహా హంతకుడైనట్టి రీజనల్ బూర్జువా పాలకవర్గాల బంటు అయిన మాధవరెడ్డిని అతి నైపుణ్యంగా, అతి చాకచక్యంగా, అత్యంత సాహసోపేతంగా తమ విప్లవ చైతన్యాన్ని ప్రదర్శించి అతి సులువుగా అంతమొందించింద్రు. ఇంకా అలాంటి స్వభావం కలిగిన దాడులు జరిగినాయి. బీహార్‌లో కూడా మన పార్టీ, మగధ రీజియన్‌లో, ఇటు కోయల్ కైమూర్ రీజియన్‌లోనూ మన గెరిల్లాలు జరిపిన రెండు పెద్ద దాడుల్లో శత్రువుకు తీవ్రమైన నష్టాలు కలిగించినాయి. రెండు రకాలైన గెరిల్లా యుద్ధ పద్ధతుల్లో ఒకటైన పట్టణాల్లో, శత్రు గర్భంలోకి చొచ్చుకెళ్లి శత్రువు మీద దాడి చేసి వాణ్ణి అంతమొందించడమనేది ఈ సంవత్సర కాలంలో మన పార్టీ, మన గెరిల్లా బలగాలు, చేసిన ఒక చెప్పుకోదగిన దాడి పద్ధతి. ఇది చాలా ప్రమాదకరమైనట్టిది. పాలక వర్గాల సాయుధ మూకలుగావున్న సైన్యంతో పోరాడ్డంకాదు. డైరెక్టుగా పాలకవర్గాల బంటు, పాలకవర్గాలలో భాగంగా వున్నటువంటి రాజకీయ నాయకుల్ని అంతమొందించడమనేది శత్రువును చాలా కలవరపరచేటటువంటిది. ఈ పరిణామం బిగిన్ అయి, ఈ పరిణామం రాజకీయనాయకుల్ని సెలెక్ట్‌చేసి అంతమొందించడం అనేటటువంటిది గతంలో కూడా చేసినాం. కానీ, ఈ సంవత్సరం వీటిని పరిశీలించుకున్నప్పుడు ఇది ఒక ప్రత్యేక అంశంగానే ముందుకొచ్చింది. దీన్ని ఇక ముందుకాలంలో మనం పెంచాల్సి నటువంటి అవసరం వుంది.

మన పార్టీ ఒక కొత్త పరిస్థితిలోకి అభివృద్ధి చెందుతోంది. మనం ఈ పరిస్థితిని గమనించి మన పార్టీ శక్తుల్ని అందుకోసం

ప్రోత్సహించి తగిన కార్యక్రమాన్ని తీసుకోవడానికి సిద్ధమైతే శత్రువు వీలైనటువంటి పద్ధతుల్లో వాడు విప్లవోద్యమంపైకి వస్తే విప్లవ యుద్ధ సూత్రం, గెరిల్లా యుద్ధ సూత్రం ప్రకారం ప్రజలు తమకు వీలైన పద్ధతుల్లో తాము శత్రువును కలవర పెట్టవచ్చు. శత్రువును దెబ్బతీయవచ్చు. పాలకవర్గాలలో చీలికను సృష్టించడానికి దీన్ని ఒక ఆయుధంగా కూడా వాడుకోవచ్చు. ఇది ఒక కొత్త ఫినామినాగా ప్రారంభమైంది. దీన్ని మనం అర్థం చేసుకొని, అభివృద్ధి చేసి సరిగ్గా వినియోగించుకోగల్గాలి. విప్లవ శక్తులు ముఖ్యంగా గెరిల్లా శక్తుల్లో, 90 శాతం నిరక్షరాస్యులైన నిరుపేద రైతాంగ యువతీ యువకులే. పట్టణాలు ఎరుగరు, ఆధునిక పరిసరాలు ఎరుగరు. అలాంటి కామ్రేడ్స్‌కు శత్రుగర్భంలోకి వెళ్లి శత్రువును మట్టుపెట్టే విధంగా శిక్షణ గరపాల్సిన అవసరం వుంది. విప్లవ చైతన్యం ప్రతిదాన్ని నిర్ణయిస్తుంది. ప్రజలకోసం సేవచేయడానికి సిద్ధమైతే ప్రపంచంలో మనం గెలవలేంది, చేయలేంది ఏదీ లేదు. దాన్ని మనం అర్థంచేసుకొని తగిన శిక్షణ పొందితే, మనం తెగించడానికి సిద్ధమైతే మనం అది సాధించగలం. కాబట్టి ఈ మధ్యకాలంలో బుడ్డా వెంగళరెడ్డి, ఉమేష్ చంద్ర, మాధవరెడ్డి, పురుషోత్తం రావులటువంటి ప్రజాద్రోహుల్ని అంతమొందించి తమ గొప్ప అనుభవాన్ని మన పార్టీ ముందుంచినటు వంటి కామ్రేడ్స్ అనుభవాన్ని మనం బేరీజువేసుకొని ఈ విషయంలో ఒక ముందడుగు వేద్దాం.

బేరీజు వేసుకున్న పై అంశాన్ని ప్రతి దళంలో, ప్రతి సంగంలో చర్చించాలి. కేవలం దళాలకు పరిమితం కావడం కాదు. దీన్ని మనం గ్రామాలలో కూడ చర్చించాలి. ఎందుకంటే ఇవాళ గ్రామాలలో చర్చిస్తే, ఆ విషయం గురించి వాళ్లు ఆలోచిస్తే రేపు దళాల్లోకి వచ్చిన తర్వాత మళ్లీ 4,5 ఏళ్లు అవసరం వారికుండదు. వాళ్లు ఆరునెలలు, సంవత్సరంలో కూడ అలాంటి వీరోచితమైనటు వంటి చర్యలు చేసే వాళ్లుగా తప్పనిసరిగా అభివృద్ధి అవుతారు. అభివృద్ధి అవుతారనే వియత్నాం, చైనా విప్లవాలు చాలా స్పష్టంగా రుజువు చేసినయి. సాధారణ ప్రజలే చరిత్రను నిర్మిస్తరు. సామాన్య ప్రజలు చేసే విప్లవం అంటూ లేకపోతే, దాని మిత్రులకు దాని సమర్థకులకుగాని దాంట్లో పాల్గొనడం గానీ, దానికి నాయకత్వం వహించడం గానీ సాధ్యం కాదు. కాబట్టి ఇవాళ చరిత్రను తిరగరాస్తున్నటువంటి మనం, మన విప్లవ ప్రజానీకం తప్పనిసరిగా ముందుకొస్తున్న కొత్త అంశాన్ని గమనించి, మనం ప్రజల్లో పార్టీలో మన గెరిల్లా దళాల్లో మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాల్సిన అవసరం వుంది.

ఈ మొత్తం కాలాన్ని చూసుకున్నప్పుడు మనం మన పీపుల్స్‌వార్ పార్టీ నాయకత్వంలో కేవలం రైతాంగ ఉద్యమం మాత్రమే వుంది, వీల్లింక అడవులు, కొండ ప్రాంతాలకు మాత్రమే పరిమితమై వున్నారు. వీటిని చుట్టుముట్టి ఏ రకంగా దెబ్బతీయాలి అనేటటువంటి పథకాలు రూపొందించుకోవడంతోబాటు శత్రువు ప్రచారం కూడ బాగా చేస్తున్నాడు. అందులో అబద్ధాలు, అసత్యాలే వుంటాయి. కాని వాడికి కూడా కొన్ని సత్యాలు చెప్పక తప్పదు. అందులో మన విప్లవోద్యమం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు పరిమితమై వుంది, కాగా, వాడు మొత్తంగానే పరిమితమై వుందని చెబుతుండు. అంటే శత్రువు మాట్లాడినదాంట్లో చాలా వరకు సత్యం వుంది. కాబట్టి, వాడు మన్ను పదే పదే హెచ్చరిస్తుండు. శత్రువు మనలను పదే పదే బెదిరిస్తుండు. ఈ హెచ్చరికను అందులో వున్నటువంటి వాస్తవాన్ని అంటే మన బలహీనతల్ని మనం అర్థం చేసుకొని మనం తప్పనిసరిగా వాడు ఆశించిన దానికి భిన్నమైన పరిస్థితిలోకి ఎదగాల్సినటువంటి అవసరం వుంది. మన యుద్ధం చాలా వరకు, దాదాపుగా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైతే శత్రువుకు బలహీనమైనటువంటి టెర్రయిన్ వుందో, వర్గసంబంధాలున్నాయో అలాంటి ప్రాంతాలలో మన ఉద్యమం వేళ్లూనుకొని వుంది. ఇక్కడి నుండే మనం దాడి చేయాల్సిన అవసరం వుంది. దాడి అంటే మిలిటరీ దాడి మాత్రమే కాదు. మనం ఆర్గనైజేషనల్‌గా కొన్ని ప్రాంతాలలో నిలబడి వున్నాం. కొన్ని ప్రాంతాలను నిలబెట్టుకున్నాం. మనం బయటప్రపంచాన్ని యితర మిత్రవర్గాన్ని ప్రభావితం చేస్తున్నాం. కేవలం విప్లవకారులె డైలెక్టికల్‌గా ఆలోచిస్తరు. కమ్యూనిస్టుల గొప్ప ఆయుధం మార్క్సిజం. సారాంశంలో గతితార్కిక భౌతికవాదం అనేటువంటి ఆయుధమే మార్క్సిజం. అలాంటి గొప్ప ఆయుధాన్ని మనం ఉపయోగిస్తే అర్థమయ్యేటటువంటి విషయం మనం నిజంగానే కొన్ని ప్రాంతాలకు పరిమితమైనాం. శత్రువుకు బలహీనమైన ప్రాంతాలలో సెటిల్ అయినాం. అయితే, ఈ ఆదివాసీ రైతాంగాన్ని కేవలం వెనుకబడిన రైతాంగాన్ని మాత్రమే మనం ప్రభావితం చేయడంలేదు. ..... కేవలం మనం మిత్రవర్గాలనే కాదు. మనం పాలకవర్గాలను కూడా వేరు వేరు రూపాలలో ప్రభావితం చేస్తున్నాం. వాళ్లలో వైరుధ్యాలు తలెత్తడానికి కూడ మనం ఒక కారణం అవుతున్నాం. ఆ వైరుధ్యాలను తీవ్రతరం చేస్తూ దాన్ని మనం వాడుకోవలసిన అవసరంకూడా వుంది. ముఖ్యంగా ఇక్కడ వెనుకబడ్డ ప్రాంతంలోని మధ్యతరగతి, మేధావులలో ఒక సెక్షన్ ఉందిక్కడ. దీన్ని మనం ఆర్గనైజ్ చేసుకోవడం తెలిక, చేసుకోవాలి కూడా. ఇప్పటికే కొన్ని ప్రయత్నాలు చేసినం. అది సరిపోదు. మనం కేంద్రీకరించాల్సిన అవసరం వుంది. అదే విధంగా పరిసరాల్లోని పట్టణాలు కూడా చాలా ప్రభావితం అవుతున్నాయి...... మనం డైలెక్టికల్‌గా ఆలోచించాలి..... ఆ రెండవ రంగానికి వ్యాపించాల్సిన అవసరం వుంది. అందుకు తగిన శక్తుల్ని కేటాయించుకోవాలి. అవసరమైన మిత్రుల్ని వినియోగించుకోవాలి. తగిన పని పద్ధతుల్ని రూపొందించుకోవాలి. అప్పుడే ఈ వ్యావసాయిక విప్లవ యుద్ధానికి, రైతాంగ విప్లవయుద్ధానికి సహాయకారిగా, అనుబంధంగా రెండవ పోరాట రంగంగా, పట్టణాల్లోని యువజనుల్ని, కార్మికవర్గాన్ని మనం తయారుచేసుకోగల్గుతాం...... ఇక్కడ పోరాట ప్రాంతంలో శత్రువు చేస్తున్నటువంటి హెచ్చరిక మరోటి వుంది. మనం పోరాట ప్రాంతంలో కూడా శత్రువుకు వ్యతిరేకంగా ఇతర రంగాలను ఓపెన్ చేయడానికి (ప్రారంభించడానికి) ప్రయత్నం చేయాల్సిన కర్తవ్యం కనబడుతోంది.

ఈ సంవత్సర కాలంలో మనం సుమారు 40 మంది గొప్ప నాయకత్వ క్యాడర్లను కోల్పోయామనేటటువంటి మాట ఎంత వాస్తవమో, మనం దృఢంగా శత్రువు ప్రచారాన్ని, దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన మాట కూడా అంతటి వాస్తవమే. ఇది ప్రధానాంశం.... అయితే శత్రువు చాలా సంఘటితపడి వున్నాడు, సాయుధమై వున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో మనకు తీవ్రమైనటువంటి నష్టాలు తప్పవు..... అయితే మన తప్పులతో అమరులైన కామ్రేడ్స్ తమ రక్తాన్ని అర్పించి మనల్ని "అలాంటి పొరబాట్లు చెయ్యొద్దు కామ్రేడ్స్,

మనం శత్రువును ఓడించాల్సినటువంటి బాధ్యత కలిగినటువంటి వాళ్లం" అని హెచ్చరించిండ్రు..... మన పోరాటం నక్సల్బరీ నుండి మొదలుకొని ఇప్పటివరకు, మనది యుద్ధమే, యుద్ధంలోనే పుట్టినం. మన పార్టీ మన ఉద్యమం రక్తపాతంలోనే పుట్టింది. రక్తపాతం మధ్యలోనే యుద్ధం మధ్యలోనే పుట్టింది, పెరుగుతోంది... త్యాగాలు చేయడం మన పార్టీకి కొత్తేమీకాదు, త్యాగానికి జంకేటటువంటి రాజకీయాలు కూడా కావు మనవి. అయితే ఇక్కడ సీరియస్‌గా తీసుకోవలసిన విషయం మొత్తం సంఖ్యను చూసినప్పుడు 225 మంది కామ్రేడ్స్‌లో 37 మంది లీడింగ్ కామ్రేడ్స్ వున్నారు.... కానీ కింది కామ్రేడ్స్ సభ్యులు, పూర్తికాలం దళాలలో పనిచేస్తున్నటువంటి వారి సంఖ్య చూస్తే అత్యధికులు వీళ్లే వున్నారు. కేవలం నాయకుల్ని కోల్పోతే దాన్ని మాత్రమే నష్టంగా పరిగణించకూడదు. అది చాలా ప్రాముఖ్యతగల విషయమే, ఉద్యమాన్ని ఒక్కోసారి వెనుకకు నెట్టేటటువంటిదే.... అయితే ఇక్కడ ఇలాంటప్పుడు నాయకుల్ని కోల్పోయినప్పుడు మొత్తం పరిస్థితిని బేరీజు వేసుకున్నప్పుడు, మనం ధైర్యంగా చెప్పగలుగుతాం. కనీసం ఒక నెల రోజులుకూడా మన కార్యక్రమాలు ఆగిపోలేదు. అన్ని కమిటీలు కూడా మన ఉద్యమాన్ని నడిపే తమ కర్తవ్య నిర్వహణలో నిమగ్నమైవున్నాయి. ఇది చాలా స్పష్టంగా వున్నది.... ఒక విషయాన్ని ప్రత్యేకంగా గమనంలోకి తీసుకోవాలి.... అందరం సరిగా గమనిస్తలేం. అది మన కిందిస్థాయి నుండి అనేక మంది కామ్రేడ్స్ చనిపోతున్నారు. ఆ నష్టం మన పార్టీలో పై స్థాయిలో జరిగినటువంటి కొద్ది నష్టాలకంటే చాలా పెద్దదనేటటువంటిది మనం గమనంలో పెట్టుకోవాల్సిన అవసరం వుంది. కింది స్థాయిలో జరిగినటువంటి నష్టాల్ని తగ్గించుకోకపోతే యుద్ధంలో త్యాగాలు అనివార్యమనే ఒక్క జవాబు చెప్పుకొంటే సరిపోదు...... యుద్ధాన్ని బేరీజు వేసుకున్నప్పుడు మన యుద్ధ నష్టాల్ని బేరీజు వేసినప్పుడు టోటల్ కమాండర్లను ఎంత మందిని నష్టపోయినాం, ఇమ్మీడియట్‌గా యుద్ధం మీద వాళ్ల ప్రభావం-కమాండర్లు పోతే కొంత దీర్ఘకాలం కూడా ప్రభావం వుంటుంది – కానీ సాధారణమైనటువంటి సైనికులుపోతే ముఖ్యంగా ఒక లెవెల్‌లో ఎదుగుతున్నటువంటి నాయకత్వం - పిఆర్ నుండి మొదలుకొని జిల్లా నాయకుల వరకు – పోతే మనకు కలిగేటటువంటి నష్టం చాలా పెద్ద నష్టం. ఈ నష్టాన్ని గురించి మనం ఎక్కువ లోతుగా ఆలోచించడం లేదు. వాళ్ల రక్షణకు, వాళ్ల భద్రతకు..... తీవ్రంగా కృషి చేయాల్సినటువంటి అవసరం వుంది. ఇది కేవలం టెక్నికల్ జాగ్రత్తలకు సంబంధించిన సమస్య మాత్రమే కాదు. విధానాల పరంగా కొన్ని పొరపాట్లు చేస్తున్నాం. పని పద్ధతులపరంగా కొన్ని పొరపాట్లు చేస్తున్నాం. అనేక పొరబాట్ల ఫలితమే మనం ఎక్కువ మంది కామ్రేడ్స్‌ను కోల్పోవడమనేటటువంటిది. కాబట్టి ఈ రోజున మనం నష్టాన్ని చూసినప్పుడు...... ఉద్యమ భవిష్యత్, ఉద్యమ నాయకులు ఇప్పుడున్న సాధారణ క్రింది స్థాయి కార్యకర్తలు, క్రిందిస్థాయి నాయకులే. ఆ సంఖ్యను ఎక్కువ కోల్పోతే రేపు మన విప్లవోద్యమం యొక్క గమనం కుదించబడుతుంది....... అందుకోసం మనం ఈ సందర్భంగా ప్రతి కామ్రేడ్ యొక్క ప్రాముఖ్యతను, వాళ్లను కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను, అవసరాల్ని మనం గుర్తించి తప్పనిసరిగా అన్ని స్థాయిల కమిటీల్లో చర్చ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. ఇది ఇప్పటికి మన ఒక బలహీనతగా కొనసాగుతోంది. శత్రువుకు ఇది పరోక్షంగా తోడ్పడుతోంది. ఏ మేరకు ఎక్కువగా నష్టాల్ని తగ్గించుకోగలిగితే, మనం క్రింది ర్యాంక్ క్యాడర్‌ని నిలబెట్టుకోగల్గితే, రక్షించుకోగలిగితే, ఆ మేరకు బ్రహ్మాండంగా గొప్ప గొప్ప నాయకులు మనకు వుంటరు. ఇప్పుడు ప్రతి ఒక్కరు ఈ ఉద్యమం ఆరంభించినటువంటి కామ్రేడ్స్ వున్నరు. అంటే వాళ్లకు తల్లి గర్భంలో వున్నప్పటి నుండే వాళ్లు పాలు తాగుతున్నప్పటి నుండే వాళ్లు పిల్లలుగా జ్ఞానం పొందుతున్నారు. అప్పటినుండే విప్లవ జ్ఞానం వాళ్ల జీవితంలో ఒక భాగంగా, వాళ్ల రక్తంలో భాగంగా, వాళ్ల శ్వాసలో భాగంగా వుంటుంది. ఇప్పుడు ఇందులోకెల్లి నాయకుల్ని..... మనం చాలా త్వరగా తయారుచేసుకోవచ్చు. ఇది శత్రువు వూహించడు.... కాబట్టి అలాంటి వాళ్లను (కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళి, శ్రీకాంత్, ప్రకాష్, నవీన్, శ్రీధర్ లాంటివారిని) తయారు చేసుకోవడానికి మనకు చాలా అవకాశాలున్నాయి. కాబట్టి ఈ సందర్భంగా మనం మన బలహీనతలను, వివిధరంగాలలో కొనసాగుతున్న బలహీనతలను కూడ దృష్టిలో పెట్టుకొని మన క్యాడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకోవటమనేటటువంటి విషయాన్ని కామ్రేడ్ స్టాలిన్ "క్యాడర్లే ప్రతిదానిలో నిర్ణయాత్మకమైన వాళ్ల"ని చెప్పిన స్లోగన్ ఏదైతే వుందో అది మనకు వర్తింపచేసుకోవడానికి ప్రయత్నం చేద్దాం. అపుడు మన నాయకులు లేని లోటును పూడ్చుకోవడం మనకు సాధ్యమే.

*కామ్రేడ్స్ !*

ఇవాళ మన ఉద్యమం, మన పార్టీ ఒక టర్నింగ్ పాయింట్‌లో వుంది. మొత్తం సామాజిక సంక్షోభం తీవ్రతరమవుతుంది. 2000 సంవత్సరం కొత్త సహస్రాబ్ది కొత్త శతాబ్ది మనకు ఘనంగానే స్వాగతం పలికింది. ప్రపంచ వ్యాప్తంగా, మన దేశంలోనూ 1999 చివర ఆరంభించి ఎడతెరపి లేకుండా ప్రజలు వివిధ సమస్యలపై రాజకీయ ఆందోళనల్లో సైతం సామ్రాజ్యవాదుల, పాలకవర్గాల పాలసీలకు వ్యతిరేకంగా కూడ తమ గొంతు విప్పి ఏదో మేరకు సంఘటితంగా తమ నిరసనను తెలియజేసిండ్రు...... ఈ ప్రజాందోళన జరగనటువంటి రాష్ట్రం భారత దేశంలో ఏదీలేదు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో చూసినప్పుడు చంద్రబాబు నాయుడు అనేటటువంటి ఒక శక్తిని పెట్టుకొని సామ్రాజ్యవాదులు ప్రజలమీద దాడి చేస్తుండ్రు. ప్రతివారం ఒక బూటకపు నాటకం (పథకం) ప్రదర్శిస్తుండు చంద్రబాబునాయుడు ప్రజల్ని మభ్యపెట్టడానికే. అందులో అంతటి అవసరం సామ్రాజ్యవాదులకు..... పెరూలో వుంది. ఫిలిప్పైన్స్‌లో వుంది, భారత దేశంలో వుంది... ఇక్కడ విప్లవోద్యమం వుండడమే ఇందుకు ప్రధాన కారణం. అయితే అన్ని ఆందోళనలు ఆగడంలేదు.... మొత్తం రాజకీయ, సామాజిక సంక్షోభమూ ఆంధ్రప్రదేశ్‌లో విప్లవ సంక్షోభమూ పెంపొందింది. రాజకీయ పరిస్థితి చూసినప్పుడు, దినదినం పెరుగుతోంది. దీన్ని అరికట్టడం శత్రువుకు ఏ రకంగా సాధ్యంకావడం లేదు....... పాలకవర్గాలలోని రాజకీయ వైరుధ్యం గతంతో పోల్చుకున్నప్పుడు వివిధ రూపాల్లో మరింత పెంపొందుతుంది.... కాంగ్రెస్ కూడా ఆంధ్రరాష్ట్రంలోబూటకపు ఎన్‌కౌంటర్‌లకు వ్యతిరేకంగా మాట్లాడుతోంది. నక్సలైట్లను అణచివేయడానికి జరిగిన అఖిలపక్ష సమావేశాన్ని కూడా కాంగ్రెస్ గతంలో బహిష్కరించింది.

కాబట్టి మొత్తం మీద దాని స్వభావం...... సాధారణంగా కమ్యూనిస్టులు ఏం చెబుతారంటే ఉద్యమాలను అణచివేయడానికి దోపిడీ వర్గాలు ఏకమవుతాయి.... కాని వర్గ పోరాటాలు శత్రువును కూడా తలకిందులు చేస్తయి. శత్రువులో చీలికలు సృష్టిస్తయి, శత్రువు ఉనికి (ఎగ్జిస్టెన్స్) సమస్యను ముందుకు తీసుకవస్తవి. అలాంటప్పుడు తాత్కాలికంగా కొంతమేరకు ప్రజాఉద్యమాన్ని అందరు (ఈక్వల్‌గా) ఒకేవిధంగా వ్యతిరేకించడం, దాడిచేయడం సాధ్యంకాదు. ఇది కూడా అర్థం చేసుకొని ఇవ్వాళ వున్నటువంటి ఆర్థిక-రాజకీయ సంక్షోభ పరిస్థితిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు.... మనం తప్పనిసరిగా ఒక విషయాన్ని గమనంలో పెట్టుకోవాలి. ఇక్కడ కూడా కొంత అశ్రద్ధ చేస్తున్నాం. సాధారణంగా బయట సామాజిక, ఆర్థిక, రాజకీయ సంక్షోభాలని చెప్పి బ్రహ్మాండమైన పరిస్థితి వుందని కామ్రేడ్స్ అంటుండ్రు. అది వాస్తవం. దాంట్లో నమ్మకం లేనివాళ్లు ఇవాళ కమ్యూనిస్టులే కారు. .... కాని అలాంటి సంక్షోభం ఎంత పెద్ద ఎత్తున చెలరేగినాగానీ ఈ దోపిడీ వర్గ సమాజం మారదు. దీన్ని మార్చడం గురించి చాలా స్పష్టంగా లెనిన్ ఘంటాపథంగా పదే పదే నొక్కిచెప్పిండు. రాజకీయ ఆర్థిక సంక్షోభాలు....... విప్లవ పరిస్థితి యొక్క పరిపక్వతను తెలియజేస్తాయి కానీ,...... వాటికవే అంటే కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం లేకుండా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజలు సైద్ధాంతికంగా జ్ఞానవంతులు కాకుండా, వివిధ రూపాల్లో శత్రువుతో కూడా పోరాడుతూ శిక్షణ పొంది సుసంఘటితం కాకుండా, ఈ శత్రు పాలనను అంతమొందించడం అసాధ్యం...... ప్రజల మధ్య ఘర్షణలు జరిగి లక్షల మంది భారతీయ ప్రజలు చనిపోతున్నారు. ప్రపంచంలో కూడా పీడిత ప్రజానీకం చనిపోతుండ్రు. అదంతా సామాజిక సంక్షోభం యొక్క లక్షణమే కాని విప్లవం రావటంలేదు. ఈ విషయంలో అమరులు అందించిన సందేశం, మన ముందుంచిన కర్తవ్యంగా "విప్లవ సంక్షోభం పెంపొందుతుంది. కామ్రేడ్స్! ప్రజలు పోరాటానికి సిద్ధంగా వున్నరు. ప్రజలు కదలటానికి సిద్ధంగా వున్నరు" అని హెచ్చరిక చేస్తుండ్రు. ఆ హెచ్చరిక నుండి మనం ప్రజల్ని సంఘటితం చేయాలి. ప్రజలకు రాజకీయాలు అందించాలి. మనం ప్రజల్లోకి రాజకీయాలు తీసుకువెళ్లడానికి అనేక అడ్డంకుల్ని సృష్టించి, గ్రేహౌండ్స్ దళాలను కూడా పంపిస్తుండు శత్రువు. అయితే ప్రజలు విప్లవించడానికి సిద్ధంగా వున్నరు. వాళ్లకు విప్లవ సందేశం అందించేటటువంటి పద్ధతుల్ని మనం నేర్చుకోవాలి. వాళ్లను వివిధ రూపాలలో, శత్రు ఫాసిస్టు దాడి మధ్యనే వాళ్లను సంఘటితం చేయడం నేర్చుకోవాలి. ఫాసిస్టు హత్యాకాండ మధ్యలోనే బాహాటంగా బజార్లోకి వచ్చి కర్ఫ్యూలను ధిక్కరించినటువంటి కాశ్మీరు మహిళల నుండి మనం నేర్చుకోవలసినటువంటి అవసరం వుంది. కాల్పులు, కర్ఫ్యూలు, మిలిటరీ పదాతిదళాల పదఘట్టనల్లో నలిపివేయడాన్ని కూడా ఎదిరించినటువంటి ఈశాన్య రాష్ట్రాల ప్రజల అనుభవాల నుండి మనం నేర్చుకోవాలి. మన ప్రజల అనుభవాలను కూడ ఒక దగ్గరకు చేర్చాలని మనకు అర్థమవుతోంది. కాబట్టి ఇవాళ మన పార్టీ ముందు బ్రహ్మాండమైన విప్లవ పరిస్థితి పరచి వుంది. ప్రజలు ఆందోళన చేస్తుండ్రు. వాళ్లకు కావాలి రాజకీయాలు. వాళ్లకు కావాలి కమ్యూనిస్టు నాయకత్వం. వాళ్లకు కావాలి ప్రజాసైన్యం. అది మనం అందించడానికి సీరియస్‌గా ఆలోచించుకోవాలి. అది చేస్తే ఈ విప్లవ పరిస్థితి ప్రజల యొక్క అసంతృప్తి ఒక సంఘటిత శక్తిగా అంటే సైన్యంగా ఇటు కమ్యూనిస్టు పార్టీగా అటు ప్రజాసంఘాలుగా ఐక్యసంఘటనగా మలచబడుతుంది. ఇది ప్రపంచ చరిత్ర అంతా తెలియజేసింది. దీన్ని ఆపడం - అది క్లింటన్‌తోగాని పెట్టుబడిదార్లతోగాని చంద్రబాబుతోగాని వాజ్‌పాయ్‌తోగాని మాధవరెడ్డిలాంటి హంతకులతోటిగాని ఇంకెవ్వరితోటిగాని సాధ్యంకాదు........ కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు మన అనుభవం నుండి ప్రపంచ అనుభవం నుండి నేర్చుకొని విప్లవ పరిస్థితులు బ్రహ్మాండంగా వున్నప్పుడే చొరవతో ముందరికి పోవాలి. ముందరికి పోవటమంటే ప్రజలకు రాజకీయాలు అందించడానికి ముందరికి పోవాలి. శత్రువుతో యుద్ధం చేయడానికి ముందర చొరవ చేయాలి. పార్టీ నిర్మించడానికి చొరవచేయాలి. దాన్ని దృష్టిలో పెట్టుకొని కొయ్యూరు ఘటన జరిగిన తర్వాత మన ముగ్గురు కేంద్రకమిటీ నాయకులు ఒకేసారి చనిపోయిన తర్వాత పరిస్థితులను బేరీజువేసిన మన కేంద్రకమిటీ సెక్రటేరియట్ - పార్టీ పెద్ద ఎత్తున క్యాంపెయిన్ సాగించాలనీ, అమరులు లేనిలోటు పూడ్చాలనీ, అమరులను నష్టం పోవడం వల్ల ఏర్పడిన నష్టాన్ని పూర్తి చేసుకోవడానికి దీర్ఘకాలిక ప్రణాళికల్లో మనం ఇప్పుడు తక్షణం ఆరంభించి మన పార్టీ సభ్యుల్ని పెంచుకోవాలి. మనం అనేక పోరాటాలు చేసినం. చాల పెద్ద ఉద్యమాలు నడిపినం. మన ప్రభావం చాలా వుంది. తీవ్రంగా వుంది. అనేక మంది యువతీ యువకులు మన పార్టీలోకి చేరడానికి సిద్ధంగా వున్నరు. అయితే వాళ్లను గమనించి వాళ్లకు కనీస మార్క్సిస్టు-లెనినిస్టు-మావోయిస్టు రాజకీయాలందించి, కనీస తర్ఫీదునిస్తే గతంలోనే మనం చేసినటువంటి కృషివల్ల మన పార్టీ చాలా పెరుగుతుంది. వాడు 225 మందిని చంపిండు. మనం చాలా సీరియస్‌గా ప్రజాసంఘాల్లోకి తయారై వున్నటువంటి, ప్రజాఉద్యమాల్లో పట్టుదలతో ముందున్నటువంటి యువతీ యువకులకు కనీస శిక్షణనిస్తే, రాజకీయంగా చైతన్యంచేస్తే నేడు 225 మందికి మనం ఇంకా రెండు రెట్ల సంఖ్యను పెంచుకోవచ్చు. అంటే 225 మంది చనిపోతే మనం సీరియస్‌గా ప్రయత్నంచేస్తే 600 మందిని తయారుచేయవచ్చు; చేయగలుగుతాం. మనకు అలాంటి పరిస్థితి వుంది. కాబట్టి మనం మన సంఖ్యను రెట్టింపు చేసుకోవడం, మన సంఖ్యను విస్తృతంగా పెంచుకోవడం అనేటువంటిది కొయ్యూరు ఘటన తర్వాత మన సెక్రటేరియట్ ఇచ్చిన పిలుపు. అలాంటి విప్లవ పరిస్థితులున్నాయి. ఆందోళన జరుగుతోంది. దానికి తగిన నాయకుల్ని సృష్టించాలి అనే దాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణంగా నాయకత్వం లేని లోటును నాయకత్వాన్ని నష్టపోయిన పరిస్థితుల్లో క్యాంపేయిన్ జరుపుకోవడం అంటే కేవలం ముగ్గురు లేని లోటును పూడ్చుకోవడం కాదు. మొత్తం ఇవాళ వున్నటువంటి విప్లవ పరిస్థితిని ఉపయోగించు కోవడానికి కావలసినటువంటి శక్తుల్ని సమకూర్చు కోవడం, సంఘటితపరచుకోవడం అనేది ఒక దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా, తక్షణం చేసేటటువంటి ఒక క్యాంపెయిన్‌గా దానిని తీసుకొని యావత్ పార్టీలో మన ఉద్యమ ప్రాంతాలలో అన్నింటా మనం ఆ క్యాంపెయిన్‌ను పరిపూర్తి చేయాల్సిన అవసరం వుంది. ఈ రోజు మనం జులై 28 అమరవీరుల స్మారకసభ జరుపుకుంటున్న సందర్భంగా మనం తప్పనిసరిగా ఈ క్యాంపెయిన్‌ను పరిపూర్తిచేయాలి.

ఇక ముందు మనం ఎక్కడ ఏ ఉద్యమం ఆరంభించినా అక్కడ కమ్యూనిస్టులను తయారు చేయాలి. ఉద్యమంలో ప్రజానాయకులు తయారవుతారు. కమ్యూనిస్టులు తయారవుతారు. ప్రజాసైనికులు తయారవుతారు. ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకోవాలి. కేవలం ప్రజల సమస్యలు తీసుకోవడమే కాదు, కేవలం విప్లవ రాజకీయాలు ప్రచారం చేయడమే కాదు....... మనం గతితార్కిక దృష్టితోటి మన అనుభవంతోటి, మనం ఖచ్చితంగా పరిసరాలను పరిశీలించాలి. ప్రజల్లో ఒక మనిషి కనబడితే అతడిని మన ఉద్యమంలో ఇముడ్చుకుంటే అతడు ఈ మూడింటిలో ఏ రంగానికి సంబంధించిన కామ్రేడ్, ఏ రంగంలోకి అతన్ని తీసుకెళదాం అనేటువంటి ఆలోచనలతోటే మనం పనిచేయాలి. ప్రజాఉద్యమం..... పాక్షిక పోరాటాలు..... రాజకీయ ఆందోళనలు..... అందులోకెళ్లి ప్రజలను సంఘటితం చేసి నాయకుల్ని తయారు చేయాలి. మనకు కావాల్సిందీ, మన కేంద్రీకరణ అంతా కూడా ఇప్పుడు మనకు కనబడేటటువంటి యుద్ధం. ఈ యుద్ధంలో మనవైపున 225 మంది కామ్రేడ్స్ నేలకొరిగింద్రు. శత్రువుకు కొద్ది నష్టం మాత్రమే కలిగించినాం. మనబలం తక్కువ వుంది కాబట్టి తక్కువ నష్టం కలిగించినం. మనం శత్రువుకు ఇంతకంటే పదుల వందల వేల రెట్ల నష్టాన్ని ప్రతి సంవత్సరం కల్గించాల్సిన కర్తవ్యం మన ముందున్నది. కాబట్టి ఆ టాస్క్‌ను మనం పరిపూర్తి చేయాలంటే అమరులు ఇచ్చినటువంటి స్ఫూర్తిని ముందు పెట్టుకొని మనం ప్రజల్ని సంఘటితం చేద్దామని ఈ రోజు మనం ప్రతిజ్ఞచేద్దాం!

ఇక్కడ ఆఖరికి నేను మరొక విషయం మీ దృష్టికి తీసుకొచ్చి ముగించేస్తాను. మనం ప్రతి దానికి అంతర్గత విషయమే ప్రధానం అని చెబుతాం. అంతర్గత విషయమే ప్రధానమైనది. అంతర్గతమైనటువంటి విషయమే మార్పుకు, సమాజంలో జరిగే ఘర్షణకు, మార్పుకు ముఖ్యంగా సైన్యం నిర్మించడానికి, ప్రజాసంఘాలు నిర్మించడానికి, పార్టీని నిర్మించడానికి, పార్టీలో వున్నటువంటి వ్యక్తుల్ని కాపాడుకోవడానికీ నిలబెట్టుకోవడానికి ప్రధానమైనది.......

ఈ మధ్యకాలంలో, సంవత్సర కాలంలో చూస్తే 225 మంది కామ్రేడ్స్ చనిపోవడమేకాదు, చాలా మంది కామ్రేడ్స్ సరెండరయి పోయింద్రు. దిగజారిపోయింద్రు. ఇనాక్టివ్ అయిపోయింద్రు. ఆ కామ్రేడ్స్ అందరు పనికిమాలిన వాళ్లేంకాదు. వాళ్లు పోవడానికి వెనుక వున్న కారణాలను మనం చూసుకోవాలి.... ఇది వరకు చేసిన సమీక్షలను స్పష్టంగా మనం ఫాలో కావాలసినటువంటి అవసరం వుంది. పోయినటువంటి కామ్రేడ్స్‌పై కొంతమంది లూజ్‌గా కామెంట్ చేస్తరు. కామ్రేడ్స్ దిగజారిపోతే ఈయనకు ఆ లోపాలు, ఈ లోపాలున్నాయనీ కాబట్టి వెళ్లిపోయిండు. ఆయనదే ప్రధానమైనటువంటి లోపం అని. కానీ, మార్క్సిస్టు గతితర్కం అంతర్గత అంశమే ప్రాథమికం అనేటువంటిది చెప్పడానికి, మెకానికల్‌గా అర్థం చేసుకోవలసిన అవసరం లేదు. బాహిరమైనది, అంతర్గతమైన దాన్ని స్తంభింపచేసే, ఇంటర్నల్‌గా వున్నటువంటి అంశాన్ని ప్రేరేపించి ఏ రకంగా మార్పులకు గురిచేస్తుందనేటటువంటి విషయాన్ని కూడా మార్క్సిజమే చెప్పింది. అదే మార్క్సిజం కమ్యూనిస్టు పార్టీకీ కార్మికవర్గానికీ కార్యశీల బాధ్యతను కూడా చెప్పింది. కేవలం కార్మికవర్గానికి సంబంధించినది మాత్రమే కాదు. మొత్తం పీడిత ప్రజానీకం యొక్క చారిత్రక బాధ్యత ఎక్కడుంది? సామ్రాజ్యవాద విప్లవాల యుగం అంటే సామ్రాజ్యవాద యుగం, విప్లవాల యుగం. సామాజిక సంక్షోభాల అల్లకల్లోలాలకు సంబంధించిన యుగం. ఈ యుగంలో ప్రజలు విప్లవిస్తారు. కార్మికవర్గం నాయకత్వం వహిస్తది. నాయకత్వం వహించడమంటే ప్రజలను మార్క్సిస్టు సిద్ధాంతంలో చైతన్యవంతం చేయడం, మార్క్సిస్టు సిద్ధాంతంలో శిక్షణనివ్వడం, మార్క్సిస్టు పద్ధతుల్లో పనిచేయడమనేటటువంటిది. ఇక్కడనే కార్మికవర్గం యొక్క పాత్ర వుంది. లేకపోతే కమ్యూనిస్టు పార్టీ అవసరమే లేదు - ఈ సమాజానికి. కాబట్టి మన ఉద్యమం నుండి దిగజారిపోయినటువంటి కామ్రేడ్స్....... అందరి విషయంలో లేదా చాలా మంది విషయంలో చేసేటటువంటి కామెంట్ ఏదైతే వుందో అది మార్క్సిస్టు గతితర్కాన్ని మెకానికల్‌గా అర్థం చేసుకోవడం అవుతుంది. కమ్యూనిస్టు పార్టీ యొక్క రోల్ (పాత్ర)ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం అవుతుంది. కాబట్టి ఈ బలహీనత మన పార్టీలో అక్కడక్కడ వుంది. ఈ తప్పుడు అవగాహన మార్క్సిస్టు డైలెక్టికల్స్‌ను తప్పుగా అర్థం చేసుకునేటటువంటిది మెకానికల్‌గా అర్థం చేసుకునేటటువంటిది...... సాధారణ ప్రజల్ని, నిరాయుధులైన ప్రజల్ని కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దడమనేది మన బాధ్యత. ఈ దిగజారి పోయినటువంటి వారి సమస్యను చూసినప్పుడు, మన మన మాటల్లో కొంత మార్పు తెచ్చుకోవాల్సిన అవసరం వుంది. మన మాటల్లో ఒక లోపం ఏదో మేరకు కొనసాగుతోంది. అంటే మన బాధ్యతను మనం సీరియస్‌గా గుర్తించాలి. మనం మార్క్సిస్టు గతితర్కం యొక్క సారాన్ని సరిగ్గా అర్థం చేసుకుందాం. మనం మన ఉద్యమంలోకి వచ్చేటటువంటి శక్తుల్ని అత్యధికంగా నిలబెట్టుకుందాం. అందుకోసం ప్రయత్నం చేద్దాం.

కామ్రేడ్స్ శ్యామ్, మహేష్, మురళి, శ్రీకాంత్, ప్రకాష్, నవీన్, విజయ్, సురేష్, మధు, శ్యామ్, వెంకన్న.... ఈ నాయకత్వ క్యాడర్లందరిని స్ఫూర్తిగా తీసుకొని 225 మంది కామ్రేడ్స్ అందరినీ స్ఫూర్తిగా తీసుకొని... ఈ సందర్భంగా ఈ కామ్రేడ్స్‌లేని లోటును పూడ్చడానికి ఆ కామ్రేడ్స్ అందించినటువంటి అనుభవాల్ని, వాళ్ల గొప్పలక్షణాల్ని మనం పుణికి పుచ్చుకొని మన పార్టీని బలోపేతం చేద్దాం. మన ప్రజాసైన్యాన్ని బలోపేతం చేద్దాం. మన ప్రజాపునాదిని, ప్రజాసంఘాల్ని బలోపేతం చేద్దాం. మొత్తంగా మన ప్రజాయుద్ధాన్ని బలోపేతం చేసి సంఘటిత పరచుకుంటూ విస్తరింపజేద్దాం..... మనం శత్రువును మొత్తంగా అంతమొందించేటటువంటి లక్ష్యంతో పనిచేద్దాం. శత్రువు యొక్క వణకుపాటుని మనం వాడిని నిర్మూలించడానికి వినియోగించుకుందాం.... మనం పెద్ద నష్టాలు పొందినప్పటికీ మనం ఇంకా వందలాది, వేలాది పార్టీ సభ్యుల్ని సృష్టించడానికి చేసిన కృషి వుంది. వందలాది గెరిల్లాలను సృష్టించుకోవడానికి కావలసిన కృషి ముందే జరిగిపోయింది. మన ప్రజాపునాదిని కొంత రాజకీయంగా సరిదిద్దుకోగలిగితే పదులవేల మందిని మన ప్రజాసంఘాల్లో సమకూర్చుకునే పరిస్థితి వుంది. కాబట్టి మన భవిష్యత్తు తక్షణంగా గొప్పగానే వుంది. దీర్ఘకాలికంగా

*(కొరవ 14వ పేజీలో.....)*

*(13వ పేజీ తరువాయి.....)*

గొప్పగానే వుంది. శత్రువుకు తక్షణ పరిస్థితి గడ్డుగానే వుంది.

# నూతన ప్రజారాజ్యాధికారం నూతన విద్యావిధానాన్ని ఖాయం చేస్తుంది!

—ఎస్‌జడ్‌సి సందేశం

*[తొలి మొబైల్ అకడమిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సందేశం]*

*ప్రియమైన కామ్రేడ్స్!*

*లాల్‌సలామ్!!Ï*

ఈ రోజు ఎంతో సంతోషకరమైనది. ఎందుకంటే విప్లవోద్యమంలో మన విద్యను బోధించాలన్న చిరకాల స్వప్నం రూపుదాలుస్తున్న రోజిది. మరీ ముఖ్యంగా మన ఎస్‌జడ్‌సి 1997 నవంబర్‌లో ఈ విద్యా బోధనకై ఒక ప్రణాళికను సిద్ధం చేసినప్పటికీ అది ఆచరణలో కార్యరూపం తీసుకోవడానికి పట్టిన మూడేళ్లకాలం ఆవురావురుమంటూ ఎదురుచూసిన రోజిది. అందుకే ఇది ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని చెప్పుకోవచ్చు. ఈ గొప్ప చక్కని భవిష్యత్ కలిగిన కార్యసాఫల్యానికై తనకున్న సమయంలో ఎంతో శ్రమపడి పట్టుదలతో తమ అనుభవాలను మన సిద్ధాంతాన్ని రంగరించి పార్టీ కోరిన వెంటనే సిలబస్ తయారుచేసిన కామ్రేడ్స్‌కు, నిత్యం ప్రజల మధ్య ఆర్గనైజేషనల్ రంగంలోనే వుండాలని బలంగా కోరికలున్నప్పటికీ ఆ సిలబస్‌ను మన కామ్రేడ్స్‌కు బోధించాలన్న బాధ్యతలను పార్టీ అప్పగించిన వెంటనే సంతోషంగా స్వీకరించి ఉపాధ్యాయులుగా ముందుకొచ్చిన కామ్రేడ్స్‌కు, విద్య నేర్చుకోవాలన్న దృఢసంకల్పంతో ఈనాటి మన పాఠశాలకు చేరుకున్న విద్యార్థి కామ్రేడ్స్‌కు, పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించి కొనసాగిస్తున్న స్థానిక కామ్రేడ్స్‌కు ముందుగా ఎస్‌జడ్‌సి తన హృదయపూర్వక విప్లవాభివందనాలు తెలియజేస్తుంది.

*కామ్రేడ్స్!*

భారత దేశంలోని పేద ప్రజలకు విద్యనేర్చుకొనే అవకాశాలు లేవనే చెప్పుకోవాలి. దోపిడీ ప్రభుత్వం 14 సంవత్సరాల లోపు పిల్లలందరికి 'నిర్బంధ ఉచిత విద్య' నేర్పిస్తానని ఎంతగా రంకెలు వేస్తున్నప్పటికీ, గత 53 ఏళ్లల్లో విద్యాబోధనలో ఎలాంటి మౌలికమైన మార్పు రాలేదనే చెప్పుకోవాలి. ఇది ఈ వ్యవస్థను పట్టి పీడిస్తున్న దీర్ఘకాల రుగ్మత. అర్ధవలస-అర్ధభూస్వామ్య లక్షణాలను కలిగి వున్న ఈ దేశంలో దానికి కావాల్సినంత పునాది వుంది. పేదలకు పూటగడవడమే గండంగా వుంటే, తమ పసిబిడ్డల చేతుల్లో పలక-బలపం పెట్టి ఏ తల్లి తండ్రులు వారిని బడికి పంపగలరు? లేత రెక్కల, పాలబుగ్గల చిన్నారి బాలలు విద్యనభ్యసించాలని ఈనాటి తల్లిదండ్రులు ఎంతో విలవిలలాడుతున్నా ఆకలి పేదరికం ఆవరించివున్న దోపిడీ కాలంలో వారి ఆశలు ఎలా తీరుతాయి? 'మూడేళ్ల పిల్ల ముంతకాసర' అన్నట్టు, బుద్దొచ్చిన పిల్లలు, గొడ్లుకాయనో, చేపలు పట్టనో, అరక పట్టనో, అడవిలో పూలేరడానికో, గడ్డలు తవ్వడానికో పోతేగానీ డొక్క నిండని ఈ నికృష్ట వ్యవస్థలో వేడినీళ్లకు చన్నీళ్లలా లేలేత రెక్కల కష్టం కూడా తోడవుతే తప్ప రోజుగడవని గ్రామాల్లో ప్రభుత్వం ఎన్ని ఆర్భాట పథకాలను ప్రవేశపెట్టినా, పేదల నోటికి బుక్కందనిదే వారి బిడ్డలకు విద్యా బోధన ఎలా ఒంటబడతాయో తెలివి వున్నవారు తప్ప ఆలోచించలేని సమస్య ఇది. 'పూట బత్యం-పుల్లవెలుగు' కుటుంబాల నుండే విప్లవోద్యమంలోకి వచ్చిన మెజార్టీ మన గెరిల్లా కామ్రేడ్స్ కూడా విద్యకు నోచుకోనివారే. ఈ వ్యవస్థలో విద్య నేర్చుకోకపోవడం చిన్న పిల్లల తప్పుగానో, నేర్పించకపోవడం పెద్దల నేరంగానో భావిస్తే పొరపాటవుతుంది. సామాజిక విద్యకు ఈ దోపిడీ వ్యవస్థలో అవకాశాలు లేకపోవడమే అవిద్యకు అసలైన కారణం. ప్రజలు పేదరికంలో కొట్టుమిట్టాడుతుండడమె అవిద్యకు నిజమైన మూలం. కాబట్టి ముందుగా పేదరికాన్ని నిర్మూలించాలి. పేదరికాన్ని నిర్మూలించాలంటే ఈ దేశంలో దున్నేవానికే భూమి లభించాలి. తద్వారా మనిషి కనీసావసరాలు ముందు తీరుతాయి. ఇది జరగాలంటే, మన విప్లవం జయప్రదంగావాలి. మన విప్లవం జయించాలంటే విప్లవిస్తూనే విద్య నేర్చుకోవాలి. ఇది తప్పదు. ఇప్పుడు మీరు చేస్తున్నదిదే. మనమందరం చేస్తున్నదిదే.

విప్లవిస్తూ మనం విద్య నేర్చుకోవడం ఏ మాత్రం సాధారణ విషయం కాదని మాటల్లో చెప్పడమేగాదు - ఆచరణలో అనుభవిస్తున్నాం కూడా. మీరందరూ ఒక చేత్తో గన్ను పట్టి వ్యవస్థ సమూల మార్పుకై వీరోచితంగా పోరాడుతున్నారు. మరో పక్క దళాల్లో ప్లటూన్‌లలో మరో మాటలో చదువురాని ప్రతి కామ్రేడ్ తన గెరిల్లా జీవితంలో అత్యంత శ్రద్ధాసక్తులతో బలపం పట్టి అక్షరాలతో కుస్తీలు పడుతున్నారు. గెరిల్లా జీవితంలో చదువు నేర్చుకోవడానికి చాలా తక్కువ సమయమే చిక్కుతుంది. దళాల్లో మీరు సెంట్రీ డ్యూటీలు చేయాలి. మీరు తీవ్ర నిర్బంధం మధ్య ఊళ్లోకెళ్లి ప్రజలను కలవాలి. శత్రువు కళ్లుగప్పి ప్రజల సమస్యలు

---

దీర్ఘకాల పరిస్థితి గడ్డుగానే వుంది అనేది గుర్తించి ఈ విప్లవ యుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం అని శపథం చేస్తూ అందరం మన పార్టీ సమైక్యతను మన ఉద్యమ సమైక్యతను, రాజకీయాలకు ప్రాముఖ్యత ఇవ్వాలనేటువంటి దాన్ని మరింతగా గుర్తిస్తూ మనలో వున్నటువంటి లోపాలను, చిన్న పొరపాట్లను, పెద్ద పొరబాట్లను తొలగించుకుంటూ మనం అమరుల ఆశయాన్ని తుదకంటా కొనసాగిద్దామని శపథం చేద్దాం. ప్రజలను అందుకోసం సన్నద్ధపరచడానికి ఎంతటి త్యాగానికైనా, ఎంతటి కష్టాలకైనా, ఎంతటి శ్రమకైనా మనం వెరవకుండా పనిచేద్దాం అని మరోసారి శపథం చేస్తూ రెడ్‌శాల్యూట్స్!

* ***అమరులకు జోహార్లు!***

* ***అమరుల ఆశయాన్ని కొనసాగిద్దాం!!***

తెలుసుకోవాలి, వారితో పార్టీ కార్యక్రమాలు చర్చించాలి. వారికి రాజకీయాలు బోధించాలి. వారిని పోరాటాల్లోకి కూడగట్టాలి. మీరు శత్రువును మట్టిగరిపించే సైనిక చర్యల్లో పాల్గొనాలి. ఇది మీ ప్రధాన కార్యక్రమం. ఇది శక్తివంతంగా, చైతన్యవంతంగా చేయాలంటే మీరు విద్య నేర్చుకోవలసిన అవసరం సీరియస్‌గానే వుంది. అయితే మీరు మీ ప్రధాన కర్తవ్యాన్ని నెరవేరుస్తూనే విద్య నేర్చుకోవాలి. తప్పదు. అందుకు దొరుకుతున్న సమయం తక్కువ. కాబట్టి, మన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ మావో చెప్పినట్లు "మనం సమయాన్ని నిమ్మరసంలా పిండుకోవాలి". మనం ప్రజా గెరిల్లాలం, విప్లవకారులం. లక్ష్యం పట్ల స్పష్టత కలగడం ద్వారానే మనం పట్టుదలతో దేన్నైనా సాధించగలం.

ఇవాళ మన దళాల్లో మీకు సరైన ప్రాథమిక విద్య లభించడంలేదు. మీరు మార్క్సిస్టు రాజకీయాలనభ్యసిస్తున్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నేర్చుకుంటున్నారు. ఇందులో సందేహంలేదు. కానీ మీరు చదువు నేర్చుకోవడంలో రెండు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మొదటిది, మీకు పద్ధతి ప్రకారం బోధించే ఉపాధ్యాయులు దళాల్లో లేరు. తమ విప్లవ జీవితంలో కిందామీదా పడి అక్షరాలు గుణ్‌గుణాయించుకుంటూ పదాలు పేర్చుకొని వాక్యాలు చదవడం నేర్చుకున్న మీ దళ సహచరులే మీకు ఉపాధ్యాయులు. చదువు నేర్పడంలో వారికి ఎలాంటి శిక్షణనివ్వలేకపోయాం. వారు వారికి తెలిసిన, నేర్చుకున్న పద్ధతిలోనే ఇతరులకు చదువు చెప్పుతున్నారు. దీనితో సరైన పద్ధతి అలవడక మీరు అనేక అవస్థలు పడుతున్నారు. విద్య నేర్చుకోవడంలోని మెలకువలు మీకు తెలవకుండా మోటు పద్ధతుల్లోనే మీ శ్రమను వెచ్చిస్తున్నారు. యుద్ధరంగంలోని సైనికులకు తుపాకి కాల్చడం నుండి సైనిక తర్ఫీదుకు ఎంతటి అవసరం వుందో విద్య నభ్యసించడంలోనూ తర్ఫీదుకు అంతటి ప్రాముఖ్యత వుంది. ఇది మన పార్టీ గుర్తిస్తున్నప్పటికీ, తగిన అవకాశాలు లేనందున దీర్ఘకాలంగా ఈ విషయం వాయిదా పడుతూ వస్తుంది. రోజు రోజుకు మన గెరిల్లా బలగాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా బోధనను ఇంకా వాయిదా వేయలేనంతటి సీరియస్ పరిస్థితులు పార్టీ ముందుకు వచ్చినాయి. కాబట్టి, పార్టీ ఈరోజు అనేక కార్యక్రమాల మధ్య, ఒత్తిళ్లు-నిర్బంధం మధ్య మొబైల్ అకడమిక్ పాఠశాలను ప్రారంభించింది. దీని ద్వారా విద్యాబోధనలోని మెలకువలు, సులభంగా విద్యను నేర్చుకునే పద్ధతులు కొన్ని మీరు నేర్చుకోగలుగుతారు. ఇలా మీ మొదటి సమస్య పరిష్కరించడానికి ఈ పాఠశాల ద్వారా బీజాలు పడుతున్నాయి.

**ఇక రెండవ సమస్య :** మీరు మీ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారంతో, పాఠశాలల్లో వారు పిల్లలకు బోధించే పుస్తకాలను సేకరించుకొని విద్యను అభ్యసిస్తున్నారు. ఆ పుస్తకాలలో కామ్రేడ్ లెనిన్ చెప్పినట్టుగా పదింట తొమ్మిది వంతులు నిరుపయోగమైనది, అశాస్త్రీయమైనదే వుండి చిన్నారి మెదళ్లను మొద్దుబర్చేదే వుంటుంది. ఈ వ్యవస్థను కాపాడడానికే ఈ విద్య ప్రవేశపెట్టబడి బోధించపడుతుంది. ఆ విద్య ఈ వ్యవస్థకు సేవచేస్తుంది. ఏ వ్యవస్థలోని విద్యా ఆ వ్యవస్థకే సేవచేస్తుంది. బ్రిటీష్‌వాడు మన దండకారణ్యంలో వంద ఏళ్ల క్రితమే బళ్లు తెరిచాడు. అమ్మాయిల కోసం కూడా జగ్దల్‌పూర్‌లో విడిగా ఆనాడే ఓ బడి పెట్టాడు. అందులో వందేళ్ల క్రింద ఏ వర్గాల పిల్లలు చదువుకున్నారన్నది మనం చూడాలి. సంపన్న వర్గాల బిడ్డలే చదువుకొని వుంటారు. బ్రిటీష్‌వాడు మన బస్తర్‌లో కూడా ఆంగ్ల బోధనను ప్రవేశపెట్టాడు. మరీ దక్షిణాదికి దిగినప్పుడు కొద్దిగా తెలుగు-హిందీని అనుమతిచ్చాడు. ఆనాడు విద్యను ఈ దేశంలో వాడి అవసరాలకు తగిన విధంగా వాడు రూపొందించాడు. వాడి తర్వాత ఇక్కడి భూస్వామ్య-దళారి నిరంకుశ బూర్జువా వర్గాలు ఈ దేశ అధికారాన్ని చేబట్టినాయి. ఈ దేశంలోని ఈనాటి పాలకవర్గాలు ఇవే. వీరు తమ అవసరాలకు గానూ, తమ వ్యవస్థ భద్రతకుగానూ, తమ సేవకంకితమయ్యే విధంగా విద్యను తీర్చిదిద్దారు. ఇంతేగాదు, గత కొన్నేళ్లుగా సంఘ్‌పరివార్ యొక్క ప్రాబల్యం ఎలా పెరుగుతుందో సంస్కృతం ప్రాధాన్యతను అలా మళ్లీ తిరిగి పెరుగుతోంది. సంస్కృతం ఒక మృతభాష. ఒకనాడు రాజభాష. రాజరికానికి కాలం చెల్లిపోయింది. సంస్కృతానికి కాలం చెల్లిపోయింది. అయినా ప్రజలపై ఆ భాషను రుద్దడానికి దోపిడీ పాలకులు తెగపాట్లు పడుతున్నారు. ఒకప్పుడు ప్రజల భాషలను అణచివేసి ప్రాకృతాన్ని అణచివేసి సంస్కృతం రాజ్యమేలింది. సంస్కృతాన్ని భరించలేక భక్తి ఉద్యమాల రూపంలో కూడా వర్గ పోరాటాలు పెల్లుబికినాయి. ఎక్కడికక్కడే ప్రాంతీయ భాషలు వికసించినాయి. అలా గత 10, 12 వందల సంవత్సరాలుగా ప్రాంతీయ భాషలు వికాసంలోకి వచ్చినవి. మరోవైపు ప్రజల వందలాది భాషలు అనాదిగా కొనసాగుతున్నాయన్నది తెలిసినదే. అయినప్పటికీ, ఈనాటి దోపిడీ ప్రభుత్వ లెక్కల ప్రకారమే ప్రజల భాషలనేకం దినదినం అడుగంటిపోతున్నాయి. నేటికి ప్రజల భాషలనేకం లిపికి నోచుకోలేదు. అవి 'బోలి'లుగా పిలవబడు తున్నాయి. ప్రజల పట్ల పాలకుల ఘోరమైన నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్న వైనం ఇది. పట్టుమని పిడికెడు మంది మాట్లాడని సంస్కృతానికీ, పరాయి భాష అయిన ఆంగ్లానికీ ఈ దేశంలోని పాలకులు పెద్ద పీటవేస్తున్నారు. ఈ రెండు భాషలూ సాధారణ ప్రజలకు అవసరం లేనివే. మన దండకారణ్యంలోని బడి పిల్లలకు సంస్కృతీకరించిన హిందీని నేర్పిస్తున్నారు. ఈనాటి హిందీ మన భారతదేశంలోని ఏ సాధారణ ప్రజల ప్రాచీన భాషగాదు. అదిమన గోండుల భాష అసలేగాదు. మీరు అడుక్కున్న పుస్తకాల్లో ఆ భాషతో కుస్తీలు పడుతున్నారు. అశాస్త్రీయమైన నిరుపయోగమైన, విద్యను పరాయి భాషలో మీరు నేర్చుకోవడం బాధాకరమైన విషయం. ఈ దోపిడీ వ్యవస్థ వున్నంత కాలం ఇది భరించాలి.

మనం ఈ దోపిడీ వ్యవస్థ నిర్మూలనకై పోరాడుతున్నాం. ప్రజల రాజ్యాధికారం కోసం పోరాడుతున్నాం. దండకారణ్య విముక్తి ప్రాంతానికై ఉద్యమిస్తున్నాం. ప్రజల రాజ్యాధికారం క్రమ క్రమంగా నెలకొంటోంది. ఇక్కడ ప్రజా రాజ్యాధికార సంస్థలు ప్రాథమిక స్థాయిలో ఉనికిలోకి వస్తున్నాయి. వీటన్నిటికీ ప్రతిబింబంగానే నూతన విద్యా వ్యవస్థకు కూడా మన ఈ పాఠశాల ద్వారా బీజాలు పడుతున్నాయి. యిక్కడ శాస్త్రీయమైన, ప్రస్తుతం మనకు ఉపయోగకరమైన విద్య నభ్యసించడానికి మీకు వీలవుతుంది. ఇలా మీరు మీ రెండవ సమస్యను పరిష్కరించుకోగలుగుతారు.

ఇక్కడే మరో ముఖ్యమైన అంశాన్ని కూడా చూద్దాం. మన పాఠశాల గోండీ పాఠశాల. ఇక్కడ గోండీలోనే పాఠాలు

బోధించబడతాయి. ఇది చారిత్రాత్మకమైనది. చరిత్రలో ఒక గొప్ప మార్పుగానే దీనిని చెప్పుకోవాలి. ఇది నూతన ప్రజాస్వామిక విద్య. మన దండకారణ్యంలోని బడి పిల్లలకు తమ మాతృభాష అయిన గోండీలోనే విద్య నేర్పడమనే బృహత్ కార్యక్రమం, ముందు మన ప్రజా గెరిల్లాలకు బోధించడం ద్వారా ప్రారంభమవుతుంది. ఇది రేపు రేపు ఇంకా విస్తృతమవుతుంది. ఇది మన పోరాటంతో లంకె వేయబడింది. ప్రజల రాజ్యాధికారంతో ముడి పడింది. ఒకటి మరొక దానితో విడదీయరానిది. ఒకటి మరొక దానిని తీవ్రంగా ప్రభావితం చేసే అంశాలు ఇవి రెండు. ఒకటి లేకుండా మరొకటి వుండదు. కాబట్టి రాజ్యాధికారం కోసం మనం ఎంత గట్టిగా పోరాడితే అంత గట్టిగా మన విద్య నిలబడుతుంది. అభివృద్ధి చెందుతుంది. గత 20 యేళ్ల పోరాట ఫలితంగానే ఇవాళ మొబైల్ అకడమిక్ స్కూల్ (మాస్ - MAS) ఏర్పడింది. ఇది నిరాకరించ వీలులేని సత్యం. మనం శత్రువును చావు దెబ్బ తీస్తూ రాజ్యాధికారాన్ని క్రమ క్రమంగా ఖాయం చేసుకోవడం ద్వారానే 'మొబైల్' అనే పదం కూడా తన అస్థిత్వాన్ని కోల్పోయి, శాశ్వత పాఠశాలలు నెలకొంటాయి. ఆ క్రమంలోనే మన గోండీ మరింత సమగ్రంగా వికసించి నూతన భాషాభివృద్ధి కూడా జరిగి తీరుతుంది. అయితే, లిపిలేని గోండీని అప్పటి వరకు యితర లిపుల సహాయంతో నేర్చుకుందాం. ఇది అత్యంత బాధాకరమే అయినప్పటికీ మనమున్న స్థితిలో ఇది కొంతకాలం తప్పదు.

పైన చెప్పినట్టుగా ప్రజలకు విద్య నేర్పడమనే బృహత్ కార్యక్రమం ముందు గెరిల్లాలకు బోధించడం ద్వారా ప్రారంభమవుతుంది. ఇది ఒక ప్రారంభం మాత్రమే. ప్రతి ప్రారంభం ఒక కష్టం, ఇది అన్ని విజ్ఞాన శాస్త్రాలకు వర్తిస్తుంది అన్నాడు మార్క్స్. ఎంతటి కష్టమైనా పట్టుదల వుంటే అధిగమించ గలం అన్నాడు మావో. సమస్యలోని ఒక పార్శ్వాన్ని గట్టెక్కించడానికి మాత్రమే ఈ పాఠశాల ప్రారంభం ప్రయత్నిస్తుంది. మరో విశాల పార్శ్వం గట్టెక్కాల్సి వుంది. దండకారణ్యంలోని ప్రజా గెరిల్లాలు-ప్రజలు అనే రెండంగాలలో ప్రజా గెరిల్లాల విద్యకు (మాస్-MAS) మన పాఠశాల ద్వారా బీజాలు పడుతున్నాయి. ప్రజలు అనే విశాల భాగానికి ఇంకా మనం విస్తరించాల్సే వుంది. ప్రజలకు విద్య నేర్పాలనే మన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభమై గత మూడేళ్లుగా నడుస్తున్నప్పటికీ అవి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. మన ప్రజా పోరాటాల అణచివేతకు దోపిడీ ప్రభుత్వాలు చేపడుతున్న తీవ్ర నిర్బంధ విధానాలు మన ప్రజల విద్యకు తీవ్ర ఆటంకంగా పరిణ మిస్తున్నాయి. విప్లవ సానుభూతి పరులు, ప్రజా సేవనాశించే ప్రజాస్వామ్య శక్తులు మన పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేయడానికి అక్కడక్కడ ఇష్టపడుతూ ముందుకు వస్తున్నప్పటికీ పోలీసు నిర్బంధ విధానాలు వారిని ఆటంకపరుస్తున్నవి. అంటే ఈనాటి దోపిడీ ప్రభుత్వ అధికారం మన ప్రజల విద్యను అడ్డగిస్తుంది. మనం పోరాడి ఈ అడ్డంకిని తొలగించాలి. ప్రజాయుద్ధం ద్వారా తొలగించాలి. ప్రజలే ప్రజల విద్యకు దారులు సుగమం చేసుకోవాలి. అప్పుడే ప్రజల విద్యకు గ్యారంటీ వుంటుంది. అంతేగానీ, ఇవాళ ఈ దోపిడీ ప్రభుత్వాలు ప్రకటిస్తున్న "విద్యా గ్యారంటీ పథకాల" ద్వారానో "పఢ్నా-బఢ్నా" (చదవాలి-ఎదగాలి) సర్కారీ ఆందోళనల ద్వారానో ప్రజలకు విద్య లభిస్తుందనుకోవడం ఒక పెద్ద భ్రమే కాగలదు. ఈ విషయం మనం అర్థం చేసుకుంటున్నంత స్పష్టంగా మన ప్రాంతంలోని రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితర ఉద్యోగులు, బుద్ధిజీవులకు మనం అర్థం చేయించాలి.

ఇక్కడ మీరు నెల రోజుల్లో మన `మాస్' ద్వారా పూర్తి విద్యనభ్యసించలేరు. మీరు దళాల్లో మరింత లోతుగా అధ్యయనం చేయడానికి 'మాస్‌లో' బోధించే పాఠాలు దారిని చూపగలవు. పాఠశాలలో మీరు శ్రద్ధగా నేర్చుకోండి. మీకు తెలిసిన అనేక విషయాలను మీ ఉపాధ్యాయులకు చెప్పండి. విద్యార్థి-ఉపాధ్యాయ చర్చల ద్వారా అనేకానేక విషయాలను కొత్త కొత్తవి నేర్చుకోగలరు. ఇప్పుడు మీకు మీ పాఠశాలలో బేసిక్ కోర్సుగా భాషశాస్త్రం, గణితం, మానవ విజ్ఞానశాస్త్రం, ప్రభుత్వ పాలన బోధిస్తున్నారు. ఈ పుస్తకాలలో మన ప్రజల సంప్రదాయాలు, విధానాలు పూర్తిగా చోటుచేసుకోకపోవచ్చు. భాషలో స్థానిక భాషా వ్యాకరణం పూర్తిగా పొందుపరచకపోవచ్చు. సిలబస్ రూపొందించడంలో ఈ సమస్య వుంది. దానిని పోగొట్టాలంటే, విద్యార్థులు తమకు తెలిసిన అన్ని విషయాలు ఉపాధ్యాయులకు చెప్పి పాఠ్యాంశాలకు జోడించడం ద్వారానే అవి సమగ్రమవుతాయి. ఈ పనిని ఉపాధ్యాయులు, విద్యార్థుల నుండి అనేక విషయాలను రాబట్టగలిగినప్పుడే సాధ్యమవుతుంది. ఈ పని మీరు చేస్తారని మన కమిటీ పూర్తిగా విశ్వసిస్తుంది. పాఠ్యాంశాలను పాఠశాలలో బోధించడంతోనే చదువు నేర్చుకోవడం పూర్తిగాదు. ఇది ఒక ప్రారంభమవుతుంది. ఆ పుస్తకాలను మీ వెంట పెట్టుకొని మీకు వాటిపై పట్టు వచ్చేవరకు అధ్యయనం చేయడం ద్వారానే మీరు వాటిని పూర్తిగా అర్థం చేసుకోగలుగుతారు. అప్పుడే మీరు ఈ విషయాల్లో ఉత్తీర్ణులైనట్టవుతుంది. నూతన విద్య నేర్చుకోగలం -ఉత్తీర్ణులం కాగలం అన్న దృఢ విశ్వాసంతో పురోగమించండి !

ఈ రోజు మన నూతన పాఠశాలలో మీకు బోధిస్తున్న ప్రాథమిక విషయాలను మీరు శ్రద్ధగా అధ్యయనం చేయడం అత్యావశ్యకం. మీరు కామ్రేడ్ మావో చెప్పినట్లు "ప్రాథమిక విద్య పొందిన తర్వాత రాజకీయాలు, సైనికశాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి ఇష్టమైన శాఖను దేన్నైనా అధ్యయనం చేయగలుగుతారు. లేనిచోవిలువైన అనుభవాన్ని కలిగి వుండి కూడా సిద్ధాంతాన్ని ఎప్పటికీ అధ్యయనం చేయలేరు". కాబట్టి ముందుగా మీరు ఈ ప్రాథమిక విషయాలు నేర్చుకోవాలి. ఇవి ఎంత లోతుగా, సమగ్రంగా అర్థం చేసుకుంటే మీరు మన 'స్కోప్' ద్వారా అందించబడుతున్న విషయాలను అంత చక్కగా అర్థం చేసుకోగలరు. వీటన్నింటి ప్రభావం మీ నిత్య జీవితంలో ఆర్గనైజేషన్‌పై స్పష్టంగా వుండగలదు. మీరు ప్రజలకు ప్రతిభావంతంగా రాజకీయాలు బోధించగలరు. అధ్యయన లోపంతో ఆచరణలో చోటుచేసుకుంటున్న దుష్పరి ణామాలను దూరం చేసుకోవడానికి ఈ పాఠశాల తోడ్పడాలి.

*కామ్రేడ్స్ !*

తీవ్ర నిర్బంధం మధ్య మీరు మాస్ జరుపుకుంటున్నారు.

*(కొరవ 17 పేజీలో......)*

# దండకారణ్య విప్లవోద్యమ చరిత్రలో మరో ముందడుగు: తొలి పాఠశాలలో నూతన విద్యాభ్యాసం సఫలం !!

దండకారణ్య విప్లవోద్యమంలో ఏనాటికానాడు వినూతన విషయాలు ఉనికిలోకి వస్తూ ప్రజలను-గెరిల్లాలను మరింత మరింతగా చైతన్యపరుస్తున్నాయి. యుద్ధం ద్వారానే యుద్ధాన్ని నేర్చుకోవడం, దోపిడీ పాలకవర్గాలు సాగించే యుద్ధాన్ని ప్రజాయుద్ధం ద్వారానే ఓడించడమే దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథా యొక్క అర్థం. దీనికి పాఠశాల విద్యను జోడించడం కూడా అనివార్యం, ఆవశ్యం. విద్యాభ్యాసం ద్వారా రైతాంగ గెరిల్లాలు, నిరక్షర గెరిల్లాలు యుద్ధ మాన్యువల్స్‌ను అధ్యయన చేయవచ్చు. అర్థం చేసుకోవచ్చు. మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అన్వయించడానికి కూడా పాఠశాల విద్య తోడ్పడుతుంది. అందుకుగాను పాఠశాల విద్యను నేర్చుకోవడానికి విప్లవోద్యమం ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుంది.

విప్లవోద్యమంలో సమీకృతులవుతూ వస్తున్న యువతీ యువకులు గత రెండు దశాబ్దాలుగా పార్టీ సభ్యులుగా, గెరిల్లా యోధులుగా, కమాండర్లుగా ఎదిగారు. వాళ్ళు నిత్యం శత్రు బలగాలతో భీకరంగా తలబడుతూనే ప్రజలను సంఘటితపరుస్తున్నారు. మరోవైపు పలకా, బలపం చేబట్టి 'అక్షర పోరు' చేస్తున్నారు. అయితే గెరిల్లా జీవితంలో ఊపిరి సల్పని పనుల నడుమ చదువుకై సమయాన్ని దొరికించుకోవడం ఓ సమస్యయితే, వాళ్లకు సక్రమంగా సరైన పద్ధతిలో చదువు నేర్పే టీచర్లు లేకపోవడం ఉద్యమం ఎదుర్కొంటున్న మరో సమస్య.

ఈ సమస్యను అధిగమించడానికి ఉద్యమ నాయకత్వం ముఖ్యంగా గత అయిదేళ్లుగా సీరియస్ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇంటి వద్ద ఎలాంటి స్కూలు చదువులకు నోచుకోకుండా ఉద్యమంలోకి వచ్చి మార్క్సిజాన్ని నేర్చుకొని ఆచరణతో సిద్ధాంతాన్ని మేళవించడంలో కామ్రేడ్స్ ఎదుర్కొంటున్న సమస్యను, రైతాంగ నేపథ్యం నుండి విప్లవోద్యమంలో చేరిన కామ్రేడ్స్, నాయకత్వ బాధ్యతలను నిర్వహించడంలో స్కూలు చదువులు లేనందున ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ముందుకు వచ్చింది. వీటన్నింటి పరిష్కారం కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినప్పటికీ అందులోనూ అనేక యిబ్బందులు ఎదురయ్యాయి. సిలబస్‌ను రూపొందించడంలో తొలి ఇబ్బంది ఎదురయ్యింది. ఉద్యమానికి విభిన్న స్థాయిల్లో నాయకత్వం వహిస్తూ, శత్రు బలగాలతో సాగే సమరాలకు నాయకత్వం వహిస్తున్న కామ్రేడ్లే సిలబస్‌ను రూపొందించే కర్తవ్యాన్ని తమ భుజాన వేసుకున్నారు. అక్షరాలా ఒక చేత్తో గన్నూ, మరో చేత్తో పెన్నూ చేబూనిన ప్రియతమ సహచరుడు కామ్రేడ్ విక్రమ్ తనకప్పగించిన సిలబస్ రూపొందించే కర్తవ్యాన్ని ఓ మేరకు పూర్తి చేసి, ఈలోగా గెరిల్లా బలగాలను సాయుధం చేసే కర్తవ్యాన్ని పూర్తి చేసే క్రమంలో ఛురియా పోలీస్‌స్టేషన్‌పై జరిపిన దాడిలో అమరుడు కావడం ఈ ప్రయత్నాలకు తీరని విఘాతం. అయితే యుద్ధం మధ్యనే ఎట్లాగయితే ప్రజారాజ్యాధికారం పురుడుపోసుకుంటుందో అట్లానే నూతన విద్యావిధానం కూడా యుద్ధం మధ్యనే ఆవిష్కరించబడుతోంది.

ఇలా మొదలయిన ప్రయత్నాలకు, అనేక బాల్యారిష్టాల్ని అధిగమించాకగానీ ఒక నిర్దిష్టమైన రూపం ఏర్పడలేదు. ఎలాగైతేనేం ఇరవైయేళ్ల ఉద్యమ చరిత్రలో మొట్టమొదటిసారిగా 'మొబైల్ అకాడమిక్ స్కూల్ (MAS-మాస్)' 21వ శతాబ్దిలోని తొలి సంవత్సరపు ఆగస్టు నెలలో ప్రారంభమయింది. 20 సంవత్సరాల సంఘటిత ఉద్యమంలో ఇదో చారిత్రాత్మకమైన మైలురాయి. ఆగస్టు 10 ఉదయం పది గంటలకు దాదాపు 6-7 డజన్ల గెరిల్లా యోధులు బార్లు తీరి నిలబడగా, ఈ స్కూలుకు విద్యార్థినిగా వచ్చిన కామ్రేడ్ విమల జండా ఎగురవేయడంతో స్కూలు లాంఛనంగా ప్రారంభమైంది. మొత్తం ముప్పై రెండు మంది విద్యార్థులలో సరిగ్గా 'ఆకాశంలో సగం' తీరులో 16 మంది మహిళా విద్యార్థులే! కొయ్యూరు అమరుల ఆశయాలను కొనసాగిస్తామన్న స్ఫూర్తితో మొత్తం కమ్యూన్‌కు "కొయ్యూరు అమరుల కమ్యూన్"గా పేరు పెట్టుకున్నారు. ఆయుధాలు చేబూని, త్యాగాలు చేస్తూ ఉద్యమాన్ని పురోగమింపజేస్తున్న గెరిల్లాలకు అక్షరాభ్యాసం చేయించి ప్రాథమిక చదువులో నిష్ణాతులుగా చేయాలని కలలుగని, తన కలలకు రూపునిచ్చే కృషిచేస్తూనే అసువులు బాసిన సాహసిక యోధుడూ, టీచరూ అయిన కామ్రేడ్ విక్రమ్ అమరత్వాన్ని ఎత్తిపడుతూ విద్యార్థులు తమ తరగతి గదికి ఆయన పేరే పెట్టుకున్నారు. ఒకవైపు కామ్రేడ్ విక్రమ్ ఫోటో, మరోవైపు కార్మికవర్గ మహోపాధ్యాయుడు మార్క్స్ చిత్రపటం, కొయ్యూరు అమరుల త్యాగ సాంప్రదాయాన్ని కొనసాగిస్తామన్న పోస్టరు, అన్నీ విద్యార్థులకు, టీచర్లకు అడుగడుగునా విప్లవ స్ఫూర్తినిచ్చాయి.

మొబైల్ అకడమిక్ స్కూల్‌గా నెలరోజులు సాగిన ప్రాథమిక పాఠశాలలో 4 విషయాలు తొలి కోర్సుగా బోధించారు. భాషా బోధన, లెక్కలు, రాజ్యాంగయంత్రం మరియు మానవ విజ్ఞాన శాస్త్రాలను బోధించారు. విప్లవోద్యమంలో సుదీర్ఘ అనుభవం కలిగిన కామ్రేడ్స్ ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి ఈ విషయాలను

---

*(16వ పేజీ తరువాయి..... )*

అన్ని జాగ్రత్తలు తీసుకోండి. శత్రువు దాడిచేస్తే ధైర్యంగా ప్రతిఘటించండి. అవసరమైతే ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మీ క్యాంపును మార్చుకోండి. నెల రోజుల ప్రోగ్రాం జయప్రదంగా ముగించుకుంటారని కమిటీ ఆశిస్తుంది.

**విప్లవాభినందలతో**
**దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ**
**భారత కమ్యూనిస్టు పార్టీ (మా-లె)(పీపుల్స్‌వార్)**

బోధించడం ఎంతో ఉపయోగపడింది. ఉపాధ్యాయునికి - విద్యార్థులకు మధ్య వుండాల్సిన ప్రజాస్వామిక సంబంధాలు నిజంగా ఆ నెల రోజులు ఆచరణలో వాస్తవంగా అమలై బూర్జువా పాఠశాలలో విద్యార్థుల పట్ల ఆధిపత్య భావంతో వ్యవహరించే ఉపాధ్యాయుల ధోరణికి అడుగడుగునా ఒక స్పష్టమైన వ్యత్యాసంగా నిలిచాయి.

పాఠశాలలో ఒక చేత్తో ఆయుధం మరో చేత్తో పుస్తకం పట్టుకొని చదువుకోవడానికై ప్రతి గెరిల్లా చూపిన ఆసక్తి ఎంతో గొప్పదైనది. తను రోజువారి దళ జీవితంలో చదువు నేర్చుకోవడంలో అనేక సాధకబాధకాలను అనుభవిస్తున్న గెరిల్లాలు పాఠశాలలో వారికి దొరికిన నెల రోజుల్లో ఎంతో ఆరాటంగా నేర్చుకొన్నారు. తమతో రోజువారి జీవితంలో శత్రువుతో పోరాడుతూ రాజకీయ, నిర్మాణ, సైనిక కర్తవ్యాలు నెరవేర్చేవారే ఉపాధ్యాయులు గావడంతో మనసు విప్పి తమ భావాలను స్వేచ్ఛగా ప్రతి గెరిల్లా వ్యక్తం చేసి కామ్రేడ్లీ సంబంధాల గొప్పతనాన్ని నిరూపించారు.

చివరన పాఠశాలలో జరిగిన సమీక్షా సమావేశంలో ఉపాధ్యాయులు ముగ్గురు-విద్యార్థులు 32 మందితోపాటు పాఠశాల నిర్వాహకులు కూడా పాల్గొన్నారు. సమీక్షా సమావేశం నిర్మొహమాటంగా సాగింది. విద్యార్థులు సుస్పష్టంగా నిర్వహకులపై-ఉపాధ్యాయులపై తమ విమర్శలు-అభిప్రాయాలు మాట్లాడారు. 20 సంవత్సరాల విప్లవజీవితంలో గెరిల్లాలుగానే అనుభవం గడించిన కామ్రేడ్స్ పార్టీ నిర్ణయానుసారం తొలిసారిగా ఉపాధ్యాయ బాధ్యతలు నిర్వహించడంతో, వారు ఎదుర్కొన్న సమస్యలను కూడా విద్యార్థుల ముందుంచారు. విద్యా బోధనలో వారినుండి జరిగిన కొన్ని లోపాలపై ఆత్మ పరిశీలన చేసుకున్నారు. నిర్వాహకులు కూడా విద్యార్థుల అభిప్రాయాలను - విమర్శలను స్వీకరించారు.

నెలరోజుల పాఠశాలలో సాంస్కృతిక కార్యకలాపాలు ఒక ప్రత్యేక ఆకర్షణీయ విజ్ఞానదాయక కార్యక్రమంగా సాగినాయి. పాఠశాలలో బోధించిన అంశాలపై ఆధారపడి సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించడం ఒక విశేషం. పాఠశాలలో అర్థం కాని కొన్ని విషయాలను నాటకాల ద్వారా ప్రదర్శించి విద్యార్థులకు తోడ్పడినారు. ప్రతిరోజు ఉదయం 5-15కు నిద్రలేచే గెరిల్లాలు రాత్రి 9 గంటల వరకు విద్యాభ్యాసంలో నిమగ్నమయ్యేవారు. ఆ తర్వాత, యుద్ధం మధ్య జరుగుతున్న పాఠశాల రక్షణ బాధ్యతల్లో భాగంగా తెల్లవార్లు వంతులవారిగా సెంట్రీలు చేసేవారు. "విద్యార్థులే - సైనికులు; విద్యార్థులే - కళాకారులు; విద్యార్థులే - బోధకులు"గా కూడా ఆ నెల రోజుల పాఠశాలలో బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీ ఇచ్చిన ప్రత్యేక పిలుపుపై పాఠశాలకు హాజరై విద్య నేర్చుకుంటున్న తమ తోటి గెరిల్లాలకు పొద్దంతా రక్షణ బాధ్యతల్లో సహకరించడానికి, వారికి తిండి సమకూర్చడానికి 35 మంది గెరిల్లాలు హాజరైనారు. వీరు పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొని పాఠశాల జయప్రదమవడానికి శక్తి వంచన లేకుండా కృషిచేశారు. విద్య-సాంస్కృతిక-క్రీడలలో విద్యార్థులకు తోడ్పడినారు. వీరూ కొన్ని సందర్భాలలో విద్యార్థులైనారు.

విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యల్లో భాషా బోధన గూర్చి కొంత చెప్పుకోవాలి. విద్యార్థులందరూ గోండీ భాషీయులు. పాఠశాలలో వారు అనివార్యంగా నేర్చుకోవలసిన లిపి హిందీ లేదా తెలుగు భాషా లిపులే. గోండీకి లిపి లేని ఫలితంగా ఆ భాషల్లోని లిపినే వినియోగించుకోవలసి రావడం 'దురదృష్టం'. ఇది ఇలా వుంటే గోండీ వ్యాకరణాన్ని సకాలంలో అధ్యయనం చేయని ఫలితంగా సిలబస్ రూపొందించడంలో తెలుగు-హిందీ భాషలపైనే ఆధారపడి రూపొందించే సరికి తమదైన గోండీలో సారూప్యత గల అంశాలను నేర్చుకోవడంలో విద్యార్థులు ఇబ్బందిపడ్డారు. కాబట్టి విద్యార్థులకు గోండి భాష నేర్పించడానికి కృషి చేయాలన్న విషయం ముందుకు వచ్చింది. ❖

---

*(20వ పేజీ తరువాయి.......)*

సడలకుండా చూడడం, ఆ అడవుల నుండి బహుళజాతి కార్పోరేషన్‌లు కలపనెంత హరించివేసినా ప్రజలు ప్రేక్షకులుగా వుండిపోవడమే వారు నిజంగా కోరుకునేదీ, అమలు చేస్తున్నదీ. దీనికి భిన్నంగా విప్లవోద్యమం జంగల్ బచావో కమిటీలను నిర్మిస్తోంది.

దండకారణ్యంలోని అనేక గ్రామాలలో నిజమైన ప్రజల భాగస్వామ్యంతో ఈ కమిటీలు ఏర్పడుతున్నవి. ఇందులో ప్రజావ్యతిరేక శక్తులకు (భూస్వామ్య పెత్తందార్లకు) స్థానముండదు. పీడిత ప్రజలు సమిష్టిగా చర్చించుకొని పొదుపుగా తమ అవసరాలను ఎప్పటివలెనే అడవులనుండి తీర్చుకుంటున్నారు. వ్యవసాయ అవసరాలకోసం నూతనంగా అడవులను సాగులోకి తెచ్చుకోవడానికి ముందు గ్రామంలో గల భూముల వివరాలు సేకరించి భూపంపకాలకు పూనుకుంటున్నారు. అయినప్పటికీ, భూమి సరిపడని కుటుంబాలకు అటవీ భూములను పరిమితంగా సాగులోకి తెచ్చుకోవడాన్ని అనుమతిస్తున్నారు. దీనికితోడు ఆదివాసీ రైతాంగం స్థిరవ్యవసాయం చేబట్టడానికి, ఉత్పత్తిని పెంచుకొనేటట్టు మెరుగైన వ్యవసాయిక విధానం అలవరచుకునేట్లు చేయడానికి విప్లవోద్యమం దృష్టిపెట్టి కార్యక్రమాలు చేబడుతోంది. ఇలాంటి నేపథ్యంలో అడవి మాఫియా హరించి వేస్తున్న తమ అడవులను కాపాడుకోవడానికి, అలాగే ప్రభుత్వం యథేచ్ఛగా అడవులను నిర్మూలించి సొమ్ము చేసుకోవడాన్ని నిలిపివేయడం లక్ష్యంగా జంగల్ బచావో కమిటీలు ఏర్పడుతున్నవి. ఇవి నిజమైన ప్రజా (విప్లవ) సంస్థలు. అడవులపై ఆదివాసులకే సర్వాధికారాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నవికూడా. ముఖ్యంగా స్థానిక ప్రజల నుండే ఏర్పడుతున్నవి. నేడు అడవులపై జరుగుతున్న ప్రపంచ వ్యాపారాన్ని అరికట్టి అడవులను ప్రజావసరాలకోసం పర్యావరణ భద్రత, సమతుల్యం కోసం నిలిపివుంచే విప్లవాత్మక మార్పులు ఇవే తేగలవు.

జంగల్ బచావో కమిటీలను దెబ్బతీయడమే ప్రపంచ బ్యాంకు ఆదేశాలపై ప్రభుత్వం ఏర్పరుస్తున్న వన సంరక్షణ సమితులు ఏకైక కర్తవ్యం. అందుకే మనం వనసంరక్షణ సమితులను ఓడిద్దాం. వాటి కుట్రలను ఎండగడుదాం. అడవిపై సర్వాధికారాలు ఆదివాసులదేనన్న నినాదాన్ని వాస్తవం చేద్దాం!

# “అడవులపై ఆదివాసులకే సర్వాధికారాలు” - ఇది నేటి విప్లవ నినాదం!

# దోపిడీ ప్రభుత్వ వన సంరక్షణ సమితులు ప్రపంచ బ్యాంకు సృష్టే

వన సంరక్షణ సమితుల గూర్చి ఈ మధ్య చాలా తరచుగా వింటున్నాం. పశ్చిమబెంగాల్ నుండి జమ్మూకాశ్మీర్ వరకు వీటి నిర్మాణం గూర్చి గోరంతలు కొండంతలు చేస్తూ పాలకవర్గాలు డబ్బా కొట్టుకోవడాన్ని కూడా చూస్తున్నాం. మరీ ముఖ్యంగా విప్లవోద్యమాలు కొనసాగుతున్న ఆంధ్రఉత్తర తెలంగాణా, దండకారణ్యం లాంటి గ్రామాల్లో వీటిని ఆకాశానికెత్తుతున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీటిని గూర్చి ప్రచారం చేయడంలో ఒకడిని మించి మరొకడు పోటీపడుతున్నారు. కానీ, వీరిద్దరూ ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ ద్రవ్యనిధిల పెంపుడు కుక్కలుగా ముందుకు వస్తున్న విషయం మనం మర్చిపోవద్దు.

రాష్ట్రాలను తాకట్టు పెట్టి అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నుండి అప్పులు తెస్తున్న ముఖ్యమంత్రులందరిలో కడుదిట్టలుగా పలు సంస్కరణలను అర్థంటుగా ఆర్భాటంతో మొదలు పెట్టి ప్రజలను పక్కదార్లు పట్టించడంలో వీరు ముందే వున్నారు. తాము ప్రవేశపెట్టిన పథకాలను ‘మీడియా’ ద్వారా ప్రచారం చేసుకోవడంలో వీరిరువురిది అందెవేసిన చెయ్యేననడంలో ఎలాంటి సందేహం లేదు. ‘జన్మభూమి’ కార్యక్రమాలతో ఉబ్బి తబ్బిబ్బవుతున్న ‘నాయుడు’ ‘గ్రామస్వరాజ్’ గాంధీ కలల అమలులో దేశంలోనే ముందున్నానని మురిసిపోతున్న ‘సింగ్’ల ద్వయాన్ని అంతర్జాతీయ వేదికల మీదికి ఆహ్వానించడం, అవార్డులు ప్రకటించడం, బిల్‌ల ‘జంట’ (క్లింటన్-గేట్స్) మెచ్చుకోవడం జగమెరిగినదే. వీరి మోసాలను, చిట్కాలను ప్రజాస్వామ్యం పేరుతో అమలు చేస్తున్న వీరి ప్రజావ్యతిరేక విధానాలన్నింటిని ఎండగట్టిప్రజలను చైతన్యవంతులను చేయడంలో నిజమైన ప్రజాస్వామ్య ఉద్యమం ఎంత వెనుకబడి వుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఆడిందే ఆట - పాడిందే పాట, అన్నట్టు సాగుతున్న వీరి వ్యవహారమే అందుకు నిదర్శనం. అయితే, దేశంలో పెంపొందుతున్న -సంఘటిత పడుతున్న ‘ప్రజాస్వామ్య ఉద్యమం’ రాబోయే రోజుల్లో తమకు పక్కలో బల్లెం అవుతుందన్న భయంతో వీరిరువురూ హడలి చస్తున్న మాట మాత్రం నిజమే. ఇలాంటి నేపథ్యంలో దండకారణ్యంలో వీరు అమలు చేస్తున్న ‘వన సంరక్షణ సమితి’ల గూర్చి తెలుసుకుందాం.

నలభై సంవత్సరాల క్రితం దేశంలో 23 శాతం అడవులుండగా, పాలకవర్గాల పుణ్యమా అని అవి ప్రస్తుతం 11 శాతానికి తరిగిపోయాయి. నిజానికి అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దేశంలో 33 శాతం అడవులుండాలట. దిన దినం అడుగంటిపోతున్న అడవులను సంరక్షించాలనే పేరుతో భారత ప్రభుత్వం 1980లో కొన్ని ప్రత్యేక చట్టాలను రూపొందించింది. ‘దొంగే దొంగ’ని అరచిన చందంగా వుంది ఇదంతా. ఆ తర్వాత 1988లో అడవుల సంయుక్త నిర్వహణా పథకాన్ని ప్రకటించింది. ప్రపంచీకరణలో భాగంగా సంపాదించిన 200 కోట్ల రూపాయలతో దీన్ని ప్రారంభించగా, దేశవ్యాప్తంగా తీవ్ర ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంది. అయినప్పటికీ, భారత ప్రభుత్వం మొండిగా దీనిని అమలు చేయడానికే పూనుకుంది. కాగా, దీని అమలును సమీక్షిస్తూ ఈ మధ్య (జూన్‌లో 2000లో) అడవుల సంయుక్త నిర్వహణా యంత్రాంగాన్ని కూడా ఏర్పరచింది. ప్రభుత్వం తాను చేపట్టిన కార్యక్రమాలను మరింత పటిష్టవంతంగా అమలు చేయాలనే దానితో ఈ నెట్‌వర్క్‌ను ఏర్పరచింది. ఇది 25 మందితో కూడుకొని వుంది. భారత అడవుల పర్యవేక్షణాధికారి దీని అధ్యక్షుడుకాగా, ఇందులో భారత దేశంలో వుండే ప్రపంచబ్యాంక్ అధికారి ఒకరు. అమెరికా ఫోర్డ్ ఫౌండేషన్, బ్రిటన్‌కు చెందిన డిఎఫ్ఐడి, జపాన్‌కు చెందిన ఓఇసిఎఫ్ మరియు వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్. ఎన్) మొదలైన సంస్థల ప్రతినిధులంతా వున్నారు. వీరికి తోడు ముందే ఏర్పడిన అడవుల సంయుక్త నిర్వహణ పథకం విదేశీ నిధులతో క్రియాశీలంగా దేశంలో పనిచేస్తున్న రెండు ‘స్వచ్ఛంధ సంస్థలు’ మరియు అంతర్జాతీయ ఎన్‌జివో సంస్థకు చెందినవారు కూడా సభ్యులుగా వున్నారు. అంతే తప్ప భారత దేశ జనాభాలో 8 శాతంగా వున్న ఆదివాసుల ప్రతినిధులెవరూ దీనిలో లేరన్నది కాకతాళీయంగా జరిగింది కాదు. అంతర్జాతీయ ద్రవ్యసంస్థల కనుసన్నలలో నడుచుకొనె రీతిలో రూపొందిన నెట్‌వర్క్ అయినందునే దీనిని అంత పకడ్బందిగా రూపొందించారు. అయితే వీరందరూ ఆదివాసీ ప్రజల భాగస్వామ్యంతోనే అడవులను సంరక్షించాలనే ‘జపం’ మాత్రం చేస్తున్నారు. అలా చేయడం ద్వారానే అడవులను కూడా ‘ప్రపంచీకరణ’లో భాగం చేయాలని వీరు నిశ్చయించారు.

అడవుల సంయుక్త నిర్వహణ కార్యక్రమాలు అంతర్జాతీయ ద్రవ్యసంస్థల బహుళజాతి కార్పోరేషన్‌ల ఆదేశాలపై, వారందించే నిధులతో వాషింగ్టన్, ఢిల్లీ, భోపాల్ లాంటి మహానగరాలలో ఎసి గదులలో అడవులంటె ఎరుగని అధికారులతో వ్యాపారలక్ష్యంతో తయారవుతున్నవే తప్ప అడవులలో జీవిస్తున్న ఆదివాసీ ప్రజల భాగస్వామ్యంతో, వారి కోసం మాత్రం కాదు. భారతదేశంలోని 23 రాష్ట్రాలలో అడవుల సంయుక్త నిర్వహణ కార్యక్రమాలు ప్రారంభంకాగా, 36130 గ్రామాలలో వనసంరక్షణ సమితులేర్పడి 10 లక్షల హెక్టార్ల అడవులను ‘పెంచండి, లబ్ధి పొందండి’ సిద్ధాంత ప్రాతిపదికగా నియంత్రిస్తున్నట్లు వారు లెక్కలంద జేస్తున్నారు. దేశంలోని ఆరున్నర లక్షల గ్రామాలలో రెండు లక్షల గ్రామాలు అడవుల్లో లేదా అటవీ పరిసరాలలో వున్నాయంటూ, వీటిలో 35 కోట్ల ప్రజలు నివశిస్తున్నారంటూ, వీరిలో అత్యధికులు దారిద్ర్యరేఖ దిగువనే జీవనం కొనసాగిస్తున్నారంటూ నిస్సిగ్గుగా కేంద్ర మంత్రి టి.ఆర్. బాలు వివరిస్తున్నాడు. రానున్న 20 సంవత్సరాలలో జాతీయ అటవీకరణ కార్యక్రమాలపై అక్షరాల ఒక లక్షా 33వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయగలమని (ఎవడబ్బసొమ్మో!) జబ్బలు చరుచుకుంటున్నాడు. కొల్లగొట్టగల సొమ్మును మాత్రం లెక్కలు

కట్టి ప్రస్తావించడం జరగడం లేదు. కాగా ప్రపంచ బ్యాంకు అప్పుపై సాగే జె.ఎఫ్.ఎమ్ కార్యక్రమాలు దేశం మొత్తంలో మధ్యప్రదేశ్‌లోనే పెద్దెత్తున అమలవుతున్నాయి. రాష్ట్రాల్లోకెల్లా అత్యధిక భూభాగం, అలాగే అడవులను - ఆదివాసులను కలిగివున్న రాష్ట్రం మధ్యప్రదేశ్ కావడంతో దిగ్విజయ్ సింగ్ రొట్టె విరిగి నేతిలో పడగా ఆదివాసీ పీడిత ప్రజల అడవులు, కొంపలు వేలానికి నిలిచాయి.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం 800 కోట్ల రూపాయలతో 'మధ్యప్రదేశ్ అటవీ పథకాన్ని' సిద్ధం చేసింది. ప్రపంచబ్యాంక్ అప్పులు అందజేస్తున్న రాష్ట్రాల్లోకెల్లా అత్యధిక ఋణం పొందిన మధ్యప్రదేశ్ రాష్ట్ర పథకమిది. దేశంలోని వనసంరక్షణ సమితుల్లో మూడవ వంతు అంటే 12195 సమితులు ఒక్క మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనే ఏర్పడినాయంటున్నారు. అలా ఇక్కడ దినదినం అడవులు సంరక్షించబడి పెంపొందుతున్నాయట! 1995-97 మధ్య 635 చదరపు కిలోమీటర్ల వైశాల్యం గల ప్రాంతంలో ఇవి పెరిగాయనీ, ప్రస్తుతం 57 లక్షల హెక్టార్ల అడవులు సంరక్షించి పంచుకునే ప్రాతిపదికన వన సంరక్షణ సమితులు నియంత్రిస్తున్నామనీ చెబుతున్నారు. ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకారం ఈ గ్రామాల్లోని ఒక్కో కుటుంబానికి ప్రతియేటా 12 వేల 6 వందల రూపాయల ఆదాయముంటుందంటూ దిగ్విజయ్ సింగ్ ప్రజలను ప్రక్కదార్లు పట్టించే లెక్కలందిస్తున్నాడు. అయితే ఈ నేతలందరూ వెల్లడించని విషయమేమంటే విదేశీ అప్పులపై నడుస్తున్న ఈ కార్యక్రమాల్లో దాదాపు సగం నిధిని (43.5%) అధికారులకు భవంతులు, కంప్యూటర్లు, వాహనాలు, మోటారు బోట్లు, సంగ్రహాలయాలు, పత్రికలు-పుస్తకాలు-మ్యాపులు(పటాలు), డాక్యుమెంటరీ చిత్రనిర్మాణాలు, యితర ఉపకరణాలు, 'విజ్ఞులతో' సలహా సంప్రదింపులు (కన్సల్టెన్సీ) శిక్షణ, విదేశీ పర్యటనలకే కేటాయించారు. ఈ పేరుతో గడచిన ఐదేళ్లలో నేతలు, అధికారులు మంత్రి మొదలు డిఎఫ్ఓ వరకు 109 మంది విదేశీ యాత్రలు చేసి వచ్చారు. పద్నాలుగున్నర లక్షల డాలర్లు (6న్నర కోట్లు) విచ్చలవిడిగా ఖర్చు చేసి అమెరికా- యూరప్ దేశాలు చూసి వచ్చారు. 'అడవుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని' అధ్యయనం చేసే పేరుతో వీరంతా విదేశాలు తిరిగి వచ్చారు. నిజానికి ఆ దేశాల్లోని పాలకవర్గాల సంస్కృతి ప్రపంచ అడవులను-ఆదివాసులను అత్యధికంగా దోచుకొని ధ్వంసం చేసిన చరిత్రే. మరి అది నేర్చుకోవడానికె వెళ్లారా?! మానవ సమాజ పురోగమన చరిత్రలో అడవులను అపోశనం పట్టిన బిల్లులు-గోండులు, బైగాలు, ఉరావ్‌లు ఈ దేశబిడ్డలు-ఆదివాసులు. వీరి నుండి నేర్చుకునే వ్యాపార మెలకువలేముంటాయి!!

మధ్యప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ-ఆదివాసీ ప్రజల భాగస్వామ్యం పేరుతో నిర్మిస్తున్న వనసంరక్షణ సమితులకు గ్రామ అటవీ సమితి మరియు పర్యావరణ అభివృద్ధి సమితిలకు తప్పనిసరి కార్యదర్శులుగా ఆ గ్రామ అటవీశాఖ ఉద్యోగి (గార్డు)యే వుండాలని నిర్ణయించారు. (నిజానికి ఆదివాసీ ప్రజల మూలుగులు పీల్చుక తిన్నది వీళ్లే! అడవులు తరిగి పోవడానికి కారకులు వీళ్లే!!) అంటే ఇవన్నీ ఖచ్చితంగా జెఎఫ్ఎం నెట్‌వర్క్ ఆదేశాలపైనే నడుస్తాయన్నమాట. కాకపోతే ప్రజాహిత ముసుగును ప్రదర్శించడానికి దిగ్విజయ్ సింగ్ ఈ మధ్య కార్యదర్శులుగా తప్పనిసరి గార్డులే వుండాలన్న నిబంధనేమి అవసరం లేదని సవరించాడు. కానీ, ఈ సమితిలకు నిధులు కేటాయించడం, సమితులను రద్దు చేయడం, గ్రామస్థులు ఎన్నుకున్న సమితి అధ్యక్షున్ని లేదా యితర కార్యవర్గ సభ్యులను తొలగించగలగే అధికారాలు మాత్రం ఇప్పటికీ డిఎఫ్ఓల చేతుల్లోనే వుంటున్నాయన్న విషయం గమనార్హం. దీనిని కూడా సవరించే సత్తా ముఖ్యమంత్రులకు ఎక్కడుంది? అందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం పొందాల్సి వుంటుంది కదా!

ప్రభుత్వం ఏర్పరుస్తున్న వన సంరక్షణా సమితులు గ్రామాల ప్రజల మధ్య చీలికలు సృష్టిస్తున్నవి. గ్రామాల్లోని పేద ప్రజలపై తమ అధికారాన్ని చలాయించే దోపిడీ వర్గ భూస్వామ్య-పెత్తందార్లతోనే ప్రధానంగా ఏర్పరుస్తున్న ఈ సమితులు ప్రజలకు కొరకరాని కొయ్యగా తయారవుతున్నాయి. అలాగే గ్రామాల్లోని (చదువుకున్న) యువకుల్లోని ఒక సెక్షన్ వీరు విదిలించే ఎంగిలి మెతుకులతో అవినీతిపాలవుతూ ఒక నూతన ధనాఢ్య వర్గంగా కూడా ముందుకు వస్తోంది. గ్రామంలో వుండే వనసంరక్షక్ (గార్డు) ఊళ్లో జనాలను పిలిచి "ఇదిగో - ఈ మూడు వందల హెక్టార్ల భూమి ఇక మీదే, సమితి పెట్టుకోండి. ఇందులోకి వేరే ఎవరినీ రానివ్వకూడదు. మేం సమితికి యేటా ఒక లక్ష రూపాయలిస్తాం. స్టాప్ డ్యామ్‌లు నిర్మిస్తాం. ఇంకా..... ఇంకా..... చేస్తాం." అంటూ సమితి ఏర్పర్చి, తనకు నచ్చిన వ్యక్తులను అధ్యక్షులంటూ, నియమించి వారికి వుండే పర్సనల్ లాభాలు కూడా చూపుతున్నారు.

దీనితో గతంలో పరిసర గ్రామాలు ప్రజలు సమిష్టిగా వినియోగించుకున్న అడవి వారిది కాకుండా పోతుంది. ఇకపై వారు ఆ అడవిలో పశువులను మేపుకోకూడదు. పొయిల కర్రలు, వెదుర్లు, పబ్బులు తెచ్చుకోకూడదు. ఇప్పపూలు, చారపప్పు, గారపరక తదితర అటవీ ఉత్పత్తులేరుకోకూడదు. తునికాకు తెంపకూడదు. వీరు ఏం చేసినా వీరిపై జుర్మానా విధిస్తారు. ఇలా గ్రామాల్లో వన సంరక్షణ సమితులేర్పడుతున్నచోట అటవీ శాఖవారి దన్నుతో వీరు పొరుగు ప్రాంత గ్రామాల వారిని తమ ఏరియా అడవిలోకి రాకుండా నియంత్రించాల్సి వస్తోంది. ఈ విధంగా గ్రామాల మధ్య చిచ్చురేపుతున్నారు. ప్రభుత్వం వారు కావాలని ఉద్దేశపూర్వకంగానే తాము ఎంపికచేసుకున్న కొన్ని గ్రామాలను 'ఆదర్శ గ్రామాలు' (మోడల్ విలేజెస్)గా తీర్చి దిద్దుతున్నారు. ఇటువంటి గ్రామాలపై డబ్బుల రాశులు గుమ్మరిస్తున్నారు. ప్రభుత్వ పథకాలన్నింటిని యిక్కడ ఆగమేఘాల మీద అమలు చేస్తున్నారు. ఇందిరా ఆవాస్ యోజన పథకం కింద పక్కా ఇళ్లు నిర్మిస్తున్నారు. సిమెంట్ బావులు, బోరింగ్‌లు ఏర్పరుస్తున్నారు. రోడ్లు సరేసరి. ఇవన్నీ 'వన సంరక్షణ' సఫలతలుగా ప్రభుత్వం మీడియా ద్వారా ప్రపంచానికి చాటుతోంది. బైతుల్ జిల్లాలోని కోయిరాలా గ్రామం ఈ కోవకు చెందినదే. లాటరి వరించిన ఇలాంటి గ్రామాలను ఆదర్శంగా నిలిపి అనేక గ్రామాలను వంచించడమే ప్రభుత్వం యొక్క అసలు కుట్ర. అన్ని గ్రామాలను అలా తీర్చిదిద్దడం వీళ్ల ఉద్దేశమూకాదు. అంత అప్పుకూడా పుట్టదేమో! సాంప్రదాయ తెగ పెద్దల పట్టునుండి గ్రామాలు

(*కొరవ 18 పేజీలో......*)

# వన్‌ధన్ సమితులు ప్రపంచీకరణకు సోపానాలే!

భారత పీడిత ప్రజలను ఉద్ధరించే పేరుతో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అనేక కొత్త కొత్త పథకాలను ప్రవేశపెడుతుండడాన్ని చాలా కాలం నుండి చూస్తున్నాం. భూస్వామ్య-దళారీ నిరంకుశ బూర్జువా (పాలక)వర్గాలు సామ్రాజ్యవాదులతో మిలాఖతై ఈ దేశాన్ని కొల్లగొట్టే ప్రక్రియలో భాగంగానే ఆ పథకాలను ప్రవేశపెడుతున్నారు. మరోవంక ప్రజలను పక్కదార్లు పట్టిస్తున్నారు. ఇది ఈ దేశ చరిత్రలో కొత్త విషయమేమీకాదు. ప్రజల ఏ ఒక్క మౌలిక సమస్యను కూడా పరిష్కరించే చిత్తశుద్ధిలేని దోపిడీ పాలకవర్గాలు, మహా ఆర్భాటంగా సరికొత్త పథకాలను ముందుకు తెస్తుంటాయి. ప్రజాకర్షణ నినాదాలతో ప్రజల ముందుకు వచ్చి వారిని మభ్యపెట్టి తమ అధికారాన్ని నిలుపుకోవడానికై ఈ దోపిడీ పాలకవర్గాలు పడే పాట్లు ఎన్నికల సమరంలో ప్రజలను వంచించడంలో అనేక నూతన రూపాలను సంతరించుకుంటున్నాయి. సమాజంలో ఎంత వెనుకబడిన వర్గాలు, సెక్షన్ల ప్రజలుంటే వారిని ఉద్ధరించే నినాదాలు-పథకాలు అంతగా ముందుకు తేవడంలో పేద-పీడిత ప్రజలకు అరచేతిలో 'వైకుంఠం' చూపడంలో దోపిడీ పాలకవర్గాలు ఎంతగానో ఆరితేరినాయి. ఈ దోపిడీ వర్గాల అసలు స్వరూపాన్ని, వీరి పథకాల నిజ స్వభావాన్ని ఎండగట్టడంలో ఈ దేశంలోని నిజమైన ప్రజాస్వామ్యశక్తులు వెనుకబడి వున్నాయని చెప్పనవసరమే లేదు. ఇది ఇలా వుంటే ముఖ్యంగా గత మూడు దశాబ్దాల కాలంగా దేశంలోని అనేక ప్రాంతాలలో విప్లవోద్యమం క్రమ క్రమంగా బలం పుంజు కుంటుండడంతో కూడా పాలకవర్గాలు సామ్రాజ్యవాదులతో మరింత సన్నిహితంగా మిలాఖతవుతూ తమ సంస్కరణల తతంగాన్ని విప్లవోద్యమ ప్రాంతాలలో తీవ్రతరం చేశారు. దీనికితోడు, గత దశాబ్దకాలంగా దేశంలో అతి వేగంగా అమలవుతున్న నూతన ఆర్థిక విధానాలు (ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ) ఆ సంస్కరణలను మరింత ముమ్మరం చేశాయి. ఈనాడు దేశంలోనే అత్యంత బలమైన విప్లవోద్యమం కొనసాగుతున్న ఆంధ్ర-దండకారణ్యం-బీహార్ ప్రాంతాలు ప్రభుత్వ నూతన సంస్కరణలు అమలుకు పథకాలు ప్రయోగశాలలుగా తయారయ్యాయని సూటిగా చెప్పవచ్చు. చంద్రబాబునాయుడు ఆంధ్రలో ప్రారంభించి ఎడతెరపి లేకుండా కొనసాగిస్తూ డబ్బాకొడుతున్న 'జై జన్మభూమి' కార్యక్రమాలుగానీ, దండకారణ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వన్‌ధన్' సమితులైనాగానీ ఆ కోవలోనివేనని నిర్ద్వంద్వంగా చెప్పొచ్చు. ఈ రెండు కార్యక్రమాలకు వీరు మీడియా ద్వారా కల్పిస్తున్న ప్రచారం, కేంద్ర ప్రభుత్వం వీటిని కొనియాడుతున్న తీరు దానినే రుజువు చేస్తాయి. కాబట్టి మనం ఇక్కడ మన దండకారణ్యంలోని ఉత్తర బస్తర్ డివిజన్‌లో ప్రభుత్వం మొదట ప్రారంభించి అమలు చేసిన 'వన్-ధన్ సమితుల'ను గూర్చి పరిశీలిద్దాం.

'వన్-ధన్' అంటే అడవులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ ప్రజలను ఆర్థికంగా ఉద్ధరించడం అని ప్రభుత్వం చెప్పుతున్నది. ఇకపోతే దీనికి ఆద్యుడు ఎవరు? దీనికి మూలం ఏమిటి? సమితి ఎలా ఏర్పడింది? అనే విషయాలకు వద్దాం

విశాల బస్తర్ జిల్లాను కాంకేర్-జగ్దల్‌పూర్-దంతెవాడ జిల్లాలుగా 1998 మేలో విడగొట్టారు. (చరిత్రలో బస్తర్‌పేరును రూపుమాపడమే ప్రస్తుత జిల్లాల పేర్ల స్థిరీకరణలోని అసలు కుట్ర అని మర్చిపోకూడదు) మన విప్లవోద్యమం మాత్రం చారిత్రక బస్తర్ ప్రజల ఐడెంటిటీని ఎత్తిపడుతూ దక్షిణ బస్తర్ - పశ్చిమ బస్తర్ - ఉత్తర బస్తర్‌లుగానే స్పష్టంగా ఈ ప్రాంతాలను పేర్కొంటోంది. మాడ్ డివిజన్‌కు వున్న ప్రత్యేకతల రీత్యా అక్కడ అదే పేరును నిలుపుకున్నాం. పైన పేర్కొన్న మూడు జిల్లాల్లోని జగ్దల్‌పూర్ జిల్లాకు 1999లో కలెక్టర్‌గా ప్రవీర్ కృష్ణ వచ్చిండు. తనదైనశైలిలో, తన ప్రత్యేకతను చాటుకుంటూ పాలకవర్గాలకు నమ్మినబంటుగా సేవలందించడంలో ఇతడు రాటుదేలాడు. ఇతడికి ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్ పూర్తి అండదండలున్నాయి. దీనితో, అడ్డు అదుపు లేకుండా ఇతడు ఎన్నో పథకాలను ఎత్తుకుంటున్నాడు. అలాంటి పథకాలలో ప్రముఖమైనది. ఈ వన్-ధన్ పథకం.

వన్-ధన్ పథకం ప్రారంభించడానికి మూలం బస్తర్ చింతపండు. విశాల బస్తర్‌లో ప్రకృతి కరుణిస్తే చింతపండు పంట విపరీతంగా వస్తుంది. బస్తర్ ఆదివాసుల నుండి చింతపండు పెద్ద ఎత్తున సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు అమ్ముబడుతోంది. అలాగే 'సప్త సముద్రాలు' దాటి అరబ్ దేశాలలోనున్న చింతపండు ప్రియులను కూడా ఆదుకుంటుంది. విశాల బస్తర్‌లో జీవిస్తున్న 15 లక్షల ఆదివాసీ కుటుంబాలు అటవీ ఉత్పత్తులపై ఎలా ఆధారపడుతున్నాయో స్వల్పకాలంలోనే ప్రవీర్ కృష్ణ పసిగట్టాడు. వెంటనే రంగంలోకి దిగాడు. పాలకవర్గాల సేవలో మహా చతురుడైన కలెక్టర్ ప్రవీర్ కృష్ణ విశాల బస్తర్‌లో అటవీ ఉత్పత్తుల సేకరణ-అమ్మకాల గణాంకవివరాలను మొత్తంగా సేకరించాడు. పొద్దస్తమానం ఎండలో ఎండి వంచిన నడుం ఎత్తకుండా పిల్లాదిమారి కష్టపడి సేకరించే తునికాకు విలువ విశాల బస్తర్‌లో మహా అయితే 50 కోట్లు దాటదని చెప్పి, అధికలాభాలు పిండుకోవడానికి కావలసినంత అవకాశం గల చింతపండు మీదనే సరిగ్గా కన్నేశాడు. బస్తర్‌లో లఘు అటవీ ఉత్పత్తులు (60 రకాల అటవీ ఉత్పత్తులను లఘు అటవీ ఉత్పత్తుల లిస్టులో చేర్చారు. వీటిపై గ్రామసభలకే సంపూర్ణ అధికారం అన్నారు. వీటినే 'నాన్ టింబర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్' అని కూడా వ్యవహరిస్తారు) మరియు ఇతర ఉత్పత్తుల వార్షిక వ్యాపారం వెయ్యి కోట్లుంటుందని లెక్కలు తేల్చాడు. ఇందులో 20 శాతమే ఆదివాసులకు లాభం చేకూరుస్తుండగా 80 శాతం వ్యాపారస్థులు కాజేస్తున్నారు. ఈ వ్యాపారం ప్రైవేట్ వ్యక్తులు చేయకూడదని 1999 ప్రారంభంలో ప్రభుత్వ హుకుం జారీ చేశాడు. అందుకు చింతపండు వ్యాపారంలో ప్రైవేటు వ్యాపారస్థులు ఆర్జిస్తున్న లాభాల చిట్టాను ప్రపంచం ముందుంచాడు. ఇందుకుగాను, ప్రింటు-ఎలక్ట్రానిక్ మీడియాను(ప్రసార సాధనాలు) పూర్తిగా వినియోగించు కున్నాడు. తన పథకాన్ని అమలు చేయడంలో ఆయన వేసిన తొలి అడుగు ఇది.

బస్తర్‌లో అటవీ ఉత్పత్తుల వ్యాపారం చేయడానికి

అధికారికంగా లైసెన్స్ పొందిన వ్యాపారులు 50 మందికి మించరనీ, అనధికార చిల్లర వ్యాపారస్థుల మాత్రం 4 వేలు వుంటారనీ, వీరే బస్తర్‌లోని 100 అంగళ్లను కైవసం చేసుకొని లాభాలు గడిస్తున్నారన్నాడు. పల్లె ఆదివాసులు తలపై చింతపండు మూటతో అంగట్లో అడుగుపెట్టగానే వారి చేతిలో రూపాయో-రెండో పెట్టి వ్యాపారులు మూటలు సర్దుకుంటున్నారనీ చెప్పాడు. ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని కిలో చింతపండుకు మహా అయితే, నాలుగు రూపాయలు ఇస్తున్నారనీ వాపోయాడు. ఇదే చింతపండు కిలో ధర రాయపూర్‌లో 40 రూపాయలున్నదనీ, దీనిని కోల్డ్ స్టోరేజి (శీతల గిడ్డంగి)లో భద్రపరచి ఓడల్లో సముద్రాలు దాటించి అరబ్ దేశాల్లో కిలో ఒక్కంటికి 400 రూపాయలకు అమ్మి బడా వ్యాపారులు తెగ లాభాలు పొందుతున్నారన్నాడు. ఇలా మొసలి కన్నీరు కార్చాడు. తన అధికార బలంతో ప్రభుత్వ చట్టాల అమలుకు పూనుకున్నాడు. బ్రిటీష్‌వాడి కాలం నుండి ఇతడి కాలం వరకూ దాదాపుగా 150 సంవత్సరాల కాలంలో వివిధ ప్రభుత్వాలు ఉనికిలోకి తెచ్చిన ఆదివాసులు-అటవీ ఉత్పత్తులతో ముడి పడిన చట్టాలన్ని తవ్వితీసి వాటి పేరుమీద ప్రైవేట్ వ్యాపారాన్ని నిషేధిస్తున్నాను, ఆదివాసీ ప్రజల భాగస్వామ్యంతో ఏర్పడే సహకార సంఘాలే (సమితి) అమ్మకందార్లకు న్యాయమైన రేటు చెల్లించి చింతపండును కొనుగోలుచేస్తాయనీ, కిలో ఒక్కంటికి12రూపాయల ధర ప్రభుత్వం ప్రకటిస్తుందనీ (రాయ్‌పూర్‌లో కిలో 40 రూపాయలుకాగా, అరబ్ దేశాల్లో 400 రూపాయలు అని చెప్పింది ఈ పెద్దమనిషే సుమా!) భుజాలెగురేశాడు. ఇలా ఉనికిలోకి వచ్చిన వన్-ధన్ సమితులు ఆదివాసీ-పీడిత రైతాంగ జీవితాల్లోని అన్ని రంగాలలోకి త్వరత్వరగా చొచ్చుకుపోయాయి. ఇక దానితో బస్తర్ రైతుల జీవితాలు అస్తవ్యస్థమైనాయి.

1999 సెప్టెంబర్‌లో జరిగిన 13వ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విశాల బస్తర్‌లోని రెండు సీట్లనూ నష్టపోయింది. భా.జ.పా. అభ్యర్థులు గెలవడంతో ప్రవీర్ కృష్ణ చింతపండు రాజకీయాలను కాంగ్రెస్‌వారు బహిరంగంగానే దుయ్యబట్టారు. ఇక ప్రతిపక్షాలు సరేసరి. ప్రభుత్వం కిలో చింతపండు ధర 12 రూపాయలు ప్రకటించినా, సహకార సమితి అంగట్లో 6 రూపాయలకు మించి ఇవ్వడంలేదనీ ఆధారాలతో సహా ప్రతిపక్షాలు రైతుల జీవితాలను ముందు పెట్టాయి. రైతులు తమ జీవితావసర సరుకుల కొనుగోలుకై అంగళ్లకు వచ్చి తమ చింతపండు అమ్ముడు పోకపోవడంతో నిరాశగా ఇంటి ముఖం పడుతున్నారనీ, పిల్లాదిమారి అర్థాకలితో అలమటిస్తున్నారనీ పత్రికలు ముఖచిత్రాల కథనాలు రాశాయి. బస్తర్ బడా వ్యాపారులు దొడ్డి దారిన వన్ - ధన్ సమితులకు డబ్బులు సమకూరుస్తూ మార్కెట్ ధరతో సంబంధం లేకుండా చౌకగా సరుకులను కొనుగోలు చేస్తూ ఆదివాసీలను యదావిధిగా దోచుకుంటున్నారనీ - అందుకు వన్ ధన్ సమితులు సాధనాలయ్యాయని కూడా వార్తలు రాశాయి. ఇవన్నీ నిజం. ప్రభుత్వం ఏర్పరచిన ట్రైఫెడ్ సంస్థ నిధులు అందజేస్తేనే సహకార సమితులు అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. అలాగే రైతులు పండించిన పంటలను కూడా ఈ సహకార సమితులే కొనుగోలు చేస్తాయనడంతో పరిస్థితి ఇంకా విషమించింది. అసలే డబ్బు లేక మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఖజానా దివాళా తీసి ఉన్న పరిస్థితుల్లో బస్తర్ వ్యాపారానికి 1000 కోట్లకు పైగా డబ్బును కేటాయించగల స్థితిలో ట్రైఫెడ్ లేదు. దీనితో తాము తెచ్చిన సరుకులు అమ్ముకోలేక బజారు నుండి తమకవసరమైన సరుకులు కొనుక్కోలేక రైతుల జీవితాలు వన్ - ధన్ సమితుల రాజకీయాలతో అతలాకుతలమయ్యాయి. ప్రవీర్ కృష్ణ మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా తన పథకం విజయమంతమయ్యిందని ఎడతెగని ప్రచారం సాగిస్తున్నారు.

"అమ్మబోతే అడవి కొనబోతే కొరివి"గా వన్ - ధన్ సమితిల విధానం తయారైంది. సమితుల వ్యవహారాన్ని గ్రామ పంచాయితీకి - గ్రామసభలకు ముడిపెట్టారు. గ్రామసభ అత్యంత ప్రతిభావంతులైన గ్రామస్థులను (వీరు ఏ వర్గాలకు చెందినవారై వుంటారో విడిగా చెప్పాల్సిన పనేలేదు. సహజంగా తెగ పెద్దలు-భూస్వామ్య పెత్తందార్లు ఈ కోవలోకి వస్తారు.) ఎన్నుకొని వారినే వన్ - ధన్ సమితిగా పేర్కొంటూ 'స్వసహాయతా సమూహం'గా నిలబెడుతుంది. ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ తంతును గాంధీ కలలుకన్న గ్రామస్వరాజ్యంలో భాగం అంటాడు. తన ఏడేళ్ల పాలనలో పేదరికం నిర్మూలనకు చేపడుతున్న 'గ్రామ స్వరాజ్య' విధానాలు గొప్ప ఫలితాలనిచ్చాయని సంబరపడుతున్నాడు. గత 53 ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి నోచుకోని సత్కారానికి ఈ సంవత్సరం జూన్‌లో దిగ్విజయ్‌సింగ్ జెనీవాలో నోచుకున్నాడు. 'పేదరికం నిర్మూలనం'పై అక్కడ 'ప్రపంచ పెద్దలు' యుఎన్‌ఓ నిర్వహించిన సభలో దిగ్విజయ్ సింగ్ పాల్గొని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో పేదరికం నిర్మూలనా కార్యక్రమాలను ఏకరువు పెట్టాడు. దిగ్విజయ్ సింగ్ జెనీవా వెళ్లడం యాదృచ్ఛికంగా జరిగింది కాదు. ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్‌ను ప్రపంచ ఆర్థిక-రాజకీయ సంస్థలు, బిల్‌క్లింటన్, బిల్‌గేట్స్‌లు ఉద్దేశ్యపూర్వకంగానే భుజాలకు ఎత్తుకుంటున్నారు. ఆ తర్వాత జులైలో ఢిల్లీలో జరిగిన 'జాతీయ అటవీ విధానం' సెమినార్‌లో బస్తర్ కలెక్టర్ ప్రవీర్ కృష్ణ పాల్గొన్నాడు. ఢిల్లీలో వన్ - ధన్ సమితులను తెగ మెచ్చుకున్నారు. వన్‌ధన్ స్వయం సహాయక గ్రూపులు మధ్యప్రదేశ్ చరిత్రలోనే అపూర్వమైనవనీ, రాష్ట్రంలో అటవీ ఉత్పత్తుల సేకరణకు అవకాశం వున్న అన్ని జిల్లాల్లోనూ వీటిని తక్షణంగా ఏర్పర్చాలనీ, అలాగే రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకు ఇవి వేదికలు కావాలని అన్నారు. ప్రవీర్ కృష్ణకు ప్రముఖులెందరో తమ సందేశాలందించారు. ఇది ఇంతటితో ఆగలేదు. మధ్యప్రదేశ్ వన్ - ధన్ సమితులు దేశానికి వన్నె తెస్తున్నాయనీ, దేశమంతా (ఆదివాసీ ప్రాంతాల్లో) వీటిని ఏర్పర్చాలని లోక్‌సభ నియమించిన పార్లమెంట్ సభ్యుల బృందం నిర్ణయించింది. ఈ నిర్ణయాల్లో భాగంగా మొదట మధ్యప్రదేశ్‌లోని అధిక ఆదివాసీ జనాభా గల 12 జిల్లాలను ఎంపిక చేశారు. ఇందులో దక్షిణబస్తర్ (దంతెవాడ) ఒకటి. ఇక్కడ ఆగస్టు 3 నుండి ఈ పథకం అమలులోకి వచ్చింది. ఇంతేకాదు. బస్తర్ ప్రతీకగా చింతపండు పేరు పొందాలంటూ ప్రభుత్వం జులై 18ని చింతపండు దినంగా బస్తర్‌లో వేడుకలు జరిపింది. పిచ్చిముదిరిన సర్కార్ బస్తర్ ప్రజలను చింతపండు రాజకీయాలకు పూర్తిగా

బలిచేయతలపెట్టిన దినమది.

నిజానికి విశాల బస్తర్ వ్యాపితంగా వన్ - ధన్ సమితులపై తీవ్ర ప్రజావ్యతిరేకత వ్యక్తమవుతోంది. వందలాది మంది ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు. బస్తర్ అడవుల నుండి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న మధ్యప్రదేశ్ ప్రభుత్వం బస్తర్ ప్రజల ఏ ఒక్క డిమాండ్‌నూ పరిష్కరించడం లేదని నిరసిస్తున్నారు. దశాబ్ద కాలంగా తునికాకు కోత కూలి రేటు పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తుంటే, సహకారీకరణే 'సర్వరోగనివారణి' అని మొండిగా ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాన్ని అమలు చేస్తోంది. తునికాకు లాభాల్లో ప్రజలకే భాగస్వామ్యం అని చెప్పే ప్రభుత్వం మోసపూరితంగా బోనస్ చెల్లింపు పేరుతో పెద్ద మొత్తంలో నిధులను కాజేస్తోంది. తునికాకు విధానంతోనే విసిగి వేసారి పోతున్న విశాల బస్తర్ ప్రజలకు చింతపండు వ్యవహారం మరో సమ్మెట పోటయ్యింది. నిధులు లేని వన్ - ధన్ సమితుల ముందు మైలు పెట్టు వరుసల్లో పొద్దస్తమానం నిలబడి, తెచ్చిన సరుకు అమ్ముడుపోక, బయటి వ్యాపారస్థులకు బహిరంగంగా అమ్ముకోలేక నానా అవస్థలు పడుతున్న రైతాంగం ప్రభుత్వం కొత్త పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున సభలు - సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర బస్తర్‌లో 5 వేల మంది, డౌల సభలో పాల్గొన్నారు. 18వందల మంది వెడమకోట సభలో పాల్గొన్నారు. పేద ప్రజలు అమ్ముకునే అటవీ ఉత్పత్తులను, పంటదినుసులను సక్రమంగా కొనలేని వన్ - ధన్ సమితులు మాకు వద్దన్నారు. ప్రభుత్వ వన్ - ధన్ సమితులతోపాటు రైతు తనకు గిట్టుబాటు ధర లభించిన చోట అమ్ముకునే హక్కుండాలన్నారు. తమ చిల్లర వ్యాపారాన్ని కోల్పోయి పొట్ట చేతపట్టుకొని నానా అవస్థలు పడుతున్న చిల్లర వర్తకులు పెద్ద ఎత్తున ఈ సభలలో పాల్గొన్నారు. స్థానిక వ్యాపార్లందరూ తమ దృఢ మద్దత్తును తెలిపారు. ఈ డిమాండ్లు నెరవేరని పక్షంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బొక్కసంలో రొక్కం లేని ట్రైఫెడ్ వ్యవహారం తెలిసిన దక్షిణ బస్తర్ కలెక్టర్ ముందు జాగ్రత్తగా వన్ - ధన్ సమితులతో పాటు ప్రైవేట్ వ్యాపారం సాగుతుందో లేదో ఇప్పుడే చెప్పలేమన్నాడు. 'ముందుంది ముసుర్ల పండుగ' అన్నట్టు మరో 4 మాసాలు గడిస్తే మార్కెట్‌ను చింతపండు ముంచెత్తుతుందని తెలిసే ఆర్థికంగా దివాళా తీసిన సర్కార్ వైనాన్ని చెప్పకనే చెప్పాడు. వాస్తవంగా ఈనాడు మధ్యప్రదేశ్ ప్రభుత్వం వన్ - ధన్ సమితులను అమలు చేయపూనుకున్న 12 జిల్లాల్లో దాదాపుగా సగం జిల్లాల్లో బలమైన విప్లవోద్యమం కొనసాగుతుందన్న విషయం ఇక్కడ గమనార్హం. మిగతా జిల్లాలపై కూడా విప్లవోద్యమం యొక్క ప్రభావం లేకపోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడ ఏర్పడుతున్న 'వన్-ధన్' సమితులకు రెండు లక్ష్యాలున్నాయి. ఒకటి అటవీ తదితర ఉత్పత్తులతో సాగుతున్న భారీ వ్యాపారాన్ని ముందుగా క్రమబద్ధీకరించాలి. ఇందుకు ప్రపంచ బ్యాంకు అందజేస్తున్న ఋణాలను విరివిగా వినియోగించాలి. ఆ తదుపరి మొత్తం వ్యాపారాన్ని కూడా సామ్రాజ్యవాద అగ్రి-బిజినెస్, కన్సార్టియాలకు అప్పగించడమేనన్నది ఎవరైనా ఊహించవచ్చు. దీనికి గత లోక్‌సభ సమావేశాలలో ఆమోదం పొందిన 'నూతన వ్యవసాయిక విధానం' పూర్తి అవకాశాలను కల్పిస్తుంది. ప్రపంచీకరణ లక్ష్యంగా పెట్టుకున్న నూతన ఆర్థిక విధానాలు కామధేనువు లాంటి ఆదివాసులను - అడవులను ససేమిరా ఒదిలి పెట్టవు. ఇక రెండవ లక్ష్యానికి వస్తే, ఆదివాసీ ప్రాంతాలలో గత రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న విప్లవోద్యమంలో స్థానిక పీడిత ప్రజలు సంఘటితపడుతున్నారు. అనేక పోరాటాల ద్వారా క్రమ క్రమంగా వారు ఎన్నో విజయాలు సాధించి ప్రజారాజ్యాధికారానికై నడుం బిగిస్తున్నారు. దండకారణ్యంలో విముక్త ప్రాంత లక్ష్యంతో కొనసాగుతున్న ప్రజాపోరాటాల ద్వారా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి రంగం సిద్ధం అవుతోంది. ఇలాంటి నేపథ్యంలో, ఇక్కడి ప్రజా పోరాటాలను సమూలంగా అణచివేయడం ప్రభుత్వం యొక్క ప్రధాన కర్తవ్యమవుతోంది. అందుకుగాను ఒకవైపు అత్యంత పాశవికమైన పోలీసు బలగాలను ప్రజలపైకి ఉసిగొల్పుతూ - నిర్బంధ అణచివేత విధానాలను అమలు చేస్తోంది. దీనికి తోడుగా అమాయక ప్రజలను మోసగించడానికి సంస్కరణ తతంగాలతో ముందుకు వస్తుంది. నేటి ప్రభుత్వ వన సంరక్షణ సమితులైనా, వన్ - ధన్ సమితులైనా, ఈ దోపిడీ ప్రభుత్వం తలపెట్టే ఇంకే పథకమైనా పైన పేర్కొన్న లక్ష్యంలో భాగమే కాగలవు.

గత 53 ఏళ్లుగా భారత పాలకవర్గాలు ఆదివాసీ పీడిత ప్రజలను కావలసినంత దోచుకొని వారిని ఘోరమైన నిర్లక్షానికి గురిచేసినవి. మధ్యప్రదేశ్‌లో 5 కోట్ల ఎకరాల భూమి పంపకానికి ఉన్నదనీ, 50 లక్షల కుటుంబాలకు భూములు లేవని సెలవిచ్చే దిగ్విజయ్ సింగ్ గత సంవత్సరం 10 వేల ఎకరాల భూమి మాత్రమే పంపకం లక్ష్యంగా వుందని అంటూ 243 ఎకరాలు పంచి చేతులు దులుపుకున్నాడు. ఇది అతడి పేదరిక నిర్మూలన అసలు కార్యక్రమం. అలాగే దండకారణ్య ప్రజలకు కూడా సరిపడ సాగుభూములు లేవు. వున్న కొద్దిపాటి భూములకు సాగునీరు అందివ్వడంలేదు. ఆదివాసీ వ్యవసాయం ఇక్ష్వాకుల కాలాన్ని గుర్తు చేస్తుంది. పాలకులు దానిని ఇన్నాళ్లుగా పట్టించుకున్న పాపాన పోలేదు. ఆదివాసీ ప్రజల్లో విద్యావకాశాలు కల్పించబడడంలేదు. వారిని మూఢ నమ్మకాలకు- నరబలులకు వదిలివేశారు. దేశంలో అత్యధిక మరణాల రేటు ఈనాటికి ఆదివాసీ ప్రాంతాలలోననేది అతిశయోక్తి కాదు. ఇన్ని సమస్యలతో ఆదివాసీ ప్రజలు కొట్టుమిట్టాడుతుంటే "ఇన్నాళ్లు బోరింగ్‌లతో, రోడ్డాంలతో, బిల్డింగ్‌లతో, రోడ్లతో వారిని అభివృద్ధి చేశామన్నారు" (ఇవి ప్రవీర్ కృష్ణ మాటలే సుమా!) వారికి ఆర్థికంగా స్వాలంబన కావాలని, అందుకు వన్-ధన్‌లు తోడ్పడుతాయనీ, ఆదివాసీ అభివృద్ధికి చింతపండు ప్రతీక అని ఇప్పుడు ప్రవీర్ కృష్ణ-దిగ్గి సర్కార్ మరో నాటకం ఆడుతోంది మళ్లీ అసలు సమస్యలు గాలికి పోయినయి. పూర్తిగా ప్రకృతిపై ఆధారపడిన చింతపండు, తదితర అటవీ ఉత్పత్తులే ఆదివాసీ నొసటిరాతగా మలుస్తున్నారు. 10 వేల స్వయం సహాయక గ్రూపులేర్పరచి, ముడి అటవీ ఉత్పత్తులను చక్కని సరుకులుగా తీర్చిదిద్దే కుటీర పరిశ్రమలను నెలకొల్పుతామంటున్నారు. ఇవన్నీ మోసపు మాటలే - నీచపు విధానాలే - దేశాన్ని - దేశ ప్రజలను విదేశీ సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టే తాజా తాజా సంస్కరణలే. బస్తర్ ప్రజలకు మొదట సాగు భూములు - సాగునీరు - విద్య - వైద్యం కావాలి. సామ్రాజ్యవాదులతో అంటు పొంటూ

*(కొరవ 44వ పేజీలో......)*

*(23వ పేజీ తరువాయి..... )*

[కామ్రేడ్ మావో వర్ధంతి సందర్భంగా విప్లవోద్యమంలోని ప్రతి ఒక్కరూ

# కామ్రేడ్ నార్మన్ బెతూన్ జ్ఞాపకార్థం!

కామ్రేడ్ నార్మన్ బెతూన్ కెనడా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు. జపాన్ వ్యతిరేక యుద్ధంలో చైనాకు సహాయపడటానికి కెనడా, అమెరికా కమ్యూనిస్టు పార్టీలు ఆయన్ని చైనాకు పంపినప్పుడు ఆయన వయస్సు 50 సంవత్సరాలు దాటింది. వేలాది మైళ్ళ దూరాన్ని లెక్క చేయకుండా ఆయన చైనాకు వచ్చాడు. గత వసంత కాలంలో ఆయన యానాన్‌కు వచ్చాడు. ఉటాయ్ కొండల్లో పని చేయడానికి వెళ్ళాడు. దురదృష్టవశాత్తూ తన విధి నిర్వహణలో ఒక అమరవీరునిగా మరణించాడు. ఒక విదేశీయుడు ఎలాంటి స్వలాభాపేక్షలేకుండా చైనా ప్రజల విముక్తి లక్ష్యాన్ని తన స్వంత లక్ష్యంగా ఎంచుకునేటట్లు చేసిన ఆ దీక్ష ఎలాంటిది? అది అంతర్జాతీయతాదీక్ష, కమ్యూనిజం అనే దీక్ష. ఈ దీక్షనుండి ప్రతి చైనా కమ్యూనిస్టు నేర్చుకోవాలి. వలస, అర్ధవలస దేశాల ప్రజల విముక్తి పోరాటాన్ని పెట్టుబడిదారీ దేశాల శ్రామికవర్గం బలపరిచినప్పుడు మాత్రమే ప్రపంచ విప్లవం జయప్రదం కాగలుగుతుందని లెనినిజం మనకు బోధిస్తున్నది. తన కార్యాచరణలో కామ్రేడ్ బెతూన్ ఈ లెనినిస్టు పంథాను అనుసరించాడు. చైనా కమ్యూనిస్టులమైన మనం కూడ ఈ పంథాను అమలు జరపాలి. జపాన్, బ్రిటన్, అమెరికా, జర్మనీ, ఇటలీ తదితర అన్ని పెట్టుబడిదారీ దేశాల శ్రామిక ప్రజలతో మనం ఐక్యంకావాలి. అప్పుడు మాత్రమే సామ్రాజ్యవాదాన్ని మనం కూలద్రోయగలుగుతాం. మన దేశాన్ని, ప్రజలనూ విముక్తి చేయగలుగుతాం. ఇది మన అంతర్జాతీయత. ఈ అంతర్జాతీయతతోనే జాతీయ దురహంకారాన్ని, సంకుచిత దేశభక్తిని రెంటినీ మనం వ్యతిరేకిస్తాం.

తన స్వంతంకోసం ఏమీ చేసుకోకుండా ప్రతిపనీ ఇతరుల ప్రయోజనం కొరకు చేసే కామ్రేడ్ బెతూన్ దీక్ష, తన పనిలో బాధ్యతపట్ల చాలా గొప్ప గుర్తింపు, తన కామ్రేడ్స్, ప్రజలపట్ల చాలా గొప్ప ఆప్యాయతల ద్వారా వ్యక్తమైంది. ప్రతి కమ్యూనిస్టు ఆయననుండి నేర్చుకోవాలి. చెప్పుకోతగినంతమంది తమ పనిలో బాధ్యతారహితంగా వుంటున్నారు. "తేలికైనదాన్ని ఎంచుకుని బరువైనదాన్ని నెట్టివేయడం" అంటే అధికమైన బరువులను ఇతరులపైకి నెట్టి తనకోసం తేలికైన వాటిని ఎంచుకోవడం. ఏదైనా ముంచుకొచ్చినపుడు వారు తమను గురించి మాత్రమే ఆలోచించుకుని ఇతరుల గురించి ఆ తర్వాతమాత్రమే ఆలోచిస్తారు. వారు శ్రమచేసినపుడు గర్వంతో పొంగిపోతారు. దాన్నిగురించి ఇతరులకు తెలియదేమోనని అతి గొప్పలు చెప్పుకుంటారు. తన తోటి కామ్రేడ్ల పట్ల, ప్రజలపట్ల వారు నిండైన ఉత్సాహంతో మెలగకుండా అయిష్టంగాను, సాన్నిహిత్యం లేకుండాను నిర్లక్ష్యంగానూ, అనాసక్తితోను వ్యవహరిస్తారు. అలాంటివారు నిజంగా కమ్యూనిస్టులుకారు. లేదా కనీసంగా చెప్పాలంటే మంచి కమ్యూనిస్టులుగా లెక్కించబడజాలరు. యుద్ధరంగం నుండి తిరిగి వచ్చినవారిలో ఏ ఒక్కరు బెతూన్ పేరు చెప్పినపుడు తమ ప్రశంసాభావాన్ని వ్యక్తపరచకుండా ఉండలేకపోయారు. ఏ ఒక్కరూ ఆయన దీక్షకు చలించకుండా ఉండలేకపోయారు. డాక్టర్ బెతూన్‌చేత వైద్యం చేయించుకున్నటువంటి లేదా తన పనిని ఆయన ఏ విధంగా చేసేవాడో తమ స్వంత కళ్ళతో చూసినటువంటి షాన్సీ - చాహర్ - హూపే సరిహద్దు ప్రాంతాలలోని సైనికులూ, పౌరులలోని ఏ ఒక్కరూ చలించకుండా వుండలేకపోయారు. ప్రతి కమ్యూనిస్టు ఈ నిజమైన కమ్యూనిస్టు దీక్షను కామ్రేడ్ బెతూన్ నుండి నేర్చుకోవాలి.

కామ్రేడ్ బెతూన్ ఒక డాక్టరు. వైద్యం చేయడం తన వృత్తిగా ఆచరించాడు. తన నైపుణ్యాన్ని ఎల్లప్పుడూ అభివృద్ధి చేసుకుంటూ ఉండేవాడు. తన నైపుణ్యం ద్వారా 8వ మార్గ సైన్యానికి సంబంధించిన మొత్తం వైద్యుల్లో ఆయన చాలా ఉన్నతంగా నిలిచాడు. కొద్దిగా భిన్నమైన అంశాన్ని చూసిన క్షణంలోనే తమపని మార్చుకోవాలని కోరుకొనేటటువంటి సాంకేతిక పని నిరుపయోగమైన దన్నట్లుగాను, గుడ్డిగా చేసుకుపోయే వృత్తి అన్నట్లుగాను, తేలికగా చూసేటటువంటి గుంపుకు ఇది ఒక అద్భుతమైన గుణపాఠం.

కామ్రేడ్ బెతూన్‌ను నేను ఒక్కసారే చూశాను. ఆ తర్వాత ఆయన నాకు చాలా ఉత్తరాలు వ్రాశాడు. అయితే పని వత్తిడిలో ఉన్నందువల్ల నేను ఒక ఉత్తరం మాత్రమే వ్రాశాను. అసలు అది ఆయనకు చేరిందో లేదో నాకు తెలియదు. ఆయన మరణం నాకు చాలా విచారంగా ఉంది. ఇప్పుడు మనం అందరం ఆయన్ని స్మరించుకొంటున్నాం. ఆయన దీక్ష ఎంత గాఢంగా ప్రజల్ని చలింపజేసిందో దీని ద్వారా మనం చూడగల్గుతున్నాం. స్వార్థం నుండి అంత పూర్తిగా విముక్తి చెందిన ఆ దీక్షను ఆయన నుండి మనమంతా నేర్చుకోవాలి. ఈ అంశం నుండి ప్రారంభించినపుడు ప్రజలకు గొప్ప ప్రయోజనకరమైన వ్యక్తిగా ఎవరైనా తయారుకాగలరు. ఒక మనిషి యొక్క సామర్థ్యం అధికమైనది కావచ్చు; లేదా అమూల్యమైనది కావచ్చు. అతను ఈ దీక్షమాత్రం కలిగి వున్నట్లయితే అతను అప్పటికే ఉన్నత ఆదర్శాలు గల మనిషిగాను, నిర్మలమైన మనిషిగాను, నైతికస్థాయి గల మనిషిగాను, తుచ్ఛమైన కోర్కెలను అధిగమించిన మనిషిగాను, ప్రజలకు ప్రయోజనకరమైన మనిషిగాను ఎదిగినట్లే. W

25వ వర్ధంతి సందర్భంగా కార్మిక వర్గ మహో

# చేయవలసిన మూడు వ్యాసాలు !

*నిరంతరం అధ్యయనం చేయవలసిన మూడు వ్యాసాలను ప్రచురిస్తున్నాం]*

## ప్రజలకు సేవ చేయండి!

సెప్టెంబర్ 8, 1944

మన కమ్యూనిస్టు పార్టీ, పార్టీ నడుపుతున్న ఎనిమిదవ మార్గ సైన్యం, కొత్త నాల్గవ సైన్యాలు విప్లవం యొక్క దళాలు. మన ఈ దళాలు ప్రజలని విముక్తం చేయడానికి పూర్తిగా అంకితమయాయి. అవి ప్రజల శ్రేయస్సు కోసమే పూర్తిగా పని చేస్తాయి. కామ్రేడ్ చాంగ్ జూ-తె ఈ దళ శ్రేణుల్లో ఒకరు.

ప్రతి వ్యక్తీ ఎప్పుడో ఒకనాడు మరణించక తప్పదు కాని ఒకరి చావుకూ మరొకరి చావుకూ తేడా వుంటుంది. దాని ప్రాముఖ్యత కూడా వేరు విధంగానే వుంటుంది. పురాతన చైనా గ్రంథకర్త జూమాచిన్ ఇలా అన్నాడు, "చావు అందరికీ సమానమే. కానీ కొందరి మృత్యువు థాయి కొండకంటే బరువుగాను, మరి కొందరి మృత్యువు ఈకకంటే తేలికగానూ వుంటుంది." ప్రజల కొరకు చావడం థాయి కొండకంటే బరువైంది; కానీ ఫాసిస్టుల కోసం పని చేయడం, దోపిడీగాళ్ళు, ప్రజలనణిచే వారి తరపున చావడం ఈక కంటే తేలికైనది. కామ్రేడ్ చాంగ్ జూ-తె ప్రజల కోసం మరణించారు. అందుకు ఆయన మరణం థాయికొండ కన్నా బరువైనదే.

మనం ప్రజలకి సేవ చేస్తున్నాం కాబట్టి, మన లోపాలను ఎత్తిచూపినా, విమర్శించినా మనం భయపడం. మన లోపాలను ఎవరైనా ఎత్తి చూపవచ్చు. అది సరైన విమర్శ అయితే మనం తప్పుల్ని దిద్దుకుంటాం. అతను ప్రతిపాదించింది ప్రజలకు మేలు చేస్తే, మనం అందుకు అనుగుణంగా చర్య తీసుకుంటాం. "సమర్థవంతమైన సైనిక దళాలు, సామాన్య పరిపాలన," అన్న భావాన్ని కమ్యూనిస్టుకాని లీ తింగ్-మింగ్ ప్రతిపాదించారు. ఆయన ప్రజలకు మేలు చేసే మంచి సలహానిచ్చారు. దాన్ని అనుసరించాం. ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని, మనం సరైన దాన్ని ఆచరిస్తూ, తప్పుల్ని సరిదిద్దుకుంటే మన శ్రేణులు తప్పకుండా నిలదొక్కుకుంటాయి.

మనం సమిష్టి విప్లవ లక్ష్యం కోసం దేశం నలుమూలల నుండీ వచ్చి కలిసాం. ఈ లక్ష్యాన్ని సాధించే మార్గంలో మనకు అశేష ప్రజానీకం యొక్క సహకారం అవసరం. ఈనాడు మనం 91 మిలియన్ల జనాభా గల స్థావర ప్రాంతాలకు నాయకత్వం వహిస్తున్నాం. కానీ ఇది సరిపోదు, దేశం మొత్తాన్ని విముక్తం చేయాలంటే మరెన్నో అవసరం. కష్ట సమయాల్లో మనం మన విజయాలను మర్చిపోకూడదు. మనం ఉజ్వల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని, ధైర్యాన్ని పుంజుకోవాలి. చైనా ప్రజలు కష్టాలు పడుతున్నారు. వారిని మనం రక్షించాలి. పోరాటంలోకి దూకాలి. పోరాటం అన్న తర్వాత త్యాగం వుంటుంది. మరణం సర్వ సాధారణ ఘటన. కానీ మనం ప్రజల ప్రయోజనాల కోసం పోరాడుతున్నాం. మెజారిటీ ప్రజల బాధల నివృత్తికి పోరాడుతున్నాం. అలాంటప్పుడు ప్రజల కొరకు మరణించడం అభినందించవలసిన విషయం. అయినా వీలైన మేరకు అనవసరమైన త్యాగాలు చేయకుండా జాగ్రత్తపడాలి. మన క్యాడరు ప్రతి సైనికుడికి సహాయపడాలి. విప్లవ శ్రేణుల్లోని ప్రతివారు పరస్పరం సహకరించుకోవాలి, ప్రేమించుకోవాలి.

ఇప్పటినుండీ మన శ్రేణుల్లోని వారెవరైనాసరే, అతను సైనికుడే కానివ్వండి, వంటవాడే కానివ్వండి, అతను మంచి పనిచేసి మరణిస్తే, మనం అతని అంతిమయాత్రనూ, అతని గౌరవార్థం సంస్మరణ సభనూ నిర్వహించాలి. ఇది ఒక నియమం కావాలి. దీన్ని ప్రజల్లో కూడా ప్రవేశపెట్టాలి. పల్లెలో ఎవరైనా మరణిస్తే స్మారకసభను నిర్వహించండి. అలా మనం మరణించినవారిపట్ల మన బాధని వ్యక్తంచేసి, ప్రజలందరినీ ఐక్యం చేయగల్గుతాం. W

## పర్వతాలను తొలగించిన తెలివిమాలిన వృద్ధుడు!

జూన్ 11, 1945

మన మహాసభ ఘనంగా విజయవంతమయింది. అందులో మనం మూడు పనులు నిర్వర్తించాం. మొదటగా, మనం మన పార్టీ పంథాను రూపొందించుకున్నాం. పార్టీ నాయకత్వం కింద జపాన్ దురాక్రమణదారులను ఓడించి, యావత్తు ప్రజానీకాన్ని విముక్తంచేసి నూతన ప్రజాస్వామిక చైనాను నిర్మించేవిధంగా ధైర్యంగా ప్రజలను సమీకరించి, ప్రజాశక్తులను విస్తృతపరచాలనేదే ఆ పంథా. రెండవది, మనం కొత్తపార్టీ నియమనిబంధనావళిని ఆమోదించాం. మూడవది, మనం మన పార్టీ నాయకత్వ అంగం అయిన కేంద్ర కమిటీని ఎన్నుకున్నాం. ఇకనుండీ మన శ్రేణులంతా పార్టీ పంథాను అమలుపరచే విధంగా వారికి నాయకత్వం వహించడమే మన కర్తవ్యం. మన మహాసభ విజయం సాధించింది. మన మహాసభ ఐక్యతను సాధించింది. ఈ మూడు నివేదికలపై ప్రతినిధులు ఎంతో విలువైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. చాలా మంది కామ్రేడ్స్ ఆత్మవిమర్శ చేసుకున్నారు. ఐక్యతే లక్ష్యంగా కొనసాగిన ఆత్మవిమర్శ ద్వారా ఐక్యత సాధించబడింది. ఈ మహాసభ ఐక్యత, ఆత్మవిమర్శ, పార్టీ అంతర్గత ప్రజాస్వామికాలకే ఒక ప్రతీక.

మహాసభ ముగియగానే చాలామంది కామ్రేడ్స్ తమ తమ స్థానాలకు వివిధ యుద్ధరంగాలకు తిరిగివెళ్తారు. కామ్రేడ్స్, మీరు ఎక్కడికి వెళ్లినా మన మహాసభ పంథాను ప్రచారంచేయాలి. అంతేకాక, పార్టీ సభ్యుల ద్వారా ఆ పంథాను విశాల ప్రజానీకానికి వివరించాలి.

విప్లవ విజయం అనివార్యతపట్ల యావత్తు పార్టీలో, అశేష ప్రజానీకంలో విశ్వాసాన్ని పెంపొందించడమే మహాసభ పంథాను ప్రచారం చేయడం వెనుకనున్న లక్ష్యం. మనం ముందుగా మన

పాధ్యాయుడు మావోకు అరుణారుణ వందనాలు !!!

అగ్రగామి దళం యొక్క రాజకీయ చైతన్యాన్ని పెంపొందించాలి. అలా చేయడంవల్ల వారు దృఢ నిశ్చయులై, ఎలాంటి త్యాగానికైనా జంకక, విజయసాధనకోసం ఎంతటి కష్టనష్టాలనైనా అధిగమిస్తారు. కానీ ఇది చాలదు. యావత్తు ప్రజానీకం బుద్ధిపూర్వకంగా, ఆనందోత్సాహాలతో మనతో కలిసి విజయం కోసం పోరాడేలా మనం వారి రాజకీయ చైతన్యాన్ని కూడా పెంపొందించాలి. చైనా దేశం అభివృద్ధి నిరోధకులకు కాక చైనా ప్రజలకే చెందుతుందన్న దృఢమైన అభిప్రాయాన్ని, మనం వారిలో రేకెత్తించాలి.

"పర్వతాలను తొలగించిన తెలివిమాలిన వృద్ధుడు" అనే ఒక పురాతన కథ ఒకటి చైనాలో వుంది. ఆ కథ యిది. ఉత్తర చైనాలో చాలాకాలం క్రితం నివసించిన ఒక వృద్ధుని గాథ యిది. అతనిని ఉత్తర పర్వతానికి సంబంధించిన తెలివిమాలిన వృద్ధుడని పిలిచేవారు. అతని ఇంటి ముఖం దక్షిణ దిక్కుగా వుండేది. ముఖద్వారాని కడ్డుగా రెండు పెద్ద పర్వత శిఖరాలు థయ్‌హాంగ్, వాంగ్‌వూ అనేవి వుండేవి. దృఢ నిశ్చయంతో అతడు, అతని కొడుకులూ పారలతో ఈ పర్వత గుట్టలను తవ్వేందుకు పూనుకున్నారు. మరొక తెలివిగల వృద్ధుడు ఇది చూసి వారిని దెప్పిపొడుస్తూ ఇలా అన్నాడు:

"ఎంత తెలివి తక్కువ పని ఇది. రెండు పెద్ద పర్వతాలను ఇంత కొద్దిమంది త్రవ్వివేయడం అసాధ్యమైన పని."

అందుకు సమాధానంగా తెలివిమాలిన వృద్ధుడిలా అన్నాడు: "నేను చనిపోతే నా కొడుకులు దీనిని కొనసాగిస్తారు. వాళ్లు చనిపోతే నా మనుమలు దీనిని కొనసాగిస్తారు. ఆ తరువాత వారి కొడుకులు, మనుమలు కొనసాగిస్తారు. అంతులేకుండా ఈ కృషి కొనసాగించబడుతుంది. ఈ పర్వతాలు ఎత్తయినవే, అయితే అవి అంతకంటే ఎత్తు పెరగవు. మేము త్రవ్వినంత మేరకు వాటిఎత్తు తగ్గుతూనే వుంటుంది. అయినప్పుడు మేము వీటిని పూర్తిగా ఎందుకు తొలగించలేం?" తెలివిగల వృద్ధుని తప్పుడు అభిప్రాయాన్ని ఖండించి తన నిర్ణయంలో ఎలాంటి ఊగిసలాట లేకుండా ప్రతిరోజూ త్రవ్వకాన్ని అతడు కొనసాగించాడు. దీనితో దేవుడి హృదయం కదిలింది. ఇద్దరు దేవదూతల్ని పంపించాడు. ఆ ఇద్దరు దేవదూతలు ఆ రెండు పర్వతాలను ఎత్తుకుపోయారు. ఇప్పుడుకూడా చైనా ప్రజలను రెండు పెద్ద పర్వతాలు అణచివేస్తున్నాయి. ఒకటీ సామ్రాజ్యవాదం, మరొకటి భూస్వామ్య విధానం. ఈ రెంటినీ త్రవ్వి వేయాలని చైనా కమ్యూనిస్టుపార్టీ చాలాకాలం క్రిందనే నిర్ణయించుకున్నది. మన కృషిని నిరంతరం దీక్షతో కొనసాగించటం ద్వారా మనం కూడా దేవుని హృదయం కదిలించగలుగుతాం. మనకు దేవుడు అంటే విస్తృత చైనా ప్రజాసామాన్యమే. మనతోపాటు వారుకూడా లేచి త్రవ్వకం ప్రారంభించారంటే ఈ రెండు పర్వతాలను ఎందుకు తొలగించలేము?

నిన్న ఇద్దరు అమెరికన్లు అమెరికా వెళ్తుంటే, వారితో మాట్లాడుతూ "అమెరికా ప్రభుత్వం మమ్మల్ని బలహీనపర్చాలని చూస్తోంది. కానీ, మేము అలా జరగనివ్వం" అని నేనన్నాను. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా చియాంగ్‌కైషేక్‌కు మద్దతునిచ్చే అమెరికా ప్రభుత్వ విధానాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. కానీ మనం మొదటగా అమెరికా ప్రజలకూ వారి ప్రభుత్వానికీ మధ్య తేడాని, రెండవది అమెరికా ప్రభుత్వ విధానాలను రూపొందించే వారికి వారి ఆధీనంలో వుండే వారికీ మధ్య తేడానీ చూడాలి. ఆ ఇద్దరు అమెరికన్లతో నేనిలా అన్నాను: "మీ ప్రభుత్వ విధానాలను రూపొందించే వారికి ఇలా చెప్పండి. అమెరికన్లు మా విముక్తి ప్రాంతాల్లోకి ప్రవేశించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. ఎందుకంటే మీరు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా చియాంగ్ కై-షేక్‌ని సమర్థిస్తుండటం వల్ల మా రక్షణలో మేము వుండాలి. జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడటమే మీ ఉద్దేశ్యం అయితే మీరు విముక్తి ప్రాంతాలకు రావచ్చు. కానీ అందుకు ముందుగా ఒప్పందం జరగాలి. మీరు ఎక్కడంటే అక్కడ వేలు పెట్టడాన్ని మేము అనుమతించం. పాట్రిక్ జ-హర్లీ చైనా కమ్యూనిస్టు పార్టీతో సహకారాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగంగా ప్రకటించగా, మీరు ఇంకా మా విముక్తి ప్రాంతాలకొచ్చి ఇంకా ఎందుకు తచ్చాడుతున్నారు?"

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా చియాంగ్‌కై_షేక్‌ను సమర్థించే అమెరికా ప్రభుత్వ విధానం అమెరికా అభివృద్ధి నిరోధకుల సిగ్గులేనితనాన్ని సూచిస్తోంది. కానీ చైనా ప్రజలు విజయం సాధించడాన్ని నిరోధించడం కోసం కుట్రలుపన్నే అభివృద్ధి నిరోధకులు వారు చైనా వారు కానీ, విదేశీయులుగానీ వారి పథకాలు వీగిపోవడం తథ్యం. ఈనాడు ప్రపంచంలో ప్రజాస్వామిక శక్తులదే ప్రధాన ప్రవాహం. అభివృద్ధి నిరోధకత్వం అనేది కేవలం ఎదురు ప్రవాహం. అభివృద్ధి నిరోధక ఎదురు ప్రవాహం అనేది జాతీయ స్వాతంత్ర్యం, జనతా ప్రజాస్వామికం అనే ప్రధాన ప్రవాహాన్ని అడ్డుకోవాలని చూస్తోంది. కానీ అది ఎన్నటికీ ప్రధాన ప్రవాహం కాలేదు. స్టాలిన్ ఏనాడో ఎత్తి చూపినట్టు నేడు పాత ప్రపంచంలో ఇంకా మూడు పెద్ద వైరుధ్యాలున్నాయి: మొదటగా సామ్రాజ్యవాద దేశాల్లో కార్మికవర్గానికీ బూర్జువాజీకి మధ్య వైరుధ్యం; రెండవది, వివిధ సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యం; మూడవది, వలస, అర్ధవలస దేశాలకూ సామ్రాజ్యవాద దేశాలకూ మధ్య వైరుధ్యం. ఈ మూడు వైరుధ్యాలు ఇప్పటికీ కొనసాగుతుండటమేగాక, అవి రోజురోజుకీ తీవ్రతరమవుతూ విస్తరిస్తున్నాయి. ఈ వైరుధ్యాలు తీవ్రతరమవడంవల్ల, ఇప్పటికీ అస్థిత్వంలోవున్న అభివృద్ధి నిరోధక సోవియట్ వ్యతిరేక, కమ్యూనిస్టు వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక ఎదురు ప్రవాహం తుడిచిపెట్టుకపోతుంది.

ఈ సమయంలో, చైనాలో రెండు మహాసభలు జరుగుతున్నాయి. ఒకటి కొమింటాంగ్ ఆరవ జాతీయ మహాసభ, రెండవది కమ్యూనిస్టు పార్టీ ఏడవ జాతీయ మహాసభ. వీటి లక్ష్యాలు పూర్తి వ్యతిరేకం. ఒకదాని లక్ష్యం కమ్యూనిస్టు పార్టీని, చైనాలోని ఇతర ప్రజాస్వామిక శక్తులన్నిటినీ నిర్మూలించి, చైనాని చీకటిమయం చేయడంకాగా; జపాన్ సామ్రాజ్యవాదాన్ని దాని తొత్తులను, చైనా భూస్వామ్య శక్తులనూ కూలదోసి నూతన ప్రజాస్వానిక చైనాను నిర్మించి, చైనాని వెలుగు వైపున నడిపించడం రెండవ దాని లక్ష్యం. ఈ రెండు పంథాలు ఒకదానితో ఒకటి తలపడతాయి. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన, ఏడవ మహాసభ పంథా మార్గదర్శకత్వంలో చైనా ప్రజలు సంపూర్ణ విజయాన్ని సాధించి తీరుతారనీ, మరోవైపు కొమింటాంగ్ అభివృద్ధి నిరోధక పంథా ఓటమి అనివార్యమనీ మేము గట్టిగా నమ్ముతున్నాం. r w r

## ‘కొయ్యూరు అమరుల’ బాటను వీడబోమంటూ గ్రామగ్రామాన విప్లవ ప్రజానీకం శపథాలు చేస్తుండగా.....

# దండకారణ్య వ్యాప్తంగా విజయవంతమైన ‘అమరుల సప్తాహ’ కార్యక్రమం!

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)(పీపుల్స్‌వార్) పిలుపుననుసరించి, మన ప్రియతమ నాయకుడు కామ్రేడ్ చారుమజుందార్ అమరత్వ దినం జులై 28 నుండి ఆగస్టు 3 దాకా భారత నూతన ప్రజాస్వామిక విప్లవపోరులో అమరులైన వీరుల అరుణారుణ స్మృతికి నివాళులర్పిస్తూ దండకారణ్య వ్యాప్తంగా విప్లవ ప్రజానీకం ఏటా ‘అమరుల సప్తాహాన్ని’ జరుపుకుంటూ వస్తున్నారు. *ఈ సంవత్సరం, ఈ సప్తాహాన్ని ఆంధ్ర పోలీసులచే బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేయబడిన మన కేంద్రకమిటీ నాయకులు, భారత విప్లవనేతలు అయిన కామ్రేడ్ ఆదిరెడ్డి (శ్యాం) కామ్రేడ్ సంతోష్‌రెడ్డి (మహేష్) కామ్రేడ్ నరేష్ (మురళి)ల స్మృతిలో నిర్వహించాలని ప్రత్యేకించి మన కేంద్రకమిటీ ఇచ్చిన పిలుపుకు పెద్ద ఎత్తున ప్రతిస్పందిస్తూ, దండకారణ్య వ్యాప్తంగా వందల గ్రామాలలోని వేలాది విప్లవ ప్రజానీకం, పార్టీ కార్యకర్తలు, గెరిల్లా దళాలు, ప్రజాసంఘాల, ప్రజారాజకీయాధికార అంగాలు, ప్రజామిలీషియాల సభ్యులు, వేల సంఖ్యలో కదిలి సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించి, అమరుల ఆశయాలను సాధించడానికై వారి బాటనే నడుస్తూ ఎత్తిన ఆయుధం దించకుండా కడకంటా పోరుసాగిస్తామని శపథాలు చేస్తూ అమరుల స్మృతికి విప్లవ నీరాజనాలు అర్పించారు.*

ఈ ‘అమరుల సప్తాహ’ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా ప్రభుత్వాలు తమ కిరాయి పోలీసు బలగాలను ఉసిగొల్పి ప్రత్యేక అభియాన్‌లు నడిపినప్పటికీ, విప్లవ ప్రజానీకం ఈ ‘అభియాన్ల’ను ఏ మాత్రం సరకు చేయకుండా ఈ ‘అమరుల సప్తాహా’న్ని రెట్టించిన పట్టుదలతో జయప్రదం చేస్తూ తాము విప్లవ రాజకీయాలను ముందుకు తీసుకెళ్లడానికే కంకణం కట్టుకుని ఉన్నామని నిరూపించారు. అంతేకాదు, ఈ అమరుల సప్తాహం, సందర్భంగా మన పార్టీ ‘బంద్’కు పిలుపు నివ్వక పోయినప్పటికీ, దండకారణ్యంలో పలుచోట్ల విప్లవ ప్రజానీకం వారికి వారుగానే నిర్ణయం తీసుకొని ‘బంద్’కు పిలుపునిచ్చి, దాన్ని విజయవంతం చేశారు!

‘అమరుల సప్తాహం’ సందర్భంగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వేల పోస్టర్లను, కరపత్రాలను ప్రచురించి ఆయా డివిజన్లకు అందజేసింది. దండకారణ్య వ్యాప్తంగా గ్రామగ్రామాన, ముఖ్య వ్యాపార కేంద్రాలు, రహదారి కూడలి కేంద్రాలలో పోస్టర్లు, బ్యానర్లు అంటించబడ్డాయి. కరపత్రాలను విస్తృతంగా పంచిపెట్టడం జరిగింది. పలు గ్రామాలలో కొత్త స్మారక స్థూపాలను నిర్మించడం జరిగింది.

దక్షిణ బస్తర్ డివిజన్‌లోని మల్కనగిరి, కలిమెల, కొంట, బీజాపూర్, మద్దేడ్, నేషనల్ పార్క్, భైరంగఢ్, బాసగూడెం ప్రాంతాలలోని గ్రామాల్లో నిర్వహించబడిన స్మారకసభల్లో డివికెఎంఎస్, కెఏఎంఎస్, బాలసంఘం, గ్రామరక్షక దళాల కార్యకర్తలు, వేలాది విప్లవ ప్రజానీకం పాల్గొన్నారు. “అమరవీరులకు విప్లవజోహార్లు” నర్పిస్తూ వారు “అమరవీరుల ఆశయాల్ని పరిపూర్తి చేస్తాం” “గ్రామగ్రామాన గ్రామరాజ్యకమిటీలను నిర్మిస్తాం!” “దండకారణ్య గెరిల్లాజోన్‌ను ఉన్నత స్థాయికి పెంపొందింపజేస్తాం” అంటూ శపథాలు చేశారు.

గడ్‌చిరోలి డివిజన్‌లో అహిరి, ఛామూర్షి, పెరిమిలి, ఏటపల్లి, టిప్రాగఢ్ ప్రాంతాలలోని గ్రామాల్లో ‘అమరుల సప్తాహం’ విజయ వంతంగా నిర్వహించబడింది. ఛురియా పోలీస్ స్టేషన్‌పై రెయిడ్‌లో అమరుడైన కామ్రేడ్ విక్రం, పోలీసు కాల్పుల్లో అమరులయిన పెరిమిలి దళ కమాండర్ కామ్రేడ్ ప్రభాకర్, సభ్యురాలు కామ్రేడ్ సమ్మక్క, ఛామూర్షి దళసభ్యురాళ్లు కామ్రేడ్స్ అఖిల, సుజాతల స్మృతికి, కొయ్యూరు అమరుల స్మృతికి ప్రత్యేకించి నివాళులర్పిస్తూ పలుగ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించబడినాయి.

ఈ సంవత్సరం 28 జులై స్మారక వారం సందర్భంగా అమరుల త్యాగాలను కీర్తిస్తూ పెరిమిలి ఏరియా వ్యాప్తంగా ప్రచారం జరిగింది. సభల సందర్భంగా కొయ్యూరు అమరులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలతోపాటు గడ్‌చిరోలి డివిజనల్‌కమిటీ సభ్యుడు కామ్రేడ్ విక్రం, దేవ్‌రి మాజీ దళకమాండర్ కామ్రేడ్ శ్యాంరావ్, తోహెగాం అమరులు కామ్రేడ్స్ సుజాత, అఖిలలు, పరాల్‌కోట దళసభ్యురాలు కామ్రేడ్ రాజెలను స్మరించుకుంటూ సభలు జరుపుకున్నారు. సభలకంటే ముందు బ్యానర్లు, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రచారం జరిగింది.

ఉత్తర గట్ట రేంజ్‌లో డివికెఎంఎస్, కెఏఎంఎస్ సంఘాల నాయకత్వంలో స్మారకసభలు జరిగాయి. ఒక్క గట్టరేంజిలోనే సిమెంట్, ఇటుకతో 5 స్థూపాలు నిర్మించారు. గట్ట పోలీస్‌స్టేషన్‌లో స్పెషల్ డ్యూటీపై వచ్చిన కమెండోలు ఏ మాత్రం అలికిడి తగిలినా వచ్చివాలడానికి సిద్ధంగా వున్నారు. కమెండోల జీపులు బయలు దేరాయి అంటూ పుకార్లు వ్యాపించాయి. అంతటి ఉద్రిక్త పరిస్థితుల్లో ప్రజలు ఎంతో నిబ్బరంగా నిలిచి స్థూపాల నిర్మాణం పూర్తిచేశారు. రాత్రికి రాత్రే స్థూపాలను నిలబెట్టారు. కిలోమీటరు దూరం నుండి నీళ్లు, ఇటుకలు మోశారు. పోలీసు పిశాచాలు నీడలా వెంటాడుతున్నా ఎంతో ధైర్యంతో, మరెంతో ఉత్సాహంతో సభలలో పాల్గొన్నారు.

గట్ట-కసంసూర్ బాట ప్రక్కన నేండువాడి-కుండుల గ్రామాల నడుమ ఏర్పాటైన సభలో 9 గ్రామాల నుండి 150 మంది ప్రజలు పాల్గొన్నారు. సిమెంట్‌తో 11 అడుగుల ఎత్తు స్థూపం

నిర్మించారు. రేంజి కమిటీ అధ్యక్షుడు సర్దు జండానెగురవేసి సభను ప్రారంభించాడు. మౌనం పాటించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించిన పిమ్మట ఇతరులు మాట్లాడారు.

గట్ట-బాందే రోడ్డు ప్రక్కన గణపతి అమరుడైన గ్రామం తాడ్‌బయలు వద్ద నామమాత్రంగా వున్న పాత స్థూపాన్ని పునర్నిర్మాణం చేసి 12 అడుగుల ఎత్తుకు పెంచారు. ఈ సభకు 15 గ్రామాల నుండి 250 మంది హాజరయ్యారు. సంఘసభ్యుడు విజ్జా జండానెగురవేసి సభను ప్రారంభించాడు. తదుపరి మాట్లాడిన పలువురు అమరవీరుల త్యాగాలను కీర్తిస్తూ నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికి తమవంతు సహకారం అందిస్తామనీ, అందులో భాగస్వాములయి అమరుల లోటును పూడ్చడానికి శాయశక్తులా కృషిచేస్తామనీ శపథాలు చేశారు.

గట్ట-మూరవాయి కంకరరోడ్డు ప్రక్కన బేసెవాడ-మూరవాయి నడుమ 5 గ్రామాల నుండి 50-60 మంది ప్రజలు 7 అడుగుల సిమెంట్ స్థూపాన్ని నిర్మించి సభ జరుపుకున్నారు.

పూస్‌కోఠి, మర్దకుయి గ్రామాల ప్రజలు విప్లవ సాంప్రదాయాలను పాటిస్తూ గ్రామంలో సభలు జరుపుకున్నారు.

సభలకు ముందు కిలోమీటరు దూరం నుండి ఊరేగింపు తీశారు. ఊరేగింపు సందర్భంగా అమరవీరులకు పేరుపేరునా జోహార్లర్పిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతాం అంటూ నినాదాలు చేశారు. ఇవిగాక, 'దళంతె భర్తీ ఆయకడ్, పార్టీతున్ బెర్సికీకడ్' 'నాటె నాటె గ్రామరాజ్యకమిటీ బనేకీకడ్, మావ నాటె మావ రాజ్ చలాకీకడ్!' 'గ్రామరక్షక్‌దళ్‌తె భర్తీ ఆయకడ్, లోకుర ఫౌజుతున్ బెర్సికీకడ్' అని నినదిస్తూ, తమ కర్తవ్యాన్ని గుర్తు చేసుకున్నారు.

బాలాఘాట్-బండారా సంయుక్త డివిజన్‌లోని మలాజ్‌ఖండ్, పర్సవాడ, టాండా, దేవ్రరి, దరెకస్స దళప్రాంతాల్లో కూడా విప్లవ ప్రజానీకం 'అమరుల సప్తాహాన్ని' విజయవంతంగా నిర్వహించింది.

(పై మూడు డివిజన్‌ల నుండి ఈ సప్తాహ కార్యక్రమ వివరాలు పూర్తిగా అందనందున, సంక్షిప్తంగా ఇవ్వడం జరిగింది.)

ఉత్తర బస్తర్‌లోని ప్రజానీకం విప్లవ స్ఫూర్తితో అమరుల సప్తాహాన్ని జరుపుకున్నారు. డివిజన్‌లోని 4 దళాల ఏరియాల్లో కనీసం 80 గ్రామాల్లో ఇంచుమించుగా 3000 కరపత్రాలను పంచడం జరిగింది, 120 వాల్ పోస్టర్లను వేసి, 10 చోట్ల బ్యానర్లను కట్టారు. పలుచోట్ల రోడ్లపై తాత్కాలిక స్మారక స్థూపాలను నిర్మించారు.

బేనూర్, నారాయణపూర్, అంతాఘడ్, కోయిలబేడా, తాడోకి, బడగాం, ఆమవేడ, ధనోరా, కిస్‌కొడ్డో, చింగ్‌నార్, చోటాడోంగర్‌లాంటి తాలూకా కేంద్రాల్లో, సంతగ్రామాల్లో బ్యానర్లు, పోస్టర్లు వేసి కరపత్రాలు పంచడం జరిగింది.

కొండగాం, ఔల దళ ఏరియాలలోని మర్దపాల్, కొండగాం, బేనూర్ డిఎకెఎంఎస్, కెఏఎంఎస్ రేంజికమిటీల నాయకత్వంలో ప్రచార బృందాలు ఏర్పడి 40 గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు., కాగా, కేస్కల్, ఏరియాలోని కిస్‌కొడో, అంతాగఢ్‌ల డిఎకెఎంఎస్, కెఏఎంఎస్ రేంజికమిటీల నాయకత్వంలో 5 బృందాలు ఏర్పడి, 35 గ్రామాల్లో ప్రచారం నిర్వహించగా, కోయిలబేడ ఏరియాలోని ప్రతాప్‌పూర్, కడిమె రేంజి కమిటీల నాయకత్వంలో 15 బృందాలు పలుగ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించాయి. ప్రధానంగా కేంద్రకమిటీ సభ్యులు, తదితర అమరుల వీర విప్లవ చరిత్రలను గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

చాలా గ్రామాల్లో గ్రామప్రజానీకం అమరుల స్మారక స్థూపాల వద్ద నుండి గ్రామవీధుల దాకా విప్లవ నినాదాలతో ఊరేగింపులు జరుపుకున్నారు. వర్షాలు కురుస్తూ వాగులు పొంగుతూండి, వ్యవసాయ పనుల తీవ్ర వొత్తిడి వున్నప్పటికీ విప్లవ ప్రజానీకం ఇబ్బందులను వేటినీ లెక్కచేయకుండా 2 కిమీ నుండి 15 కి.మీ. దూరం దాకా పయనిస్తూ ఒక ప్రక్క తమగ్రామాల్లో స్థూపాల దగ్గర సభల్ని నిర్వహించుకుంటూ మరోపక్క కేంద్ర గ్రామాలలో నిర్వహించబడే పెద్ద సమావేశాలకు కూడా హాజరయ్యారు. కొన్ని స్థూపాల వద్ద తమ తమ గ్రామాల నుండి వెంటతెచ్చుకున్న జండాలను ఎగురవేసి, తిరిగి తమ గ్రామాలకు, నిర్ణీత స్థలంకు వాటిని తీసుకెళ్లి ఎగురవేశారు. కోయిలబేడ ప్రాంతంలో ఉస్‌మాల్‌మెట్ట, రాసిమెట్టలాంటి ఎత్తైన కొండలపై ఎర్రజండాలు ఎగురవేసి, సుదూర గ్రామాలకు కూడా 'అమరుల సప్తాహ' సందేశాన్ని అందజేశారు. పలుగ్రామాల్లో పాత స్థూపాలకు ఎర్రరంగువేసి ఎర్రని తోరణాలతో అలంకరించగా, ఇతర గ్రామాల్లో కొత్త స్థూపాలను కూడా నిర్మించడం జరిగింది. కేస్కల్ దళ ప్రాంతంలో కిస్‌కొడ్డో, జప్‌మర్క, మందాడ్, అందనార్ గ్రామాల్లో విప్లవ ప్రజానీకం 4 సిమెంట్ స్థూపాలను నిర్మించుకున్నారు.

కోయిల్‌బేడ ఏరియాలో మొత్తం 71 గ్రామాలల్లోనూ, కొండగాం ఏరియాలో మొత్తం 59 గ్రామాల్లోన, ఔల దళ ఏరియాలో 28 గ్రామాల్లోనూ, కేస్కల్ ప్రాంతాల్లో 41 గ్రామాల్లోనూ సభలు జరిగాయి.

మొత్తం డివిజన్ వ్యాప్తంగా జరిగిన 19 పెద్ద సభల్లో 123 గ్రామాలకు చెందిన 6328మంది ప్రజలు పాల్గొన్నారు. కుర్సుబడ్డి, తుమ్మినార్‌లలోని అమరుడు కామ్రేడ్ విశ్వనాథ్ స్థూపాల వద్ద జరిగిన సభల్లో వందలాది ప్రజలు పాల్గొన్నారు.

ఈ డివిజన్‌లో, కొయ్యూరు అమరుల స్మృతికి నివాళులర్పిస్తూ సభలు గత సంవత్సరం డిసెంబర్ 10 నుండే ఆరంభమయి, ఈ 'సప్తాహం' దాకా కొనసాగాయి. కొయ్యూరు అమరులపై డివిసి కరపత్రాలను కూడా పంచిపెట్టింది. కొండగాం, కేస్కల్, ఔల ఏరియాల్లోని 56 గ్రామాల్లో సభలు జరగగా, ఇంచుమించుగా మొత్తంమీద 5000 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూడా 9 పెద్ద మీటింగులు నిర్వహించబడగా, 38 గ్రామాల నుండి ఊరేగింపులుగా వచ్చిన ప్రజలు 3800 మంది ఈ సంస్మరణ సభల్లో పాల్గొన్నారు.

'మాడ్' డివిజన్‌లో 'అమరుల సప్తాహం' సందర్భంగా, స్థానిక కోటెనార్ అమరులు కామ్రేడ్స్ సోమన్న, సబిత, కవిత, రమేష్‌ల అమర స్మృతికి నివాళులర్పిస్తూ 'చేతనా నాట్యమంచ్' సభ్యులు పాడిన ఆడియో కాసెట్‌ను విడుదల చేయడం జరిగింది. డివిజన్‌లో పలుగ్రామాల్లో 'కోటెనార్' అమరులు 'కొయ్యూరు' అమరుల స్మృతిలో కొత్తగా స్థూపాలను నిర్మించడం జరిగింది.

ఇంద్రావతి దళ ప్రాంతంలో ప్రధానంగా 3చోట్ల ప్రజలు కదిలి అమరుల సప్తాహ సభలను జరుపుకున్నారు.

తాకిలోడ్ గ్రామంలో సుమారు 20 అడుగుల ఎత్తుగల సిమెంట్ స్థూపాన్ని కొయ్యూరు అమరుల స్మృతిలో నిర్మించడం

జరిగింది. 33 గ్రామాల నుండి వచ్చిన సుమారు 3500 మంది ప్రజలు ఈ సభలో పాల్గొని అమరులకు నివాళులు అర్పించారు.

అలానే రేఖవాయి గ్రామంలో స్థానిక ప్రజాసంఘాల కార్యకర్తలు స్వయంగా చొరవచేసి 14 అడుగుల ఎత్తుగల సిమెంట్ స్మారక స్థూపాన్ని 'కోటెనార్' అమరుల స్మృతిలో నిర్మించుకున్నారు. ఇక్కడ జరిగిన సభలో చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన 300 ప్రజలు పాల్గొన్నారు. బట్వేడ గ్రామంలో కూడా ప్రజాసంఘాల కార్యకర్తలు నిర్వహించిన సభలో 4,5 గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

కోహకమెట్ట దళప్రాంతంలో కుతుల్ గ్రామంలో 'ధీరిమురుం' అమరుల స్మృతిలో 6 అడుగుల ఎత్తు సిమెంట్‌తో నిర్మించిన స్థూపాన్ని ఆవిష్కరిస్తూ జరిగిన సభలో 10 గ్రామాల నుండి వచ్చిన 350 మంది ప్రజలు పాల్గొన్నారు. కచ్చపాల్‌లో 7 అడుగుల సిమెంట్ స్థూపం నిర్మించబడింది, ఇక్కడ జరిగిన సభలో మొత్తం 70 మంది పాల్గొన్నారు. ఇరుకుబట్టిలో 3 అడుగుల ఎత్తుగల స్థూపాన్ని మట్టితో నిర్మించడం జరిగింది; సభలో రెండు గ్రామాలకు చెందిన 80 మంది పాల్గొన్నారు. కోహకమెట్ట గ్రామంలో పోలీస్‌ల 'కోవర్ట్‌వార్' ఆపరేషన్‌లో అమరుడైన కామ్రేడ్ రాకేష్ స్మృతిలో, 8 అడుగుల ఎత్తున సిమెంట్‌తో కట్టిన స్థూపావిష్కరణ సభలో 100 మంది పాల్గొన్నారు. కీహ్కాడ్‌లో 4 అడుగుల ఎత్తున సిమెంట్‌తో కట్టిన స్థూపావిష్కరణ సభలో 100 మంది పాల్గొన్నారు. కుందల గ్రామంలో 'కొయ్యూరు' అమరుల స్మృతిలో నిర్మించిన 7 అడుగుల సిమెంట్ స్థూపావిష్కరణ సభలో 35గ్రామాల నుండి వచ్చిన 3000 మంది ప్రజలు పాల్గొన్నారు. ముహింది గ్రామంలో 4 అడుగుల ఎత్తున సిమెంట్‌తో నిర్మించబడిన, కామ్రేడ్ శ్రీకాంత్ స్మారక స్థూపావిష్కరణ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కుస్తుర్‌మెట్టలో కొయ్యూరు అమరుల స్మృతిలో, 8 అడుగుల ఎత్తులో సిమెంట్‌తో నిర్మించిన స్థూపావిష్కరణ సభలో 10 గ్రామాల నుండి వచ్చిన 250 మంది ప్రజలు పాల్గొన్నారు. కోటెనార్ గ్రామంలో కోటెనార్ అమరుల స్మృతిలో సిమెంట్‌తో నిర్మించబడిన 8 అడుగుల ఎత్తుగల స్థూపావిష్కరణ సభలో 4 గ్రామాల నుండి వచ్చిన 50 మంది ప్రజలు పాల్గొన్నారు. పై గ్రామాలలోనేకాక, ఏరియా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో గ్రామ ప్రజలే స్వయంగా సభలు జరుపుకున్నారు.

నేలనార్ దళ ప్రాంతంలో నేల్‌నార్ గ్రామంలో 'కొయ్యూరు' అమరుల స్మృతిలో నిర్మించబడిన 11 అడుగుల ఎత్తుగల స్థూపావిష్కరణ సభలో 9 గ్రామాల నుండి వచ్చిన 245 మంది ప్రజలు పాల్గొన్నారు. హొసనార్ గ్రామంలో 8 అడుగుల ఎత్తున సిమెంట్‌తో నిర్మించబడిన కోటెనార్ అమరుల స్థూపావిష్కరణ సభలో 10 గ్రామాల నుండి వచ్చిన 348 మంది ప్రజలు పాల్గొన్నారు. గోటిన్‌పాడ్ గ్రామంలో కోటెనార్ అమరుల స్మృతిలో సిమెంట్‌తో నిర్మించబడిన 6 అడుగుల స్థూపావిష్కరణ సభలో 11 గ్రామాల నుండి వచ్చిన 217 మంది ప్రజలు పాల్గొన్నారు.

పరాల్‌కోట దళ ప్రాంతంలో మస్‌పూర్ గ్రామంలో కొయ్యూరు అమరుల స్మృతిలో 6 అడుగుల ఎత్తులో సిమెంట్‌తో నిర్మించబడిన స్థూపావిష్కరణ సభలో 12 గ్రామాల నుంచి వచ్చిన 350 మంది ప్రజలు పాల్గొన్నారు. ఒరాది గ్రామంలో కామ్రేడ్ రాజె స్మృతిలో 5 అడుగుల ఎత్తున రాళ్లతో నిర్మించిన స్థూపావిష్కరణ సభలో 60 మంది ప్రజలు పాల్గొన్నారు. గార్పలో కోటెనార్ అమరుల స్మృతిలో సిమెంట్‌తో నిర్మించబడిన 6 అడుగుల స్థూపావిష్కరణ సభలో 3 గ్రామాల నుండి 240 మంది పాల్గొన్నారు. బోరెనిర్‌పె గ్రామంలో, కామ్రేడ్ విక్రం స్మృతిలో 5 అడుగుల ఎత్తున రాళ్లతో నిర్మించబడిన స్థూపావిష్కరణ సభలో 5 గ్రామాలకు చెందిన 170 మంది ప్రజలు పాల్గొన్నారు. కొంగె గ్రామంలో కామ్రేడ్ రాజె స్మృతిలో రాళ్లతో 6 అడుగుల ఎత్తున నిర్మించబడిన స్థూపావిష్కరణ సభలో 20 మంది పాల్గొన్నారు. జట్‌వాయి గ్రామంలో కొయ్యూరు అమరుల స్మృతిలో6 అడుగుల ఎత్తున రాళ్లతో నిర్మించబడిన స్థూపావిష్కరణ సభలో 6 గ్రామాల నుండి వచ్చిన 240 మంది ప్రజలు పాల్గొన్నారు. తోకె గ్రామంలో కామ్రేడ్ సోంజీ స్మృతిలో, రాళ్లతో నిర్మించబడిన 9 అడుగుల ఎత్తు స్థూపావిష్కరణ సభలో 8 గ్రామాల నుండి వచ్చిన 350 మంది ప్రజలు పాల్గొన్నారు. పర్సవేడ గ్రామంలో ఇదే ఊరి వాడైన కామ్రేడ్ గుడ్సా(రమేష్) స్మృతిలో రాళ్లతో నిర్మించబడిన 5 అడుగుల ఎత్తు స్థూపాన్ని అమరుడి తండ్రి వూసెండి కోహల ఎర్రజండా ఎగురవేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కామ్రేడ్ గుడ్సా కుటుంబ సభ్యులతోపాటు, 12 గ్రామాల నుండి వచ్చిన 400 మంది ప్రజలు పాల్గొన్నారు. ఊసెవాడ గ్రామంలో కొయ్యూరు అమరుల స్మృతిలో 6 అడుగుల ఎత్తున రాళ్లతో నిర్మించిన స్థూపావిష్కరణ సభలో 2 గ్రామాలనుండి వచ్చిన 100 మంది ప్రజలు పాల్గొన్నారు.

డివిజన్ వ్యాప్తంగా జరిగిన పెద్ద సభల్లో మొత్తం 12,550 మంది ప్రజలు పాల్గొని, అమరుల స్మృతికి నివాళులర్పించారు.

## 'అమరుల సప్తాహ' కార్యక్రమ కాలంలో పోలీసుల జులుం :

గడ్‌చిరోలి డివిజన్‌లో మహారాష్ట్ర పోలీసులు 'అమరుల సప్తాహ'న్ని భగ్నం చేయడానికి అభియాన్ నడిపారు. గట్టి రేంజి, జారవాడ గ్రామంలోని ప్రజలు అమరులస్మారక స్థూపాన్ని కడుతుండగా, 30 మంది కమెండోలు దాడిచేసి ఇటుకలు తెస్తున్న ముగ్గురు యువకులనుపట్టుకొని కొట్టి, మరో 15 మందిని ఊళ్లోకి తీసుకెళ్లి నానా బూతులు తిట్టారు. దీంతో కోపోద్రిక్తులయిన ఆ గ్రామ మహిళలు పోలీసు కమెండోలను తిడుతూ వారిపై తిరగబడ్డారు. ఆ గ్రామ మహిళలను అరెస్టు చేసి గ్రామ ప్రజలతోపాటు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి వాళ్లందరి పేర్లు రాసుకొని నెలరోజులకొకసారి పోలీస్ స్టేషన్‌లో హాజరవ్వాలని షరతు విధించి విడుదల చేశారు. అప్పటి నుండి స్థానిక గ్రామస్థులకు (8 మంది మహిళలతోసహా) ఏటపల్లి పోలీస్ స్టేషన్‌కు హాజరవక తప్పడంలేదు.

ఉత్తర బస్తర్ డివిజన్‌లో కేస్కల్ దళ ఏరియాలోని చింగ్‌నార్ రేంజి చాంద్‌గావ్ గ్రామం వద్ద ప్రజలు కామ్రేడ్ నిర్మల స్మృతిలో పునర్‌నిర్మించిన స్థూపాన్ని, పోలీసుల పహారాలో స్థానిక వర్గశత్రువులు రెండవసారి కూలగొట్టారు. కడిమె రేంజిలో 2 స్థూపాలను పోలీసు ముష్కరులు కూలగొట్టారు.

అలానే మాడ్ డివిజన్‌లోని కుండ్ల గ్రామంలో నిర్మించబడిన 'కొయ్యూరు' అమరుల స్థూపాన్ని మధ్యప్రదేశ్ పోలీసులు, ఊసెవాడలోని స్మారక స్థూపాన్ని మహారాష్ట్ర పోలీసులు కూలగొట్టారు.

# 1999 సంవత్సరం అమరుల సప్తాహం నుండి ఈ సంవత్సరం అమరుల సప్తాహం మధ్య కాలంలో అమరులైన కామ్రేడ్స్

| క్ర.సం. | అమరుని పేరు | స్థాయి | సమయం | జిల్లా | ఎన్‌కౌంటర్/ హత్య/ఆత్మహత్య | వివరణ |
|---|---|---|---|---|---|---|
| 1. | రాజయ్య | దళసభ్యుడు | జనవరి2000 | మెదక్ | ఎన్‌కౌంటర్ | - |
| 2. | సూరయ్య(మధు) | " | " | " | " | - |
| 3. | మల్లేశ్ | " | " | " | " | - |
| 4. | ఇద్దరు | " సానుభూతిపరులు | " | ఆదిలాబాద్ | " | - |
| 5. | నరేందర్ గౌడ్ (ఆనంద్) | మిలీషియా | " | నల్గొండ | | కరెంట్‌షాక్ |
| 6. | ఆనంద్ | దళసభ్యుడు | -/2/2000 | " | " | - |
| 7. | శ్రీను | మిలీషియా | " | " | " | - |
| 8. | ప్రభాకర్ | పి.ఆర్. | " | నిజామాబాద్ | " | - |
| 9. | శ్రీధర్ (సత్యనారాయణ, జె.వి) | ఎస్‌జిఎస్ ఉపకమాండర్ | 18/2/2000 | విశాఖ | ధారకొండ రెయిడ్‌లో | - |
| 10. | బాలకృష్ణ (నవీన్) | జిల్లా కమిటీస్థాయి/ జంగ్ సంపాదక మండలి సభ్యుడు | " | " | " | - |
| 11. | సతీష్ | ప్లటూన్‌సభ్యుడు | -/3/2000 | గడెచిరోలి | ఆసరెల్లి రెయిడ్‌లో | - |
| 12. | ప్రతాప్ | " | " | " | " | - |
| 13. | రసూల్ (రవి) | అ.కా.స. ఆర్గనైజర్ | 26మార్చ్ | కరీంనగర్ | ఎన్‌కౌంటర్ | - |
| 14. | గంగాధర్ | " | " | " | " | - |
| 15. | పేరు తెలియదు | దళసభ్యుడు | ఏప్రిల్ | ఖమ్మం | " | |
| 16. | సురేశ్ (శంకర్, భగత్) | కాళంగిదళ కమాండర్ | " | చిత్తూరు | | |
| 17. | భాస్కర్ (మధు, జయపాల్) | విశాఖ నగర కార్యదర్శి | " | విశాఖ | " | |
| 18. | చెక్కల అజయ్ (డాక్టర్) | సిరిసిల్ల దళ కమాండర్ | 9ఏప్రిల్ | కరీంనగర్ | " | |
| 19. | బోయిన అంజయ్య | దళసభ్యుడు | " | " | | |
| 20. | సరిత | " | 1ఏప్రిల్ | నిజామాబాద్ | | |
| 21. | మెస్రమ్ జగ్గారావ్ | పి.ఆర్. | " | ఆదిలాబాద్ | | |
| 22. | గోపి రాజన్న | " | 11ఏప్రిల్ | కరీంనగర్ | | |
| 23. | జహీర్ (ఆర్.కె.) | శాక్ | 14ఏప్రిల్ | " | | |
| 24. | సాల్వాచారి (శంకర్, కృష్ణ) | స్పెషల్ టీం సభ్యుడు | 14ఏప్రిల్ | హైదరాబాద్ | | |
| 25. | ప్రవీణ్(కృష్ణ) | " | " | " | | |
| 26. | లచ్చన్న | " | " | " | | |

| క్ర.సం. | అమరుని పేరు | స్థాయి | సమయం | జిల్లా | ఎన్‌కౌంటర్/ హత్య/ఆత్మహత్య | వివరణ |
|---|---|---|---|---|---|---|
| 27. | కృష్ణమూర్తి (శంకర్) | శాక్ | 15 ఏప్రిల్ | కరీంనగర్ | ఎన్‌కౌంటర్ | |
| 29. | మధు | సానుభూతిపరుడు | 19 ఏప్రిల్ | " | | |
| 30. | నాగయ్య | దళసభ్యుడి తండ్రి | " | " | ఆత్మహత్య | పోలీస్ వేధింపులు |
| 31. | నవీన్ | దళసభ్యుడు | 18ఏప్రిల్ | నిజామాబాద్ | ఎన్‌కౌంటర్ | |
| 32. | సాగర్ | ఆలేరు దళ | 26 ఏప్రిల్ | నల్గొండ | | |
| | | కమాండర్ | | | | |
| 33. | భాస్కర్ | శాక్ | " | " | | |
| 34. | జయక్క(స్వర్ణలత) | " | " | " | | |
| 35. | కొమరన్న | దళసభ్యుడు | " | " | | |
| 36. | సలీం | " | " | " | | |
| 37. | నాగమణి (అంజమ్మ) | దళసభ్యురాలు | " | " | | |
| 38. | ఎ. నరసింహులు | దళసభ్యుడు | " | కరీంనగర్ | | |
| 39. | వెంకన్న (సాంబయ్య) | వరంగల్ నగర కార్యదర్శి/జిల్లా కమిటీ సభ్యుడు | 27ఏప్రిల్ | వరంగల్ | | |
| 40. | శ్యాం | టౌన్ కమిటీ సభ్యుడు | " | " | | |
| 41. | స్వప్న | ఎల్‌జిఎస్ కమాండర్ | " | " | | |
| 42. | ఓంకార్ (ప్రకాశ్) | దళసభ్యుడు | " | " | | |
| 43. | రవి | " | " | " | | |
| 44. | ప్రభాకర్ | " | " | " | | |
| 45. | సునీత | దళసభ్యురాలు | " | " | | |
| 46. | కరుణ (స్పందన) | " | " | " | | |
| 47. | పేరు తెలియదు | " | " | " | | |
| 48. | " | " | " | " | | |
| 49 | " | " | " | " | | |
| 50. | " | " | " | " | | |
| 51. | కిషన్ | పార్టీ సభ్యుడు | ఏప్రిల్ | కరీంనగర్ | | |
| 52. | లచ్చన్న (రాజు) | " | " | " | | |
| 53. | ముక్కా ప్రకాష్ | - | " | గుంటూరు | యాక్సిడెంటల్‌ఫైర్ | |
| 54. | కొత్తా రాఘవరెడ్డి | పరకాల ఎల్‌జిఎస్ | 9 మే | వరంగల్ | ఎన్‌కౌంటర్ | |
| | | కమాండర్ | | | | |
| 55. | విక్రమ్ | ఎల్‌జిఎస్ సభ్యుడు | " | " | | |
| 56. | కాసమ్ విజయ (భాగ్య) | దళసభ్యురాలు | " | " | " | |
| 57. | పేరు తెలియదు | మిలీషియా | మే | నల్గొండ | | |

| క్ర.సం. | అమరుని పేరు | స్థాయి | సమయం | జిల్లా | ఎన్కౌంటర్/ హత్య/ఆత్మహత్య | వివరణ |
|---|---|---|---|---|---|---|
| 58. | శ్రీను | ఆర్గనైజర్ | " | ఆదిలాబాద్ | | |
| 59. | పేరు తెలియదు | ఎల్‌జిఎస్ సభ్యుడు | " | " | | |
| 60. | రహీం | ఎల్‌జిఎస్ కమాండర్ | " | నిజామాబాద్ | | |
| 61. | నవత | ఎల్‌జిఎస్ సభ్యురాలు | మే | నిజామాబాద్ | ఎన్కౌంటర్ | - |
| 62. | రమేష్ | పాండవ ఎల్‌జిఎస్ కమాండర్ | " | ఖమ్మం | | |
| 63. | పేరు తెలియదు | దళసభ్యురాలు | " | " | | |
| 64. | పెద్దపల్లి బాబు | ఎల్‌జిఎస్ సభ్యుడు | 30మే | కరీంనగర్ | | |
| 65. | తెలియదు | దళసభ్యుడు | " | " | | |
| 66. | " | " | " | " | | |
| 67. | " | " | " | " | | |
| 68. | దొర్రా ప్రకాష్‌రెడ్డి (రమాకాంత్) | దళసభ్యుడు | 2జూన్ | వరంగల్ | | |
| 69. | పేరు తెలియదు | సంగం కార్యకర్త | 12జూన్ | ఆదిలాబాద్ | | |
| 70. | జయ | దళసభ్యురాలు | 17జూన్ | " | | |
| 71. | మల్లయ్య | దళసభ్యుడు | " | " | | |
| 72. | పేరు తెలియదు | - | | 14జూన్ | వరంగల్ | |
| 73. | " | " | " | " | " | |
| 74. | సతీశ్ | మాజీ సంగ | 20 జూన్ | ఆదిలాబాద్ | | |
| | | నాయకుడు | | | | |
| 75. | పేరు తెలియదు | పి.ఆర్. | " | " | | |
| 76. | " | " | " | " | | |
| 77. | " | " | " | " | | |
| 78. | మమత | శాక్ | 25 జూన్ | నిజామాబాద్ | | |
| 79. | మహిళా కామ్రేడ్ | - | " | నల్గొండ | తిరుమలగిరి రెయిడ్ | |
| 80. | పేరు తెలియదు | దళ కమాండర్ తండ్రి | ఫిబ్రవరి | కరీంనగర్ | హత్య | జడల నాగరాజు ముఠా ద్వారా |
| 81. | పేరు తెలియదు | " | " | " | " | " |
| 82. | గౌసు బైరయ్య | దళసభ్యుడు | " | మెదక్ | " | జనశక్తి ముఠా ద్వారా |
| 83. | రాజిరెడ్డి | " | " | " | " | " |
| 84. | ఇబ్రాహీం | " | " | " | ఎన్కౌంటర్ | |
| 85. | ముత్యం ఎల్లయ్య | మిలీషియా | - | " | | |
| 86. | ఆనంద్ | శాక్ కార్యదర్శి | | ఆగస్టు1999 | వరంగల్ | |
| 87. | విజయ | దళసభ్యురాలు | " | " | | |
| 88. | రామక్క | మహిళా టీం సభ్యురాలు | సెప్టెంబర్1999 | | ఆదిలాబాద్ | |
| 89. | మరో మహిళ | " | " | " | | |

| క్ర.సం. | అమరుని పేరు | స్థాయి | సమయం | జిల్లా | ఎన్‌కౌంటర్/ హత్య/ఆత్మహత్య | వివరణ |
|---|---|---|---|---|---|---|
| 90 | భూపతి | మాజీ డిసిఎం | " | కరీంనగర్ | | |
| 91. | పేరు తెలియదు | - | " | " | | |
| 92. | సయ్యద్ సలీం | ఆర్గనైజరు | 10/1999 | నిజామాబాద్ | | |
| 93. | మందల కమల | దళసభ్యురాలు | 11/1999 | కరీంనగర్ | | |
| 94. | హరి రెడ్డి | దళసభ్యుడు | " | " | | |
| 94. | టి. మల్లన్న | " | " | " | | |
| 95. | సునీత | ఆర్.ఎస్.యు. | 24/11/1999 | ఖమ్మం | | |
| 96. | మురళి | దళసభ్యుడు | " | నిజామాబాద్ | | |
| 97. | నల్లా ఆదిరెడ్డి (శ్యాం) | సిసి సెక్రటేరియట్ సభ్యుడు | 2/12/1999 | కరీంనగర్ | బూటకపు ఎన్‌కౌంటర్ | కోవర్ట్‌వార్ |
| 98. | సంతోష్‌రెడ్డి (మహేష్) | సిసి సభ్యుడు/ఏపి స్టేట్ కమిటీ కార్యదర్శి | " | " | " | " |
| 99. | శీలం నరేష్ (మురళి) | సిసి సభ్యుడు/ ఎన్.టి.ఎస్.జడ్.సి. కార్యదర్శి | " | " | " | " |
| 100. | సింగం లక్ష్మీ నారాయణ | సానుభూతిపరుడు | " | " | " | |
| 101. | కిషోర్ (మధు) | దళసభ్యుడు | 23/9/1999 | ఆదిలాబాద్ | ఎన్‌కౌంటర్ | |
| 102. | పేరు తెలియదు | " | " | " | " | |
| 103. | " | " | " | " | | " |
| 104. | " | " | " | " | " | " |
| 105. | " | " | " | " | | " |
| 106. | " | " | " | " | | " |
| | | | **దండకారణ్యం** | | | |
| 107. | విక్రం | డివిసిఎం | ఆగస్టు1999 | రాజానందగాం | రెయిడ్ | ఛురియా |
| 108. | దీపక్ | జి.ఆర్.సి.అధ్యక్షుడు | - | బాలాఘాట్ | హత్య | గుండాలు విషం ఇచ్చి చంపారు |
| 109. | ప్రభాకర్ | కమాండర్ | ఏప్రిల్1999 | గడ్‌చిరోలి | ఎన్‌కౌంటర్ | |
| 110. | మీనా | దళసభ్యురాలు | " | | " | " |
| 111. | సురేఖ | | " | 13జూన్2000 | " | " |
| 112. | లక్ష్మీ | " | " | " | " | " |
| 113. | సోమన్న | అర్బెల్ దళ కమాండర్ | 25/7/1999 | మాడ్ | " | |
| 114. | సబిత | శాక్‌సభ్యురాలు | " | " | " | |
| 115. | కవిత | దళసభ్యురాలు | " | " | " | |
| 116. | గూడ్సా | దళసభ్యుడు | " | " | " | |
| 117. | లింగ | సానుభూతిపరుడు | " | " | " | |
| 118. | రాజె | దళసభ్యురాలు | జులై2000 | " | పాముకాటు | |

| బీహార్ | | | | | | |
|---|---|---|---|---|---|---|
| క్ర.సం. | అమరుని పేరు | స్థాయి | సమయం | జిల్లా | ఎన్‌కౌంటర్/ హత్య/ఆత్మహత్య | వివరణ |
| 119. | సునీల్ (ప్రకాష్/నిర్మల్) | రాష్ట్రకమిటీ సభ్యుడు | 10మే1999 | గుమ్లా | ఎన్‌కౌంటర్ | |
| 120. | విజయ్ (సదన్/శ్రీకాంత్) | " | మార్చ్2000 | జహనాబాద్ | " | |
| 121. | సునీల్(రవీందర్) | ఏసి కార్యదర్శి | " | " | " | |
| 122. | విశ్వనాధ్ (ప్రతాప్) | ఎసిఎం/దళకమాండర్ | " | పాట్నా | " | |
| 123. | రాకేష్ | " | " | భభువా | " | |
| 124. | శ్రీనివాస్ (మదన్) | పార్టీ సెల్ కార్యదర్శి | - | బక్సర్ | హత్య | భూస్వాములచేత |
| 125. | దేవానందన్ | సెల్ సభ్యుడు | - | బంకా | హత్య | " |
| 126. | ఉదయ్ | పిఎం/దళకమాండర్ | ఏప్రిల్2000 | జహనాబాద్ | ఎన్‌కౌంటర్ | - |
| 127. | బిర్జూ | పిఎం | " | " | " | - |
| 128. | దామోదర్ | " | " | " | | |
| 129. | మదేష్ | - | " | " | | |
| 130. | రాజు | - | " | " | | |
| 131. | మహేందర్ | - | " | " | | |
| 132. | అర్జున్ | - | " | " | | |
| 133. | వలనీ | - | " | " | | |
| 134. | మనోహర్ | సానుభూతిపరుడు | " | " | | |
| 135. | భోలా | పిఎం | - | పాట్నా | | |
| 136. | హరేరాం పటేల్ | దళసభ్యుడు | - | గుమ్లా | | |
| 137. | బబ్లూ | " | " | - | హత్య | ఎంసిసిద్వారా |
| 138. | రాజన్ (లాల్ అన్సారి) | దళసభ్యుడు | - | బక్సర్ | " | భూస్వాములు |
| 139. | లాల్ బీహారీ సదా | " | " | సహరసా | " | " |
| 140. | బినోద్ | " | - | - | | ఎంసిసిద్వారా |
| 141. | బాబన్ యాదవ్ | " | - | ఎన్‌కౌంటర్ | | " |
| 142. | బిర్జూ | సంగంకార్యకర్త | - | జహనాబాద్ | హత్య | " |
| 143. | దోమన్ యాదవ్ | " | - | - | " ముఠాద్వారా | లిబరేషన్ |
| 144. | నరేంద్ర రామ్ | " | - | - | " | " |
| 145. | లాల్ మహమ్మద్ | " | - | - | " | " |
| 146. | పేరు తెలియదు | సానుభూతిపరుడు | " | " | | |
| 147. | పేరు తెలియదు | సానుభూతిపరుడు | " | " | | |
| **తమిళనాడు** | | | | | | |
| 147. | రవీంద్రన్ | ఏసి సభ్యుడు | జనవరి 2000 | ధర్మపురి | ఎన్‌కౌంటర్ | |

| కర్ణాటక | | | | | | |
|---|---|---|---|---|---|---|
| క్ర.సం. | అమరుని పేరు | స్థాయి | సమయం | జిల్లా | ఎన్‌కౌంటర్/ హత్య/ఆత్మహత్య | వివరణ |
| 148. | భాస్కర్ | ఏరియా కమిటీ సభ్యుడు | జనవరి 2000 | రాయ్‌చూర్ | " | |

**పశ్చిమ బెంగాలు** : ఒక కామ్రేడ్ అమరుడయ్యాడు

**ఒరిస్సా** : ఆరుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు

**వీరిలో......**

| | | |
|---|---|---|
| దళ కమాండర్ మరియు శాక్ సభ్యులు | - | 18 |
| సిటీ కమిటీ సభ్యులు | - | 2 |
| ఆర్గనైజర్‌లు | - | 4 |
| జిల్లా/డివిజనల్ కమిటీ సభ్యులు | - | 3 |
| రాష్ట్ర కమిటీ సభ్యులు | - | 2 |
| కేంద్ర కమిటీ సభ్యులు | - | 3 |
| స్పెషల్ యాక్షన్ టీం సభ్యులు | - | 5 |
| మహిళా కామ్రేడ్స్ (సుమారుగా) | - | 30 |
| ఇతర పార్టీ సభ్యులు, దళ సభ్యులు, సంగనాయకులు మరియు సానుభూతిపరులు | - | 163 |
| మొత్తం | - | 230 |
| ఇతర పార్టీలవారు | | 320 |

***అమరవీరులందరి పేర్లు ఇవ్వలేక పోతున్నందుకు చింతిస్తున్నాం. శత్రువు సాగిస్తున్న క్రూరమైన యుద్ధంలో కొందరు అమరుల పేర్లు తెలుసుకోవడం కూడా అసాధ్యమవుతోంది.***

***— సం. మం.***

*(41వ పేజీ తరువాయి..... )*

ప్రయోగించాడు. చిత్తం వచ్చినట్లు బాదాడు. ఆ దెబ్బలు తట్టుకోలేక పూల్‌దాస్ స్పృహకోల్పోవడంతో ఊరంతా కదిలింది. సోహగిన్‌బాయి తన భర్త పరిస్థితి చూసి కుమిలి కుమిలి ఏడుస్తుంటే జనం పోలీస్ స్టేషన్‌పైకి వెళ్లారు. గత ఐదేళ్లుగా విప్లవ కార్యక్రమాలతో ఆ ప్రాంతమంతా ఎంతో ప్రభావితం అవుతుండడం వల్ల జనాన్ని చూసిన పోలీసులకు ధాతు(వు) చల్లబడింది.

పరిస్థితి అదుపు తప్పిందని భావించిన పోలీసు అధికారులు ఆగమాగమైపోయారు. ఎస్ఐ శైలేందర్‌సింగ్ తనపై అధికారులకు, బూర్జువా రాజకీయ నాయకులకు వెంట వెంటనే పరిస్థితి తెలపసాగాడు. ఎస్‌డిఓపి బదేరియా కీడెంచి మేలెంచుమన్న ముందుచూపుతో స్థానిక ఎంఎల్ఏ రాజిందర్ పాల్ భాటియాను ఠాణాకు వెంటపెట్టుకొచ్చాడు. స్పృహకోల్పోయి జనం మధ్యన పడి వున్న పూల్‌దాస్, అతడి పక్కనే రోదిస్తున్న సోహగిన్‌లతో అట్టుడికిపోతున్న వాతావరణాన్ని చూసిన వాల్లంతా పోలీస్ చర్యను నోటికి వచ్చిన భాషతో ఎవరి స్థాయిలో వారు ఖండిస్తూ "పోలీస్ నరేష్ క్షమాపణ చెప్పాలనీ, వాడిని ఉద్యోగం నుండి తీసెయ్యాలనీ, పూల్‌దాస్‌కు వైద్యం చేయించాలన్న" పట్టుదలతో పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు.

సాయంత్రం 7 గంటలవరకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నరేశ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పడంతో ప్రజలు శాంతించారు. గాయపడిన పూల్‌దాస్‌కు స్థానిక ఆసుపత్రిలో వైద్యం కాదంటే, జిల్లా ఆసుపత్రికి తరలించారు. 'అసలు నరేష్ మన చేతికి దొరికేదుండే' నని ఆలస్యంగా ఠాణా వరకు చేరిన యువకులు ఆవేశంగా అంటుంటే విన్న జనాలు "మోఖా మల్లీ రాదా!" అని వారిని సముజాయించారు. నడిరాతిరి కాక ముందే ఠాణా చల్లబడడంతో ఎస్ఐ ఊపిరి పీల్చుకున్నాడు. జిల్లా కంట్రోల్ రూం వైర్‌లెస్ మాత్రం తెల్లవార్లూ "పరిస్థితి ఎట్లుంది?" అంటూ ఠాణాను అలర్ట్‌లో వుంచింది. "ఇదంతా నక్సలైట్ల దగడు-లేకుంటే వినేటోడెవరు" అని స్థానిక మధ్యతరగతి ప్రజలు - విలేఖర్లు బహిరంగంగా వ్యాఖ్యానించారు.

పోలీసులు ఏం చేసినా చెల్లుతుందన్న విర్రవీగుడే నరేశ్‌లో పని చేసింది. నిజానికి ఈనాడు దండకారణ్యంలో సాధారణ పోలీస్ కూడా చేతిలో రైఫిల్ పట్టుకొని సాధారణ రైతుని కూడా అత్యంత మామూలు గొడవల్లో సైతం కాల్చిపారేసి నక్సలైట్ ముద్రవేయడం తెలియనిదికాదు. ఆ అహంతోనే నరేష్ లాఠీ ప్రయోగించాడు. కానీ, ప్రజల్లో పెంపొందుతున్న చైతన్యం పూల్‌దాస్‌ను కాపాడుకుంది. నరేశ్‌కు బుద్ధి చెప్పింది. ఈ రకంగా ఎక్కడికక్కడే ప్రజలు పోలీస్ అరాచకాలను తమకు తోచిన రీతిలో ప్రతిఘటించాల్సిన అవసరం రోజు రోజుకు ఎంతో పెరుగుతుందని గేందటోల ఘటన దారి చూపుతోంది. "

## ప్రజాసంఘాల నాయకత్వంలో సమిష్టి సాగు :

### ప్రజల చేతిలో చావు మూడిన ఇన్ఫార్మర్ భూమిలో సమిష్టి సాగు

గ్రామం పేరు గోట్‌పాడ్. ఈ గ్రామం బైల్ గ్రామపంచాయతి పరిధిలో వుంది. ఈ గ్రామపంచాయతికి సర్పంచ్ బాధ్యతల్లో కరటం పొదియాల్ వుండేవాడు. ఇతడు ఒక ఆదివాసీ దుష్టపెత్తందారు. గ్రామపంచాయతి డబ్బులు కాజేయడంలో కావలసినంత తర్ఫీదు పొందాడు. పొదియాల్‌కు బైల్ గ్రామంలో భూమి-ఇల్లు- ఇద్దరు భార్యలున్నారు. అంతటితో తృప్తి పడని వాడికి భూదాహం పెరిగి పెరిగి గోట్‌పాడ్‌లోని కుయ్యేర్ అనే రైతు భూమిని 4000 రూపాయలకు కొనుగోలు చేశాడు. అయితే, ఈ డబ్బు మాత్రం అతడి సొంతానిది కాదు. ప్రజల డబ్బులైన గ్రామ పంచాయితి నిధులను ఖర్చు చేశాడు. తనను అడిగే దమ్ములెవరికి వున్నాయని గర్వపడేవాడు. తనకంటూ ఎవరూలేని పేదరైతు కుయ్యేరు భూమి కోల్పోయిన పిదప సంచార జీవి అయ్యాడు.

ఈ ప్రాంతానికి 1998లో నూతనంగా దళం రావడం పొదియాల్‌కు మింగుడు పడలేదు. దళంపై దుష్ప్రచారానికి పూనుకున్నాడు. తన ప్రియతమ గురువైన పొదియ కర్మ (ప్రస్తుత మధ్యప్రదేశ్ జైలు మంత్రి మహేంద్ర కర్మ వేలు విడిచిన సోదరుడు) బైరంగఢ్‌లో 16-4-98 నాడు ఆ ప్రాంత గెరిల్లాల చేతిలో కుక్కచావు చచ్చాడు. వీడూ తొలి నుండి విప్లవ విద్రోహియే. వీడి ఖతం కేసులో తన గ్రామ పంచాయితీలోని జనాలను యువకులను కావాలని ఇరిచింకిన దుర్మార్గుడు కరటం పొదియాల్. అనతి కాలంలోనే వీడు పూర్తి స్థాయి ఇన్‌ఫార్మర్‌గా మారడంతో ఇంద్రావతి ప్రాంత గెరిల్లాలకు ప్రజల సహకారంతో వీడిని నిర్మూలించక తప్పలేదు. వీడి చావుతో వీడి గత 'పాపాలను' ప్రజలు చర్చించి, గోట్‌పాడ్ భూమి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు. 2000 జులైలో భూస్వాధీనం జరిగింది.

ఈ సంవత్సరం వర్షాలు జూన్‌లోనే ప్రారంభమయ్యేసరికి స్థానిక ప్రజాసంఘం భూపంపకం చేపట్టలేదు. ప్రస్తుతానికి గ్రామస్థులందరూ సమిష్టిగానే ఆ భూమిని సాగుచేయాలని నిర్ణయించారు. దీనితో ఆగస్టు 2000లో గ్రామస్థులు 63 నాగళ్లతో 3 రోజులు ఆ భూమిని దున్నుకున్నారు. గ్రామ సహకార సంగంలో మిగిలిన విత్తనపు వడ్లను తీసి ఆ సమిష్టి భూమిలో విత్తనాలు చల్లారు. తొలి వర్షాల ప్రభావంతో ఈ భూమిలో వేసిన వరి ఊరందరి వరిలాగా ఏపుగానే పెరిగింది. కానీ, సెప్టెంబర్‌లో వర్షాలు పూర్తిగా వెనుకపట్టు పట్టడంతో నీటి వసతిలేని ఈ భూమిలోని వరి మరియు ఊరి రైతాంగం వరి కూడా తీవ్రంగా దెబ్బతింది. వచ్చే సంవత్సరం ఈ భూమి నిరుపేద రైతాంగానికి పంచాలని గ్రామ సంగం నిర్ణయించింది.

### బిడియపల్లిలో గౌడభూస్వామి భూమి స్వాధీనం : సమిష్టి సాగు

ఇంద్రావతి దళ ప్రాంతంలో బిడియపల్లి ఒక 60 ఇళ్లున్న గ్రామం. హుడ్ల పల్లి కీస్కల్ దీని పారా. కాగా ఈ గ్రామానికి పూర్వం ఒక గౌడ కుటుంబం నల్ల కల్లు వ్యాపారం నిమిత్తం వలస వచ్చింది. వలస వచ్చిన రాంనాథ్ మరియు పురన్‌లు ఇద్దరు అన్నదమ్ములు భాగస్వామ్య వ్యాపారంలో నిమగ్నమైనారు. వీరి 'స్వగ్రామం' తేల్‌నార్ (ఇక్కడికి గౌడలు మరెప్పుడో వలస వచ్చివుండాలి) కాల క్రమంలో రాంనాథ్ బిడియపల్లి నుండి తిరిగి బేల్‌నార్ పయనం కాగా, పురన్ ఇక్కడే స్థిరపడి 35 ఎకరాలు భూమికి కూడా యజమాని అయ్యాడు. వృద్ధాప్యంతో పురన్ మరణించగా, అతడి కూతురు వివాహం జరిగి ఆమె తన భర్తతో దూరగ్రామంలో కాపురం చేస్తుంటే మిగిలిన పురన్ భార్య ఒంటరై ఊళ్లో వుండలేక బంధువుల వద్ద శేషజీవితం గడుపుతోంది.

ఈ పరిస్థితి గమనించిన రాంనాథ్ పెద్ద కుమారుడు కోటలో పాగా వేశాడు. బిడియపల్లికి 6 ఏళ్ల క్రితం చేరి ఆ భూమి మాదేనని పట్వారి/పోలీసుల సహాయంతో దానికి యజమాని అయ్యాడు. కానీ, పురన్ భార్య గ్రామం విడిచాక ఈ భూమిని ఊరిలోని నిరుపేద రైతులు 3 సంవత్సరాలు సాగుచేసుకున్నారు. వీళ్లను బేదఖల్ చేయించిన రాంనాథ్ పెద్దకుమారుడు లేద్‌రి గ్రామస్థులతో వ్యతిరేకత కొనితెచ్చుకున్నాడు. బేల్‌నార్‌లో తన దారిన తాను బతకాల్సిన లేద్‌రి మా ఊళ్లో పరికి కంపయ్యాడని గ్రామస్థులు భావించారు. 1999 నాటికి ఈ గ్రామంలో డిఎకెఎంఎస్ ఏర్పడింది. వెంటనే పై భూమి సమస్యను చేపట్టింది.

బిడియపల్లి-హుడ్లపల్లి- కీస్కల్ తదితర గ్రామాల ప్రజలు లేదరినుండి 20 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో నుండి 11మంది పేదరైతాంగానికి తలా ఒకటిన్నర ఎకరం పంచి మిగితా భూమిని ఊరుమ్మడి భూమిగా నిలిపారు. ఇందులో గత సంవత్సరం 3 కండీల వడ్లు (1క్వింటాల్) అలికినారు. 12 కండీల కండీల వడ్లు పండినాయి. తిరిగి ఈ సంవత్సరం ఆగస్టులో 60 నాగళ్లతో సమిష్టిగా ఊరుమ్మడి భూమిలో దున్నారు. 3 కండీల వడ్లు అలికినారు. ఈ వడ్లు సహకార సంగానివే.

భూపోరాటం ద్వారా డిఎకెఎంఎస్ పంచిన భూములను పొందిన రైతులు అత్యంత ఉత్సాహంతో తమ భూమిని 'దున్నేవానికే భూమి' ప్రేరణతో దున్నుకుంటుంటే, 'ఉమ్మడి శ్రమ' ప్రేరణతో గ్రామస్థులందరూ ఊరుమ్మడి భూమిని పండిస్తున్నారు.

పై విధంగానే మరి కొన్ని గ్రామాలలో సమిష్టి వ్యవసాయం జరుగుతుంది. పొల్లెవాయ రేంజిలోని గ్రామం జాడ్కా. ఈ గ్రామంలో 64 ఇళ్లుంటాయి. అందరూ ఆదివాసీ ప్రజలే. కాకపోతే, వారు గతంలో చాలా కాలం క్రితమే (40-50ఏళ్ల క్రితం) ఇంద్రావతి ఆవలి ప్రాంతం నుండి ఇటు వచ్చి స్థిరపడ్డారు. ఇలాంటి కుటుంబంలో హేచామి వారి కుటుంబం ఒకటి.

హేచామి కుటుంబంలో భార్య-భర్త ఇద్దరే తప్ప వారికి పిల్లలు

లేరు. ఆ దంపతులలో భర్త తాగుబోతు. తాగిన మైకంలో తన భార్యను విపరీతంగా బాదేవాడు. ఆమె సహనానికి అదో పరీక్ష అయింది. బంధించి బాదితే పిల్లి కూడా పులి అవుతుందన్నట్టు ఆ మహిళ చివరకు తెగించి రోకలి దుడ్డునే ఆయుధంగా మలచుకొని భర్తపై ప్రయోగించింది. ఆ దెబ్బతో భర్త పీడవదిలించుకున్న ఆ భార్య పోలీసుల ముందు నిస్సంకోచంగా తన నేరాన్ని ఒప్పుకొని ఒకటిన్నర సంవత్సరాలు జైలులో గడిపింది. తర్వాత విడుదలై ఊరు చేరింది. 1998 నాటికి ఈ కతంతా ముగిసింది.

హీచామి వారి భూమిని కాజేయాలని వీరి పాలివాళ్లు పొంచివున్నారు. వీరిది పక్కవూరైన సత్తువా. అక్కడ వీరిని పెత్తందార్లుగానే ప్రజలు గుర్తిస్తున్నారు. జైలు జీవితం ముగించి జాడ్కా చేరిన హిచామి మహిళకు ఆమె నిండు జీవితాన్ని మరో పెళ్లి లేకుండా గడిపేస్తేనే ఆ భూమికి హక్కుదారు అవుతుంది తప్ప పెళ్లి ఆలోచనవస్తే ఆ భూమి వదులుకోవాల్సిందేనన్న అవగాహన వుంది. ఆమె ఆ భూమికోసం మరో వివాహాన్ని విడనాడలేదు. నచ్చిన పురుషుడితో కొత్త కాపురానికి వెళ్లింది. అయితే ఆదివాసీ సమాజంలో ఇది సాధారణ విషయం. కాబట్టి ఇందులో ఎలాంటి ప్రతి బంధకాలు లేవు.

ఆ మహిళ కూడా భూమికి అడ్డు తొలగడంతో సత్తువా నుండి పెత్తందారి కుటుంబంలో ఒకడైన రాము జాడ్కా చేరాడు. కానీ, జాడ్కా వాసులు రాము ముందు కొన్ని షరతులు విధించారు, హీచామి భూమి పొందాలంటే, ఈ ఊళ్లోనే వుండాలని, ఇల్లు కట్టుకోవాలని రాముకు చెప్పారు. దీనితో రాము పథకాలన్ని దెబ్బతిన్నాయి. తన యిద్దరు భార్యలలో ఒకరిని సత్తువాలో వుంచాలని, మరోకరిని జాడ్కాలో వుంచాలని, రెండూళ్ల భూములను హాయిగా ఆ మహిళల శ్రమతో అనుభవించవచ్చునుకున్న రాము కలలు వమ్మైనాయి. రాము సత్తువాను పూర్తిగా వదలుకోలేనని జాడ్కా నుండి తోక ముడిచాడు.

జాడ్కా గ్రామస్థులు ఆ భూమిని సంగాల నాయకత్వంలో స్వాధీనం చేసుకున్నారు. 5 మళ్లలో 2 మళ్లు ఒక పేద రైతుకు పంచారు. మరో మూడు మళ్లు సమిష్టి వ్యవసాయంకై నిలిపి గత సంవత్సరం 4 కండీల వడ్లు (1 క్వింటాల్ 30 కిలోలు) అలికారు. ఆ భూమిలో పెట్టులు పోశారు. పంట పొలంలో కలుపు తీశారు. ఈ పనులన్నీ 'సమిష్టి' శ్రమతో చేశారు. గత సంవత్సరం 18 కండీల వడ్లు (6క్వింటాల్లు) పండగా, తిరిగి ఈ సంవత్సరం కూడా సమిష్టిగా దున్నారు. 30 నాగళ్లు కట్టి రెండు రోజులు దున్నడం, అలకడం మొదలైన పనులు సంతోషంగా పూర్తి చేశారు.

ఈ ప్రాంతంలోనే వెడ్మా మరో గ్రామం. ఈ గ్రామంలో గుడ్డి అనే వ్యవహారిక పేరుతో (మనిషి నల్లగా వుంటే ఇలా సంభోదిస్తారు) నున్న ఒక రైతు చనిపోయాడు. ఒక ఆ రైతు మరణంతో ఆ ఇంటి సంతతి లేకుండా పోయింది. ఆయన భూములు బీడు భూములుగా నిలిచిపోయాయి. దీనితో గ్రామస్థులు ప్రజా సంగాల నాయకత్వంలో ఆ భూమి సాగుకై గత సంవత్సరం పూనుకున్నారు. 80 నాగళ్లతో 2 రోజులు ఆ భూమిలో సమిష్టి శ్రమ చేసి 9 కండీల వడ్లు (3క్వింటాల్లు) అలికారు. కాలం కరుణించడంతో 48 కండీల వడ్లు (16 క్వింటాల్లు) పండాయి. ఆదివాసీ ప్రాంతంలో ఈ పంట మంచి పంటగానే పేర్కొనవచ్చు. ఈ ఉత్సాహంతో వెడ్మలోని 52 కుటుంబాల ప్రజలు వారం రోజులు శ్రమపడి ఆ భూమిలో ఒక చిన్న కుంట (నీటి వనరు-ట్యాంక్) నిర్మించారు. ఇందుకు గాను 4200 రూపాయలు ఖర్చు చేశారు. దీనికి సిమెంట్ తెచ్చి తూము నిర్మాణం చేయాల్సిన పని యింకా మిగిలే వుంది. ఆ పని పూర్తి చేస్తే ఓ 10 ఎకరాల భూమికి నీటి వసతి ఏర్పడవచ్చు. ఈ లోగా, గ్రామ రైతాంగం ఈ యేడు కూడా సమిష్టిగానే 80 నాగళ్లతో దున్ని 9 కండీల వడ్లు అలికినారు. గతంలో జరిగిన పొరపాటును సరిదిద్దుకొని ఈ యేడాది తమ వ్యక్తిగత భూముల్లోని పనికంటే సమిష్టి భూమి దున్నడం ముందు చేశారు. పైగా ఈ సంవత్సరం మిగతా రైతుల సొంత భూములకు భిన్నంగా ఊరుమ్మడి భూమిలో సమిష్టి శ్రమ ద్వారా కలుపుకూడా తీశారు. ఈసారి కూడా యిప్పటి వరకు 'కాలం కరుణిస్తున్నందున' పంట పొలం బాగుందని రైతులు ఆశలు పెంచుకుంటున్నారు.

అలాగే, బేల్‌నార్ గ్రామ పంచాయితి పరిధిలోని గుండెమడుగులోని పోటు వడ్డె భూమి వివరాలు చూద్దాం. పోటు వడ్డే ఈ ఊరి గాయితల్. ఇతడు గతంలో ఒక భార్య తర్వాత మరో భార్యను కర్కశంగా హతమార్చి జైలుకెళ్లాడు. 1999 నాటికి జైలు నుండి విడుదలై వచ్చాడు. ఊళ్లో వుండే ఇష్టంలేక జాడ్కా అనే గ్రామానికి మకాం మార్చాడు. ఇతడు జైలులో వున్నప్పుడు ఊళ్లోని కలాడి (గౌడ) కుటుంబం ఇతడి భూమి సాగుచేసి పంట తీసుకుంది. భూమిలో మంచి నీటి వసతి కూడా వుండడంతో ఆ భూమిని పాత అప్పు మిషతో కాజేయాలని సాధారణంగానే ఆ గౌడ కుటుంబం తగు ప్రయత్నాలు చేస్తుండడంతో సంగం అడ్డుకుంది. పోటు వడ్డెను పిలిచి ఊళ్లోనే భూమి సాగుచేసుకొని బతకమని నచ్చచెప్పింది. కానీ, సంచార సోమరి జీవితానికి అలవాటు పడిన అతడు రైతు జీవితానికి సిద్ధపడలేదు. కాకపోతే, వచ్చే సంవత్సరం తన తమ్ముడు వస్తాడని మాట ఇచ్చాడు. దీనితో, ఈ సంవత్సరం భూమిని బీడు వుంచడం అనుచితమని భావించిన గ్రామస్థులు 'సంగాల' నాయకత్వంలో సాగుకు సిద్ధపడినారు. 52 నాగళ్లు 2 రోజులు సమిష్టిగా దున్ని ఆరు కండీల వడ్లు (2 క్వింటాల్లు) అలికినారు.

పొల్లెవాయి అనే గ్రామంలో రైతులు 40 నాగళ్లు కట్టి రెండు రోజులు దున్ని ఒక చెలక (బంజరుభూమి)లో రెండు కండీల కోహల అలికారు. ఈ గ్రామంలో సహకార సంగం లేనందున విత్తనాల సమస్య ముందుకు రాగా, కోహల అప్పుతెచ్చారు.

ఇలా ఈ ప్రాంతంలో అక్కడక్కడ రైతాంగం సమిష్టి శ్రమతో భూములు సాగు చేయడం ప్రోత్సాహకర విషయం. గ్రామాల్లో రైతాంగం సంగాల్లో సంఘటితమవుతూ, దాని నాయకత్వంలో సమిష్టి సాగుకు పూనుకోవడం రైతుల్లో ఉత్సాహజనకంగా వుంది. ఈ ప్రేరణతో మరికొన్ని గ్రామాల్లోని రైతాంగం కూడా తమ భూముల్ని దున్నుకోవడంలో, పొలాల్లో కలుపు తీయడంలో సహకార పద్ధతులు అవలంభిస్తున్నారు. పశువుల కొరతతో నాగలెడ్లు లేని రైతులు భూములు దున్నడానికి నాగళ్లున్న రైతులు సహకరిస్తున్నారు. కాగా, ఎడ్లు లేని రైతులు తమ భూమి దున్ని పెట్టిన తోటి రైతుల

భూములు ఆ రైతుల నాగళ్లతోటే దున్నడానికి తోడ్పడుతున్నారు. సహకార శ్రమ పద్ధతుల్లో ఒకరికి మరొకరు తోడ్పడుతున్నారు. ఇంతేకాకుండా, కొన్ని గ్రామాల్లో వారు కట్టే నాగళ్ల ప్రాతిపదికై ఆయా రైతుల స్తోమతను పరిగణనలోకి తీసుకొని బ్యాచ్‌లవారీగా ఏర్పడి సహకార పద్ధతుల్లో తమ భూములను సాగుచేసుకోవడం కూడా ప్రారంభమైంది. ఈ సహకార శ్రమకు ప్రధానంగా ఆదివాసీ భూస్వాములను దూరముంచుతున్నారు. ధనికరైతుల పాత్రకూడా ఇందులో లేదనే చెప్పుకోవచ్చు.

ఇది ఇలా వుంటే, ఈ ప్రాంతంలోని విప్లవ ప్రజాసంగాల నాయకత్వంలో ఈ సంవత్సరం వ్యవసాయకూలి రేట్ల పోరాటం కూడా సాగింది. గతంలో ఈ ప్రాంతంలోని ధనికరైతాంగం ప్రధానంగా ఆదివాసీ భూస్వాములు సంప్రదాయ రీతి రివాజులను ఆసరా చేసుకొని ఎలాంటి కూలి చెల్లించకుండానే పేద రైతాంగం-వ్యవసాయకూలీల శ్రమశక్తితో తమ పొలాల్లో దున్నడం, కలుపుతీయడం, వరి కోయడం లాంటి పనులు పూర్తి చేసుకునేవారు. ఇందుకు గాను ఇప్పకల్లు - లంద మరియు దొప్పెడు జావ పోస్తే చాలు. ధనిక వర్గాల భూములు పేదల శ్రమశక్తితో పండేవి. విప్లవోద్యమ ప్రభావంతో ఇలాంటి సాంప్రదాయ పద్ధతులకు రైతు-కూలీలు స్వస్తి పలుకుతున్నారు. ఇందులో భాగంగా ఈ యేడు సంగం నాయకత్వంలో రైతు కూలీలు వ్యవసాయపనుల్లో కూలి రేట్లు నిర్ణయించుకున్నారు. దున్నడానికి కూలికి వెళ్లితే (నాగలి-ఎడ్లు భూయజమానులవె) 6 పైలీల వడ్లు (10కిలోలు); కలుపు తీయడానికి 4 పైలీలు (7కిలోలు); వరికోత కూలికి కూడా 4 పైలీలే తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రాచీన సాంప్రదాయ పద్ధతుల్లో విప్లవ పోరాటాల ఫలితంగా చోటు చేసుకుంటున్న ఈ మార్పులు మౌలికమైనవి. కాబట్టి స్థానిక ప్రజావ్యతిరేకులు అంటే ఆదివాసీ భూస్వాములు సహజంగానే వీటిని వ్యతిరేకిస్తున్నారు. దోపిడీ రాజ్యాన్ని ఆశ్రయిస్తున్నారు. విప్లవోద్యమాన్ని దెబ్బతీయడానికి, విప్లవకారులను భౌతికంగా నిర్మూలించడానికి ఇలాంటి ద్రోహుల తోడ్పాటుతో, వీరికి అండగా 'రాజ్యం' తన ఖాకీ బలగాలను పంపుతోంది. అలాగే ఆధునిక శిక్షణా ఆయుధాలతో, అమాయకపు పీడిత రైతాంగంపైకి ఉసికొల్పుతుంది. ఈ దోపిడీ హంతక బలగాలను, రాజ్యాన్ని సాయుధంగా ఎదుర్కోకుండా పీడిత ప్రజలు తమ విజయాలను నిలుపుకోజాలరు.

కాబట్టి పీడిత రైతాంగం, విశాల దండకారణ్య విప్లవోద్యమంలో తాము సాధిస్తున్న విజయాలను నిలుపుకోవడానికి ఎక్కడికక్కడే మరింత ఉన్నత చైతన్యంతో కార్మికవర్గ నాయకత్వాన సాయుధ పోరాటంలో తెగించి పోరాడుతారని ఆశిద్దాం.

## బస్తర్ రైతుల భూస్వాధీనం - అసెంబ్లీలో అతలాకుతలం అయిన 'నేతలు'

విశాల దండకారణ్యంలో భూలేమితో రైతులు అనాదిగా అడవి భూములను నరికి సాగుచేసుకుంటూనే వున్నారు. ఇది తరతరాలుగా సాగుతున్న వ్యవసాయం. అడివిలో జీవిస్తున్న ఆదివాసులు తమ పొట్టకూటి కోసం అటవీ ఉత్పత్తులపై ఆధారపడుతూనే క్రమ క్రమంగా స్థిర వ్యవసాయ పద్ధతులకు కూడా అలవాటు పడ్డారు. జనాభా పెరుగుదలతో యేటేటా అదనపు భూములు సాగులోకి రావడం సహజంగానే పెరుగుతోంది. వ్యవసాయంలో ప్రాచీన పద్ధతులు అమలు గావడం, సగటు ఉత్పత్తి అతి స్వల్పంగా వుండడంతో కూడా కుటుంబ పోషణకై రైతులు అదనపు భూముల స్వాధీనానికి పూనుకుంటుంటారు. విశాల రైతాంగ పరిస్థితి ఇలా వుంటే, సమాజంలో ఆధిపత్య హోదా కలిగిన వర్గం దానిని దుర్వినియోగపరుస్తూ, ప్రజలను దోపిడీ చేస్తూ వారి శ్రమశక్తితో అడవి భూములు యదేచ్ఛగా కాజేసి పెద్ద పెద్ద కమతాలను సాగులోకి తెచ్చుకుని ఆదివాసీ భూస్వాములుగా స్థిరపడినారు. ఇలాంటి దండకారణ్య ప్రజల జీవితాల్లోకి 1980లో విప్లవోద్యమం అడుగిడింది.

పీడిత రైతాంగం అటవీ భూములను నరికి సాగులోకి తెచ్చుకోవడం అంటే అది ప్రభుత్వంతో కయ్యానికి దిగడమే. బ్రిటీష్ వాడి పాలనలోనైనా, `స్వతంత్ర్య' భారత పాలనలోనైనా అటవీ భూములను స్వాధీనం చేసుకోవడం ఏమంత తేలికైన వ్యవహారం కానేకాదు. ప్రభుత్వ అటవీశాఖ ఉద్యోగుల వల అడవంతా పరచుకొని వుంది. అడవిలో రైతుల గొడ్డలి చప్పుల్లు వినపడి నాయంటే వీళ్లు గద్దలా వాలేవారు. రైతులు కట్టుకున్న గుడిసెలను అగ్గిపాలు చేసి, వారి 'కలల పంటల'ను ధ్వంసం చేసి, రైతుల చేతులకు బేడీలు వేసేవారు. పెద్దమొత్తంలో లంచాలు గుంజేవారు. ఇన్ని చేసినా, రైతాంగానికి తమ జీవనం కోసం నూతనంగా అడవి భూములను సాగులోకి తెచ్చుకోవలసిందే. ఇలాంటి పీడిత రైతాంగానికి ఎనభైల దశకం నుండి విప్లవోద్యమం అండగా నిలిచింది.

విప్లవోద్యమ ప్రభావంతో అటవీ అధికారుల అవినీతికి, అరాచకాలకు కాలం చెల్లిపోయింది. విప్లవ ప్రజాసంఘాలలో, సంఘటిత పడిన రైతాంగం ప్రధానంగా అటవీ భూములను సాగుచేసుకుంటూనే భూస్వాముల-మాల్ గుజార్ల ఆక్రమణలో నిలిచిపోయిన భూములను కూడా స్వాధీనం చేసుకోసాగారు. దండకారణ్య వ్యాప్తంగా వేలాది ఎకరాల భూమిని విప్లవోద్యమంలో భాగంగా రైతులు స్వాధీనం చేసుకొని అనుభవిస్తున్నారు. ఇదీ ఈనాటి వాస్తవం.

ఈ నిజం మధ్యప్రదేశ్ విధానసభలో వర్షాకాల సమావేశంలో నిప్పులు చెలరేగచేసింది. నక్సలైట్ల సమాంతర ప్రభుత్వం 20 వేల హెక్టార్లతో నడుస్తుందని ప్రతిపక్షాలు ప్రభుత్వ అధికారుల నివేదిక సాక్షిగా ఒంటికాలుపై నిలువెత్తు లేచాయి. దీనితో పాలక పక్షం సంకటంలో పడింది. వెంటనే ముఖ్యమంత్రికి స్వయాన రంగంలోకి దిగక తప్పలేదు. మిశ్రా అనే ఒక ఐఎఫ్ఎస్ అధికారి తన బస్తర్ పర్యటనలో బస్తర్ సంభాగ్ ఆయుక్త్, బస్తర్, కాంకేర్, దంతెవాడ జిల్లాల కలెక్టర్లతో మరియు బస్తర్, బీజాపూర్, సుక్మా, దంతెవాడ, కొండగాం, నారాయణపూర్, భానుప్రతాప్‌పూర్, కాంకేర్(విముక్తి ప్రాంత లక్ష్యంతో ఇవన్నీ విప్లవోద్యమం బలంగా కొనసాగుతున్న ప్రాంతాలు) వన సంరక్షకులతో (గార్డు) జరిపిన చర్చల ఆధారంతో తయారు చేసిన నివేదికలో బస్తర్ సంభాగ్‌లో అటవీ సంరక్షణ చట్టాల అమలు జిల్లా ప్రభుత్వాధికారులకుగాని, అటవీశాఖ అధికారులకుగానీ సాధ్యం కాకుండా పోయిందనీ పేర్కొన్నాడు. నక్సలైట్లు అడవిలో తమ రేంజర్లను, డిప్యూటీ రేంజర్లను కూడా నియమించారని రాశాడు. వారు తమ చిత్తం వచ్చినట్లు అడవిని కబ్జా చేసుకుంటున్నారనీ,

సంబంధిత అధికారుల అంచనాల ప్రకారం దాదాపు 20 వేల హెక్టార్ల అటవీ భూమి వారి ఆధీనంలో వుందనీ, దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకో జాలదని కూడా రాశాడు. అయితే, 30 జూన్ 2001 నాటికి ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలని తన నివేదికలో రాసి తన పని ముగించాడు.

మిశ్రా రాసింది నిజం. కాకపోతే, భూముల గణాంక వివరాల్లో ఏమైనా తేడాలు వుండొచ్చు. 20 వేల హెక్టార్లు కాకపోతే, ఇంకాస్త ఎక్కువే వుండవచ్చు. బస్తర్‌లో రైతులు అడవులను నరికి సాగుచేసుకుంటున్నారు. అటవీ భూములను స్వాధీనపర్చుకుంటున్నారు, అనుభవిస్తున్నారు. అయితే, 1980కి ముందు బస్తర్‌లో లక్షన్నర హెక్టార్లను రైతులు స్వాధీనం చేసుకున్నారన్న వివరాలు సేకరించగలిగిన ప్రభుత్వం, ఆ తర్వాత రైతులు ఎంత భూమిని స్వాధీనం చేసుకోగలిగారో చెప్పలేకపోతోంది. ఇలా చెప్పలేకపోవడానికి ప్రధాన కారణం విప్లవోద్యమాలలో సంఘటితమవుతున్న రైతాంగాన్ని గతంలో లాగా వేధించి అటవీ శాఖాధికారులు ప్రభుత్వానికి లెక్కలు నివేదించే పరిస్థితుల్లో లేకపోవడమే కారణం. విప్లవోద్యమ ప్రాంతాల్లో వుండే దోపిడీ ప్రభుత్వోద్యోగులు ఎవరైనాసరే వారు ప్రజానిర్ణయాలకు కట్టుబడి వుండాల్సిందే. తమ చిత్తం వచ్చినట్లు నడవడానికి లేదు. ఇది విప్లవోద్యమంలో రైతుల విజయం. అయితే నిర్దిష్టంగా లెక్కలతో సహా తన విజయాన్ని బాహ్య ప్రపంచానికి అందివ్వలేక పోవడం విప్లవోద్యమం యొక్క బలహీనత.

విచక్షణా రహితంగా అడవులను నరికివేయడంపై భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)(పీపుల్స్‌వార్) డికె ఎస్‌జడ్‌సి గత కొంతకాలంగా నిషేధాన్ని అమలు చేస్తున్నది. విప్లవోద్యమం బలంగా వున్న ప్రాంతాల నుండి అటవీ శాఖవారు సాగించే కలప రవాణా కూడా నిలిచిపోయింది. అక్కడ ఎక్కడైనా వారు ప్రయత్నిస్తే సాయుధంగానైనా సరే దీనిని అడ్డుకోవలసి వస్తోంది. మరోవైపు భూస్వాముల రైతుల ఆధీనంలోని భూముల వివరాలు సేకరించి నిజమైన భూసంస్కరణలకు  కూడా పార్టీ పూనుకుంది. పేదరైతులకు, భూమిలేని వ్యవసాయ కూలీలకు భూముల పంపకం జరుగుతోంది. విశాల దండకారణ్యంలో నెలకొంటున్న నూతన ప్రజారాజ్యాధికార అంగమైన 'గ్రామరాజ్యకమిటి' ఈ భూములకు పట్టాలు కూడా పంపిణి చేస్తోంది. ఇవి విప్లవోద్యమం రైతులకు అందజేస్తున్న భూముల ప్రామాణిక పత్రాలు. అలాగే అడవులను నూతనంగా నరకకుండా చూడడానికి, అంటే అడవులను ప్రజలే సంరక్షించుకోవాలనే చైతన్యంతో గ్రామాల్లో ప్రజలు విప్లవోద్యమంలో భాగంగా 'జంగల్ బచావో' కమిటీలను కూడా ఏర్పరచుకుంటున్నారు. ఈ విషయాలన్నీ ఐఎఫ్ఎస్ అధికారి పర్యటించిన ప్రాంతంలో బహిరంగ రహస్యం. అందుకే అతడికి తన నివేదికలో ఆ నిజాలను చెప్పక తప్పలేదు. కాకపోతే, ప్రజలు ఏర్పరచుకుంటున్న 'జంగల్ బచావో' కమిటీలను తనదైన భాషలో రేంజర్ - డిప్యూటీ రేంజర్ల పేర్లతో వ్యవహరించి వుండవచ్చు. అలాగే ఈ సమస్య పరిష్కారానికి ఇతడు పేర్కొన్న తేది (30-6-2001) నాటికి గానీ, ఆ తర్వాతనైనాగానీ ఆ భూముల సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తుందా? అన్నది కీలకమైన ప్రశ్న. ఇది రెండు దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో ముడిపడిన వ్యూహాత్మక సమస్య. ప్రభుత్వం తన పోలీసు, మిలిటరీ బలగాలను దింపి తాత్కాలికంగా రైతాంగాన్ని భూముల నుండి బేదఖలు చేయగలదేమో గానీ, వారిని శాశ్వతంగా ఆయా భూముల నుండి దూరం చేయజాలదు. దండకారణ్య విప్లవోద్యమంలో భాగమైన బస్తర్ రైతాంగ ఉద్యమాన్ని అణచి వేయడానికి ప్రభుత్వం ఈనాడు అమలు చేస్తున్న పాశవిక పోలీసు నిర్బంధాన్ని ఓడిస్తేనే ఆ భూములు నిజమైన భూసంస్కరణలకు నోచుకొని దున్నేవానికే భూమి ప్రాతిపదికన రైతుల అనుభవంలోకి వస్తాయి. అందుకు విప్లవ రైతాంగం మరిన్ని విప్లవ త్యాగాలకు నడుంబిగిస్తారని ఆశిద్దాం. ఇక ఈ భూముల సమస్యకు ముఖ్యమంత్రి జవాబు చూద్దాం.

బస్తర్‌లో నక్సలైట్ల సమాంతర ప్రభుత్వమేదీ లేదనీ, 20 వేల హెక్టార్ల భూమి ఎవరూ ఆక్రమించలేదనీ, ప్రభుత్వ అధికారులు సమర్పించిన నివేదికలో వివరాలు ఆధారరహితమనీ, అదివారి బాధ్యతారాహిత్యమనీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ ఖండించాడు. 1980కి పూర్వం బస్తర్ రైతులు ఏళ్లతరబడిగా స్వాధీనం చేసుకున్న లక్షన్నర ఎకరాల భూ వివాదాలు 1995 నుండి కేంద్రం వద్ద నిలిచిపోయాయనీ, వీటి విషయంలో పరిశీలించి నివేదిక సమర్పించాలనీ భూమి రికార్డులు - బందోబస్తు కమిషనర్ ప్రశాంత్ మెహతా మరియు ఐఎఫ్ఎస్ అధికారి మిశ్రాలకు బాధ్యతలు ఇవ్వగా వీరు జగ్దల్‌పూర్‌లో కూచొని నివేదిక తయారు చేశారే తప్ప కనీసం దంతెవాడ-బీజాపూర్‌ల వరకైనా వెళ్లలేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించాడు. కానీ వీరు ఎందుకు భూములపైకి వెళ్లలేకపోయారో చెప్పలేకపోయాడు ముఖ్యమంత్రి. అసెంబ్లీలో అధికార-ప్రతిపక్షాల గొడవ ఎలా వున్నా, ఆచరణలో అడవి భూములు రైతుల ఆధీనంలో వున్న మాట నిజం - అవి నిలుపుకోవడానికే రైతులు కృత నిశ్చయులై వున్న మాట నిజం. ఈనాటి సాయుధ పోరాటం ఆ రైతాంగానికి అండగున్న మాట అంతకన్నా నిజం. ఇది ఈనాటి వాస్తవం.

## నాగటెడ్ల కిరాయి 5 సీసాల నల్ల కల్లు - లేదా - ఓ మనిషి

విశాల దండకారణ్యంలోని మాడ్ కొండల్లో నేటికీ పోడు వ్యవసాయమే ప్రధాన పద్ధతి. అక్కడక్కడ అరకొరగా పొలాలు చేసే అలవాటున్నా కూడా నాగళ్లతో దున్నడమెరుగరు. ఇంటి చుట్టూ పెరట్లో మొక్కజొన్నలు వేసినా, వాటిని దున్ని వేయరు. అంటే, మాడ్ కొండల్లో నాగళ్లతో దున్నడం అక్కడి ప్రజలకింకా అలవడలేదనే చెప్పుకోవాలి. వారు 3-4 మళ్లల్లో చల్లే వరి విత్తనాల కోసమైనా, ఇంటి చుట్టూ అలికే జొన్నల కోసమైనా భూమిని చిన్న చిన్న గునపాలతో తవ్వడమే నేటికీ చేయగలిగింది, చేస్తున్నదీ. కాగా పోడు వ్యవసాయం ద్వారా కోహ్ల పండించుకొని బ్రతకడమే వారికి వేలాది సంవత్సరాలుగా జీవితం నేర్పింది "స్వాతంత్ర్యం పూర్వం" బ్రిటీష్ వాడు మాడ్ కొండలపై పోలీస్ స్టేషన్‌లు నెలకొల్పి ప్రజల ప్రజాస్వామ్య ఆకాంక్షలను తుపాకీ సన్నీలతో అణచి వేశాడు కానీ, నాగళ్లతో దుక్కులు దున్ని పంటలు పండించే ప్రక్రియను వారికి పరిచయం చేయలేదు. వాడొక దోపిడీ దారుడు. ప్రజల గోళ్లూడగొట్టి వాళ్లను దోచుకోవడమే వాడు చేయగలిగింది.

ఈ దేశంలో బ్రిటీష్ వాడి స్థానంలో భారత పాలకవర్గాల

అధికారాన్ని వెలగబెడుతున్న ఈ 53 యేళ్లలో కూడా మాడ్ ప్రజల జీవితంలో ఎలాంటి చెప్పుకోదగిన మార్పులు రాలేదు. మాడ్ కొండల గూర్చి పూర్తిగా తెలుసుకోలేక పోయామన్న తెలివితక్కువ తనంతోనే ఈ దోపిడీ ప్రభుత్వం ఆ కొండలకు 'అబూజ్' అన్న పేరు తగిలించింది కానీ, మాడ్ ప్రజలను మాత్రం వారి మానాన వారిని వదలలేదు. తన దోపిడీకి అవకాశం ఉన్నంత మేరకు వారిని దోచుకుంటూనే వుంది. అందుకు తగిన విధంగా తన యంత్రాంగాన్ని ఆ లోతట్టు కొండల్లోకి కూడా విస్తరింపజేసింది. మాడ్ ప్రజలకు సర్పంచ్‌లను, కొత్వాల్లను, పటేళ్లను, పట్వారీలను పరిచయం చేసింది. బ్రిటీష్ వాడి వారసత్వంగా విలువైన గుగ్గిలం వృక్షాలను కొల్లగొడుతూ కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకుంటోంది.

మాడ్ ప్రజల్లోకి విప్లవోద్యమం విస్తరించి దాదాపు రెండు దశాబ్దాలు కావస్తుంది. ఈ కాలంలో విప్లవోద్యమం కొండలను, కొండ ప్రజలను, ప్రజల హృదయాలను అర్థం చేసుకుంది. ప్రజల పట్ల వారి జీవనం పట్ల క్రూరమైన పరిహాస సంకేతంగా నిలిచిపోయిన 'అబూజ్' అన్న పదాన్ని విప్లవోద్యమం తన నూతన చరిత్రలో తుడిచివేసింది. మాడ్ ప్రజలను విప్లవోద్యమంలో భాగంగా సంఘటితం చేస్తున్న క్రమంలో సిపిఐ(ఎం-ఎల్)(పీపుల్స్‌వార్) అక్కడ విప్లవ ప్రజాసంఘాలను నిర్మించింది. స్త్రీ, పురుషులను, పిల్లలను సంఘటితపరుస్తోంది. గ్రామ రక్షక దళాలను నిర్మిస్తోంది. విప్లవోద్యమ ఫలితంగా సాధిస్తున్న విజయాల పరిరక్షణకు ప్రజలు సాయుధం గావడం అనివార్యం అన్న అవగాహనతో ప్రజా మిలీషియాను నిర్మిస్తోంది. ఆదివాసీ ప్రజల్లో నేటికీ మిగిలి వున్న సామూహిక పని పద్ధతులు, సమైక్యతా భావాలను ఎత్తిపడుతూ విప్లవ సహకారోద్యమాన్ని నిర్మిస్తుంది. సమిష్టితత్వంతో సంఘటిత పరుస్తోంది. ఫలితంగా గ్రామాల్లో క్రమంగా ప్రజల మాట, ప్రజల అధికారమే చెల్లుబాటు అవుతోంది. అది 'గ్రామరాజ్యకమిటీల' రూపం తీసుకుంటోంది.

ప్రజల విప్లవ చైతన్యాన్ని దెబ్బతీయడానికి ప్రజాసంగాలను ప్రజామిలీషియాను దెబ్బతీయడానికి, విప్లవకారులను భౌతికంగా నిర్మూలించడానికీ దోపిడీ ప్రభుత్వం రోజు రోజుకు కొండలపై అనేకానేక కుట్రలను చేస్తోంది. "నిర్బంధం- సంస్కరణలు" అన్న ద్వంద్వ నీతిని చేపట్టింది.'ఫసల్ ప్రశిక్షక్ - కృషక్‌మిత్ర్' పేరుతో 'ఏకలవ్య' పథకం క్రింద డజనుల కొద్ది యువకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టింది. 15 రంగాలలో యువకులను తీర్చిదిద్ది కొండల జనాలను ఉద్ధరిస్తానంది. కానీ ఈ పథకం చాటున అన్ని ఊర్ల నుండి యువకులను సమీకరించి పోలీస్ ఇన్ఫార్మర్ల వలను విస్తరించుకోసాగింది. ఈ సంస్కరణల జోరు ఎంత వుందంటే కొండలపై ఎల్లెడలా ప్రభుత్వ అవినీతి రాజ్యమేలుతోంది. ప్రభుత్వం గుమ్మరిస్తున్న డబ్బులు అధికారుల జోరలు నింపుతున్నవి. ప్రభుత్వం వెచ్చిస్తున్న కోటానుకోట్ల రూపాయలను ప్రజోపయోగ కార్యక్రమము కోసం సక్రమంగా, సద్వినియోగం చేసే పేరుతో రామకృష్ణ మిషన్ ప్రభుత్వానికి ఒక సాధనమైంది. ఇవి అన్ని ఎన్ని వున్నా మాడ్ ఆదివాసులు మాత్రం, ఆ సంస్కరణల లోతుపాతులు అర్థం కాక తమ దారిన తాము తమ కార్యక్రమాల్లో నిమగ్నమై వినూత్న రూపాల్లో పురోగమిస్తున్నారు. దోపిడీ సర్కార్ కార్యక్రమాలేవీ కూడా ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించలేవన్న విషయం క్రమంగా ప్రజలకు బోధపడుతోంది.

విప్లవోద్యమ ప్రభావంతో భూమి లభిస్తున్న గ్యారంటీతో మాడ్ కొండలపైకి దూర ప్రాంతాల నుండి వలస రావడం ముఖ్యంగా ఆదివాసీలు వలస రావడం 90 దశాబ్దం తొలినాళ్ల నుండి ప్రారంభమై పెరిగింది. వీరిలో మధ్యప్రదేశ్‌లోని రాయగఢ్ జిల్లా ఉరావ్‌లు, విశాల బస్తర్‌లోని మురియా గోండులున్నారు. వీరు వ్యవసాయంలో అభివృద్ధి చెందిన విధానాలు, మెలకువలు తెలిసిన వారు కావడంతో వీరు స్థిరపడిన కొండల ప్రాంతంలో కూడా నూతన వ్యవసాయ పద్ధతులు ఉనికిలోకి వస్తున్నవి. వీరి సంపర్కంతో స్థానిక ప్రజల వ్యవసాయంలో కూడా మార్పులు అక్కడక్కడ చోటుచేసుకుంటున్నవి. ఆలుగడ్డలు, గోబి, ముల్లంగి లాంటి కాయగూరలు కూడా నూతనంగా సాగులోకి వస్తున్నవి. క్రమంగా దున్నడం కూడా ప్రారంభమవుతోంది. ఇలా ప్రజల్లో పెంపొందుతున్న వ్యవసాయ పద్ధతులను పురోగతులను విప్లవోద్యమం అధ్యయనం చేస్తూ ఎంతగానో ప్రోత్సహిస్తోంది. నూతన వంగడాలను అందజేయడం నుండి ప్రత్యేకంగా వ్యవసాయ కార్యకర్తలను కెటాయించడం వరకు విప్లవోద్యమం అనేక కార్యక్రమాలను చేపడుతోంది. వీటన్నింటి ఫలితంగా ఆ మార్పులు ఇంకా విస్తరిస్తున్నవి. ప్రజల్లో విశ్వాసం ఇనుమడిస్తోంది. ఇందుకు ఉదాహరణగా ఈ క్రింది విషయాన్ని చెప్పుకోవచ్చు.

ఇంద్రావతి దళ ప్రాంతంలోని పిడింక్‌పార- తోయనార్ - ఈకుల్, కావడి, ఈద్‌వేడ తదితర గుట్టలపై గ్రామాలలోని ప్రజలు పొలాలు దున్నడం ఎరగనందున ఇంతకాలం వారు గుట్టల క్రింది వెడ్మా, గోట్, రేఖవాహి, పూసల్, పిడియకోట్ డుంగ తదితర గ్రామాల వాళ్లకు తమ పశువులను వర్షాకాలం పొలం దున్నుల సమయంలో గుత్తకిచ్చే సంప్రదాయం కొనసాగుతోంది. గుట్టలపై మిగతా గ్రామాల ప్రజలతో పోలిస్తే ఈ గ్రామాల ప్రజలు పశువులను రోజూ సాయంకాలం కట్టేస్తున్నందున ఇలా గుత్తకు యివ్వడానికి వీలు ఏర్పడింది. గుట్టలపైన అనేక గ్రామాలలో నేటికి ఇంకా పశువులను కట్టేయడమే ఎరుగరు. అవి తమ ఇష్టానుసారం పొద్దస్తమానం అడవిలో సంచరిస్తాయి. సాయంకాలం ఊరి గోటుల్ వద్ద శయనిస్తాయి. అయితే, ఇలాంటి గ్రామాల్లో కూడా పశువులతో నాగళ్లు దున్నాలని విప్లవోద్యమం తీవ్రంగా ప్రచారం చేస్తోంది. విప్లవోద్యమం ప్రచారంతో అక్కడక్కడ కొత్తగా పశువులను కట్టేయడం, దున్నడం నేరుస్తూ నాగళ్లు కట్టడం ఉనికిలోకి వస్తుంది. దీని ఫలితంగా, పిండుక్పార, తోయనార్, ఈకుల్, కావడి, ఈద్‌వేడ మొదలైన గ్రామాల్లోని ప్రజలు కొన్ని పశువులను గుత్తకిచ్చి, మరికొన్ని పశువులతో దున్నడం ప్రారంభించారు.

**గుత్తకిస్తే దొరికే లాభం :** గుట్టల క్రింది మైదాన అడవి గ్రామాలలో పెరిగిన జనసాంద్రత మూలంగా విస్తారంగా పొలాలు సాగులోకి వచ్చి వేసవిలో పశువుల మేత - రోహిణీ ఎండల్లో నీళ్లు కూడా కరువైపోతూ పశువులకు ప్రాణసంకటంగా మారుతోంది. అలాగే 'చిటుకు' రోగం లాంటి రోగాలు తొలకరి (వర్షాకాలం)లో ప్రబలి పశువుల మరణాలు కూడా సంభవిస్తున్నాయి. ఇంతే కాకుండా అప్పుడప్పుడు కొన్ని గ్రామాల పశువులను చిరుతపులి, పెద్దపులి నోట కరచుకొని పోవడం ఈ ప్రాంతంలో కూడా ఒక సహజవిషయమే.

ఇలాంటి కారణాలతో పేదరైతుల నాగటెడ్లు దెబ్బతింటాయి. దీనితో పేద ప్రజలు గుత్త ఎడ్లు తెచ్చుకోక తప్పదు. పశువులు కోల్పోయిన రైతాంగం గుట్టలపై గ్రామాల నుండే కాకుండా, మైదాన అటవీ ప్రాంతంలో పశుసంపద జాస్తిగా వున్నవారి నుండి కూడా నాగటెడ్లను గుత్తకు తెస్తుంటారు. గుత్త ఒప్పందాలు ప్రతి సంవత్సరం నూతనంగా చేసుకోవలసిందే. ఏ కారణాల చేతనైనా పశువులు మరణిస్తే, యజమాని వెళ్లి కారణాలను తెలుసుకొని సహజ కారణాలయితే నష్ట పరిహారం గురించి ప్రస్తావించడు. కానపుడు నష్టపరిహారం తీసుకుంటారు.

గుత్తకు ఎడ్లను తీసుకెళ్లేవారు ఎడ్ల సొంతదారులకు 5 సీసాల నల్లకల్లు (ఇప్పకల్లు) 5 పైలీల నూకలు (8కిలోలు) లందా (బియ్యం నానబెట్టి పిండి చేసి పులిసిన పిదప తీసే ద్రవం-రైస్‌బీర్) 2 కోళ్లు చెల్లించి ఎడ్లను తెచ్చుకోవాలి. ఆ తరువాత ఎడ్ల యజమానులు ఎప్పుడైనా ఇంటికి వస్తే మర్యాదపూర్వక లాంచనాలు మళ్లీ కల్లు-లందలతో పాటించాలి. పంట పొలాల కోతలయిన తర్వాత ఒప్పందాల గడువు ముగుస్తుంది. ఇలా కల్లు-లంద-కోడికి బదులుగా ఎడ్లను గుత్తకు తీసుకెళ్లడం ఒక పద్ధతి అయితే మరో పద్ధతి మరో రకంగా వుంది. - అదీ చూద్దాం.

ముందుగా రష్యా విప్లవ కాలంలో సైబీరియా ప్రాంతంలో నుండగా స్టాలిన్‌కు ఎదురైన అనుభవాన్ని ఓసారి గుర్తుకు తెచ్చుకుందాం. కామ్రేడ్ స్టాలిన్ ఆ ప్రజల మధ్యనున్నప్పుడు ఓ రోజు సాయంకాలం పనుల నుండి తిరిగి వచ్చిన రైతాంగాన్ని చూసి విస్తుపోతాడు. హడావిడిగా గుర్రాలను కట్టేసుకోవడంలో నిమగ్నమైన వారితో "మీలో ఫలానా మనిషి కనబడడం లేదు - పని నుండి రాలేదు, అతడి గురించి పట్టించుకోరేంటి?" అని చొరవతో అడుగుతాడు. దీనితో "గుర్రాలు ఇంటికి రాకుంటే దిగులుపడాలి కానీ, మనుషులు రాకుంటే ఇబ్బందేముంది. మనుషులు పుడుతుంటారులే" అని తడుముకోకుండా ఆ హడావిడిలోనే వారు యధాలాపంగా జవాబివ్వడంతో స్టాలిన్ నివ్వెరపోతాడు.

ఇక్కడ కూడా ఎడ్లకోసం నిరుపేద రైతాంగం తమ ఇంట్లో గల మనుషుల సంఖ్యను బట్టి ఎదిగిన పిల్లలను 'తాకట్టు' పెడతారు. ఈ తాకట్టు కేవలం అబ్బాయిలనో లేదా అమ్మాయిలనో మాత్రమే పెట్టాలన్న నియమం ఏమీ లేదు. ఎందుకంటే ఈ ప్రాంతంలోని ఆదివాసులలో ఆడా మగ తేడా లేకుండానే పనుల్లో స్త్రీలు కూడా సాధారణంగా పాల్గొంటారు. కాబట్టి తమ గృహావసరాలను బట్టి ఎవరిని 'తాకట్టు' పెట్టాలో కుటుంబమే నిర్ణయం తీసుకుంటుంది. కల్లు లందా కోళ్లు ఇచ్చుకొని తమ బిడ్డనో, కొడుకునో కూడా అప్పగించి ఎడ్లు తెచ్చుకుంటారు. ఈ ఎడ్లకు విముక్తి దొరికినప్పుడే ఆ మనిషికి విముక్తి కలుగుతుంది. కాకపోతే తమ కన్న బిడ్డను కళ్లార చూడడానికి తల్లిదండ్రులు ఎప్పుడైనా వచ్చినప్పుడు ఎడ్లయజమాని వారికి 8-10 కిలోల వడ్లు ఇచ్చి పంపిస్తాడు. అలాగే ఆ మనిషిని తమ యింటి మనిషి'లాగే' చూసుకుంటారు. బట్ట పొట్ట సమకూర్చే బాధ్యత నెరవేరుస్తుంటారు. అయితే ఈ తాకట్టు వ్యవహారాన్ని పెట్టుబడిదారి డబ్బు సంబంధాలతో అర్థం చేసుకోకూడదు. 'నాగరికుల'మని చెప్పుకునే వారికి ఈ సాంప్రదాయం దారుణంగానే తోచవచ్చు. కానీ, తరతరాలుగా ఈ అడవి జనాలను తీర్చిదిద్దడానికి, వీరి జీవితాలను మౌలికంగా మార్చడానికి ఎలాంటి కృషిచేయని దోపిడీ పాలకవర్గాల నిర్లక్ష్య ఫలితంగానే వారు తమ సాంప్రదాయ పద్ధతుల్లోనే ఈనాటి అవసరాలను తీర్చుకుంటున్నారు.

ఇలా అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో కాలం చెల్లిన ప్రాచీన పద్ధతులు అనేకం మన ముందుకు వస్తాయి. పోడు వ్యవసాయంపై ఆధారపడి అటవీ ఉత్పత్తులను సేకరించుకొని అర్థాకలితో పొట్టగడుపుకుంటూ నికృష్ట జీవితాన్ని గడుపుతున్న ప్రజలకు అత్యంత అభివృద్ధికరమైన వ్యవసాయ పద్ధతులను నేర్పాలి. దున్నుదెరగని ఈ ప్రజలకు దున్నడంలో అనుభవాన్ని అందించాలి. పశువుల కొరతతో తమ బిడ్డలను 'తాకట్టు పెట్టి' పంట పొలాలను పండించుకోవడానికై ఎడ్లను తెచ్చుకునే రైతాంగానికి అవసరమైన ఎడ్లను సమకూర్చాలి. ఆధునిక నాగరికతకు దూరంగా విసిరి వేయబడినట్టు వుండి జీవిస్తున్న ఈ ప్రజలను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలి. ఇంతకాలం వీరిని దోపిడీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. మాడ్ ప్రజలలో దాగి వున్న శ్రమశక్తిని - విప్లవ శక్తిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత విప్లవోద్యమంపైనే వుంది. ఆ కర్తవ్య నిర్వహణలో విప్లవోద్యమం చేపడుతున్న నూతన ప్రయోగాలు, ప్రక్రియలు జయప్రదమవుతూ, విప్లవకారుల్లోనూ విశ్వాసాన్ని ఇనుమడింపజేస్తున్నవి. ఈ ప్రేరణతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజలను నిజమైన భూసంస్కరణ కార్యక్రమంలోకి యింకా యింకా కూడగడతారని ఆశిద్దాం -

## పోలీస్ బుద్ధితో తాణాకు ముప్పు :

రాజనందగాం జిల్లా గేంద్ టోల గ్రామంలో పూల్‌దాస్ మాణిక్ పురి అనే రైతు, అతని భార్య సోహగిన్‌బాయితో కాపురముంటున్నాడు. గేంద్‌టోలలో పోలీస్ స్టేషన్ కూడా వుంది. భార్యా భర్తల మధ్య ఓసారి గొడవ కావడంతో సోహన్‌బాయి తట్టుకోలేక భర్తను వదిలి బంధువుల వద్దకు చేరింది. కానీ, పూల్‌దాస్ మాణిక్‌పురికి భార్య ఎడబాటు ఇబ్బందిగానే వుండగా అతడు అనారోగ్యంపాలైనాడు. దీనితో భార్యకు నచ్చచెప్పి తెచ్చుకోవడమే పరిష్కారమనుకున్నాడు. తక్షణం బంధువుల వద్దకు వెళ్లి భార్యను కలిశాడు. భర్త పరిస్థితిని అర్థంచేసుకున్న భార్య అతడితో వెళ్లడానికి సిద్ధపడింది కానీ, తనతో యింకెప్పుడూ గొడవపడనని రాసివ్వాలని షరతు పెట్టింది. దీనితో 'మగ' అహం దెబ్బతింది. మాటా మాటా పెరిగింది. ఇంకేముంది!? 'కుక్క తోకకు గుండు కట్టిన చందమే' అయింది పూల్‌దాస్ వ్యవహారం భార్యను బాదసాగాడు.

పూల్‌దాస్‌కు బుద్ధి చెప్పించాలని సోహగిన్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తన గోడు వెళ్లబోసుకుంది. తెల్లవారుతూనే కేసు దొరికిందన్న ఉత్సాహంతో పోలీసు బుద్ధితో, స్టేషన్‌నుండి పోలీస్ నరేష్ చేతిలో లాఠీతో బయలుదేరి పూల్‌దాస్ ఇంటికి చేరుకున్నాడు. అసలే అనారోగ్యంతో వున్నతను పోలీస్ స్టేషన్‌కు పోతే పరిస్థితి ఇంకెంత దిగజారుతుందోనన్న బెంగతో పూల్‌దాస్ నరేష్ వెంట పోలీస్ స్టేషన్‌కు పోవడానికి నిరాకరించాడు. తన మాట వినడంలేదన్న ఉక్రోషంతో పోలీస్ అహం దెబ్బ తిన్న నరేష్ తన లాఠీని పూల్‌దాస్‌పై

(*తరువ 35 పేజీలో......*)

# మహాన్ భుంకాల్ - 1910

## A. గోండులు - గెరిలా యుద్ధం (ఉపోద్ఘాతం)

బస్తర్‌లో రోజు రోజుకు తీవ్రమౌవుతున్న బ్రిటిష్‌వాడి దోపిడీ-దౌర్జన్యాలకు వ్యతిరేకంగా 1910 నాటికి ఆదివాసి ప్రజలు తరతరాల తమ పోరాట వారసత్వంలో భాగంగా మరోమారు పితూరి చేయడానికే నిశ్చయించుకున్నారు. 1824 నుండే విశాల బస్తర్‌లో ప్రారంభమైన బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా పోరాటాల పరంపర 1910 నాటికి అనేక తిరుగుబాట్లు జరిగి పరాకాష్ఠకు చేరింది. దాదాపు ఆ శతాబ్ద కాలంలోని ప్రజా తిరుగుబాట్లలోకెల్లా అత్యంత ప్రముఖమైన ప్రజాతిరుగుబాటుగా ప్రసిద్ధిచెందినదే 1910 భుంకాల్. భుంకాల్ అనగా భూమి కంపించడం - అంటే మహోన్నత తిరుగుబాట్లతో ఆనాడు బస్తర్ భూమి కంపించింది. దీనినే లాక్షణిక అర్థంలో చెప్పుకోవాలంటే 'విప్లవం' (క్రాంతి)గానే చెప్పుకోవాలి, ఈనాటికీ ఒక 'గొప్ప' నిర్ణయం తీసుకోవడానికై ప్రజలు పెద్దెత్తున సమావేశం కావడాన్ని 'భుంకాల్'గా పేర్కోవడం బస్తర్ - గడ్‌చిరోలి జనజీవన విధానంలో భాగమైంది. ఇంకనూ కొనసాగుతోంది. భుంకాల్ చేసిన నిర్ణయం ఎవరికైనా శిరోధార్యమే. దానిపై ఇక ఏ అప్పీళ్లు వుండవు.

1910 నాటికి విశాల బస్తర్‌లో 84 పరగణాలుండేవి. అన్ని పరగణాల్లోని ప్రజలు అనేక బాధలనుభవిస్తున్న కాలమది. 1891 నుండి 1908 వరకు 16 సంవత్సరాలు బస్తర్ రాజ్యంపై ఆంగ్లేయుల ఆధిపత్యమే వుండింది. గోండులు (గదబ, పరజ, భతరా, మురియా, మాడియా, దొర్ల తదితర తెగలెన్నిగా విభజించబడినా వారంతా గోండు కుటుంబానికి చెందినవారే) హల్బాలు మరియు ఇతర కులాల అల్పసంఖ్యాకులు (మహర్, ధాకడ్, పనారా, సుండి, కలార్, బంజారా, క్షత్రియ్, బ్రాహ్మణ మరియు కాయస్థులు) కూడా బ్రిటీష్ వాడి దోపిడీ- అరాచకాలకు బలవుతున్నవారే. కేవలం బ్రిటీష్ వారి అడుగులకు మడుగులొత్తే రాజులు, జమిందారులు, జాగీర్దార్లు, ముకాస్‌దార్లు మాత్రమే ప్రభుభక్తితో వాడి ఎంగిలి మెతుకులకు ఎగబడుతూ వాడి పక్షాన నిలిచారు. అతి కొద్ది మాత్రం ఎటూ తేల్చుకోక మధ్యస్తంగా వుండిపోయినట్టున్నా వారు నిజానికి విశాల ప్రజాపక్షమేనని విడిగా చెప్పనవసరం లేదు. ఆనాటి బ్రిటీష్‌వాడి దోపిడీ పీడనను బ్రిటీష్ ఉన్నతాధికారి స్టైండెన్ మాటల్లోనే చూద్దాం.

"వారికి (ఆదివాసులకు) ఈ కొత్త అటవీ చట్టాలుగానీ, పోలీసుల జోక్యంగాని, పాఠశాలలుగాని, వెట్టి చాకిరిగాని నచ్చలేదు. తమ జీవన పద్ధతుల్లో ప్రవేశపెట్టబడుతున్న మార్పుగురించి బస్తర్‌లో ఎల్లెడలా ప్రజానీకం చర్చించుకుంటున్నారు. - వీటన్నిటిపైన, అడవిపైన తమకు అనుల్లంఘనీయమైన హక్కు వుందనీ, ఇందులో ఎటువంటి జోక్యమైనా సరే తమకు గిట్టబోదని ఈ అడవిపుత్రులు - ఆదివాసులు - భావిస్తున్నారు. అడవులపై సర్వాధికారాలు తమవేనని ఈ విషయంలో జోక్యం కలుగజేసుకునేహక్కు ఎవరికీ లేదని వారు భావిస్తున్నారు"

పై నేపథ్యంలో 'భుంకాల్' బద్దలైంది. భుంకాల్ సూత్రధారి లాల్ కాలేంద్ర సింగ్. అతనితోపాటు మరో 12 మంది వుండిరి. (రాణి సబరన్ కుంవర్, కుంవర్ బహదూర్ సింగ్, ముకుంద్‌దేవ్ మాచ్‌మారా బాయి, కుఅర్ అర్జున్ సింగ్, మూరత్‌సింగ్ బక్షి, బాలా ప్రసాద్ నాజిర్, దులన్‌సింగ్ కాయస్థ్, బచ్చు ప్రసాద్ పండిత్, సోమనాథ్ బైద్, బీర్ సింహ్ బహాదార్, జానకిరాం నాయుడు, హర్చంద్ నాయక్‌లు) గతంలో లాల్ కాలేంద్ర సింగ్ రాజు అయ్యే బంగారంలాంటి అవకాశం ఒకసారి కోల్పోవడంతో, ఈసారి 'భుంకాల్' ద్వారా లభించే అవకాశాన్ని మాత్రం జారవిడుచుకో కూడదని గట్టి పట్టుదలతో ప్రజల మధ్య నిలిచాడు. రాణి సుబరన్ కుంవర్ కూడా ఈ బాపతుదే. వీరే భుంకాల్ సూత్రదారులయ్యారు. వీరు తమ వద్దకు వచ్చే ఆదివాసులతో సంప్రదిస్తూ భుంకాల్‌కు తగిన భూమికను తయారు చేయడంలో భాగంగా, అక్టోబర్ 1909 దసరా నాడు తాడోకిలో 'జంగ్'ను ప్రకటించారు.

దసరా రోజు సభకు హాజరైన వేలాది ఆదివాసుల మధ్య లాల్ కాలేంద్రసింగ్, రాణి సుబరన్ కుంవర్ తదితర నేతలెందరో ఆదివాసుల చారిత్రక వీర పోరాటాలను శ్లాఘించారు. ఆ జనసభలో రాని సుబరన్ కుంవర్ మాట్లాడుతూ "ఆంగ్లేయుల నమ్మినబంటు అయిన ప్రధాని (దివాన్)కి వ్యతిరేకంగా మీరు వెంటనే పోరాటం ప్రారంభించండి. వారి ఉద్యోగులందరిని బయటికి గెంటండి. వారంతా బస్తర్ ప్రజా శత్రువులు. వారు వారి స్వభావరీత్యానే బస్తర్‌ను తుడిచిపెడుతున్నారు. వీరి పోషకులైన ఆంగ్లేయ రాజులను మట్టిగరిపించండి." అంటూ ఎంతో ఉద్వేగంతో చెప్పింది. పోరాటం పట్ల జనసభలో వెల్లివిరిసిన ఉత్సాహం ప్రజలను యుద్ధోన్ముఖులను చేసింది. నేల్‌నార్ గుండాదూర్‌ను వేలాది మంది తమ నాయకుడిగా ఎంచుకున్నారు. ఆ సభకు హాజరైన జనం ఒక్కో పరగణాకు ఒక్కో నాయకున్ని ఎన్నుకున్నారు.

| క్ర.సం. | పరగణ | తిరుగుబాటు నాయకుడు |
|---|---|---|
| 1. | అంతాగడ్ | అయతు మహరా |
| 2. | కొండగాం | భాగీ |
| 3. | దంతెవాడ | డిండా మరియు కురాటి మాసా |
| 4. | బీజాపూర్ | రాంనాథ్ సింగ్ |
| 5. | సుక్మా జమిందారీ | బోడ్కి బోరి మరియు ధనియా |
| 6. | కోంటా | ధనిరాం హల్బా |
| 7. | ఇంద్రావతి ఘాటీ | రోడా పెద్దా |
| 8. | జగ్దల్‌పూర్ | 12 మంది |
| 9. | బస్తర్ | జోగీ |
| 10. | బార్సూర్ | కొరియా మాంజీ మరియు జకరా పెద్దా |

భుంకాల్‌కు సంబంధించిన సమగ్రమైన యుద్ధ పథకం అత్యంత పకడ్బందిగా తయారైంది. శత్రువుకు అంతుపట్టని పూర్తి రహస్యంగా అది ప్రజల్లోకి పోయింది. బ్రిటీష్ వలసవాదులను యుద్ధం ద్వారా తన్ని తరిమి గోండు రాజ్యాన్ని స్థాపించాలన్నది వారి పథక లక్ష్యం. వారి యుద్ధ పథకంలోని ముఖ్యాంశాలు.

1. బస్తర్‌ను కబ్జాచేసిన వలసవాదులపై వారికి అంతుపట్టని వేగంతో ఆకస్మిక దాడులు చేయాలి. ప్రజా దాడులు శత్రువును ఊపిరిసలుపు కోనీయకూడదు.
2. దేశంలోని యితర ప్రాంతాలతో బస్తర్‌ను కలిపే కమ్యూనికేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి. (టెలిఫోన్, టెలిగ్రాఫ్, పోస్టల్ సేవలు)
3. పొరుగు ప్రాంతాలతో బస్తర్‌ను కలిపే రోడ్లను నష్టపరచాలి. దీనితో బ్రిటీష్‌వాడి సైన్యాల రాకను అడ్డుకోవాలి.
4. ముందునుండే ప్రభుత్వోద్యోగులను ఖైదీలుగా బంధించి పెట్టుకోవాలి. అవసరమైనప్పుడు వారిని యుద్ధ ఖైదీలుగా చూపే అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఖైదీలు ప్రతిఘటిస్తే వారిని హతమార్చాలి.

జనవరి 1910లో లాల్ కాలేంద్ర సింగ్‌ను ఆదివాసులు మరోసారి తాడోకిలో కలిశారు. వారంతా మాజీ దివాన్ (కాలేంద్రసింగ్) కోరిన పక్షంలో తమ ప్రాణాలను - ఆస్థులను తృణప్రాయంగా బస్తర్ నేలతల్లి విముక్తి కోసం సమర్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. నమ్మిన నాయకులకోసం తమ సర్వస్వాన్ని సమర్పించడానికి ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడని వీర ఆదివాసీ జనం వారు. తాడోకిలోని దేవీ మందిరంలో మాజీ దివాన్ మరియు ప్రజలచే స్థానిక పూజారి హర్చంద్ నాయక్ పూజ చేయించడంతో 'భుంకాల్' రెండవ దశలో అడుగుపెట్టింది - ఆ పూజా ఫలితంగా ఒక 'కటార్' (కత్తిలాంటిది. కత్తులు-కటార్లు పదాన్ని తెలుగు వాడుక భాషలో విస్తృతంగా వాడుతుంటారు) ప్రజల చేతికొచ్చింది. ముందున్న యుద్ధానికి అది ఒక ప్రతీక. ఆ కటార్ ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికీ ఒక ఊరు నుండి మరో ఊరికి అందివ్వబడుతుంది. 'కటార్' పర్యటించిన గ్రామాలన్నీ యుద్ధానికి నడుం బిగించినవే అయినాయి. కటార్ అందుకున్న గ్రామవాసులు-ప్రాంతవాసులు తమకు తాముగా 'యుద్ధ సమర్పితులు'. కటార్ ఆనాటి బస్తర్‌లోని 84 పరగణాలలో 48 పరగణాలు తిరిగింది. చివరకు అది సుక్‌మా జమీందారి ప్రధాని జన్కయ్యా చేతిలో పడింది. జనకయ్యా బ్రిటీష్ వాళ్ల తొత్తుకావడంతో, కటార్ ప్రయాణం ఆగిపోయింది. భుంకాల్‌కు సంబంధించిన వార్త ఎంత పకడ్బందీగా జనాలకు చేరుతూ వచ్చిందో ఒక్క ఉదాహరణ ద్వారా తెలుసుకుందాం.

బ్రిటీష్ ప్రభుత్వ రాజకీయ ఏజంటు ది బ్రేట్ జనవరి 1910లో బస్తర్ పర్యటనలో వుండే. వాడి వెంట ప్రధాని రాయబహద్దూర్ పండా బైజ్యానాథ్ మరియు రాజగురు మిత్రనాథ్ ఠాకూర్‌లు కూడా వుండిరి. వారి పర్యటన ముగింపులో చివరి రోజున31-1-1910లో వారు జగ్దల్‌పూర్ నుండి ఆగ్నేయాన 97 కిలోమీటర్ల దూరంలోనున్న బీజాపూర్‌లో వుండిరి. ఆ రోజు వారి దృష్టిలోకి వచ్చిన విషయమేమంటే, ఒక ఊరి నుండి మరో ఊరి ప్రజల్లోకి 'మిరపకాయ' అందివ్వబడుతోందని తెలిసింది. ఈ విషయాన్ని వారు ఆరతీయగా వారికి అదేమీ బోధపడలేదు సరికదా 'అదేమీ లేదని' ప్రజలు చెప్పారు. దీనితో వారు ఎంతో సంతృప్తి చెందడమేగాదు, అన్ని గ్రామాల్లోని ప్రజలు వచ్చి వారి గోడువెళ్లబోసు కుంటున్నారనీ, వారు తమ కళానృత్యాలను ప్రదర్శిస్తున్నారనీ సంబరపడిపోతూ ఫోటోలు కూడా తీసుకున్నారు. అంతా సవ్యంగానే వుందని భావించిన రాజకీయ ఏజంటు తన కార్యక్రమంలో ఎలాంటి మార్పు అవసరం లేదనుకొని యధావిధిగా బీజాపూర్ వద్ద ఇంద్రావతి దాటి చాందా(చంద్రపూర్) జిల్లాలో అడుగుపెట్టగా, దివాన్ జగ్దల్‌పూర్ ముఖం పట్టాడు. ఆ రోజుల్లో మోటార్ వాహనాల్లో ప్రయాణం చేయలేని అడవుల్లో అధికారులు ఏనుగులనే వాహనాలుగా వాడుకున్నారు. అంటే ఈ ఉదాహరణతో మనకు అర్థమయ్యే విషయం ఏమంటే, ప్రజలు బ్రిటీష్‌వారికి తెలవనంత గోప్యంగా వారి 'భుంకాల్' సన్నాహాలు పూర్తి చేసుకోగలిగారన్నమాట.

## భుంకాల్ ప్రారంభం

1 ఫిబ్రవరి 1910నాడు భుంకాల్ బద్దలైంది. ప్రజలు ముందుగా బ్రిటీష్‌వాడి ఆస్థులను పెద్ద ఎత్తున ధ్వంసం చేశారు. ఆదివాసీ ప్రజల టార్గెట్లు విదేశీయులు, అలాగే జగ్దల్‌పూర్‌లో స్థిరపడిన ఆఫ్ఘన్ వ్యాపారస్థులు, ప్రభుత్వోద్యోగులు, పోలీస్ చౌకీలు, అటవీశాఖవారి ఆస్తులు, అలాగే బ్రిటీష్‌వాడు ప్రారంభించిన దోపిడీ విద్యాబోధన కేంద్రాలను (పాఠశాలలు)ప్రజలు అత్యంత స్పష్టంగా తమ టార్గెట్లుగా నిర్ణయించుకో గలిగారు. ఆ టార్గెట్లపైనే తమ దాడులు ఎక్కుపెట్టి కొనసాగించారు. ఎదురైన టార్గెట్లను నిర్మూలించారు. 1 ఫిబ్రవరి నుండి 13 ఫిబ్రవరి 1910 వరకు అత్యంత వీరోచితంగా సాగిన ఆ భుంకాల్ 'ప్రజారాజ్యాన్ని' ఏర్పరచుకుంది. మూడు మాసాలు బ్రిటీష్ వాడి గుండెల్లో గుబులు పుట్టించింది. వాడికి కంటి కునుకు కరువైంది. బస్తర్ ప్రజల 'పితూరి' వాడి దోపిడీపై ఒక బలమైన సమ్మెట పోటయింది. ప్రజల చేతుల్లో హతమైన వారిలో ప్రముఖ వ్యాపారస్థులు, విదేశీ అధికారులు-పోలీసులు ఫారెస్టు ఉద్యోగులు వున్నారని చెప్పుకోవచ్చు. అంటే, తమ రాజ్యానికి వచ్చి తమను లొంగదీసుకొని తమపై బలవంతంగా వారి అధికారాన్ని రుద్ది, తమను నిలువుదోపిడీ చేస్తూ, తమ అడవుల నుండి తమనే పూర్తిగా పరాయికరణ చేసిన సామ్రాజ్యవాదులు మరియు వారి తైనాతీలపైనే ప్రధానంగా ఎక్కుపెట్టబడిన అత్యంత ప్రజాస్వామిక ఉద్యమంగా దానిని స్పష్టంగా పేర్కొనాలి.

*[ నోటు - ''భుంకాల్ కొనసాగిన తీరు -ప్రజారాజ్యం ఏర్పాటు'' వచ్చే సంచికలో అందిస్తాం. అలాగే ఈ వరుసలో భాగంగానే ''భుంకాల్‌పై బ్రిటీష్ సైన్యాల దాడి - భుంకాల్ వెనుకడుగు'' అందిస్తాం. పాఠకుల సౌలభ్యంకోసం ''గోండులు - గెరిల్లా యుద్ధం'' అనే 2వ భాగాన్ని తిరిగి మూడు అధ్యాయాలుగా ఇవ్వాలని నిర్ణయించాం. దీన్ని పాఠకులు ఆహ్వానిస్తారని ఆశిస్తున్నాం*

*– సం.మం.]*

# ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆసియా అభివృద్ధి బ్యాంకులకు వ్యతిరేకంగా ప్రపంచ ప్రజలు నిరసన ప్రదర్శనలు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుండగా....., ఆ సంస్థలకు పాద పూజలు చేస్తున్న భారత పాలక వర్గాలు!

సామ్రాజ్యవాదానికి, దాని పనిముట్లైన సంస్థలకు వ్యతిరేకంగా సియాటిల్ డబ్ల్యుటిఓ సమావేశ సందర్భంగా సమరశీల పోరాటాలు సాగించిన ప్రపంచ ప్రజలు, అటు తర్వాత ఆరునెలల కాలంలో ఈ పోరాటాలను మరింత ఉధృతం చేశారు. అపుడు సియాటిల్‌లో విశ్వవాణిజ్య సంఘటనకు వ్యతిరేకంగా పోరాడితే, అటు తర్వాత ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడిబి)లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారు. ఐరోపా ఖండంలోని కార్మికులు పలునగరాలలో పోలీసులతో హోరాహోరీ పోరాటాలు సల్పుతూ మే దినోత్సవాన్ని జరుపుకున్నారు.

ఈ సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో నాలుగు అంతర్జాతీయ సమావేశాలు జరిగాయి. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, అమెరికా రాజధాని వాషింగ్‌టన్ నగరంలో నిర్వహించిన ద్వైవార్షిక వసంత సమావేశం; క్యూబాలో జరిగిన 77 దేశాల బృంద (జి77) సమావేశం; కొలంబియాలో జరిగిన అలీన దేశాల (ఎన్ఎఎమ్) సమావేశం ;థాయ్‌లాండ్‌లో జరిగిన ఆసియా అభివృద్ధి బ్యాంకు సమావేశం, వీటిలో మొదటి, చివరి సమావేశాలు, అగ్రహోదగ్రులైన వేలాది ప్రజల దిగ్బంధనం నడుమ జరగగా, జి-77 సమావేశంలో పలు దళారీ ప్రభుత్వాలు, ప్రపంచీకరణ మూడవ ప్రపంచంపై నెరపుతున్న ప్రభావానికి వ్యతిరేకంగా మాట్లాడడం ఒక విశేషంగా ముందుకు వచ్చింది.

అయితే, ఈ సమావేశాలన్నింటిలోనూ భారత దేశ ప్రతినిధులు, పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాల, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాద ఎజండాను సమర్థించడంలో చాలా దూకుడుగా ముందుకెళ్లారు. ఈ అంతర్జాతీయ వేదికల్లో, తమ సామ్రాజ్యవాద యజమానుల పట్ల తమకుగల బానిస విధేయతను రుజువు చేసుకోవడానికై భారత ప్రతినిధి బృందం మహా ఆత్రపడిపోయింది. పెంపుడు కుక్కల్లా తోకలూపుకుంటూ వారు, అమెరికా సామ్రాజ్యవాదం రూపొందించిన విధానాలకు వకాల్తా పుచ్చుకుంటూ తెగమొరిగారు.

ఒకవంక సామ్రాజ్యవాదానికి ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజల క్రోధం నానాటికి మరింత తీవ్రరూపం దాల్చుతుండగా, మరోవంక భారత పాలకవర్గ తైనాతీలు, సామ్రాజ్యవాద పక్షంవైపుకు, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదంవైపుకు మరింతగా, మరింతగా మొగ్గుచూపుతున్నారు. ఈ రెండు ధోరణులు - సామ్రాజ్యవాద విధేయత, వ్యతిరేకత - ఈ సమావేశా లన్నింటిలోనూ కళ్లకు కొట్టొచ్చినట్టు కనిపించాయి.

## బానిసల అహంభావం

అమెరికా సామ్రాజ్యవాదం కురిపిస్తున్న కితాబుల వర్షంలో ఉబ్బితబ్బిబ్బయిపోతున్న యశ్వంత్‌సిన్హా, జస్వంత్‌సింగ్‌లు కొత్తగా తలకెక్కిన పొగరుతో విర్రవీగుతున్నారు. అమెరికా సామ్రాజ్యవాదులు తెరవెనుక నుండి నడిపిస్తుండగా వారు, తమ యజమానుల గొంతులను అనన్యసామాన్యమైన రీతిలో తెర ముందర అనుకరిస్తున్నారు. కుటిల నీతిలో చాణుక్యుడిని తలదన్నగల ఈ ప్రబుద్ధులు ఒకవంక తోకలాడించుకుంటూ తమ సామ్రాజ్యవాద యజమానుల బూట్లునాకుతూనే మరోవంక, సామ్రాజ్యవాదులు వారిచే వల్లెవేయించిన పాఠాలన్నింటిని అంతర్జాతీయ వేదికల్లోనూ, ప్రచారసాధనాల ముందు చిలకల్లా తిరిగి అప్పజెబుతున్నారు.

అందుచేతనే, ప్రపంచ బ్యాంకు/అంతర్జాతీయ ద్రవ్యనిధి నిర్వహించిన వివిధ దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో, అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ వ్యవహారాల్లో దాని పాత్రను మరింత పటిష్టంచేసుకోవలసిన అవసరం గురించి యశ్వంత్ సిన్హా సుదీర్ఘ ఉపన్యాసం దంచాడు. ఒకపక్క మూడవ ప్రపంచం యావత్తూ అంతర్జాతీయ ద్రవ్యనిధి విధిస్తోన్న కఠిన షరతుల భారంతో సర్వనాశనం దిశగా పయనిస్తూ వుంటే, ప్రపంచ వ్యవహారాల్లో దాని పాత్రను ఇతోధికంగా సుదృఢం చేయాలనే పిలుపును యశ్వంత్ సిన్హా ఇచ్చాడు. ఆ మరుసటిరోజే, ప్రపంచ బ్యాంకును అంతర్జాతీయ ద్రవ్యనిధిని పునర్వ్యవస్థీకరించాలనే తమ నిర్ణయాన్ని జి-7 దేశాలు (ప్రధాన సామ్రాజ్యవాద దేశాల కూటమి) తాము విడిగా జరుపుకున్న

---

లేని వ్యాపారంతో వారి అటవీ ఉత్పత్తులు అమ్మకం సాగాలి. ఈ అడవికి ఆదివాసులే యజమానులు. వీటి సాధన కోసమే బస్తర్ ప్రజ పోరాడుతుంది. దండకారణ్యం పోరాడుతుంది. ఈ సమస్యలను సమర్థించే ప్రతి ఒక్కరితో సమైక్యమవుతుంది. ఈ ప్రజా విధానాలను వ్యతిరేకించే వారెవరైనా వ్యతిరేకిస్తుంది. ప్రజాపోరాటాలు- ప్రజా యుద్ధ పంథా అజేయమని ఈ దోపిడీ ప్రభుత్వాలకు తెలియజేద్దాం. ఈస్టిండియా కంపెని వ్యాపారానికి జీ హుజూర్ అన్న భారత దళారి బూర్జువాలు నేడు తిరిగి విశ్వ వాణిజ్య సంఘటన (డబ్ల్యు.టి.ఓ.)కు దాసోహమై సామ్రాజ్యవాదులకు దేశాన్ని తాకట్టు పెట్టడాన్ని వీరోచిత త్యాగాలతో ఎదుర్కొంటామని నిరూపిద్దాం. ❖

సమావేశం తర్వాత ప్రకటించాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధిని ఇతోధికంగా సుదృఢం చేయడం అంటే, అమెరికా సామ్రాజ్యవాద ఆధిపత్యానికి అమెరికా బహుళజాతి సంస్థల దోపిడీకి మరింత బలాన్ని సమకూర్చడమే. మే నెల తొలినాళ్లలో బ్యాంకాక్ (థాయ్‌లాండ్ రాజధాని)లో నిర్వహించబడిన ఆసియా అభివృద్ధి బ్యాంకు 33వ వార్షిక సమావేశంలో అమెరికా విధానాల పట్ల యశ్వంత్ సిన్హా (భారత ఆర్థిక మంత్రి)యొక్క సేవక విధేయత మరింత నగ్నంగా బయటపడింది. జపాను, ఆసియా ద్రవ్యనిధి అనే సంస్థను ఏర్పాటు చేయాలని గట్టిగా పట్టుపట్టుతున్న కారణంగా ఈ సమావేశంలో అమెరికా, జపానుల మధ్య వాటి వాటి ప్రయోజనాల సంరక్షణ కోసం ఘర్షణ చోటుచేసుకుంది. జపాను ప్రతిపాదనను ఎఎస్ఇఎఎన్ దేశాలలో (నైరుతి ఆసియాలోని దేశాల కూటమి) అత్యధికమైనవి సమర్థిస్తున్నాయి. ఈ దేశాలన్ని ఇటీవల అవి ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభాల కాలంలో వాటికి సాయపడటానికై అంతర్జాతీయ ద్రవ్యనిధి విధించిన అవమానకరమైన కఠిన షరతులతో ఆగ్రహం చెందివున్నాయి. అమెరికా ప్రతినిధియైన ట్రూమన్, ఆసియా ద్రవ్యనిధి ఏర్పాటును, తన దేశ ప్రపంచాధిపత్య ఆకాంక్షలకు ఒక పెను సవాలుగా పరిగణించి అంతర్జాతీయ ద్రవ్యనిధి/ప్రపంచ బ్యాంకు ద్వయం ద్వారా ఆసియా ద్రవ్యనిధి ఏర్పాటును దెబ్బతీసి, అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించచూశాడు. ఇక్కడ గమనించాల్సిన అంశమొకటేమిటంటే, ట్రూమన్ ఏ వాదనలు చేశాడో, యశ్వంత్ సిన్హా ఒక్క అక్షరం కూడా పొల్లుపోకుండా అవే వాదనలను వినిపించాడు.

మిగిలిన రెండు సమావేశాలలోనూ భారత ప్రతినిధులు ఇదే రకం పాత్రనే పోషించారు. 77-బృందం సమావేశానికి ముందు, తాను మదమెక్కిన ఏనుగులా విశృంఖలంగా ప్రవర్తించే రాజ్యంగా ప్రకటించిన క్యూబా నిర్వహిస్తున్న ఈ సభలో పాల్గొనకుండా నిరోధించడానికై అమెరికా అన్ని దేశాలపైనా సామదాన బేధ దండోపాయాలన్నింటిని ప్రయోగించింది. ఇండోనేషియా అధ్యక్షుడు స్వయంగా ఈ వాస్తవాన్ని వెల్లడించాడు. ఇండోనేషియాను, ఈ సభలో పాల్గొనకుండా నిరోధించే యత్నంలో అమెరికా థామస్ పికరింగ్ అనే విశేష దూతను తమ దేశానికి పంపిందని ఆయన బాహాటంగానే ప్రకటించాడు.

ఈ సమావేశంలో పాల్గొనడానికి క్యూబావెళుతున్నానని తొలుత ప్రకటించిన వాజ్‌పాయ్, క్లింటన్ భారత పర్యటన తర్వాత హఠాత్తుగా ఆ ఆలోచనను విరమించుకున్నాడు అన్నది గమనించాల్సిన అంశం. క్యూబాలో సమావేశం ఆరంభమవడానికి ముందురోజు, అలీన దేశాల సమావేశంలో పాల్గొంటూ, క్యూబాకు పొరుగు దేశమైన కొలంబియాలో వుండిన విదేశాంగశాఖ మంత్రి జస్వంత్‌సింగ్ కూడా ఈ సమావేశానికి హాజరవలేదు. అందుకు మారుగా భారత దేశపు నామమాత్రపు పాత్రకు సూచనగా మానవ వనరుల శాఖమంత్రి మురళి మనోహర జోషిని ఈ సమావేశానికి పంపడం జరిగింది.

హవానా (క్యూబా రాజధాని)లో 133 దేశాలు పాల్గొన్న - అందులో 42 మంది ఆయా దేశాల ప్రభుత్వాధిపతులు - జి - 77 దేశాల ఐదురోజుల శిఖరాగ్ర సమావేశంలో, మూడవ ప్రపంచం పై ప్రపంచీకరణ యొక్క వినాశకర ప్రభావాన్ని క్యూబా అధ్యక్షుడు కాస్ట్రో దుయ్యబట్టాడు. దాంతో, ఆయన తర్వాత మాట్లాడిన వక్తలందరూ ఇదే ధోరణిలో మాట్లాడారు. కాగా భారత ప్రతినిధి మాత్రం మౌనం వహించాడు. అయితే, ఈ వక్తలందరూ దళారీ పాలకులే అయివున్నందున ఒక పక్క దుయ్యబడుతూనే, మరోవంక మరికొన్ని ఎంగిలి మెతుకుల్ని విదిలించమని సామ్రాజ్యవాదుల్ని ప్రాధేయపడ్డారే తప్ప, ఈ సమస్యకు ఎలాంటి పరిష్కారాలను వారు ప్రతిపాదించలేకపోయారు అన్నది వేరే విషయం.

ఇంతకంటే మంద్రస్థాయిలో సాగిన అలీన దేశాల, విదేశాంగ శాఖ మంత్రుల 13వ శిఖరాగ్ర సమావేశంలో సైతం, జస్వంత్ సింగ్ (భారత విదేశాంగ మంత్రి) ఎజండాను పక్కదారి పట్టించడానికి యత్నించాడు. ఇక్కడ జి-77 సదస్సులో కంటే తక్కువ స్థాయిలోనే నిరసనలు వెలువడ్డాయి. ప్రపంచీకరణ, మానవతావాదం పేరిట జోక్యం కలగజేసుకోవడం అన్నవే ఈ సమావేశం ఎజండాలోని ముఖ్యాంశాలు. అయితే, ప్రతినిధులు మరిన్ని ఎంగిలిమెతుకుల్ని విదిలించమని, హీనాభివృద్ధి స్థితిలో వున్న దేశాలను నిర్లక్ష్యం చేయరాదని సామ్రాజ్యవాదులను ప్రాధేయపడుతూ విజ్ఞప్తులు చేశారు. అయితే, భారత ప్రతినిధి బృందం, సమావేశ ఎజండాను పూర్తిగా దాటవేస్తూ, అంతర్జాతీయ భీభత్సవాదంపై కేంద్రీకరించి మాట్లాడింది. వాస్తవానికి, ఈ శిఖరాగ్ర సమావేశానికి కొద్ది రోజుల ముందు, విదేశాంగ వ్యవహారాల శాఖలో సహాయ మంత్రి అజిత్ కుమార్ పాంజా అలీనోద్యమ సంస్థ కార్యకలాపాల్లో భారతదేశం దీర్ఘకాలంగా పాలుపంచుకుంటున్న కారణంగా, అది చాలా నష్టపోయిందని అంటూ అసలు అలీనదేశాల ఉద్యమ ఆవశ్యకత లేదనే ధోరణిలో మాట్లాడాడు. ఈ శిఖరాగ్ర సమావేశంలో "అలీనోద్యమంలో సభ్యత్వానికి ఏ దేశానికైనా ప్రజాస్వామ్య పాలన ఒక అర్హతగా వుండాల"ంటూ జస్వంత్‌సింగ్ సరికొత్త అమెరికా - భారత ప్రాదేశిక రాజకీయ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లయత్నించాడు. ఈ ప్రతిపాదనకు అలీనోద్యమ ఎజండాతో సంబంధంలేదు, ఇది కేవలం పాకిస్తాన్, తాలిబాన్ (ఆఫ్ఘనిస్తాన్), మియన్‌మార్‌లకు వ్యతిరేకంగా ఎక్కు పెట్టబడిన ప్రతిపాదనే.

పై సమావేశాలన్నింటిలోనూ భారత పాలకులు తాము "రాజును మించిన రాజభక్తులమని" తమ సామ్రాజ్యవాద యజమానుల ముందు రుజువు చేసుకోవడానికి కుక్కపాట్లుపడ్డారు. భారత ప్రతినిధులు ప్రదర్శించిన ఈ అధమ స్థాయి విధేయతను చూసి, ఇతర దళారి పాలకులు సైతం ముక్కున వేలేసుకున్నారు.

అయితే, ఒక పక్క భారత పాలకులు ప్రపంచ బ్యాంకు/అంతర్జాతీయ ద్రవ్యనిధి అధికారుల ముందు పొర్లు దండాలు పెడుతుండగా, ఈ సమావేశాలు జరిగిన నగరాల్లో, సమావేశ వేదికల వెలుపల ప్రజారాశులు పెద్ద పెట్టున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

## సామ్రాజ్యవాద కుట్రదారుల గుండెల్లో గుబులు పుట్టించిన నిరసన ప్రదర్శనలు!

అంతర్జాతీయ ద్రవ్యనిధి/ప్రపంచ బ్యాంకుల అర్థవార్షిక

సమావేశాలను ఏప్రిల్, 15 నుండి 17 దాకా సజావుగా నిర్వహించుకోవడానికై, వాషింగ్టన్ (అమెరికా రాజధాని) నగరంలో వున్న ఆ సంస్థల కేంద్ర కార్యాలయాలున్న ప్రాంతాన్ని ఒక యుద్ధ మండలంగా మార్చివేశారు. సియాటిల్ నగరంలో జరిగిన పరాభవ పూరిత ఘటనలు ఇక్కడ పునరావృతం కాకుండా నిరోధించడానికై స్థానిక పోలీసు బలగాలు విస్తృతమైన సన్నాహాలు చేశాయి. 'కార్పోరేట్ సంస్థల అమిత లాభాల లాలసత'కు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రదర్శనలను జరుపుతుండడంతో, జార్జి వాషింగ్టన్ విశ్వవిద్యా లయాన్ని ఐదురోజుల పాటు మూసివేసి, కాంపస్‌లో అతిథుల ప్రవేశంపై నిషేధాన్ని విధించారు. ప్రభుత్వోద్యోగులకు సెలవు ప్రకటించి, ఈ 'యుద్ధ మండలం'లోకి ప్రవేశించవద్దని వారికి హెచ్చరికలు జారీచేశారు. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకుల భవనాలు రెంటిచుట్టూ పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. సమావేశపు తొలిరోజునాడే పోలీసులు నిరసనకారుల కేంద్ర కార్యాలయంపై విరుచుకపడి వారి సమావేశాన్ని భగ్నం చేశారు.

అయితే, పోలీసులు ఇంత పెద్దెత్తున సన్నాహాలు జరిపినప్పటికీ ఇంచుమించుగా, 30,000 ప్రదర్శనకారులు ఆ భవనాల చుట్టు ఒక మానవ హారాన్ని ఏర్పాటుచేసి, ఆ సమావేశానికి హాజరవ్వాల్సివున్న ప్రతినిధులను అడ్డుకున్నారు. చివరకు పోలీసులు భాష్పవాయువును, పెప్పర్ స్ప్రేలను ప్రయోగించి ప్రదర్శకులను చెల్లాచెదురుచేసి, 600 మంది ప్రదర్శనకారులను అరెస్టు చేసి, ప్రతినిధులకు దారి కల్పించారు. అయినా, పలువురు ప్రతినిధులు సకాలంలో సమావేశానికి చేరుకోలేకపోవడంతో సమావేశం రసాభాస అయింది. ఆ మరుసటిరోజు, పోలీసులు ఎంతటి పశుబలాన్ని ప్రయోగించినా చెక్కుచెదరని ప్రదర్శనకారులు ప్రపంచ బ్యాంకు/ అంతర్జాతీయ ద్రవ్యనిధి ద్వయాన్ని బహుళజాతి సంస్థల ఏజంట్లుగా వేలెత్తి చూపుతూ, వాటిని ఖండిస్తూ నినదించసాగారు. ఈ ప్రదర్శనకారుల వలయం నుండి తప్పించుకుని, సమావేశానికి చేరుకోవడానికై, ప్రతినిధులకు రెండు గంటల ముందే దొడ్డి దారిన రహస్యంగా సమావేశ స్థలానికి చేరుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ పలువురు ప్రతినిధులు ఈ ప్రయత్నంలో విఫలమయ్యారు. ఇక ఎలాగోలా తంటాలు పడిన అక్కడికి చేరగలిగిన వివిధ దేశాల ఆర్థిక మంత్రులు, తమ సమావేశాన్ని, సాయుధ పోలీసుల పహారా క్రింద, వేలాదిమంది నిరసన ప్రదర్శనకారుల దిగ్బంధం కింద జరుపుకున్నారు.

థాయ్‌లాండ్ రాజధాని బాంకాక్‌లో జరిగిన ఆసియా అభివృద్ధి బ్యాంకు సమావేశ సందర్భంలోనూ ఇవే తీరులోని ఘటనలే చోటుచేసుకున్నాయి. ఇక్కడ ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన 38 సంస్థలకు చెందిన 25,000 మంది నిరసన ప్రదర్శనకారులు ఈ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ప్రతినిధులు బస చేస్తుండిన 5 నక్షత్రాల హోటళ్ల చుట్టూతా మోహరించబడిన పోలీసు వలయాలను ఛేధించి ముందుకు వెళ్లి, పోలీసు బలగాలను వెనక్కి తరిమారు. ప్రదర్శనకారులను నిలవరించడానికై థాయ్ ప్రభుత్వానికి తన సరిహద్దు భద్రతా దళాలను, సైన్యాన్ని మోహరించాల్సి వచ్చింది. అవి ప్రదర్శనకారులపై లాఠీలు, భాష్పవాయు గోళాలు, నీటి ఫిరంగులు వగైరా ఆయుధాలను ప్రయోగించాయి. ఇక సమావేశ స్థలం వద్ద ప్రదర్శనకారులు పోలీసులు నెలకొల్పిన బారికేడ్లను ధ్వంసం చేశారు. పోలీసు వలయాలను ఛేధించుకుని ముందుకెళ్లారు. అయితే చెల్లాచెదరైన పోలీసు, సైనిక బలగాలు తిరిగి జమఅయి, సమావేశ స్థలం ప్రవేశద్వారం వద్ద పాశవిక బలంతో విరుచుకుపడి, ప్రదర్శనకారులను లోపలికి ప్రవేశించకుండా అడ్డుకోగలిగాయి. ఆ భవనం వెనకాల, మరో ప్రదర్శనకారుల బృందం ప్రత్యేక పోలీసు బలగాలతో ముఖాముఖి పోరాటాలకు తలపడ్డారు *"ఈ దేశాన్ని ఎవరు పాలిస్తున్నారు?"* అని ప్రశ్నిస్తూ *"ఆసియా అభివృద్ధి బ్యాంకును థాయ్‌లాండ్ నుండి తన్ని తరిమేయండి"* అని ప్రదర్శనకారులు నినదించారు.

ఇది ఇలా వుండగా, ఐరోపాలో ఈ సంవత్సరం కార్మికులు, 'మే' దినోత్సవాన్ని సమరశీల నిరసన ప్రదర్శనలతో జరుపుకున్నారు. అమెరికాలో వందలాది మంది నిరసన ప్రదర్శనకారులు అమెరికాకు ఆర్థిక కేంద్రాలుగా వున్న నగరాలలో వీధి ప్రదర్శనలను నిర్వహించారు. జర్మనీ రాజధాని బెర్లిన్ నగరంలో, వామపక్షవాదులు తొలుత నయా నాజీ శక్తులతో ఘర్షించారు, అటుతర్వాత పోలీసులతో హోరాహోరీగా తలపడ్డారు. నీటి ఫిరంగులు, లాఠీలు, భాష్పవాయుగోళాలు, రక్షణ కవచాలతో సాయుధులైన పోలీసులతో వేలాది మంది ప్రజలు ముఖాముఖిగా పోరాటాలకు దిగారు. ఓడరేవుగల హంబర్గు నగరంలో జరిగిన విడివిడి ఘర్షణల్లో ఇంచుమించుగా 50 మంది గాయపడ్డారు. ఇంగ్లాండు రాజధాని లండన్ నగరంలో, వేలాది మంది, సామ్రాజ్యవాదుల (చర్చిల్, జనరల్ స్మట్స్ వగైరాల) శిలావిగ్రహాలను ధ్వంసం చేస్తూ నగరమంతటా ప్రదర్శనలు నిర్వహించారు; పార్లమెంటు చౌరస్తాలోని పచ్చికను తవ్వేశారు. మెక్‌డోనాల్డ్ రెస్టారెంట్ (అమెరికా బహుళజాతి హోటళ్ళ సంస్థ)పై దాడిచేశారు. అటుతర్వాత పోలీసులతో జరిగిన హోరాహోరీ ఘర్షణల్లో, దుకాణాలను, కార్లను ధ్వంసం చేసారు. ఇంచుమించుగా 100 మంది అరెస్టు చేయబడ్డారు. బ్రిటీషు ప్రధాని టోని బ్లేయర్ అసలు సిసలు సామ్రాజ్యవాద థగ్గులైన చర్చిల్, జనరల్ స్మట్స్‌లను పొగుడుతూ., ప్రదర్శనకారులను "బుద్ధి లేని థగ్గులు"గా నిందిస్తూ తన ఆగ్రహావేశాలను వ్యక్తం చేశాడు.

పాలకవర్గాలలోని ఒక సెక్షన్ సామ్రాజ్యవాద ఎదురుదాడికి పూర్తిగా లొంగిపోతుండగా, సామ్రాజ్యవాదుల ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఒక పెనుతరంగంగా ఉవ్వెత్తున ఎగసి పురోగమిస్తారని పై ఘటనలు తెలియచెబుతున్నాయి; రోజులు గడిచేకొద్దీ, మరింత అధిక సంఖ్యలోని ప్రజలు తమ నిరసనలను తెలియజేయడానికి వీధుల్లోకి వస్తున్న వాస్తవానికి ఇవి అద్దం పడుతున్నాయి. ❖

*(చివరి పేజీ తరువాయి...)*

బారాకిత్తెకి 1917తె రూస్ లొప్పొ క్రాంతి జీక్తపయ్యు కామ్రేడ్ లెనిన్ "*ఇదు రూస్‌లొప్పొయె క్రాంతి జీక్త, మతి పూర దునియలొప్పొ క్రాంతి జీకన గావాలె. విశ్వ సామ్యవాదీ వ్యవస్థతున్ మాటు జీక్మ్ డు గావాలె*" ఇంజూరే విచార్ కీసి సంశోధన్‌వాదీర పెట్టెడ్ హమ్లకీత్తోర్. బారాకిత్తెకి వోరు సామ్రాజ్యవాదీర్కున్ మదద్ హీసురే, లూటీతోర్కున్ మదద్ హీసురే, సర్వహార వర్గ్‌తుకు నుక్సాన్ కీసురే మత్తోర్. అదు మోక లొప్పొ లెనిన్ కీత్త లడాయి కమ్మీతదు ఆయో. "*లడాయి కీయనాయో, లడాయి కీత్తెకి మాకు నుక్సాన్ ఆంత*" ఇంజూరే ఒంది బగిలి దూస్రర ఇంటర్నేషనల్ లొప్పొ చర్చాంగ్ తాక్సురె మత్త. "*ఒంది దేశం పెట్టెడ్ ఒంది దేశం హమ్ల కీసురే మంత, సామ్రాజ్యవాదీ యుద్ధ్ తాక్సురే మంత. ఇదు విశ్వయుద్ధ్ తాకన సమయ్ లొప్పొ మాటు లడాయి కీత్తెకి యిదు మాకునే నుక్సాన్ ఆంత. కామ్‌గార్ లోకుర్‌కున్ నుక్సాన్ ఆంత*" ఇంజూరే రంగ్ రంగిన సంశోధన్‌వాదీర్ చర్చాంగ్ కీయనెంకె, "*ఇదు మీటు విచార్ కీయనదు గలత్ ఆందు, ఇదే మోక లొప్పొ మాటు లడాయి కీయన. సామ్రాజ్యవాదీర్ అపున సంకట్ పరిస్థితి లొప్పొ మంతోర్. అపున-అపున ఫాయిదాసాటి వోరు యుద్ధ్‌తున్ షురూ కీత్తోర్. దానసాటి యిదు మోకత ఫాయిదా ఏతిసి మాటు సర్వహార వర్గ్‌సాటి, శోషిత్ జనతన సాటి రాజ్యంతున్ జీకన. ఇదే మాకు బేష్‌త మోక*" ఇంజూరే కామ్రేడ్ లెనిన్ తన విచార్ వెహ్తోర్. "ఇదే సర్వహార వర్గ్‌త అసలీ కర్తవ్య ఆందు" ఇంజూరే ఓరు అస్కె కమ్యూనిస్టు క్యాంపుతుకు నేతృత్వ కీసి రూస్ లొప్పొ లడాయి కీసి జీక్తోర్. జీక్తపయ్యు, ఒసో వోరు "*ఇదు మాటు ఒంది దేశం లొప్పొ జీక్తోం మతి పూర విశ్వలొప్పొ సామంతవాదీర్‌కున్, సామ్రాజ్య వాదీర్కున్ గుమ్మ దోహన మంత*" ఇంజి విచార్ కీసి 1919లొప్పొ పూన ఇంటర్నేషనల్ పండ్తోర్. దూస్ర ఇంటర్నేషనల్ సంశోధన్‌వాదీ హరిదె తాక్సురె మంత, దాన హరిదె మనల్ మత్తెకి బారి ఇదు లడాయి జీకుముడు ఆయో, మాకు రాజ్యం వాయో ఇంజి, పూన ఇంటర్నేషనల్ పండ్సి దాన హరిదె మాటు హర్ దేశ్‌లొప్పొ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ్ కీయన ఇత్తోర్. లూటి కీవలోరికిన్ గుమ్మ పండనిత్తెకి, సబ్బె జనత లడాయి కీయనిత్తెకి, నేతృత్వ బోర్ కియ్యానా? కమ్యూనిస్టు నేతృత్వ కీయన ఇంజి కామ్రేడ్ లెనిన్ విచార్ కీసి 1919తించి మావ పెరికర్త దేశాల్కు లొప్పొ వెండె కమ్యూనిస్టు పార్టీ పండలాసి పక్క కోశిశ్ కీత్తోర్. ఒంది బగిలి కమ్యూనిస్టు పార్టీ పండల కోశిశ్ కీత్తోర్, ఒసో అద్రమే అగ్గ సామ్రాజ్యవాదీర్కున విరుద్ధ్ చలెమాయన సంఘర్ష్‌తుకు మదద్ హీసురె, సంఘర్ష్ కీవలోరికిన్ హర్ ప్రకార్‌త మదద్ కీయల వెనె వోరు సహీ నిర్ణయ్ఏత్తోర్. అస్కెటల్ తీస్ర ఇంటర్నేషనల్ కామ్రేడ్ లెనిన్ నేతృత్వ లొప్పొనె తాక్సురె మత్త. దాన పెరికె కయీ దేశాల్కు లొప్పొ కమ్యూనిస్టు పార్టీంగ్ పుట్టంగ్.

చీన్‌తె వెనె 1921తె కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ్ ఆత్త. చీన్ లొప్పొ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ్ ఆసి 30 వర్ష్ లడాయి కీత్త. అగ్గ మత్త సామంత్ వాదీర వ్యవస్థతుకు ఖిలాఫ్, అగ్గ మత్త దలాల్ పూంజిపతీర ఖిలాఫ్, అగ మత్త సామ్రాజ్యవాదీర ఖిలాఫ్ చీన్ సర్వహార వర్గ్‌త పార్టీ లడాయి కీత్త. అదు లడాయి కామ్రేడ్ మావో నేతృత్వ్‌తే తాక్త. ఇత్తెకి ఇగ్గ లడాయి కీయన అపున కామ్రేడ్స్ వోర విచార్‌తున్ వెనె మనల్ సమఝెమాయన. మున్నె అపున్ రూస్ లొప్పొ ఒంది దేశంత మాటు లడాయి జీకపర్రోం, పూర పూంజిపతీర వ్యవస్థ మంత ఇత్తెకి బారి పూర దునియలొప్పొ ఒందే బేర, లేవేకి పూంజిపతీర వ్యవస్థ మందన జాగతె మాటు మున్నె రాజ్యంతును జీకుముడాస్త. మతి ఒంది దేశంలొప్పొ ఇత్తెకి బారి రాజ్యంతును జీక్ముడు ఆయొ ఇంజురె మున్నె మార్క్స్‌న జమానతె మత్త సిద్ధాంత్‌తును అధ్యయన్‌కీత్త పయ్యు, పరిస్థితితును అధ్యయన్ కీత్తపయ్యు, సామ్రాజ్యవాదీర సంకట్ పరిస్థితిలొప్పొ ఒంది దేశంలొప్పొ వెనె మాటు క్రాంతితును జీక్మ్ డు ఆస్త ఇంజి సమఝెమాసి కామ్రేడ్ లెనిన్ అదే హిసాబ్‌తె సామ్రాజ్యవాదీర సంకట్‌తున్ వాపరెకీసురె అగ్గ రాజ్యంతున్ జీక్తోర్. కామ్రేడ్ మావో విచార్ ధారతుకు మాటు బారికీయ మహత్వహీంతోం? రూస్ లొప్పొ బద్ హిసాబ్‌తె లడాయి కీత్తోరో, అదే హిసాబ్‌తే చీన్‌తెవెనె రాజ్యం జీకన ఇంజి మున్నె కమ్యూనిస్టు పార్టీ పక్క కోశిశ్ కీత్త. మతి రూస్‌త పరిస్థతి అలగ్ మత్త, చీన్‌త పరిస్థితి అలగ్ మత్త. పరిస్థితితును హూడ్సి మావ రణనీతి-కార్యనీతి మందన. అద్రం లెవెకె మాటు బస్కెనే సఫల్ ఆయపర్రోం. చీన్ లొప్పొ వెండె వోరు వెల్లె బేర అసఫల్ ఆత్తోర్. రూస్‌త హిసాబ్‌తె శహర్‌కున్ మున్నె పోయిసి మాటు వెనె రాజ్యం పిడింగ్‌కోం ఇంజి చీన్‌తె వెనె వెల్లెనే బేర ప్రయాస్ కీత్తోర్, మతి అసఫల్ ఆత్తోర్. అస్కె కామ్రేడ్ మావో వెహ్తోర్ - "*ఇదు చీన్ ఆందు. చీన్ లొప్పొ పరిస్థితి అలగ్ మంత. రూస్ లొప్పొట పరిస్థితి దూస్రయెమత్త. రూస్ లొప్పొ లడాయి కీత్త హిసాబ్‌తెనే మాటు వెనె కీంతోమిత్తెకి ఆయపర్రో. దానసాటి మాటు అసఫల్ ఆసురెమానోం. ఇగ్గ మాటు దీర్ఘకాలిన్ జన్‌యుద్ధ్ చలెకీయన. ఇదు హద్దె హత్తెకి మావ లడాయి జరూర్ జీక్మ్ డు ఆస్త. దానసాటి మాటు మిలిటరీ రూప్‌తే విచార్ కీత్తెకి ఇదిన రణనీతి అలగ్ మంత. మాటు దేహాతీ ఇలాకతె కామ్‌తున్ షురూ కీసురే ఆఖిర్‌తె శహర్‌కున్ పొయ్యన. ఇదు ఇసాబ్‌తె లడాయి కీత్తెకి జరూర్ జీక్మ్ డు ఆస్త*".

బద్ దేశంలొప్పొ అయి, క్రాంతితును జీకన ఇత్తెకి యుద్ధ్ కీయనాదే. యుద్ధ్ కీయవలేవ క్రాంతితున్ జీకపర్రోం. ఇదు క్రాంతిత ముఖ్య నియమ్ ఆందు. మత్తి యుద్ధ్ కీయన యిత్తెకి అలగలగ్ దేశాల్కు లొప్పొ అలగ్ అలగ్ పరిస్థితి మంత. పరిస్థితితున్ సమఝెమాసి లడాయితున్ మున్నె ఓయన. పరిస్థితితున్ హూడ్వలేవ లడాయి కీకోమిత్తెకి బారి మాటు నుక్సాన్ ఆంతోం. అదే పొల్లు కామ్రేడ్ మావో వెహ్చ్ ఇగ్గ వెనె అదే హిసాబ్‌తే లడెమాయన, మావ జనసేనత నిర్మాణ్ కీయన, ఇదు లడాయితున్ బెర్సికీసి మున్నె దేహాతి ఇలాకతున్ మావకైదె పొయిసి, పయ్యు పూరదేశతున్ జీకన ఇంజి మావో విచార్‌ధారతున్ మున్నె తాస్తోర్. వోరు అదే హిసాబ్‌తే చీనీ కమ్యూనిస్టు పార్టీతున్ చలెకీత్తోర్ - నేతృత్వకీత్తోర్. వోరు మున్నె దేహాతీ ఇలాకలొప్పొ ఆధార్‌క్షేత్ర్ పండ్సి మంజి, బచ్చుకో ఆధార్‌క్షేత్ర్ పండ్సి మంజి ఆఖిర్‌తె 1949 లొప్పొ క్రాంతితున్ జీక్తోర్. ఇదే, చీని క్రాంతిత మహత్వ ఆందు- మావో విచార్‌ధారత మహత్వ ఆందు.

ఇంజెకె మావ పరిస్థితి బాత? చీన్ లొప్పొ అక్టోబర్ క్రాంతితున్ వోరు సఫల్ కీత్తోర్. రూస్ లొప్పొ వెనె సఫల్ కీత్తోరు. ఇంజె

మాటు బాతల్ కీయన? ఇదు మోక లొప్పొ నేండు మాటు వోర జీక్మొడుతును ఒంది ఉదాహరణ్ లెక్క, ఆదర్శ్ లెక్క పొయిసి పండుంతును ఇగ్గ మానెమాసొరెమంతోం. మావ మున్నె మత్తె కర్తవ్య్ బాత? ఇది మనల్ ఇంజె సమఝెమాయన.

*కామ్రేడ్స్!*

నీరె 1999మే మహీన లొప్పొ అపున సిసిత దూస్రీ మీటింగ్ తాక్త. అదు మీటింగ్ లొప్పొ అపున సిసి ఒంది నిర్ణయ్ కీత్త. చీన్‌తె క్రాంతి సఫల్ ఆసి 50 వర్ష ఆత్త మోకతె మాటు జరూర్ పండుం మానెమాయన ఇంజి. మాటు వెనె సంఘర్షతును మున్నె ఒయకోం ఇంజి కిరియకీయన. సామ్రాజ్యవాదీర పొర్రొ మాటు హమ్లకీంతోమింజి, లడాయితును తేజ్‌కీకోమింజి మాటు నీరె ఒంది ప్రస్తావ్‌కీసి హర్ డివిజన్ లొప్పొ, హర్ రాజ్యలొప్పొ, పూర దునియతెవెనె మందన అసలీ సామ్యవాదీ పార్టీ, అసలీ సర్వహార వర్గ్ పార్టీ చీన్ క్రాంతిత 50 వర్షన పోల్వ మానెమాత్తు. ఇత్తెకి నీరె మనల్ ఇదు ప్రస్తావ్ కీత్తపయ్య సాల్ మేండు లొప్పొ బాత బదలావ్ వాత్త? ఇదు మాటు ఇచ్చున్ హూడకల్.

నీరె ఇదు ప్రస్తావ్ కీత్తస్కె మావ నడుం కామ్రేడ్ శ్యాం, కామ్రేడ్ మహేష్, కామ్రేడ్ మురళి మత్తోర్. వోర్ మావ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు- లెనినిస్టు)(పీపుల్స్‌వార్)త నేతలోర్‌ఆందుర్. ఇదు దేశ్ లొప్పొ మాటు దీర్ఘకాలిన్ జన్‌యుద్ధ్ హిసాబ్‌తె లడాయి కీయన, మావో విచార్‌ధార హర్దె మాటు లడాయి కీయన ఇంజి రణనీతి-కార్యనీతి పండ్సి అదే హిసాబ్‌తె లడాయితున్ మున్నె ఒయల వోర ఆఖరీ జిందగీ ఎవ్‌నల్ సంఘర్ష కీసురె సర్వహర వర్గ్‌సాటి అపున జీవ హీత్తోర్. వోర్ కామ్రేడ్స్ నేడు మావ నడుమ హిల్లోర్. హిల్వకెల నేడు మావ పార్టీ వోరు వెహ్త హర్దె తాక్సురె మంతయా, హిల్లే? వోరు వెహ్తపే మాటు కామ్ కీసురె మంతోమా, హిల్లే? వోరు పండ్త కార్యనీతి-రణనీతి హిసాబ్‌తెనె మావ పార్టీ కామ్ కీసురె మంతయే, హిల్లే? ఇదు మాటు విచార్ కీకడ్. మావ భారత్ క్రాంతితుకు నేతృత్వ్‌కీత్త వీరు మువ్వురు కామ్రేడ్స్ మావ నడుం లేవెకాయి వోరు వెహ్త ఉత్తిరి మావ నడుం మంత. అదే మాకు హర్రి తోహ్చురె మంత. అమర్ షహీదీర్ ఇద్ దేశ్ లొప్పొ క్రాంతితున్ సఫల్ కీయలాసి హజారోం లోకుర్ అపున నెత్తుర్‌తును హీత్తోర్. అపున జీవ బలిదాన్ కీత్తోర్. వోర హర్దెనె మావ లడాయి తాక్సురె మంత.

నాడి ఇగ్గ మాటు మావ (మాడ్ డివిజన్) అధివేషన్‌తును చలెకీయన ధీరతె మాటు ఇగ్గ మీటింగ్ ఆసురె మంతోం. సక్కరె మావ అధివేషన్ షురూ ఆస్త. ఇత్తెకి మావ కమ్యూనిస్టు పార్టీ, మావ నేతృత్వ్‌కారీ సిసి పండ్త కార్యనీతి-రణనీతితున్ వడకలాయి, అదు పండ్త కార్యక్రమ్-నియమావళితును వడకలాయి, ఆణి అద్రమే ఇచ్చున్ దియ్యతల్ బద్ కామ్ కీత్తోమో మాటు విచార్‌కీయలసాటి నాడి యిదు డివిజన్‌తుకు నేతృత్వ్ కీయన కామ్రేడ్స్ సబ్బె ఉద్దన మంత. ఇంజె మావ మున్నె ఒంది మహాన్ కర్తవ్య్ మంత. ఇదు దేశ్ లొప్పొ సంఘర్షతును సఫల్ కీయనిత్తెకి, మాటు మావ సంఘర్షతున్ తేజ్ కీసురే, మావ షహీదీర ఆశయ్‌తున్ మున్నె వోయలసాటి మాటు బేష్ కామ్‌కీయన జిమ్మెదారీ మన పొర్రొ మంత. దానసాటి, నాడితల్ అదు చర్చ కీసురె బద్ బద్ జాగతె మాటు అసఫల్ ఆత్తోమ్, బద్ జాగతె మాటు సఫల్ ఆత్తోం, వోర హర్దె తాకన ఇత్తెకి మాటు ఒసో బద్రం కామ్ కియ్యన మాటు బగ లేస్తోం ఇత్తదు నాడి మనల్ పూర చర్చ కీకడ్. ఇత్తెకి మావ కామ్రేడ్స్ తమ పూర జీవతును హీసి, ఇదు క్రాంతితును సఫల్ కీయలసాటి పండ్త హర్రితెనె తాకలసాటి, అదు హర్రితున్ మున్నె వోయల సాటి ఒసొంది బేర కిరియకీకడ్.

ఆణి, అద్రమే మావ కామ్రేడ్స్ షహీదాసి కమ్‌సెకమ్ దస్ మహీన ఆసురె మంత. దస్ మహీనలొప్పొ, ఇంజె మావ సిసి పూర మావ దేశ్ లొప్పొ సంఘర్షతున్ మున్నె మావో విచార్‌ధారతె జనసేనతున్ నిర్మాణ్ కీసి, ఇదు దేశ్‌తును విముక్తికీయన ఇంజి ఆలుస్త. జనసేన లేవ జనతతుకు బాత హిల్లెఇంజి మావో వెహ్తపు మాటు జనసేనతున్ నిర్మాణ్‌కీసి ఇదు సంఘర్షతును మున్నెవోయన ఇంజి మావ సిసి ప్రస్తావ్ కీత్త. ఇత్తెకి, ఇంజె జనతన 'ప్రజా గెరిల్లా సేన'తున్ పండ్సి ఇదు సంఘర్షతును మున్నె వోయన ఇంజి సిసి నిర్ణయ్‌కీత్తపయ్య మాటు మానెమాయనదు పహలీ అక్టోబర్ దివస్ ఆందు ఇదు. ఇదు అక్టోబర్ మహీనతుకు వెల్లె మహత్వ్ మంత. దునియలొప్పొ ఒంది బగిలి కామ్రేడ్ మావోన పొర్రొ, ఒసొ పూర కమ్యూనిస్టు సిద్ధాంత్ పొర్రొ హమ్ల తాకినెంకె, ఇంజె కమ్యూనిస్టు క్రాంతితుకు హోమురిల్లె ఇంజి మాటు వెహ్చురెమానోం. బస్కెకెలాయి సామ్రాజ్యవాదీర్ మావ పెట్టెడ్ లూటీ తాకికీయన ఇంజి హమ్లకీంతోర్ మతి సామ్రాజ్యవాదీర్ వెల్లెదియ్య పిస్స పర్రోర్. వోరు బస్కెకెలాయి సర్వహార వర్గ్‌న కైదె హోయివలోరె ఆందుర్. దానసాటి ఓర్కున్ గుమ్యపండన యిత్తెకి మాటు జన్‌యుద్ధ్‌తును తాకికీసి, జన్ సంఘర్షతున్ తేజ్ కీయన మంత. మాటు పండన యింజి విచార్ కీత్త జన ఛాపామార్ ఫౌజ్ జరూర్ అపున భారత్‌దేశ్‌త క్రాంతితును సఫల్ కీంత ఇంజి విశ్వాస్ కీకడ్. విశ్వాస్‌తినె ఇదు జనసేన లొప్పొ ఒసో బేస్ కామ్‌కీసురే అపున సంఘర్షతున్ మున్నె వోయికడ్.

నేట పరిస్థతి హూడ్తెకి, కామ్రేడ్స్, పూర విశ్వలొప్పొ సామ్రాజ్యవాదీర పొర్రొ, ఆణి సామంతవాదీర పొర్రొ లడాయి తేజ్ ఆసురె మంత. బారాకిత్తెకి మున్నె బస్కెనె యిచ్చున్ సంకట్ పరిస్థితి లొప్పొ సామ్రాజ్యవాదీర్ హిల్వయెమత్తోర్. నేడు వోర్ అపున సంకట్‌తల్ పేసలసాటి హర్ ప్రకార్‌తె, బద్రం యిత్తెకి అద్రమే జనతతున్ లూటి కీసురె మంతోర్. సామ్రాజ్యవాదీర లూటి వీడ్తాంకు జనతనవెనె సామ్రాజ్యవాదీర పొర్రొ హమ్ల కీయల సాటి బగిత్తెకె అగ్గెనె బాజార్‌తె వాసురెమంతోర్. సర్వహార వర్గ్‌త పార్టీ నేతృత్వ్‌కీయన జరూరత్ మున్నెటుకు నేడు జ్యాదా మంత. జనతకిను తిప్పలమంత. జనత బగిత్తతెకి అగ్గెనె లడాయి కీయలసాటి పేసురె మంతోర్, పేసలాత్తోర్. మత్తి వోరుకున్ నేతృత్వ్ కీయలసాటి మనవపార్టీ అచ్చున్ బెరుస్తదు హిల్లె. ఇంజె మావ మున్నె జల్ది జల్ది మావ పార్టీతున్ బెర్సికీసొరె దేశ్ లొప్పొ సామ్రాజ్యవాదీర పొర్రొ సామంత్‌వాదీర పొర్రొ మందన అసంతోష్, హోంగుతును బేష్ లడాయితెకె వాప్‌రె కీయన జరూరత్ మంత. ఆణి, మాటు ఇదు లడాయితును మున్నె వోయన యిత్తెకి వెనె నన్న మున్నె వెహ్తపు జనసేనలేవెకి జనతతుకు బదేహిల్లె ఇంజి మాటు కీత

ప్రస్తావ్ హిసాబ్‌తె జనసేనవెనె పండన జరూరత్ మంత.

విశ్వతె దూస్ర దూస్ర దేశంలొప్పా వెనె జన్‌యుద్ధ్ తాక్సురె మంత. నేడు సామ్రాజ్యవాదీర సంకట్ పరిస్థితి బద్రం బెర్సురె మంతయో అద్రమే దునియలొప్పా బగబగ జన్‌యుద్ధ్ హర్దె లడాయి కీయన పార్టీల్కు, ఆణి మావ పార్టీ నడుం గోతివెనె బెర్సురెమంత. ఇచ్చుక్ దియ్యా మా పీపుల్స్‌వార్ పార్టీ ఇత్తెకి దునియతె వెల్లె లోకుర్ పున్నేర్ ఆందుర్, మత్తి ఇదు 20 వర్ష లొప్పా జమ్నె జమ్నె మావ పార్టీ ఇదు దేశ్ లొప్పా క్రాంతితును సఫల్ కీయనదు యింజి దునియత సర్వహారవర్గ్‌తోర్ పుత్తోర్. విశ్వతె సామ్రాజ్యవాదీర పొర్రొ హమ్లు కీయనిత్తెకి సామ్రాజ్యవాదీర్కున్, సామంతవాదీర్కున్ గుమ్మపండన పార్టీంగ్ మంత. ఇవు ఆరు పార్టీల్కున నడుం జరూర్ గోతి బెర్సనా ఇంజి పూర విశ్వలొప్పా లడాయి కీసురె మత్త పార్టీల్కున నడుం విచార్ బెర్సురె మంత. నేండు విశ్వ లొప్పా జన్‌యుద్ధ్ కీయన యిత్తెకి లడాయి కీయన సబ్బె పార్టీల్కున నడుం ఇంజె గోతి బెరుస్తత. భారత్‌తె మనవ పార్టీ, ఎం.సి.సి., నేపాల్‌తె నేపాలీ కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు), ఫిలిప్పీన్ కమ్యూనిస్టు పార్టీ, ఒసో టర్కీ కమ్యూనిస్టు పార్టీ (మా-లె) ఇవు ఆరుం పార్టీల్కున నడుం గోతి బెరుస్త. ఇద్రంత ఆరుం పార్టీల్కు అపున - అపున దేశ్ లొప్పా జన్‌యుద్ధ్ తాకికీసురె మంత. ఆణి, దూస్ర బగిలి హూడ్తెకి లాటిన్ అమెరికా లొప్పా పెరూ దేశం లొప్పా వెనె జన్‌యుద్ధ్ వెల్లె దియ్యతల్ బేష్ తాక్సురెమంత. అగ్గ వెనె వోర్కున్ ఆధార్‌క్షేత్ర్ మంత.

ఇంజె కామ్రేడ్ మావో వెహ్తపు లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికా దేశాల్కు లొప్పాయే జన్‌యుద్ధ్ బెర్సురె మంత. ఇగ్గ లడాయి తుఫాన్ లెక్క బెర్సింత. ఇంజెకె నన్న మున్నె వెహ్తపు మనవ మావో విచార్‌ధారతుకు హామురిల్లె. జన్‌యుద్ధ్‌తుకు హామురిల్లె. సామ్రాజ్యవాదీర్ వెల్లె దియ్యా పిస్సపర్రోర్. నేడు చీన్ లొప్పా, రూస్ లొప్పా క్రాంతి పెరికర్తెకాయి, సంశోధన్‌వాదీర్ ఒసొ రాజ్ సత్తా తమ కైదె పొయిత్తెకి కెలాయి వోర కైదె వెల్లె దియ్యా మన్నో అస్త. అగ్గవెనె లడాయి బెర్సురె మంత. అగ్గ వెనె కమ్యూనిస్టు పార్టీ కామ్ కీసురెమంత. ఇద్రం మావ బెహర గురూజీర్ వెహ్త హిసాబ్‌తె నేడు లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికా దేశాల్కు లొప్పా సంఘర్ష్ బెర్సురె మంత ఇంజి నేట పరిస్థితి సమఝెమాసురె మంత.

ఇద్రంత పరిస్థితి లొప్పా నేండు అపున భారత్‌దేశ్ లొప్పా వెనె మావయె పార్టీ జనసేనతున్ వెనె నిర్మాణ్‌కీత్త. ఇది నేట మహత్వపూర్ణ్ విషయ్ ఆందు. దానసాటి కామ్రేడ్స్ నేడు మనల్ సప్పెటోరం జనసేనత కార్యకర్తలోర్ ఆందుర్. జనసేనత మాటు సదస్యేర్ ఆందుం. దానసాటి ఇంజె సామ్రాజ్యవాదీర్కున గుమ్మ దొహన, సామంత్‌వాదీర్కున గుమ్మ దొహన కర్తవ్య్ మావ మున్నె మంత. ఆణి, మావ దేశ్ పూర నేడు దండకారణ్య్ బగిలి హూడ్సురె మంత. ఆణి విశ్వలొప్పావెనె దండకారణ్యత పెద్దీర్ నేడు సప్పె దేశాల్కునె లడాయి కీయన సర్వహార వర్గ్‌తోరు పుత్తోర్. దండకారణ్యలొప్పా జనత లడాయి కీసురె మంతోర్. అగ్గ వోరు లడాయి కీసురె దండకారణ్య్ క్షేత్ర్‌తును ఆధార్ క్షేత్ర్ బనాకీయలసాటి కోశిశ్ కీసొరె మంతోర్ ఇంజి నేడు జనత మావ పొర్రొ విశ్వాస్ తాస్తోర్. దానసాటి ఇగ్గ కామ్ కీయన కామ్రేడ్స్ పొర్రొ, దండకారణ్యత పొర్రొ జ్యాదా జిమ్మెదారీ మంత. పూర భారత్‌దేశ్ లొప్పా కమ్‌సెకమ్ దస్, బారా రాజ్యాల్కు లొప్పా మావ పార్టీ కామ్ కీసురె మంత. సప్పె రాజ్యాల్కునోరువెనె మావ దండకారణ్య్ బగిలి హూడ్సురెమంతోర్. ఆణి నేడు మావ పార్టీ లొప్పా వెనె పూర పార్టీత మెయిన్ టాస్క్ దండకారణ్యతున్ ఆధార్‌క్షేత్ర్ బనాకీయన మంత. ఇదే మావ కేంద్ర కమిటీత పహిలీ టాస్క్ ఆందు. దానసాటి దండకారణ్యతున్ మాటు ఆధార్ క్షేత్ర్ బనాకీయనిత్తెకి జరూర్ మాటు జిమ్మెదారితె కామ్ కీయన మంత. సామ్యవాద్ డొల్త ఇంజురె సామ్రాజ్యవాదీర్ పక్క ప్రచార్ కీసొరెమంతోర్. వోర ప్రచార్ జోల్ ఆందు. వోర ప్రచార్‌తున్ మాటు హొరె కీయన, మాటు బచ్చున్ బేష్ కామ్ కీసొరె బచ్చున్ జల్ది మాటు ఇగ్గ దండకారణ్యతును ఆధార్‌క్షేత్ర్ బనాకిత్తెకి వోర హమ్లతుకు అచ్చున్ జల్ది జవాబ్ హీముడాస. వోర బక్వాస్‌తుకు అసలీ జవాబ్ యిత్తెకి కార్యరూప్‌తె, పహలె మాటు దండకారణ్యతును ఆధార్ క్షేత్ర్ బనాకీసురే, ఇద్రం కయీ క్షేత్ర్ మంత భారత్‌దేశ్ లొప్పా, అవు సబ్బె ఏరియాల్కు లొప్పా మావ పార్టీతున్ బెర్సికీసి భారత్‌దేశ్‌తును విముక్తికీయనయే.

దానసాటి కామ్రేడ్స్!

నేడు అక్టోబర్ దివస్‌తున్ మానెమాత్తోం ఇత్తెకి బెహర మార్క్సిస్టు గురూజీర్ మాకు వెహ్త సిద్ధాంత్‌తున్, వోరు వెహ్త హిసాబ్‌తె మాటు భారత్‌దేశ్‌త సమాజ్‌తున్, పరిస్థితితున్ బేష్ సమఝెమాయన మంత. ఆణి, క్రాంతి ఇత్తెకి 50 వర్షన మున్నె లెనిన్ వెహ్తపు నేట పరిస్థితిహిల్లె. పరిస్థితి లొప్పావెనె బాత బాత బదలావ్ వాత్త- అదు హూడ్ల బదలావా? బెహర బద్‌లావా? బద్రమ్‌త బదలావ్ వాత్త? ఇదు వెనె మాటు సమ్‌ఝెమాయనదు మంత. ఆణి, దండకారణ్యలొప్పా వెనె మాటు కామ్ కీసురె మంతోమిత్తెకి దండకారణ్యత పరిస్థితితున్ మాటు సమ్‌ఝెమాయన మంత. పూర సమ్‌ఝెమాసురె లడాయితున్ మున్నెవోయన మోక ఆందు ఇదు. అక్టోబర్ క్రాంతితును సుర్తకీసురె, విశ్వత ఇతిహాస్ లొప్పా అక్టోబర్ క్రాంతితుకు మత్త మహత్వతును మాటు మున్నె వోయకల్. మాటు వెనె అదే లడాయితును మున్నె ఓయకోం - అదు లడాయితును మున్నె ఓయలసాటి మావ కయీ నేతలోర్, కయీ కామ్రేడ్స్ జీవహీత్తోర్ -బలిదాన్ హీత్తోర్. బలిదాన్‌తుకు వెరియవలేవ మాటు యిదు సంఘర్ష్‌తును మున్నె ఓయకోం ఇంజి కిరియ కీయనదివస్ ఆందు ఇదు.

దానసాటి కామ్రేడ్స్! మాటు పూర విశ్వతున్ సమఝెమాయకడ్. నేడు విశ్వ లొప్పా బెర్సురె మంత జన్‌యుద్ధ్ తున్ సమఝెమాయకడ్. దూస్ర దూస్ర దేశం లొప్పా తాకన సంఘర్ష్‌తును సమఝెమాయకడ్. మావ పార్టీ నేడు పొయిత్త కర్తవ్యతున్ మున్నె ఓయల సాటి మాటు జరూర్ కోశిశ్ కీయకడింజురే నన్న వెహ్చురె నావ భాషణ్‌తున్ మారెకీయినన్

*లాల్ సలాం, కామ్రేడ్స్!*

# అక్టోబర్ క్రాంతితున్ సుర్త కీసురే, జనచాపామార్ సేనతున్ పండ్సి మంజి, ఆధార ఇలాకత లక్ష్య పొయిసి జన్‌యుద్ధతున్ తేజ్ కీయకల్!

**చైనా అక్టోబరు విప్లవం 51 వ వార్షికోత్సవానికి విప్లవ జేజేలు!**

# అక్టోబర్ క్రాంతితున్ సుర్త కీసురే, జనచాపామార్ సేనతున్ పండ్సి మంజి, ఆధార ఇలాకత లక్ష్య పొయిసి జన్‌యుద్ధతున్ తేజ్ కీయకల్!

*[దండకారణ్యంలోని మాడ్ డివిజనల్ పార్టీ మొదటి మహాసభ కోసం ఒక చోట చేరిన పార్టీ కార్యకర్తలూ, గెరిల్లా యోధులూ అక్టోబర్ 19న చైనా అక్టోబర్ విప్లవ 51వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఆ సందర్భంగా జరిగిన సభలో డికెఎస్‌జడ్‌సి కార్యదర్శి కామ్రేడ్ భూపతి గోండీ భాషలో చేసిన ప్రసంగపు సంక్షిప్త పాఠాన్ని పాఠకులకందిస్తున్నాం - సం.మం.]*

కామ్రేడ్స్!

ఇదు అక్టోబర్ మహీన ఆందు. ఇదు మహీనతుకు పక్క మహత్వ మంత. దునియ లొప్పొ యిదు మహీన వాత్త యిత్తెకి సర్వహార వర్గ్ ఒంది పోల్వలెక్క, పండుంలెక్క మానెమాంత. సర్వహార వర్గ్‌తుకు మత్త పోల్వంగ్ లొప్పొ ఇది ఒంది మహత్వపూర్ణ్ పోల్వ ఇంజి మాటు సమ్‌ఝెమాయన. మే దివస్ సర్వహార వర్గ్ మానెమాస్త. మే దివస్ అపున హక్కుసాటి, కామ్‌గార్ లోకుర్ పూంజిపతీర పెట్టెడ్ హమ్లకీసి అపున హక్కుతును హాసిల్ కీత్త దివస్ ఆందు. దానసాటి సర్వహార వర్గ్ మే దివస్‌తున్ వెనె అపున జీక్‌ముడ్‌తుకు ఒంది చిహ్న లెక్క ఖుషీతె మానెమాస్త. అద్రమే ఇదు అక్టోబర్ మహీన వాత్తెకె వెనె సర్వహార వర్గ్ అపున జీక్‌ముడ్ లెక్కనే మానెమాస్త. అక్టోబర్ మహీనతుకు అచ్చున్ మహత్వ బాతల్ మంత? తేన్ ఇచ్చున్ సమఝెమాయికల్.

విశ్వలొప్పొ పహలీ - పహలీ రూస్ దేశ్‌తె సమాజ్‌వాదీ క్రాంతి సఫల్ ఆత్త. సామ్రాజ్యవాదీర పెట్టెడ్ రూసీ జనత సర్వహార పార్టీత నేతృత్వతే, కామ్రేడ్ లెనిన్‌న నేతృత్వతే సమాజ్‌వాదీ క్రాంతితును జీక్త. ఇత్తెకి విశ్వలొప్పొ పహలీబేర మావ సర్వహార వర్గ్‌త భూమి బనెమాత్త. బాకీ పూర దునియలొప్పొ లూటితోరు మందనస్కె *"ఇగ లూటితుకు జాగహిల్లె, లూటితాకప్రో. ఇదు లూటి ఇగడ బంద్ ఆస్త. మావ భూమి మావ జాగ యిదు, మావదే రాజ్యం"* ఇంజురే సర్వహార వర్గ్ లడాయి కీసి రాజ్యం జీక్త. అదు 1917 సాల్.

దాన పెరికే, ఒసో చీన్‌లొప్పొ వెండె సర్వహార వర్గ్‌త పార్టీ లడాయికీసి నవజన్‌వాదీ క్రాంతితును సఫల్‌కీత్త. అగ్గ వెండె జపాన్ సామ్రాజ్యవాదీర్కున్ పూండ్సి, అగ్గ మత్త లూటి సర్కార్‌తున్ వెండె పూండ్సి సర్వహార వర్గ్ *"ఇదు మావదే రాజ్యం"* ఇంజురే, ఒంది పూన జాగతును పండ్త. ఇద్రం, దూస్ర విశ్వయుద్ధ్‌న పయ్యు హూడ్తెకి, పూర విశ్వలొప్పొ ఏక్ తిహాయి జాగ విముక్తి ఆత్త. మున్నె పూర సామ్రాజ్యవాదీర కైదె మత్త జాగతును, దేశ్‌కున్ జనత లడాయి కీసి, ఓరికిను గుమ్మ్య పండ్సి ఇదు ఏక్ తిహాయి జాగతును విముక్తి కీత్త. రూస్‌లొప్పొ వెండె, చీన్ లొప్పొ వెండె, రెండాసి క్రాంతి జీక్తదు అక్టోబర్ మహీనయే ఆందు. దానసాటి అక్టోబర్ మహీనతును సర్వహార వర్గ్ ఒంది పండుంలెక్క మానెమాస్త. ఇదు మాకు రాజ్యం వాత్త మహీన ఆందు. ఇదు సామంత్‌వాదీర పొప్రో సామ్రాజ్యవాదీర పొప్రో దెబ్బహీసి, ఓరికిను గుమ్మ్య పండ్సి, వోర లూటితును ఖతం కీసి, సర్వహార వర్గ్‌త నేతృత్వతే పూన రాజ్యం పండ్త మహీన ఆందు ఇదు. రూస్‌తోరు లడాయి జీక్‌తోర్, చీన్‌తోర్ లడాయి జీక్‌తోర్. ఆణి, దూస్ర విశ్వయుద్ధ్ తాక్త పయ్యాయ ఒసో వెల్లెయె దేశ్కనోరు, కమ్‌సే కమ్ డజనుకు పొప్రో దేశాల్కునోరు క్రాంతితున్ జీక్తోర్. సప్పె దేశాల్కు లొప్పొ సర్వహార వర్గ్ పార్టీ నేతృత్వ లొప్పొయే లడాయి జీక్తోర్. వోరు అగ్గ లడాయి జీక్తాంకు మాటు ఇగ్గ బారాంకు అక్టోబర్ మహీనతున్ మానెమాయన? (హేరె తాస్త పోస్టర్‌తున్ హూడ్సురే) ఇగ్గ మాటు కొట్సి తాస్తోం. *'చీన్‌త అక్టోబర్ క్రాంతిత ఎక్కావన్‌వా దివస్'* ఇంజురే. ఆణి *'మావో విచార్ ధార జిందాబాద్'* ఇంజి వెండే ఇగ్గ కొట్తోం. అగడోర్ లడాయితున్ జీకితెకె, మాటు ఇగడోరం బారికీయు తాను మానెమాయన? ఇత్తెకి, అగ్గ లడాయి కీత్తదు మావ కమ్యూనిస్టు పార్టీ ఆందు. కమ్యూనిస్టు పార్టీ ఇత్తస్కె, ఒంది దేశంతుకు, ఒంది రాజ్యంతుకు సీమిత్ ఆత్తదు పార్టీ ఆయో. ఒంది జాగ రాజ్యం జీక్తోం ఇత్తెకి పూర విశ్వలొప్పొ సర్వహార వర్గ్‌తును, శోషిత్ జనతతును విముక్తి కీయన జిమ్మెదారి కమ్యూనిస్టున పెట్టెడ్ మంత. దానసాటి ఒంది జాగ మావకైదె వాత్త. సామంత్‌వాదీర్‌కున్, సామ్రాజ్యవాదీర్‌కున్ గుమ్మ్య దోహలాసి హర్రి షురూ ఆస్త. హర్రి పుట్తఇంజురే మాటు ఖుషీతే, మావ జీవతోర్ శోషిత్ జనతన సంగె మీటు మాటు హట్ట-హట్ట మిలెకీసురే, ఢాక, ఢాక మిలెకీసురే పూర సామ్రాజ్యవాదీర పెట్టెడ్ ఇగడల్ ఒసొ లడాయితున్ తేజ్ కీకడ్. ఇంజె మీటు రాజ్యంతును జీక్తీర్. మీ హిమ్మత్‌తే మాటు వెనె రాజ్యంతున్ జీక్కోం ఇంజురే మాటువెనె అదే హరిదే లడాయి కీసి, బచ్చున్ తిప్పల్ ఆత్తెకెలా హామూర్‌తుకు, నోమురుతుకు వెరియవలేవ జరూర్ లడాయితున్ జీకింతోరమింజురే, మావ లొప్పొవెనె హిమ్మత్‌తున్ బెర్సికీయలసాటి ఇదు పొల్వతున్, ఇదు పండుంతున్ మానెమాస్తోం.

ఇదే విషయ్‌తును యితిహాస్‌లొప్పొ, అపున జిమ్మెదారీతున్ వోరు బద్రం పూర కీత్తోర్ ఇత్తదు వెండె మాటు సమఝెమాయన.

*(కొరవ 47వ పేజీలో.....)*

**చైనా అక్టోబరు విప్లవం 51 వ వార్షికోత్సవానికి విప్లవ జేజేలు!**